ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
తూర్పుగోదావరి
శుక్రవారం 4 ఆగస్టు 2017 • 16

'ధన' లక్ష్మీ వ్రతం

నేడు శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం

కళకళలాడిన మార్కెట్లు

పువ్వులు, పూజా సామగ్రికి యమ గిరాకీ



మళ్లీ బ్రేక్



పోలీసులతో ముద్రగడ వాగ్వాదం



ఇంటి గేటుకు అంటించిన నోటీసులు

ముద్రగడ పాదయాత్రను మూడోసారి అడ్డుకున్న పోలీసులు

పోలీసులతో వాగ్వివాదం.. వెనుదిరిగిన ముద్రగడ

సుప్రీం ఆదేశాల ప్రకారం అనుమతి ఉంటేనే పాదయాత్ర జరగనిస్తాం

కొనసాగుతున్న కాపుల ఆందోళనలు

మళ్లీ అదే సీను. ముందుగా ప్రకటించినట్టుగానే కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం పాదయాత్రకు గురువారం ఉపక్రమించగా, యధావిధిగా పోలీసులు అడ్డుకున్నారు. సుప్రీం కోర్టు నిబంధనల మేరకు అనుమతి లేనిదే యాత్రకు వెళ్లడానికి కుదరదని తేల్చిచెప్పారు. కొద్దిసేపు పోలీసు అధికారులతో వాగ్వాదానికి దిగిన ముద్రగడ తర్వాత ఇంట్లోకి వెళ్లిపోయారు. ఇక నుంచి రోజూ పాదయాత్రకు బయలుదేరుతానని, ఎప్పుడైతే వదులుతారో అప్పుడే నిరవధిక యాత్రకు దిగుతానని పద్మనాభం స్పష్టంచేశారు.

కిర్లంపూడి/జగ్గంపేట : కాపు ఉద్యమ నేత, మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం గురువారం తలపెట్టిన ఛలో అమరావతి నిరవధిక పాదయాత్రను పోలీసులు అడ్డుకున్నారు. ఉదయం తొమ్మిది గంటలకు ముద్రగడ కాపు సామాజిక వర్గీయులతో ఇంటి నుంచి బయటకు రాగా అప్పటికే ముద్రగడ ఇంటి గేటు వద్ద ఉన్న ఓఎస్‌డీ రవిశంకర్‌రెడ్డి, ఏఎస్పీ నయీమ్, పోలీసు సిబ్బంది పహారా కాస్తున్నారు. ముద్రగడ ఇంటి గేటు వద్దకు రాగానే పోలీసులు అడ్డగించారు. 2009 సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్‌తో కూడిన నోటీసులను పోలీసు అధికారులు ముద్రగడకు అందజేయగా ఆయన వాటిని తిరస్కరించారు. ముద్రగడ - మిగతా 15లో



ఇక ఫైటే

ఈనెల 7 నుంచి నామినేషన్ల ప్రక్రియ

29న కాకినాడ కార్పొరేషన్ పోలింగ్

సెప్టెంబరు 1న ఎన్నికల ఫలితాలు

కార్పొరేటర్ అభ్యర్థుల ఎంపికపై పార్టీల దృష్టి

టీడీపీ, వైసీపీలతోపాటు పోటీకి సై అంటున్న కాంగ్రెస్

మొదలైన సందడి

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-కాకినాడ)

ఏడేళ్ల నిరీక్షణ తర్వాత కాకినాడ కార్పొరేషన్‌కి ఎన్నికల నగారా మోగింది. ఈనెల 29న కాకినాడ కార్పొరేషన్ కు ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసింది. వాస్తవానికి కాకినాడ కార్పొరేషన్ తొలి ఎన్నికలు 2005లో జరిగాయి. 2010 సెప్టెంబరు 29తో మొదటి పాలకవర్గం - మిగతా 15లో

అర్ధరాత్రి వరకు కొనసాగిన టీచర్ల బదిలీ కౌన్సెలింగ్ - 2లో

మినీ లోకం



డిస్కౌంటు మోజుకు 'కౌంట్ డౌన్'



కార్పొరేట్ రొయ్య సీడ్ కంపెనీ మాయాజాలం

ఒక్క చెయ్యేరులోనే రూ.6 కోట్లకు పైనే నష్టం

ఎదుగుదల లోపం.. తెగుళ్ల శాపం

విలవిలలాడుతున్న ఆక్వా రైతులు

(ఆంధ్రజ్యోతి-అమలాపురం)

ఆకర్షణీయమైన డిస్కౌంట్లతో సరఫరా చేస్తున్న రొయ్య సీడ్ విత్తనంలో నాణ్యత కొరవడడం వల్ల ఆక్వా రైతు నిలువునా మునిగిపోతున్నాడు. దేశంలోనే పేరెన్నికగన్న రొయ్యసీడ్, ఫీడ్ కంపెనీ చేసిన నిర్వాకం ఆక్వా రైతులను కష్టనష్టాల పాల్జేసింది. డిస్కౌంట్లకు ఎగబడి లక్షలాది రూపాయల విలువైన రొయ్యల సీడ్ కొనుగోలు చేసి సాగుచేస్తున్న రైతులు కోట్ల - మిగతా 15లో



అన్నవరం సమాచారం

అన్నవరం సత్యదేవుని సన్నిధిలో గురువారం 1514 వ్రతాలు జరిగాయి. వివిధ విభాగాల ద్వారా రూ.12లక్షలు ఆదాయం లభించగా అన్నదాన పథకానికి రూ.3,54,500 విరాళంగా సమకూరింది. దేవస్థానం విచారణ కార్యాలయం నెంబరు 08868-238163.

- అన్నవరం

సత్రం వివరం	గదులు	ఖాళీలు
సీతారామ సత్రం	93	18
ఓల్డ్‌సీసీ	47	12
న్యూసీసీ	47	8
ప్రకాష్‌సదన్	86	20
ఎస్‌జీహెచ్	59	22
హరిహరసదన్	140	65
సత్యనికేతన్	60	30
వనదుర్గ	12	4



అంతర్వేది సమాచారం

అంతర్వేది: శ్రీ లక్ష్మీనరసింహ స్వామి నిత్యాన్నదానానికి గురువారం 656మంది భక్తులు విచ్చేయగా విరాళంగా రూ.25288 ప్రత్యేక టిక్కెట్ల ద్వారా రూ.22511 వచ్చినట్టు ఆలయ సహాయ కమిషనర్ వేత్సా దేముళ్ల తెలిపారు.

చికెన్ ధరలు

వెన్‌కాబ్	(రూ.)
ఫారం	63
రిటైల్	77
విత్‌స్కిన్	108
స్కిన్‌లెస్	127

నెక్.. కోడి గుడ్డు

గోదావరి జోన్
రైతు ధర రూ.3.05
తూ.గో.జోన్
రైతు ధర రూ.3.05

స్పెషల్ డ్రైవ్‌లో...
28,011మంది యువ ఓటర్ల దరఖాస్తు

31లోపు విచారణ.. ఈఆర్‌ఎంఎస్ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్

కలెక్టరేట్: యువ ఓటర్లను నమోదు చేసేందుకు ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఆదేశాల మేరకు జిల్లాలో ఎన్నికల సిబ్బంది స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. కలెక్టర్ ఆదేశాలతో యువ ఓటర్లను ఓటు నమోదు చేసుకోవాలన్న పిలుపులో భాగంగా విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులతోపాటు జిల్లాలో అర్హులైన వారు ఓటు హక్కు పొందేందుకు ఏర్పాటు చేసిన శిబిరాల్లో దరఖాస్తు చేసుకున్నారు. 18, 19ఏళ్లు నిండిన యువకుల నుంచి కొత్తగా జిల్లాలో 28,011 దరఖాస్తులు వచ్చాయి. 19ఏళ్లపైబడినవారి నుంచి 20,058 దరఖాస్తులు వచ్చాయి. మొత్తంగా 50,030 మంది ఓటు కల్పించాలని దరఖాస్తు చేసుకున్న వారిలో ఉన్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి ఓటుహక్కు కల్పించేందుకు వారు సమర్పించిన దరఖాస్తుల పరిశీలన కొనసాగుతోంది. ఆగస్టు 31లోపున వీటిని విచారణ చేస్తారు. అనంతరం ఈఆర్‌ఎంఎస్ వెబ్‌సైట్‌కు అప్‌లోడ్ చేస్తారు. అనంతరం పూర్తిస్థాయిలో యువ ఓటర్లు ఓటు హక్కు పొందుతారు. స్పెషల్ డ్రైవ్ ద్వారా నిర్వహించిన ఈ కార్యక్రమానికి వలసలో ఉన్నవారు 1926మందిని గుర్తించారు. అందులో 18-19 ఏళ్ల వయసున్న యువకులు 35మంది ఉన్నారు. తొలగించిన వారు 136మంది యువకులు. మొత్తంగా 19,453మంది ఉన్నారు. సవరణకోసం దరఖాస్తు చేసుకున్నవారు 8,077మంది. అందులో యువకులు 160మంది ఉన్నారు. ఒక్క పోలింగ్‌స్టేషన్ నుంచి వేరే పోలింగ్‌స్టేషన్‌కు బదిలీ చేయాలని దరఖాస్తు చేసుకున్న వారు 1009మంది ఉండగా అందులో యువకుడు ఒకరు ఉన్నారు. స్పెషల్ డ్రైవ్ ద్వారా జిల్లాలో ఓట్ల నమోదు ప్రక్రియ జూలై 31తో ముగిసింది.

అర్ధరాత్రి వరకు కొనసాగిన
టీచర్ల బదిలీ కౌన్సెలింగ్

మొరాయించిన సర్వర్..13వ రోజు మరింత జాప్యం
గురువారం రాత్రితో కౌన్సెలింగ్ పూర్తయ్యే అవకాశం
కొన్ని పోస్టులు మిగిలితే మరోరోజు పొడిగింపు

కాకినాడ(ఆంధ్రజ్యోతి): సమయం కాని సమయంలో టీచర్ల బదిలీ కౌన్సెలింగ్ చేయాలని తీసుకున్న ప్రభుత్వ నిర్ణయాన్ని తొలుత ఉపాధ్యాయ సంఘాలు వ్యతిరేకించాయి. తప్పని పరిస్థితుల్లో ప్రభుత్వంతో రాజీపడ్డాయి. బదిలీ కౌన్సెలింగ్ ప్రారంభం నుంచి ముగిసేవరకు సాంకేతిక ఇబ్బందులు వెంటాడుతూనే ఉన్నాయి. గతనెల 22న ప్రారంభమైన కౌన్సెలింగ్ ప్రక్రియ షెడ్యూల్ ప్రకారం 31తో ముగియాల్సి ఉంది. కాని సాంకేతిక అవరోధాల వల్ల రోజులు పొడిగించాల్సి వచ్చింది. 8ఏళ్లపాటు ఒకేచోట సర్వీస్ చేసిన ఉపాధ్యాయులు, ఐదేళ్ల ఒకేచోట పనిచేసిన గెజిటెడ్ హెచ్‌ఎంలకు బదిలీ తప్పదని జీవోలో పేర్కొనడంతో జిల్లావ్యాప్తంగా 10,220 మంది ఉపాధ్యాయులు బదిలీకి దరఖాస్తు చేశారు

విభాగాల వారీ...

తొలుత స్కూల్ అసిస్టెంట్లకు సబ్జెక్టు వారీ కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం లాంగ్వేజ్ పండిట్లకు, తర్వాత పీఈటీలకు అర్హులైన వారికి బదిలీ చేశారు. ఈ మూడు విభాగాల ఉపాధ్యాయుల కౌన్సెలింగ్ జూలై 28తో పూర్తయ్యింది. 29 నుంచి ఈ నెల 3 వరకు ఎస్జీటీలకు కౌన్సెలింగ్ ప్రారంభమైంది. వీరు పెద్ద సంఖ్యలో అంటే 5వేలమంది బదిలీకోసం దరఖాస్తు చేయడం, అమరావతి నుంచి సర్వర్ లింక్ ఓపెన్ కాకపోవడం తదితర సాంకేతిక సమస్యలు తలెత్తాయి. దీంతో అనుకున్న సమయానికి మించి రోజులు పొడిగిస్తూ వచ్చారు. గురువారం రాత్రి కడపటి సమాచారం మేరకు 4200 మందికి కౌన్సెలింగ్ పూర్తి చేశారు. మిగిలిన వారికి అర్ధరాత్రి వరకు ఉండి పూర్తిచేయాలని డీఈవో ఎస్.అబ్రహం భావించారు. దూరప్రాంతాల నుంచి వచ్చిన ఉపాధ్యాయులు కొందరు తమకు తెలిసిన వారి ఇళ్లల్లో ఉండి తమ సీరియల్ నెంబరు ప్రకటించగానే ఫోన్‌లో సమాచారమివ్వాలని సహచర ఉపాధ్యాయులను కోరారు. కొందరు డీఈవో కార్యాలయంలో వేచి ఉన్నారు. సమయం మరింత జాప్యమైతే శుక్రవారంతో ఈ ప్రక్రియ పూర్తి చేయవచ్చని ఉపాధ్యాయ సంఘాల నాయకులు చెప్పారు. ఎన్ని అవాంతరాలు వచ్చిన గడువులోగా కౌన్సెలింగ్ పూర్తి చేయాలని చూశామని, అనుకోకుండా సర్వర్ అవాంతరాలు ఏర్పడ్డాయని డీఈవో తెలిపారు. బదిలీ జరిగిన వారికి ఆయా చోట్ల జాయినింగ్ ఉత్తర్వులు జారీ చేశామన్నారు. ఎస్జీటీలకు కూడా శుక్రవారం సాయంత్రంలోగా బదిలీ ఉత్తర్వులు జారీ చేస్తామన్నారు. బదిలీకి సహకరించిన ఉపాధ్యాయ సంఘాల నేతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

కంచాలు మోగించి నిరసన తెలిపిన ముద్రగడ

కిర్లంపూడి: కాపు ఉద్యమంలో భాగంగా కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం కాపుల ఆకలి కేకలు ప్రభుత్వానికి తెలియజేసేలా నిరసన తెలిపారు. గురు వారం తన ఇంటి వద్ద భార్య పద్మావతి, కొడుకులు బాలు, గిరి, కోడలు సిరి, మనుమరాలితో కలిసి గరి టెలతో కంచాలను వాయించారు. రాత్రికి కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో కాపు జేఏసీ నాయకులు ఆకుల రామకృష్ణ, వాసిరెడ్డి ఏసుదాసు, తుమ్మలపల్లి రమేష్ తదితరులున్నారు. వైసీపీ రాష్ట్ర కార్యదర్శి మింగుడుదంటి మోహన్, మాలమహానాడు నాయకులు టి.సీతాల్, ఆరే రాము, బండి నాగేశ్వరరావు, సురేష్, చందు తదితరులు వేర్వేరుగా ముద్రగడను కలిసి పాదయాత్రకు సంఘీభావం తెలిపారు.



ముద్రగడను కలిసిన వైసీపీ రాష్ట్ర కార్యదర్శి మోహన్

జాప్యమెందుకు?

కోటిపల్లి-నరసాపురం రైల్వేలైన్ నిర్మాణంలో ఆలస్యంపై విచారణ జరిపించాలని ఎంపీ పండుల వినతి

అమలాపురం(ఆంధ్రజ్యోతి): కోటిపల్లి-నరసాపురం రైల్వేలైన్ నిర్మాణంలో అనూహ్య జాప్యంపట్ల అమలాపురం ఎంపీ డాక్టర్ పండుల రవీంద్రబాబు తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. ఇప్పటివరకు మూడు రైల్వేబడ్జెట్లో రూ.680కోట్లు కేటాయించినప్పటికీ పనుల్లో నామమాత్రపు పురోగతి కూడా లేదని ఢిల్లీలో కేంద్ర రైల్వేశాఖమంత్రి సురేష్‌ప్రభును గురువారం కలిసి అసంతృప్తి వ్యక్తంచేశారు. దీనిపై విచారణ జరపాలన్నారు. మూడేళ్లలో బడ్జెట్‌లో నిధులు ఒక్క రూపాయి కూడా ఖర్చుచేయకపోవడం విచారకరమైన పరిణామమని స్పష్టం చేశారు. కోటిపల్లి-నరసాపురం రైల్వేలైన్ పనులు ప్రారంభించాలని కోరుతూ వినతిపత్రాన్ని అందించారు. తక్షణమే మంత్రి స్పందిస్తూ రైల్వేశాఖ అధికారులు జోక్యం చేసుకుని కోటిపల్లి-నరసాపురం రైల్వేలైన్ నిర్మాణపనులను ప్రారంభించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించిన కారణాలతో కూడిన నివేదికను అందించాల్సిందిగా రైల్వేశాఖ అధికారులను ఆదేశించారు. ఈ విషయాన్ని ఢిల్లీనుంచి అమలాపురంలోని విలేకరులకు ఎంపీ రవీంద్రబాబు వివరించారు.



రైల్వేమంత్రి సురేష్‌ప్రభును కలిసిన ఎంపీ పండుల రవీంద్రబాబు

సీఎస్‌ఆర్ నిధులు పెంచాలి: లోక్‌సభలో ఎంపీ పండుల

చమురు, సహజవాయువుల సంస్థ కేజీ బేసిన్ పరిధిలో రూ.30వేల కోట్లు పెట్టుబడులు పెడుతున్నందున నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చాలని ఎంపీ పండుల రవీంద్రబాబు లోక్‌సభలో డిమాండ్ చేశారు. సీఎస్‌ఆర్ నిధులను పెంచడం ద్వారా మరింత అభివృద్ధి చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం సీఎస్‌ఆర్ నిధులు కేటాయింపు నామమాత్రంగానే ఉందన్నారు. నిధులను పెంచి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. ఓఎన్జీసీ కార్యకలాపాలవల్ల మత్స్యకారుల జీవనోపాధి దెబ్బతింటుందని, వారికి నష్టపరిహారం చెల్లించాలని కోరారు. విభజన తర్వాత రాష్ట్రానికి కేంద్రం కేటాయించాల్సిన నిధులను వెంటనే విడుదల చేసి రాజధాని నిర్మాణానికి సహకరించాలని ఎంపీ రవీంద్రబాబు కోరారు. రాయల్టీ రూపంలో రాష్ట్రానికి రావాల్సిన రూ.570కోట్లు విడుదల చేయాలని కోరారు. 16వేల కోట్ల ద్రవ్యలోటులో రాష్ట్రానికి రావాల్సిన రూ.12వేల కోట్లు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయన్నారు. ప్రత్యేక ప్యాకేజీకి చట్టబద్ధత కల్పించకపోవడంవల్ల అమరావతి నిర్మాణానికి అవరోధంగా మారిందని ఆందోళన వ్యక్తంచేశారు. పోలవరం ప్రాజెక్టునుజాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన నిధులను విడుదల చేయడం లేదని ఆరోపించారు.

స్థానిక న్యాయాలయాలతోనే సత్వర న్యాయం



సమావేశంలో మాట్లాడుతున్న రామ్మోహన్

త్వరలో జేపీ పోలవరం ప్రాజెక్టు సందర్శన.. లోక్‌సత్తా ఉభయ రాష్ట్రాల కో-ఆర్డినేటర్ రామ్మోహన్

దేవీచౌక్(రాజమహేంద్రవరం): స్థానిక న్యాయాలయాలతోనే సత్వర న్యాయం అందుతుందని లోక్‌సత్తా రెండు తెలుగు రాష్ట్రాల సమన్వయకర్త బండారు రామ్మోహన్ అన్నారు. లోక్‌సత్తా ఉద్యమ సంస్థ 21వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం రాజమహేంద్రవరంలోని కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. జయప్రకాష్ నారాయణ గవర్నర్, ముఖ్యమంత్రుల వద్ద ఉన్నతస్థాయిలో విధుల్లో ఉన్నప్పటికీ సమాజానికి శస్త్ర చికిత్స చేయాలంటే తన అధికార పరిధి సరిపోదని, పౌరుడిగానే అది సాధ్యపడుతుందని లోక్‌సత్తాకు బీజం వేశారని చెప్పారు. ప్రజాస్వామ్య పాలనా సంస్కరణల కోసం ప్రజలే ప్రభువులనే నినాదంతో ఉద్యమ సంస్థ ఏర్పాటు చేశారన్నారు. గతంలో సమితి, పరిషత్‌ల ద్వారా స్థానిక పాలన పటిష్టంగా ఉండేదని, మండల వ్యవస్థ మంచి ఉద్దేశ్యంతో తీసుకువచ్చినప్పటికీ స్థానిక సంస్థలు నిర్వీర్యం అవుతున్నాయని అన్నారు. ఎమ్మెల్యేలు చట్ట సభల్లో ప్రజా ఉపయోగ చట్టాలు చేయడానికేగానీ స్థానిక పాలనలో మితిమీరి కల్పించుకోవడానికి కాదన్నారు. స్థానిక ప్రభుత్వాలను ఏర్పాటు చేయాలన్నారు. దేశవ్యాప్తంగా 3కోట్ల58లక్షల కేసులు న్యాయస్థానాల్లో ఉన్నాయని, బయటకు రానివి అంతకు పది రెట్లు ఉంటాయన్నారు. గడచిన 20ఏళ్లలో సమాచార హక్కు చట్టం, ఎన్నికల్లో అఫిడవిట్లు ఫైల్ చేయడం వంటి వాటితో పాటు 16 ప్రజా ప్రయోజన కేంద్ర చట్టాలు తీసుకురావడంలో కృతకృత్యులయ్యామని తెలిపారు. త్వరలో పోలవరం పోలవరం ప్రాజెక్టు జేపీ సందర్శిస్తారన్నారు. డిమానిటైజేషన్‌కు తాము తొలుత అనుకూలంగా ఉన్నప్పటికీ నెలలు గడిచే కొలదీ అది కొండను తవ్వి ఎలుకను పట్టిన ట్టుగా పరిణమించిందన్నారు. ఎంపీ రాజగోపాల్ మాట్లాడుతూ భవిష్యత్‌లో ప్రతి పౌరుడికి అత్యున్నత నాణ్యమైన విద్య, వైద్యం అందించడం ద్వారా పేదరికాన్ని నిర్మూలించవచ్చని కేంద్ర ప్రభుత్వం, నీతి ఆయోగ్‌లకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చామన్నారు. ఎన్‌ఎస్‌ఆర్ మూర్తి, జె.రవి, బీవీఎన్ వర్మ, డి.జార్జిప్రసాద్ పాల్గొన్నారు.

బొర్నగూడెంలో మరో శిశువు మృతి

రాజవొమ్మంగి: మండలంలోని చెరుకుం పాలెంలో శిశువు మరణించాడు. బీమిని వెంకటరెడ్డి, దేవి దంపతులకు రెండో కాన్పులో నెలరోజుల క్రితం మగబిడ్డ జన్మించాడు. అప్పటికే అనారోగ్యంతో ఉండగా ఏలేశ్వరం లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో వైద్యం చేయిస్తున్నారు. గురువారం ఏలేశ్వరం వెళ్లగా అక్కడే మృతి చెందినట్టు వారు తెలిపారు.



ఆసుపత్రి ప్రసవాలను ప్రోత్సహించాలి

తల్లిపాల వారోత్సవాల్లో కలెక్టర్ కార్తికేయ మిశ్రా

కలెక్టరేట్: బిడ్డ ఆరోగ్యానికి తల్లి పాలు తప్ప వేరే ప్రత్యామ్నాయం లేదని, పుట్టిన ప్రతి బిడ్డకూ క్రమం తప్పకుండా తల్లి పాలు అందించి, ఆరోగ్య వంతమైన పిల్లలుగా వారిని తీర్చిదిద్దాలని కలెక్టర్ కార్తికేయ మిశ్రా సూచించారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గురువారం కలెక్టరేట్‌లోని విధాన గౌతమి హాలులో జరిగిన ప్రత్యేక కార్యక్ర మంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మా ట్లాడుతూ జిల్లాలో 39657 గర్భిణులు, 33184 పా లిచ్చే తల్లులు ఉన్నారన్నారు. జిల్లాలో గ్రామాల వా రీగా గర్భిణులు, బాలింతల ఆరోగ్యం, రక్త శాతం, బరువు, ఇతర వివరాలు సేకరించి వాటికనుగు ణంగా పౌష్టికాహారం అందిస్తామన్నారు. ఆసుపత్రి ప్రసవాలను ప్రోత్సహించాలని డీఎంహెచ్‌వోకు సూచించారు. బాలింతలకు ఎన్టీఆర్ ఎక్స్‌ప్రెస్, కిట్స్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. వారి ఆరోగ్య పరిర క్షణకు వైద్య ఆరోగ్య, మహిళ, శిశు సంక్షేమ శాఖల ద్వారా ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామ న్నారు. జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పాలిచ్చే తల్లుల విషయంలో మొదటి త్రైమాసికం నుంచి ప ర్యవేక్షించి అవసరమైతే పౌష్టికాహారం అందించే చర్యలు చేపట్టాలన్నారు. గర్భిణులకు ఆసుపత్రి ప్రసవాల ద్వారా, తల్లి, బిడ్డ పరిరక్షణ వీలవుతుంద ని, ఈ మేరకు పూర్తి శాతం ఆసుపత్రి ప్రసవాలు



తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని జ్యోతిప్రజ్వలనతో ప్రారంభిస్తున్న కలెక్టర్ మిశ్రా

జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. తల్లుల ఆరో గ్య పరిరక్షణ ద్వారా ఐఎంఆర్ (పిల్లల మరణాల సంఖ్య) తగ్గించవచ్చని కలెక్టర్ చెప్పారు. అనం తరం 25వ తల్లిపాల వారోత్సవాల బ్రోచర్‌ను కలెక్ట ర్ ఆవిష్కరించారు.

కాకినాడ రూరల్ ఎమ్మెల్యే అనంతలక్ష్మి మాట్లా డుతూ బిడ్డ పుట్టిన గంటలోపు తల్లి పాలు ఇస్తే ఎటువంటి అనారోగ్యం రాదన్నారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ శారదాదేవి మాట్లాడుతూ ఈ సంవత్సరం తల్లిపాల సంస్కృతికి సుస్థిర ప్రోత్సా హం అనే నినాదాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇచ్చిం దని తెలిపారు. కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ ఆనం ద్, జేసీ-2 జె.రాధాకృష్ణమూర్తి, యునిసెఫ్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సుహాసిని, డీఎంహెచ్‌వో కె.చంద్రయ్య, జీఎంఆర్ ప్రతినిధి సుధాకర్, జిల్లా శిశు సంరక్షణా ధికారి సీహెచ్ వెంకట్రావు పాల్గొన్నారు.

మహిళలు, పిల్లల అక్రమ రవాణా జరిగితే 1098కు సమాచారం ఇవ్వాలి

కలెక్టరేట్: మహిళలు, పిల్లలు అసహాయ స్థితిలో వున్నా, అక్రమ రవాణా జరిగినా వెంటనే 1098 హెల్ప్ లైన్‌కు సమాచారం ఇవ్వాలని కలెక్టర్ కార్తికేయ మిశ్రా కోరారు. గురువారం కలెక్టరేట్ వి ధాన గౌతమి హాలులో మహిళా అభివృద్ధి, శిశు సం క్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళలు, పిల్లల అక్రమ రవాణా నివారణపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అక్రమ రవాణా నివారిం చేందుకు 1098 టోల్‌ఫ్రీ నెంబరుకు సమాచారం అందించాలని సూచించారు. ఈ నెంబరును విస్తృత ప్రచారం చేయాలని ఐసీడీఎస్ పీడీని ఆదేశించారు. ఈ సమస్య జిల్లాలో ఎక్కువ ఉందని, నియంత్రిం చేందుకు ఐసీడీఎస్, పోలీసు, రెవెన్యూ శాఖలు సమ న్వయంతో పని చేయాలన్నారు. పోలీసు స్టేష న్లు, బస్టాండులు, రైల్వే స్టేషన్లు, ప్రజలకు కనిపించే ప్రాంతాల్లో డిస్‌ప్లే బోర్డులు ఏర్పాటు చేయాల న్నారు. పీహెచ్‌సీలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఈ నెంబరును ప్రదర్శించాలని డీఎంహెచ్‌వోను ఆదేశిం చారు. పబ్లిక్ హెల్ప్‌లైన్ గ్రీవెన్స్, ఇతర సమస్యలకు 1100 నెంబరు పనిచేస్తుందన్నారు. సమావేశంలో శిక్షణ కలెక్టర్ ఆనంద్, జేసీ-2 రాధాకృష్ణమూర్తి, ఐసీడీఎస్ పీడీ శారదాదేవి, యునిసెఫ్ స్టేట్ కో-ఆర్డినేటర్ సుహాసిని, డీఎంహెచ్‌వో కె.చంద్రయ్య, జీఎంఆర్ ప్రతినిధి సుధాకర్, జిల్లా శిశు సంరక్షణా ధికారి వెంకట్రావు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో కనీస సదుపాయాల కోసం ప్రతిపాదనలు సమర్పించాలి

జిల్లాలో ప్రభుత్వ, సొంత భవనాల్లో నిర్వహి స్తున్న అంగన్‌వాడీ కేంద్రాల్లో అవసరమైన కనీస సదుపాయాల కోసం ప్రతిపాదనలు సమర్పించాలని జాయింట్ కలెక్టర్-2 జె.రాధాకృష్ణమూర్తి సీడీపీవో లను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కోర్టు హా లులో ఐసీడీఎస్ పీడీ, సీడీపీవోలతో ఆయన సమా వేశమై అంగన్‌వాడీ కేంద్రాల్లో కనీస సదుపాయాల కల్పనపై సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ జిల్లాలో 1716 అంగన్‌వాడీ కేంద్రాలు సొంత, ప్రభుత్వ భవనాల్లో నడుస్తున్నాయన్నారు. ఈ సంవ త్సరం అందుబాటులో ఉన్న నిధుల మేరకు ఇం దులో నాలుగో వంతు భవనాల్లో తొలివిడతగా సు మారు రూ.3.15 కోట్లతో బాలలు, గర్భిణులు, బాలిం తలకు అవసరమైన సదుపాయాల అభివృద్ధికి ప్రతి పాదించామన్నారు. సమావేశంలో ఐసీడీఎస్ పీడీ శారదాదేవి, సీడీపీవోలు పాల్గొన్నారు.

నెలసరి ప్రగతిపై సమీక్ష

కలెక్టరేట్ కోర్టు హాలులో జాయింట్ కలెక్టర్-2 రాధాకృష్ణమూర్తి వివిధ గ్రోత్ సెక్టార్ల కింద ప్రభుత్వ శాఖల నెలసరి ప్రగతిపై జిల్లా అధికారులతో సమీ క్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాల్లో వివిధ ప్రభుత్వ శాఖలు సాధించిన ప్రగ తిపై ప్రతీనెలా మొదటి వారంలో రాష్ట్ర చీఫ్ సెక్రటరీ కలెక్టర్లతో సమీక్షిస్తారని, ఇందుకు శాఖల వారీగా నిర్దేశించిన ప్రొఫార్మాలో కచ్చితమైన నివేదికలను సమర్పించాలని ఆదేశించారు. సమావేశంలో సీపీవో మోహనరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.


కోర్టులో ఏపీఎస్పీ కానిస్టేబుల్ వీరంగం

క్షమాపణ కోరడంతో మన్నించిన న్యాయమూర్తి

కాకినాడ క్రైం: మద్యం మత్తులో ఓ కానిస్టేబుల్ న్యాయమూర్తి బెంచ్ వద్దకు వెళ్లి వీరంగం సృష్టించాడు. అనంతరం తాను చేసిన తప్పి దానికి క్షమాపణ కోరడంతో న్యాయమూర్తి మన్నించి వదిలి వేసిన సంఘటన గురువారం కాకినాడ 3వ అదనపు జిల్లా కోర్టు లో చోటుచేసుకుంది. కోర్టు వర్గాలు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... ఏపీఎస్పీ 3వ బెటాలియన్‌లో కరప మండలం నడకు దురుకు చెందిన కె.సతీష్‌కుమార్ (పీసీ నెం. 2078) కానిస్టేబు ల్‌గా పని చేస్తున్నాడు. కుటుంబ కలహాల నేపథ్యంలో అతడికి భార్యతో విభేదాలు తలెత్తాయి. దాంతో ఇద్దరూ వేర్వేరుగా ఉంటు న్నారు. ఈ కారణంగా అతడి మానసిక స్థితి సరిగాలేదు. దానికి తోడు మద్యానికి బానిస అయ్యాడు. అయితే లోక్ అదాలత్ కోర్టు లో తనకు న్యాయం చేయాలంటూ ఫిర్యాదు చేసేందుకు గురు వారం కోర్టుకు వచ్చాడు. అయితే ముందుగా తన దరఖాస్తును ఇచ్చే కార్యాలయానికి వెళ్లాల్సి ఉంది. 3వ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి లోక్ అదాలత్ చైర్మన్ కావడంతో తన సమస్యను చెప్పుకునేందుకు నేరుగా న్యాయమూర్తి నేరెళ్ల మల్లాద్రి సమీ పంలోకి వెళ్లి హల్‌చల్ చేశారు. దీంతో కోర్టు కానిస్టేబుల్ పిలిచి సతీష్‌కుమార్‌ను అదుపులోకి తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. అనంతరం అతడు తన తప్పు తెలుసుకుని క్షమించాలంటూ న్యాయమూర్తిని అర్థించాడు. దాంతో న్యాయమూర్తి సతీష్‌కుమా ర్‌ను మన్నించి వదిలిపెట్టారు.

ఫిరాయింపుల చట్టం అమలు చేయాలని ధర్నా

కలెక్టరేట్: పార్టీ ఫిరాయింపుల చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గురు వారం కలెక్టరేట్ వద్ద వైసీపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. వైసీపీ తరపున జడ్పీటీ సీగా గెలిచిన జ్యోతుల నవీన్‌కుమార్ పదవికి ఆశపడి టీడీపీలో చేరారని విమర్శించారు. జడ్పీ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన నవీన్‌పై, వైసీపీ నుంచి ఇతర పార్టీల్లోకి వెళ్లిన ఎమ్మె ల్యేలపై పార్టీ ఫిరాయింపుల చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. పార్టీ ఫిరాయిం పుల చట్టం చాప్టర్ 5, 73 క్లాజ్ ప్రకారం నవీన్ జడ్పీటీసీ సభ్యత్వాన్ని రద్దు చేయాలన్నారు. అనంతరం డీఆర్వో జితేంద్రకు వినతిపత్రం అందజేశారు. ధర్నాలో వైసీపీ నాయకులు సంగిశెట్టి అశోక్, ఆర్‌వీజేఆర్ కుమార్, ముత్యాలనాయుడు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న వైసీపీ నాయకులు

భవిత సెంటర్‌ను సందర్శించిన సీఎంవో

చింతూరు: చింతూరు భవిత సెంటర్‌ను సర్వశిక్షా అభియాన్ సీఎంవో ఇంటి వెంకట్రావు గురువారం సందర్శించారు. ఈసందర్భంగా సీఎంవో భవిత సెంటర్‌లోని రికార్డులు, హాజరు శాతాన్ని పరిశీలించారు. ఇటీవల ఎస్ఎస్ఏ ద్వారా పిల్లలకు ఉచిత ఆర్థోపెడిక్ సర్జరీస్ చేయించిన విషయమై ఆయన ఆయా విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందిస్తున్న సేవలపై ఐఈఆర్సీ భవిత సెంటర్ ఇన్‌చార్జి ఆర్.శ్యాంసుందరబాబును ఆయన అడిగి తెలుసుకున్నారు.

విద్యార్థులకు మీజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్లు

వై.రామవరం: మండలంలో పలు గ్రామాల్లో గురువారం మీజిల్స్, రుబెల్లా వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు. చవిటిదిబ్బలు పీహెచ్‌సీ వైద్యాధికారి రాజ్ కుమార్ పర్యవేక్షణలో పాఠశాలలు, వసతి గృహాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ ఇచ్చారు. వై.రామవరం ఎంపీపీ పాఠశాల, ఆశ్రమ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలు, చింతకర్రపాలెం తదితర గ్రామాల్లో పిల్లలకు వ్యాక్సిన్లు అందించారు. తొమ్మిది నెలల నుంచి 15ఏళ్లలోపు పిల్లలందరికీ వ్యాక్సిన్లు అందిస్తున్నామని వైద్యాధికారి తెలిపారు. తట్టు, పొంగు వంటి ప్రాణాంతక వ్యాధులు సోకకుండా ముందు జాగ్రత్తగా వ్యాక్సిన్లు అందిస్తున్నట్లు వివరించారు. పీహెచ్‌సీ పరిధిలోని 65 గ్రామాల్లో ఉన్న పిల్లలందరికీ వ్యాక్సిన్లు ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఈవో సత్యేంద్రకుమార్, హెల్త్ సూపర్‌వైజర్ జయలక్ష్మి, ఏఎన్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

మెరుగైన వైద్యం కోసం కాకినాడ తరలింపు

వై.రామవరం: మండలంలోని చిన ఉలెంపాడు గ్రామానికి చెందిన కురుసం అచ్చన్నదొర గురువారం పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. అతన్ని కుటుంబీకులు 108లో వై.రామవరం సామాజిక ఆసుపత్రికి తరలించారు. డాక్టర్ శ్రావణి అతడికి ప్రాథమిక చికిత్స చేశారు. పరిస్థితి విషమంగా ఉండడంతో కాకినాడ ప్రభుత్వాస్పత్రికి రిఫర్ చేశారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

వాసవీమాత ఆలయ నిర్మాణానికి ఏకగ్రీవ ఆమోదం

అన్నవరం: ఆర్యవైశ్యుల ఆరాధ్య దేవతగా పూజలందుకుంటున్న వాసవీమాత ఆలయాన్ని అన్నవరం నిర్మించేందుకు ఆర్యవైశ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదించారు. స్థానిక పంపాసత్రంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమానికి ఆర్యవైశ్యులంతా హాజరయ్యారు. వాసవీక్లబ్ ఆధ్వర్యంలో చేపడుతున్న నిధుల సమీకరణ ఆదాయ వ్యాయాలను పర్యవేక్షకులు బోనగిరి శ్రీనివాస్ వివరించారు. ప్రస్తుతానికి ఉన్న రూ.5లక్షల నిధులతో ఆలయ నిర్మాణం చేపట్టాలని ఆర్యవైశ్యులంతా ఆమోద ముద్ర వేశారు. క్లబ్ అధ్యక్షులు నేతి బాబి మాట్లాడుతూ అమ్మవారి ఆలయాన్ని ఈనెలలో ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తామని, ఆలయాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్మించి గ్రామానికే వన్నె తెస్తామన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణానికి రూ.లక్ష అందిస్తామని వనిత క్లబ్ నాయకులు కేదారిశెట్టి కుమారి, నేతి మమత, గ్రంధి జ్యోతి ప్రకటించారు. మిగిలిన ఆర్యవైశ్యులు రూ.2లక్షల ఇస్తామని ప్రకటించినట్లు క్లబ్ ప్రతినిధులు పేర్కొన్నారు. కార్యక్రమంలో వాసవీక్లబ్ గౌరవాధ్యక్షుడు దాసరి గణేష్, వెంకటరమణ, కార్యదర్శి బోలిశెట్టి రమేష్, కోశాధికారి కొన్నాడ రాజేష్, దాసరి మురళి, కడిసెట్టి సతీష్, కేతవరపు గిరి, సూతపల్లి అర్జున, ఆర్యవైశ్యులు కేదారిశెట్టి లక్ష్మణరావు, దాసరి శంకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిద్దాం



ఎటపాక కేఎన్‌పురం ఆశ్రమ పాఠశాల వద్ద ఆదివాసీ జెండా ఆవిష్కరిస్తున్న శ్రీను

ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను

ఎటపాక: ఈనెల 9 తేదీన ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిద్దామని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను ఆదివాసీలకు పిలుపునిచ్చారు. ఆదివాసీ దినోత్సవం పురస్కరించుకుని 9వతేదీ వరకు వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గురువారం కేఎన్.పురం గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఆదివాసీ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. పాఠశాల ఆవరణలో ఆదివాసీ జెండా ఆవిష్కరించారు. ఈసందర్భంగా శ్రీను ఆశ్రమ విద్యార్థులకు ఆదివాసీ చట్టాలు, హక్కులు, సంస్కృతి, రిజర్వేషన్లపై అవగాహన కల్పించారు. మన్యంలో ఆదివాసీలను పాలకులు చిన్నచూపుగా చూస్తున్నారని, తమ సమస్యలను పరిష్కరించడంలేదని శ్రీను ఆరోపించారు. ఏజెన్సీలోని ఆదివాసీలకు సక్రమంగా విద్య, వైద్యం అందటం లేదని, ఉద్యోగ, ఉపాధి కల్పనలో కూడా అన్యాయం జరుగుతుందన్నారు. ఆదివాసీ దినోత్సవం ప్రతీప్రభుత్వ కార్యాలయంలో ఘనంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కొమరం చెన్నేశ్వరరావు, కుర్సం బాబూరావు, నాగేశ్వరరావు, విగ్నేష్, సురేష్ పాల్గొన్నారు.

9న సెలవు దినంగా ప్రకటించాలి

వరరామచంద్రాపురం: ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆగస్టు 9న సెలవు దినంగా ప్రకటించాలని గిరిజన సంఘం డివిజన్ కార్యదర్శి బొప్పెన కిరణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం వి.ఆర్.పురం ఎస్ఎం బాలికల హస్టల్‌లో గిరిజన సంఘం, ఎస్ఎఫ్ఐ, ఏజెన్సీ యువజన సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రపంచ ఆదివాసీ వారోత్సవాల జెండాను



వి.ఆర్.పురంలో మాట్లాడుతున్న గిరిజన సంఘం నాయకుడు

ఆవిష్కరించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి సీహెచ్ పవన్ మాట్లాడుతూ ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం నిర్వహించాలని ఐక్యరాజ్య సమితి ప్రకటించినప్పటికి, దానిని అమలు చేయడంలో లోపం జరుగుతుందన్నారు. గిరిజనుల కోసం ప్రత్యేకంగా చట్టాలు ఉన్నప్పటికి గిరిజనులకి ఏమాత్రం ఉపయోగపడడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగంలో గిరిజనులకు కల్పించిన అన్ని హక్కులు అమలు అయినప్పుడే గిరిజన జాతి అభివృద్ధి చెందుతుందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉద్యోగాలను చదువుకున్న గిరిజన అభ్యర్థులతోనే భర్తీ చేయాలన్నారు. కార్యక్రమంలో కుర్సం ముత్తయ్య, కారం రాజారావు, పుల్లి మురళి, ఎం.లక్ష్మి, బి.శ్వాత, పి.లలిత, శ్రీదేవి, కమల, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

పనిచేయని నెట్‌వర్క్‌లు... వృద్ధుల ఇక్కట్లు



పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న వృద్ధులు

గంగవరం: వృద్ధులకు భరోసా ఇచ్చేందుకు ప్రభుత్వం సామాజిక పింఛన్లు అందిస్తున్నామని చెబుతున్నప్పటికీ వాటి పంపిణీలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు మూడు రోజుల్లోనే పంపిణీ చేయాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీచేశారు. పింఛన్ల పంపిణీకి అవసరమయ్యే నెట్‌వర్క్‌లు సక్ర మంగా పనిచేయక పోవడంతో పింఛన్లు తీసుకోవడంలో వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గతంలో 10వ తేదీ వరకు ఇచ్చే పింఛన్లు క్రమేపీ ఏడు రోజులకు, ఐదు రోజులకు తగ్గిస్తూ ఈనెలలో మూడురోజుల్లోనే పింఛన్లు పంపిణీ చేయాలని ఉన్నతాధికారులు ఆదేశాలుజారీ చేశారు. ఆన్‌లైన్‌లో పింఛన్ల పంపిణీచేసే ప్రాంతాల్లో సెల్‌నెట్‌వర్క్‌లు సరిగ్గా పనిచేయక పోవడంతో పింఛన్‌దారులు తీవ్రఇబ్బందులు పడ్డారు. గురువారం గంగవరం, నెల్లిపూడి గ్రామాల్లో పింఛన్ల కోసం వృద్ధులు వేచి ఉండాల్సి వచ్చింది. ఏజెన్సీలో ఆఫ్‌లైన్ ద్వారా పింఛన్ల పంపిణీ జరిగేలా చూడాలని పింఛన్ దారులు కోరుతున్నారు.

ఐఈఆర్సీలో వికలాంగ విద్యార్థులకు ఫిజియోథెరపి



వికలాంగ విద్యార్థినిని పరీక్షిస్తున్న టీచర్ నాగమణి

ఎటపాక: ఎటపాక పంచాయతీ లక్ష్మీదేవిపేట ఐఈఆర్సీ (ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ సెంటర్)లోని వికలాంగ విద్యార్థులకు గురువారం ఫిజియోథెరపి నిర్వహించారు. ఈసందర్భంగా ఐఈఆర్సీ టీచర్ నాగ మణి ఫిజియోథెరపిలో భాగంగా విద్యార్థులతో వ్యాయామాలు చేయించి, వారి మానసిక ఆరోగ్య పరిస్థితులను పరీక్షించారు. ఈక్రమంలో ఆమె విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఐఈఆర్సీను సర్వశిక్షా అభియాన్ సీఎంవో ఇంటి వెంకట్రావ్ సందర్శించారు. వికలాంగుల విద్యార్థుల మానసిక ఆర్యోగ పరిస్థితులపై ఆయన ఆరా తీసి, విద్యార్థులతో మాట్లాడారు. ప్రతీ బుధవారం ఈసెంటర్‌లో ఫిజియోథెరపి నిర్వహిస్తూ వికలాంగ విద్యార్థుల ఆరోగ్య పరిస్థితుల మెరుగుకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో నీలి బాలరాజు పాల్గొన్నారు.

ఆటో మొబైల్ యజమానిపై దాడికి యత్నం

పోలీసుల అదుపులో నలుగురు

కూనవరం: ఆటో మొబైల్ యజమానిపై కొందరు వ్యక్తులు దాడికి యత్నించారు. కూనవరానికి చెందిన గౌరీశంకర్‌కు స్థానిక సెంటర్లో ఆటోమొబైల్ షాపుంది. అతడిపై గురువారం కొందరు వ్యక్తులు ఆటో మీద వచ్చి దాడి చేసేందుకు యత్నించారు. స్థాని కులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్ఐ అజయ్ బాబు సంఘటనా స్థలానికి చేరుకుని నలుగుర్ని అదుపులోకి తీసు కున్నారు. మరికొందరు పరారయ్యారు. ఈదాడి వెనుక ఆర్థిక లావాదేవీల వ్యవ హారం ఉందని తెలిసింది. దాడి చేసేందుకు వచ్చిన వారు తెలంగాణకు చెందిన వారుగా అనుమానిస్తున్నారు. అంతకు ముందు గౌరి శంకర్‌కు, మరో వ్యక్తికి గొడవజరగడంతో ఆ కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థులకు ఎమ్మార్ వ్యాక్సిన్లు



విద్యార్థులకు ఎమ్మార్ టీకాలు వేస్తున్న దృశ్యం

కూనవరం: మండలంలో గురువారం విజయసాధన పబ్లిక్ స్కూల్, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, టేకులబోరు, మర్రిగూడెంలోని హైస్కూల్‌లో పలువురు విద్యార్థులకు తట్టు- రూబెల్లా వ్యాక్సిన్లు వేశారు. కార్యక్రమంలో కూటూరు వైద్యాధికారి డాక్టర్ రాహుల్, హెల్త్ఎడ్యుకేటర్ లక్ష్మీకుమారి, హెల్త్ సూపర్‌వైజర్ డి.శ్రీనివాస్, ఏఎన్ఎంలు ఎస్.లక్ష్మీ, మంగమ్మ, మహేశ్వరి, శశికళ, లక్ష్మీ, పద్మావతి, సీతమ్మ, భద్రావతి, పద్మా, విజయ, వనజాకుమారి, గిరిజాకుమారి, పద్మావతి, రాధ, అరుణ, అంజిబాబు, సుందరయ్య, రామకృష్ణ, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ

డొంకరాయి: అక్షరాస్యత పెరిగితే సమాజం వికాసం చెందుతుందని, టీడీపీ ప్రభుత్వం విద్యార్థినులకు పలు రకాల ప్రోత్సాహకాలు అందిస్తోందని టీడీపీ రాష్ట్ర బీసీసెల్ కార్యదర్శి కేవీ రమణ అన్నారు. బడికొస్తా కార్యక్రమంలో భాగంగా డొంకరాయి జిల్లా పరిషత్ హైస్కూల్ 9వ తరగతి విద్యార్థినులకు గురువారం సైకిళ్లు పంపిణీ చేశారు. రమణ, ఎస్ఎంసీ చైర్మన్ ఆకాశపు వరలక్ష్మి విద్యార్థినులకు సైకిళ్లు అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ నూకరాజు, జన్మభూమి కమిటీ సభ్యులు ఎన్.సత్యనారాయణ, హైస్కూల్ హెచ్ఎం శ్యామ్‌సన్, హాస్టల్ వార్డెన్ లక్ష్మణరావు పాల్గొన్నారు.



విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం



ఆహార పదార్థాల్లో విటమిన్ ఏ ఉండాలి

ఐటీడీఏ పీవో ఏఎస్ దినేష్‌కుమార్



విద్యార్థులకు కళ్లజోళ్లను పంపిణీ చేస్తున్న పీవో దినేష్‌కుమార్

రంపచోడవరం: జిల్లా అంధత్వ నివారణ సంస్థ సహకారంతో గిరిజన విద్యార్థినీ, విద్యార్థుల అంధత్వ లోపాలను ఆదిలోనే గుర్తించి కళ్లజోళ్లను ఉచితంగా అందించడం అభినందనీయమని ఐటీడీఏ పీవో ఏఎస్ దినేష్‌కుమార్ అన్నారు. గురువారం స్థానిక ఏరియా ఆసుపత్రిలో కంటి విభాగం ఆప్తాల్మిక్ అధికారి ఎస్.ప్రసన్నకుమార్, డాక్టర్ ఏసుపాదం ఆధ్వర్యంలో కళ్లజోళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పీవో మాట్లాడుతూ మండల పరిధిలోని నాలుగు ఆశ్రమ పాఠశాలలు, రెండు కళాశాలలకు చెందిన 1,609 మంది విద్యార్థులకు నేత్ర పరీక్షలు నిర్వహించగా అందులో 120 మందికి దృష్టిలోపాలు ఉన్నట్లు నిర్ధారించి, వారికి కళ్లజోళ్లను ఉచితంగా అందించామన్నారు. కళ్లజోళ్ల వాడకంపై విద్యార్థులకు ఆయన అవగాహన కల్పించారు. విటమిన్ ఏ రోజువారీ తీసుకునే ఆహార పదార్థాలలో వుండేలా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు వహించాలని, ఆశ్రమ పాఠశాలల్లో ఏ విటమిన్ కొరకు ప్రత్యేక సప్లమెంటరీ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఆప్తాల్మిక్ అధికారి డా. ఎస్.ప్రసన్నకుమార్ మాట్లాడుతూ గిరిజనులను శాస్త్రీయ వైద్యవిధానాల వైపు మళ్లించడానికి, నాటువైద్యం, చెక్కమందులు, మూఢనమ్మకాలను తొలగించేందుకు, గిరిజన వైద్య పట్ల సమాజంలో నెలకొన్న అభద్రతాభావం, అప నమ్మకాన్ని, భయాన్ని పారద్రోలడం కోసం పీవో దినేష్‌కుమార్ మంచి నిర్ణయం తీసుకొని భార్య విజయకృష్టణ్‌కు స్థానిక ఏరియా ఆసుపత్రిలోనే శస్త్ర చికిత్స చేయించి, పలువురికి ఆదర్శంగా నిలిచారని, ఆసుపత్రి వైద్య సేవల పట్ల విశ్వనీయతను పెంపొందించారన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు రాయుడు, శివరామకృష్ణ, వీరబ్బాయి, సర్పంచ్ నిరంజనీదేవి తదితరులు పాల్గొన్నారు.

డీఏవీ పాఠశాలలో ఎమ్మార్ టీకాలు

మోతుగూడెం: చింతూరు మండలం మోతు గూడెంలోని డీవీఏ పాఠశాలలో గురువారం పలువురు విద్యార్థులకు తట్టు-రూబెల్లా వ్యాక్సిన్లు వేశారు. కార్య క్రమంలో తులసిపాక వైద్యాధికారి డాక్టర్ క్రాంతికిరణ్, డీవీఏ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంవీఈజీఎస్ నాయుడు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



మోతుగూడెం డీవీఏ పాఠశాలలో ఎమ్మార్ టీకాలు వేస్తున్న దృశ్యం

గోండ్వానా రాష్ట్రంతోనే ఆదివాసీల అభివృద్ధి

ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మురళీ

చింతూరు: గోండ్వానా రాష్ట్రం ఏర్పాటుతోనే ఆదివాసీలు అభివృద్ధి సాధ్యపడుతుందని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సోడె మురళీ పేర్కొన్నారు. గురువారం ఆదిమ గురుకుల కళాశాల ప్రాంగణంలో ఏర్పాటుచేసిన సంఘ సమావేశంలో ఆయన మాట్లా డారు. ఒడిసా, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని ఆదివాసీ ప్రాంతాలను కలిపి గోండ్వానా రాష్ట్రంగా ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి నేటి వరకు ఆదివాసీల అభివృద్ధి అనేది ఎక్కడ వేసిన గొంగళి అక్కడనేనన్న చందంగా ఉందన్నారు. ఆదివాసీల అభివృద్ధి కోసం కేటాయిస్తున్న నిధులు క్షేత్ర స్థాయిలో చేరకపోవడమే దీనికి కారణమన్నారు. దీంతో ఆదివాసీలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదగలేకపోతున్నారన్నారు. గురుకుల పాఠశాల, కళాశాలల్లో విధులు నిర్వర్తిస్తున్న ఆదివాసీ కాంట్రాక్టు అధ్యాపకులకు అరకొర వేతనాలు చెల్లిస్తున్నారన్నారు. దీంతో వారి జీవనం కష్టంగా మారిందన్నారు. ఈనెల 11న ఢిల్లీలో నిర్వహించనున్న గోండ్వానా మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పులి వీరయ్య, పూరిగాంధీ, ముత్తయ్య, కుర్సం వీరయ్య, సోడె నాగరాజు, కట్టం మల్లేష్ పాల్గొన్నారు.

విద్యుత్ కోతతో ఇబ్బందులు

అడ్డతీగల: అడ్డతీగలలో రెండు రోజులు నుంచి సమయపాలన లేని విద్యుత్ కోతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అడ్డతీగలకు రంపచోడవరం నుంచి విద్యుత్ సరఫరా అవుతుంది. రంపచోడవరం లైన్లు మరమ్మతు కారణంగా విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రత్తిపాడు లైన్ నుంచి అడ్డతీగల సబ్‌స్టేషన్‌కు విద్యుత్ సరఫరా చేశారు. ఈవిద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడం, లైన్‌లో మరమ్మతులు కారణంగా అడ్డతీగల, రాజవొమ్మంగి, వై.రామవరం మండలాల్లో బుధవారం ఉదయ నుంచి సాయంత్రం 6గంటల వరకు, గురువారం ఉదయం నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడడంతో తీవ్ర ఇక్కట్లకు గురయ్యారు. మరోప్రక్క వసతి గృహాల్లో విద్యుత్ సరఫరా లేక విద్యా ర్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అధి కారులు స్పందించి రంపచోడవరం నుంచి విద్యుత్ సరఫరా పునరుద్ధ రించడానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



మృతుడు అఖిల్

ట్రాక్టరు ఢీ కొని బాలుడి మృతి

రౌతులపూడి: రౌతులపూడి గ్రామశివారు ఏలేరు కాలువ సమీపంలో ట్రాక్టర్, బైక్ ఢీ కొన్నాయి. ఈ సంఘటనలో ఎం.అఖిల్ (9) మృతి చెందినట్టు పోలీసులు, బంధువులు తెలిపారు. కిర్లంపూడి మండలం చిల్లంగికి చెందిన అఖిల్, నూకరాజు రౌతులపూడిలో బంధువుల పెళ్లికి వస్తున్నారు. ఏలేరు కాలువ వద్దకు వచ్చేసరికి బంగారయ్యపేట వెళ్తున్న ట్రాక్టర్ ఢీ కొట్టడంతో అఖిల్ మృతి చెందగా తాత నూకరాజుకు గాయాలయ్యాయి. అన్నవరం ఎస్ఐ పార్థసారధి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగినట్టు సమాచారం. ప్రస్తుతం డ్రైవర్ పరారీలో ఉన్నట్టు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రత్తిపాడు ఏరియాసుపత్రికి తరలించారు.

ప్రమాదవశాత్తు కాల్వలో పడి వీఆర్ఏ మృతి

కొత్తపేట: ప్రమాదవశాత్తు కాలుజారి కాల్వలో పడి పలివెల వీఆర్ఏ పిల్లంగోరు సోమరాజు(51) మృతిచెందినట్టు ఏఎస్ఐ డి.సాంబశివరావు తెలిపారు. బుధవారం రాత్రి బహిర్భూమికని బయటకు వెళ్లిన సోమరాజు ఎంతకీ తిరిగి రాకపోవడంతో అన్ని చోట్లా గాలించారు. గురువారం పలివెల వాటర్‌ట్యాంకు సమీపంలోగల చిన్నకాల్వలో మృతదేహం లభ్యమైనట్టు, కాలుజారి మృతిచెందినట్టు అతడి కుమారుడు దుర్గాప్రసాద్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

వేర్వేరు ఘటనలలో నలుగురికి గాయాలు

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరంలో వేర్వేరు ఘటనలలో నలుగురు గాయపడ్డారు. బొమ్మూరుకు చెందిన బి.శ్యామలరావు అనే ఆటోడ్రైవర్ తన ఆటోలో మోరంపూడి వస్తుండగా చేపల మార్కెట్ వద్ద ఇద్దరు మహిళలు ఆటో ఆపి ఎక్కి కూర్చున్నారు. ఇంతలో అక్కడికి సమీపంలో ఉన్న ఆటో స్టాండ్ డ్రైవర్లు వచ్చి తమ స్టాండ్‌లో ప్రయాణికులకు నువ్వెలా ఎక్కించుకుంటావంటూ శ్యామలరావుతో ఘర్షణకు దిగి కర్రలతో దాడి చేశారు. సీతంపేట మాతృశ్రీకళాశాల బస్సులో డ్రైవరుగా పనిచేస్తున్న కందికట్ల వెంకటేష్‌ను అదేప్రాంతానికి చెందిన కామేష్, గణపతులు దాడి చేసి గాయపర్చారు. స్థానిక క్వారీ సెంటర్‌లో నవీన్ బార్ వద్ద కె.శ్రీను, శామ్యూల్‌ను ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు బీరు సీసాలతో దాడి చేసి గాయపర్చారు. ఆయా ఘటనలలో గాయపడిన వారిని స్థానికులు చికిత్స నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు బొమ్మూరు, త్రీ టౌన్‌పోలీస్‌స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి.


రెండు కోట్ల చేప పిల్లలను పెంచుతాం

జిల్లా మత్స్యశాఖ సహాయ సంచాలకులు కోటేశ్వరరావు



ఏలేరు రిజర్వాయర్‌లో చేప పిల్లలు విడిచిపెడుతున్న జిల్లా, మండల మత్స్యశాఖాధికారులు

ఏలేశ్వరం: జిల్లాలో ఈ ఏడాది 22 మత్స్యకార సహకార కో ఆపరేటివ్ సొసైటీల ద్వారా నీటి వనరుల్లో 2కోట్ల చేప పిల్లలను పెంచి మత్స్య సంపదను అభివృద్ధి చేసేలా చర్యలు చేపట్టామని జిల్లా మత్స్యశాఖ సహాయ సంచాలకులు పి. కోటేశ్వరరావు తెలిపారు. గురువారం ఆయన పలువురు మత్స్యశాఖాధికారులతో కలిసి ఏలేరు రిజర్వాయర్‌ను సందర్శించారు. కో ఆపరేటివ్ సొసైటీలకు చెందిన మత్స్యకారులు కేజ్ కల్చర్ విధానంలో చేపడుతున్న చేప పిల్లల పెంపకం, ఉత్పత్తి కేంద్రాలను పరిశీలించారు. కేజ్ కల్చర్ కేంద్రంలో పెంపకం నిమిత్తం మత్స్యకారులకు 4 లక్షల చేప పిల్లలు పంపిణీ చేసి ప్రాజెక్టు నీటిలో విడిచిపెట్టారు. అనంతరం మత్స్యసంపద అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహం, పథకాలు, రాయితీలపై మత్స్యకారులకు అవగాహన కల్పించారు. జిల్లాలో ఏలేరు, ధవళేశ్వరం గోదావరి, ఆనకట్టలతోపాటు గ్రామాల్లో ఉన్న నీటివనరుల ద్వారా చేపపిల్లల పెంపకం చేపట్టి మత్స్యకారులకు ఆర్థికంగా ఉపాధి కల్పించే చర్యలు చేపట్టామన్నారు. దీనిలో భాగంగా చేపనారు ఉచితంగా అందించి ప్రోత్సహిస్తున్నామన్నారు. లైసెన్సు పొందిన మత్స్యకారులతోపాటు కో ఆపరేటివ్ సొసైటీల ద్వారా రెండు పద్ధతుల్లో మత్స్యసంపద అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామన్నారు. ఏలేరు రిజర్వాయర్ లోనే రూ.కోటితో కేజ్ కల్చర్ విధానంలో చేప పిల్లల పెంపకాన్ని చేపట్టామన్నారు. కార్యక్రమంలో రామకృష్ణ, ఎ.సునీత, శ్రీనివాసరావు, పి.సత్యనారాయణ, పి.రమణ, మత్స్యకార సహకార సంఘం నాయకులు పాల్గొన్నారు.



ఈవోకు విరాళం అందిస్తున్న దాత

అన్నదాన పథకానికి రూ.రెండు లక్షల విరాళాలు

అన్నవరం: సత్యదేవుని నిత్య అన్నదాన పథకానికి గురువారం ఇద్దరు భక్తులు రూ.రెండు లక్షలు విరాళంగా అందించారు. కాకినాడకు చెందిన బి.నారాయణరావు రూ.1,01,116ను ఈవో జగన్నాథరావుకు అందజేశారు. హైదరాబాద్‌కు చెందిన చలమలశెట్టి అనిల్‌కుమార్ రూ.లక్ష విరాళంగా అందజేశారు. నారాయణరావు ఇచ్చిన విరాళంపై వడ్డీతో ప్రతీయేటా నవంబరు 23న మట్ట శివరామనరసింహమూర్తి, లక్ష్మీరాఘవమ్మ పేరున అన్నదానం జరిపించాలని కోరారు.

మద్యం బాబులు ఇద్దరి జైలు శిక్ష

8మందికి జరిమానా

రాజమహేంద్రవరం సిటీ: మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ఇద్దరికి జైలు శిక్ష విధించారు. ట్రాఫిక్ డీఎస్పీ వైవీ రమణకుమార్ ఆధ్వర్యంలో సీఐలు చింతా సూరిబాబు, బాజిలాల్ సిబ్బంది కలిసి నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 11మంది మందుబాబులను అదుపులోకి తీసుకున్నారు. వీరిని కోర్టులో హాజరుపర్చగా రాజమహేంద్రవరం ఫస్ట్ స్పెషల్ సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ గరిమెళ్ల నర్సింహారావు నిందితుల్లో 8మందికి ఒక్కొక్కరికి రూ.2వేల చొప్పున జరిమానా విధించారు. ఒకరికి రూ.500 విధించారు. మద్యంతాగి వాహనాలు నడుపుతున్న క్వారీ సెంటరుకు చెందిన ఆటోడ్రైవర్ కలుపాక సురేష్‌కు ఐదు రోజుల జైలుశిక్ష, రూ.వెయ్యి జరిమానా, వెస్టు బెంగాల్‌కు చెందిన లారీడ్రైవర్ బిపాల్ చక్రబర్తికి వారంరోజుల జైలుశిక్ష రూ.వెయ్యి జరిమానా విధించారు.

గంజాయి కేసులో ఇద్దరికి పదేళ్ల జైలు, రూ.లక్ష జరిమానా

మారేడుమిల్లి: ఏజెన్సీ ఎగువ ప్రాంతం నుంచి ఇతర రాష్ట్రాలకు గంజాయి అక్రమ రవాణాకు పాల్పడిన ఇద్దరికి పదేళ్ల జైలు శిక్ష, రూ. లక్ష జరిమానా విధిస్తూ రాజమహేంద్రవరం మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఎ.వి.రవీంద్రబాబు తీర్పునిచ్చారు. 2016 జనవరి 25న మారేడుమిల్లి గ్రామ శివారులో అప్పటి ఇన్ చార్జి సీఐ గీతారామకృష్ణ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. వాహనంలో 80 కిలోల గంజాయిని తరలిస్తున్న వరంగల్ జిల్లా నర్సాపేటకు చెందిన అజ్మీర వీరన్న, నెల్లూరి రాంబాబులను అరెస్టు చేసి కోర్టుకు తరలించారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.శేషయ్య వాదించగా నేర నిరూపణ కావడంతో న్యాయమూర్తి రవీంద్రబాబు నిందితులకు గురువారం శిక్షను ఖరారు చేస్తూ తీర్పును వెల్లడించినట్టు మారేడుమిల్లి ఎస్ఐ తులసీరామ్ తెలిపారు.



ఇన్ స్పైర్‌కు ఎంపికైన విద్యార్థులు వీరే

'ఇన్ స్పైర్'కు ముగ్గురి ఎంపిక

మండపేట: కేంద్రప్రభుత్వం ఇచ్చే ఇన్ స్పైర్ స్కాలర్‌షిప్‌లకు మండపేటలోని విద్యావికాస్ కాలేజీలో ఇంటర్‌లోమంచి మార్కులు సాధించిన ముగ్గురు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ కె.వి.సత్యనారాయణ తెలిపారు. ఇంటర్‌లో ఇద్దు గంటి లక్ష్మణరాజు ఎంపీసీలో 988 మార్కులు, బేతా రాజశేఖర్ 985, సుంకర నాగేంద్రకుమార్ 986 సాధించారు. ఏ టా ఒక్కో విద్యార్థికి రూ.80వేలు వంతున ఐదేళ్ల పాటు ఉపకారవేతనాన్ని అందించనున్నారు. ఆ విద్యార్థులను ప్రిన్సిపాల్‌తోపాటు అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

కొట్లాటపై కేసు నమోదు

గోకవరం: కొట్లాటపై గోకవరం పోలీస్ స్టేషన్‌లో గురువారం కేసు నమోదైంది. మండలంలోని కొత్తపల్లికి చెందిన కర్రి కృష్ణకు గింజల రాంబాబు, సారెంపల్లి సాయి మధ్య పొలం విషయంలో చాలాకాలం నుంచి వివాదం ఉంది. గత నెల 31న రాంబాబు, సాయి వివాదానికి కారణమైన పొలాన్ని దున్నిస్తుండగా కృష్ణ అడ్డుకున్నాడు. ఆ సమయంలో ఏర్పడిన ఘర్షణలో కృష్ణపై రాం బాబు, సాయి దాడిచేసి గాయపర్చారు. కృష్ణను చికిత్స నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. జరిగిన ఘటనపై అందిన ఫిర్యాదుమేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ టి.వెంకటసురేష్ తెలిపారు.

తమ్ముడి పీకపై అద్దం పెంకుతో దాడి


రాజమహేంద్రవరం సిటీ: మద్యం మత్తులో సొంత తమ్ముడి పీకపై అద్దంపెంకుతో అన్నయ్య దాడి చేసినట్టు త్రీ టౌన్‌పోలీసులు తెలిపారు. లింగంపేటకు చెందిన మామిడి ప్రసాద్ సెల్‌షాపు నిర్వహిస్తుంటాడు. గురువారం ఇంట్లో తన అన్నయ్య శ్రీను, తండ్రి నాగేశ్వరరావు మధ్య గొడవ జరుగుతుండగా మధ్యలోకి వెళ్లి వారించబోయిన తమ్ముడు ప్రసాద్‌పై అద్దంపెంకుతో పీకపై శ్రీను దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన ప్రసాద్‌ను బంధువులు చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈమేరకు త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ముగిసిన మావోయిస్టు వారోత్సవాలు

చింతూరు: మావోయిస్టు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు గురువారంతో ముగిశాయి. జూలై 28 నుంచి ఆగస్టు మూడు వరకు మావోయిస్టు అమరవీరుల సంస్మరణ సభలు జరుపుకుందామంటూ మావోయిస్టులు పలు ప్రదేశాల్లో కరపత్రాలతో పిలుపునిచ్చారు. పోలీసులు అప్రమత్తమయ్యారు. విలీన మండలాల్లో పోలీసులు వారోత్సవాలు ప్రారంభమైన నాటి నుంచి వాహన తనిఖీలు ముమ్మరం చేశారు. మావోయిస్టులు ఎటువంటి విధ్వంసకర సంఘటనలకు పాల్పడలేదు. వాస్తవానికి ఈఏడాది ఫిబ్రవరి 26 రాత్రి చింతూరు మండలం కొత్తూరు పరిసర ప్రాంతంలోని విజయవాడ - జగదల్‌పూర్ జాతీయ రహదారిపై భారీ ఎత్తున మందుపాతర అమర్చేందుకు మావోయిస్టులు రంగం సిద్ధం చేసుకున్నారు. అంతకు ముందు పలుమార్లు ఇదే మండలంలోని ఏడుగురాళ్ళపల్లి - మల్లెంపేటల మధ్య పోలీసులను లక్ష్యంగా చేసుకుని మందుపాతర్లు అమర్చారు. ఈ తంతు వారంలో ఒకమారు జరిగేది. ఈ విషయం పసిగట్టిన పోలీసులు ఆయా మందుపాతర్లను నిర్వీర్యం చేసేవారు. పోలీసులకు ఇన్‌ఫార్మర్లుగా వ్యవహరిస్తున్నారని చింతూరు మండలంలోని పలువురిని మావోయిస్టులు హత్య చేశారు. అప్పటి వరకు ఏడుగురాళ్ళపల్లి - మల్లెంపేట రహదారికే మందుపాతర్లను అమర్చే విషయంలో పరిమితమైన మావోయిస్టులు ఓ అడుగు ముందుకేసి చింతూరు - భద్రాచలం మధ్య (విజయవాడ - జగదల్‌పూర్ జాతీయరహదారి) ఫిబ్రవరి 26 రాత్రి మావోయిస్టుదళ నాయకుడైన కాక కన్నయ్య నేతృత్వంలో మందుపాతర అమర్చే ప్రయత్నం చేయడం కాగా ఆ మందు పాతర అకస్మాత్తుగా పేలి ఒక మావోయిస్టు అక్కడికక్కడే మృతి చెందడంతోపాటు కాక కన్నయ్య తీవ్రగాయాల పాలవడం తెల్సిందే. విషయం తెలుసుకున్న పోలీసులు మావోయిస్టు మృత దేహంతోపాటుతీవ్రంగా గాయపడిన కాక కన్నయ్యను అదుపులోకి తీసుకుని చికిత్స చేయించారు. అప్పటినుంచి విలీన మండలాల్లో మావోయిస్టుల కార్యకలాపాలు ఎక్కడా కానరాలేదు.

● **తిరిగి వారోత్సవాలతో ఉనికి**

మందుపాతర పేలడం, ఒక మావోయిస్టు మృతి చెందడం, మరో మావోయిస్టు కాక కన్నయ్య తీవ్రంగా గాయపడి పోలీసులకు చిక్కడంతో స్తబ్దుగా మారిన మావోయిస్టులు వారం క్రితం తిరిగి మావోయిస్టు అమర వీరుల సంస్మరణ సభల నిర్వహణ నేపథ్యంలో చింతూరు మండలంలో ఉనికి చాటుకున్నారు. ఈక్రమంలో సంస్మరణ సభలు జరుపుకోవాలని పలు ప్రదేశాలలో కరపత్రాలు విడుదల చేశారు.



మావోయిస్టులు విడుదల చేసిన కరపత్రం

● **ప్రతిగా పోలీసుల పోస్టర్లు**

ఈ నెల మూడు వరకు మావోయిస్టు అమరవీరుల వారోత్సవాలను జరుపుకోవాలంటూ మావోయిస్టులు కరపత్రాలు విడిచిన విషయం తెల్సిందే. అదే సమయంలో మావోయిస్టులు సాధించిందేమిటని, హత్యలు చేయడమే సిద్ధాంతమా అంటూ పోలీసులతో ప్రతిగా పోస్టర్లు వెలిశాయి.

'పురుషోత్తపట్నం' పనులు అడ్డగింత

● పైప్‌లైన్‌ ఏర్పాటు పనులపై రైతుల తీవ్ర అభ్యంతరం

● పొలాలు ముంపునకు గురవుతాయని ఆవేదన



పనులు అడ్డుకున్న రైతులు

సీతానగరం: రామచంద్రపురం వద్ద జరుగుతున్న పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం పైప్‌లైన్‌ పనులను గురువారం రైతులు అడ్డగించారు..పురుషోత్తపట్నం, రామచంద్రపురం గ్రామాలకు చెందిన సుమారు 450 ఎకరాల భూమి సాగుకు పనికి రాకుండా పోతోందని ఎన్నిసార్లు అధికారులకు, పైప్‌లైన్‌ సిబ్బందికి చెప్పినా చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని రైతులు అన్నారు. దీనిపై బుధవారం రాత్రి సీతానగరం పోలీస్‌స్టేషన్‌లో రైతులు ఫిర్యాదు చేశారు. తమను మోసగించి పనులు చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గురువారం రామచంద్రపురం వద్ద జరుగుతున్న పురుషోత్త పట్నం ప్రాజెక్టు పైప్‌లైన్‌ పనులను అడ్డగించారు. ఎస్‌ఐ వెంకటేశ్వరరావు అక్కడకు చేరుకుని అధికారులతో మాట్లాడారు. రైతుల సమస్యలను ఎలా పరిష్కరిస్తారని ప్రశ్నించారు. రైతుల మాటే తమ మాట అని అధికారులు చెప్పారు. దీంతో రైతులను ఎస్‌ఐ అడగగా పైప్‌లైన్‌ 3 అడుగుల లోతులో ఏర్పాటు చేస్తామని ముందు చెప్పి ఇప్పుడు భూమికి 4 అడుగుల ఎత్తున ఏర్పాటు చేస్తున్నారన్నారు. దీని వల్ల గ్రామంలో నీరు నిలిచిపోతుందని ప్రవాహం ఉండదని చెప్పారు. ఒక పక్క నీరు వెళ్లే మార్గంలేక సుమారు 300 ఎకరాలు ముంపునకు గురవుతాయన్నారు. అవతలి పక్క తూరలు దాటి నీరువెళ్ళక మరో 250 ఎకరాల్లో ఊడ్పులు లేకుండా పోయాయన్నారు. సమస్యలను పరిష్కరించి అప్పుడు పనులు చేసుకోవాలని ఇలాగే గాలికి వదిలేసి పనులు చేసుకుపోతుంటే చూస్తూ ఊరుకోమని పనులు అడ్డుకుంటామని రైతులు హెచ్చరించారు. చల్లమళ్ళ విజయభాస్కరరావు, నందిపాటి ఉదయభాస్కరరావు, కలగర బాలకృష్ణ, కలవచర్ల ప్రసాద్, కోడేబత్తుల వరప్రసాద్, కలగర సర్వారాయుడు కూచిపూడి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ గృహ నిర్మాణ ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలి

కలెక్టర్ కార్తికేయమిశ్రా



సమీక్ష నిర్వహిస్తున్నకలెక్టర్

రంపచోడవరం: తూర్పు ఏజెన్సీలోని రెండు ఐటీడీఏల పరిధిలో చేపట్టిన ఎన్టీఆర్ గ్రామీణ గృహ నిర్మాణాలను త్వరితగతిన నూరు శాతం గ్రౌండింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా గృహ నిర్మాణ సంస్థ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. స్థానిక పీఎంఆర్‌సీలో రెండు ఐటీడీఏల పీవోలు ఏఎస్ దినేష్‌కుమార్, జి.చిన్నబాబు, గృహ నిర్మాణ సంస్థ ఇంజనీరింగ్ అధికారులతో ఎన్టీఆర్ గ్రామీణ గృహ నిర్మాణాలు, పీవీటీజీల గృహనిర్మాణాల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా 2017-18, 2018-19 సంవత్సరాలకు కలిపి 2200 గృహాలు మంజూరు అయ్యాయని అన్నారు. వాటికి పరిపాలన ఆమోదం పొందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అన్ని గృహాలను త్వరితగతిన నిర్మించాలన్నారు. అన్ని గృహ నిర్మాణాలకు జియో ట్యాగింగ్ చేయాలన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళ మృతి

అమలాపురంటౌన్: వెనుక వైపు నుంచి ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో అల్లవరం మండలం కొమరగిరిపట్నానికి చెందిన పెచ్చెట్టి భూలక్ష్మి(53) అక్కడికక్కడే మృతిచెందింది. భూలక్ష్మి భర్త వెంకటేశ్వరరావుతో కలిసి మోటార్‌సైకిల్‌పై గురువారం మధ్యాహ్నం అమలాపురం వచ్చారు. తిరిగి స్థానిక పుల్లయ్య రామాలయం సెంటర్ నుంచి ఎర్రవంతెన వైపు మోటార్‌సైకిల్‌పై వెళుతుండగా అమలాపురం నుంచి వైజాగ్ వెళుతున్న ఆర్టీసీ బస్సు వెనుక నుంచి వేగంగా వచ్చి మోటార్‌సైకిల్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో భూలక్ష్మి అక్కడికక్కడే మృతిచెందింది. స్థానిక పాఠశాలలో డ్రైవర్‌గా పనిచేస్తున్న భర్త వెంకటేశ్వరరావు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. భూలక్ష్మి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అమలాపురం ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్టు పట్టణ సీఐ వైఆర్‌కే శ్రీనివాస్ తెలిపారు.

ఆటో బోల్తా: డ్రైవర్‌కు తీవ్రగాయాలు



ఉప్పలగుప్తం: గొల్లవిల్లి-ఉప్పూడి రహదారి పరిధిలో సన్నవిల్లి సత్తెమ్మ ఆలయం సమీపంలో గురువార ఆటో అదుపు తప్పి తిరగబడింది. డ్రైవర్‌కు తీవ్రగాయాలయ్యాయి. ఆటోలో ప్రయాణికులు ఎవరూ లేరు. ఆటో డ్రైవర్‌ను అమలాపురం ఆస్పత్రికి తరలించారు.

ఆరో తేదీన సైకాలజిస్టుల కోసం జాతీయ స్థాయి శిక్షణ శిబిరం

దివాన్‌చెరువు: మానసిక సమస్యల పరిష్కారానికి సంబంధించి సైకాలజిస్టులకు వృత్తి నైపుణ్యాన్ని అందించేందుకు ఈ నెల 6వ తేదీన జాతీయ స్థాయి శిక్షణా శిబిరం నిర్వహిస్తున్నట్టు ప్రోగ్రెసిక్ సైకాలజిస్టుల అసోసియేషన్-ఇండియా-రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వి.జనార్దనం గురువారం తెలిపారు. విజయవాడలోని హోటల్ ఐలాపురంలో ఒకరోజు జరిగే ఈ శిక్షణా కార్యక్రమంలో ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన సైకాలజిస్టులు కూడా పాల్గొంటారన్నారు. వివిధ రూపాలలో ఎదురవుతున్న ఒత్తిడి మూలంగా మానసిక సమస్యలకు గురవుతున్న ప్రజలకు ఏ విధంగా కౌన్సిలింగ్ ఇవ్వాలో ఆచరణాత్మకంగా శిక్షణ ఇస్తామన్నారు. వివిధ స్వచ్ఛంద సంస్థలు ద్వారా పలు అంశాలపై ప్రజలకు కౌన్సిలింగ్ కార్యక్రమాలను నిర్వహించే సంఘ సేవకులకు కూడా ఈ శిక్షణా శిబిరంలో పాల్గొనే అవకాశం ఇస్తామన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొనాలనుకునే ఆసక్తిపరులు ఆరోజు ఉదయం 9 గంటలకు శిక్షణా శిబిరం జరిగే వేదిక వద్ద హాజరుకావాలని కోరారు.



కడియపులంక (పువ్వుల మార్కెట్)

కళ..కళ..

చామంతి కిలో రూ. 450, మల్లెలు కిలో రూ. 800

కడియం: శ్రావణమాసంలో రెండో శుక్రవారం లక్ష్మీదేవిని పూజిస్తే సకల ఐశ్వర్యాలు, సౌభాగ్యాలు కలుగుతాయని భక్తుల నమ్మకం. అటువంటి శ్రావణశుక్రవారం పూజలో పువ్వులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని చెప్పవచ్చు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు నిత్యం పువ్వులు ఎగుమతి అయ్యే కడియపులంక పువ్వులమార్కెట్ శ్రావణమాసంలో రెండో శుక్రవారం రాకతో అటు కొనుగోలుదారులు, ఇటు రైతులు, మరో వైపు వ్యాపారులతో బిజీబిజీగా కళకళ లాడుతోంది. నిన్నటి వరకు సామాన్యంగా ఉన్న పువ్వుల ధరలు ఒక్కసారిగా రెండు నుండి మూడింతలు పెరిగాయి. దీనితో రైతులు ఆనందోత్సాహాలు వ్యక్తం చేస్తున్నారు. శ్రావణమాసం మొదటి శుక్రవారం కంటే ఈ రెండో శుక్రవారం పువ్వుల ధరలు భాగున్నాయని వ్యాపారులు,రైతులు అంటున్నారు.

శ్రావణమాసంలో ఈ మార్కెట్‌కు బంతి, చామంతి వంటి పూలను కర్ణాటక, కేరళ వంటి ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకుంటారు. మిగిలిన పువ్వులు ఈ ప్రాంతంలోనే పండిస్తారు. శ్రావణమాసంలో చామంతి పువ్వులను ఇతర ప్రాంతాల నుంచి వందలాది టన్నులలో పువ్వుల రైతులు దిగుమతి చేసుకుంటారని పువ్వుల వ్యాపారులు చెబుతున్నారు.

పువ్వుల ధరలు ఇలా ఉన్నాయి..



	కిలో...(రూపాయల్లో)
చామంతి	400 - 450
బంతి	150
ఎల్లో బంతి	60-70
కలకత్తాబంతి	100-120
మేరీగోల్డ్ బంతి	200
వైట్ చామంతి	250
కాగడాలు	500
లిల్లీ	200
జాజులు	700
మల్లెలు	800
గులాబీ	100 (100 పువ్వులు)
హైబ్రీడ్‌గులాబీ	170 (20 పువ్వులు)
కనకంబరం	130-150 (ఒక బారు)





కడియపు లంక పువ్వుల మార్కెట్

ఇక్కడ నుంచే ఎగుమతులు..

రాష్ట్రంలో పలు ప్రాంతాలకు కడియపు లంక నుంచి పువ్వులు ఎగుమతులవుతాయి. రెండు రోజులుగా విపరీతమైన డిమాండ్ ఉండటంతో ఇటు నుంచి ఇటే ఇతర జిల్లాలకు వెళ్లిపోతున్నాయి. అందువల్ల మన జిల్లాలో తగినంత సరఫరా లేకపోవడంతో పువ్వుల ధరలు చుక్కలనంటుతున్నాయి..దీంతో సామాన్యులు గగ్గోలు పెడుతున్నారు.చామంతి పువ్వులైతే నాలుగు రూ.20 తీసుకుంటున్నారు. పంట పూర్తిస్థాయిలో దిగుబడులు లేకపోవడంతో ఉన్నవాటికి విపరీతమైన డిమాండ్ ఉంది. వరలక్ష్మీ వ్రతంతో చామంతి పువ్వులతో పూజించనిదే..నిండుదనం రాదని మహిళా భక్తుల విశ్వాసం. గులాబీలు ఒకటీ రూ.5కి తక్కువ ఇవ్వడం లేదు. కనకాంబరాలు మూర రూ.50 పైనే పలుకుతోంది. ఇక అమ్మవారికి ప్రీతిపా త్రమైన కలువ పువ్వులు విరివిగానే దొరుకుతున్నా..అవి కూడా ఒకటీ రూ.5 -10కి విక్రయి స్తున్నారు. ప్రత్యేక పూజల సందర్భంలో కడియం మండలం కూడా ప్రత్యేకతను చాటుకుంటూనే ఉంటుంది.

కాకినాడలో.. మార్కెట్ కిటకిట



రాజమహేంద్రవరంలో రద్దీ





పత్రీ పుష్పం సిద్ధం (మండపేటలో)

పత్రీ

'ధన'లక్ష్మీ వ్రతం

నేడు శ్రావణ శుక్రవారం ☆ పవిత్ర వరలక్ష్మీ వ్రతం ☆ సిరుల తల్లికి ప్రత్యేక పూజలు

కాకినాడ సిటీ, పెద్దాపురం రూరల్

శ్రావణ శుక్రవారం మహిళలకు ఎంతో ప్రత్యేకం.లక్ష్మీదేవిని చక్కగా అలంకరించి పూజించి తమ మాంగళ్య బలం పది కాలాలు నిలవాలని కోరుకుంటూ వరలక్ష్మీ వ్రతాన్ని ఎంతో నిష్ఠతో ఇష్ఠతో చేస్తారు.

చాతుర్మాసాలలో శ్రావణమాసం పేరేలా వచ్చింది.. చాతుర్మాసంలో వచ్చే పర్వదినాల్లో ఒక ముఖ్యమైన పర్వదినం శ్రావణ పౌర్ణిమ. తొలి ఏకాదశితో ప్రాంభమై నాలుగుమాసాల కాలం చాతుర్మాసం.ఆ సందర్భంగా ఆచరించే వ్రతం చాతుర్మాస వ్రతం. చైత్ర మాసం మొదలు పన్నెండు నెలల్లో ఐదో నెల శ్రావణమాసం. మా అంటే చంద్రుడు అని అర్థం. పూర్ణ చంద్రునితో కూడుకుని ఉన్న తిథి పూర్ణిమ తిథి. ఈరోజున చంద్రుడు ఏనక్షత్రంలో ఉంటాడో దానితో మాస నామం ఏర్పడుతుంది. ఈనెలలో పూర్ణిమనాడు శ్రవణ నక్షత్రం ఉంటుంది. అందువల్ల శ్రావణ మాసం అని పేరు వచ్చింది.

ఈ మాసం ఎంతో పవిత్రమైనది. శ్రీ మహావిష్ణువు జన్మనక్షత్రమైన శ్రావణ నక్షత్రంలో వచ్చే శ్రావణ మాసంలో పూజలు, వ్రతాలు ఆచరిస్తారు. తద్వారా మంచి ఫలితాలు వస్తాయన్నది భక్తుల విశ్వాసం. నమ్మకం, సర్వ సంపదలకు లక్ష్మీదేవి నిలయం. అష్టలక్ష్ముల్లో వరలక్ష్మీకి ప్రత్యేకత ఉంది. అన్ని పూజల కంటే వరలక్ష్మీ పూజ సర్వశుభాలకు, అష్టఐశ్వర్యాలను కలిగిస్తుందని ప్రతీతి. శ్రావణమాసంలో లక్ష్మీదేవిని పూజించి వ్రతం ఆచరించడం వల్ల తల్లి కరుణిస్తుందనేది భక్తకోటి విశ్వాసం. సుఖ, సంతోషాలు,సకల సంపదలతో తులతూగుతారని పురాణాలు చెబుతున్నాయి.

పురాణ వైశిష్ట్యం

'దేవా... భూలోకంలో మహిళలు ఏ వ్రతం ఆచరిస్తే సకల ఐశ్వర్యాలు, పుత్రపౌత్రాదులు పొందుతారో ఆనతి ఇవ్వమని పార్వతీ దేవి పరమేశ్వరుడిని కోరినట్లు స్కంధ పురాణంలో ఉంది. దానికి పరమేశ్వరుడి ఓ కాత్యాయిని.. మహిళలు వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరిస్తే సకల సౌభాగ్యాలు, పుత్రపౌత్రాభివృద్ధి చెందుతారని ఆ కథ విధానం వివరిస్తాడు.

పూర్వ మగద దేశంలోని కుండినం పట్టణంలో చారుమతి అనే ఇల్లాలు భర్త పట్ల ఆదరణ, అత్తమామల పట్ల గౌరవభావంతో మెలుగుతూ ఉత్తమ ఇల్లాలుగా తన బాధ్యతన్ని నిర్వహిస్తుండేది. మహాలక్ష్మీదేవి పట్ల ఎంతో భక్తి శ్రద్ధలు కలిగి ఉండేది. అమ్మవారిని త్రికరణ శుద్ధిగా అనునిత్యం పూజిస్తుండేది. ఆ మహాపతివ్రత పట్ల వరలక్ష్మీదేవికి అనుగ్రహం కలిగి స్వప్నంలో దర్శనమిస్తుంది. శ్రావణ శుక్ల పౌర్ణమికు ముందు వచ్చే శుక్రవారం తనను ఆరాధిస్తే కోరిన వరాలన్నీ ఇస్తానని చారుమతికి వరమిస్తుంది. అమ్మ ఆదేశానుసారం వరలక్ష్మీవ్రతాన్ని ఆచరించి చారుమతి సమస్త సిరి సంపదలను అందుకుంది. ఈ కథ ఈశ్వరుడు పార్వతీదేవికి వివరించాడు.

వరలక్ష్మీవ్రతం విశిష్టత... ఇతర లక్ష్మీ పూజల కంటే వరలక్ష్మి పూజ శ్రేష్టమని పండితులు చెబుతారు. శ్రీహరికి ఇష్టమైంది. శ్రీ మహావిష్ణువుకి ప్రీతికరమైనది, సర్వమంగళ సంప్రాప్తి కోసం, సకలాభిష్టాల కోసం, నిత్యసుమంగళిగా తాము వర్ధిల్లాలని పుణ్యస్త్రీలు ఈ వ్రతాలు ఆచరిస్తారు. సకల శుభకరమైన సన్మంగళదాయకమైన వరలక్ష్మీ దేవి పూజ జగదానందకరమైందని భక్తులు ప్రగాఢ విశ్వాసం.



అన్నవరంలో మహాలక్ష్మి అలంకారంలో వనదుర్గమ్మ



కమలాలు (మండపేటలో)



అన్ని రకాల పువ్వులూ ఉన్నాయి..ధరలు అలాగే మండిపోయాయి..



మొక్కజొన్న పొత్తులు సిద్ధం



అన్ని రకాల పండ్లు రెడీ (కిర్లంపూడిలో)



అన్ని రకాల పత్రి, జామకాయలు లభ్యం (సామర్లకోటలో)

వ్రత విధానం..



దేశవాళీ అరటి పండ్లకు డిమాండ్

ప్రార్థన

నమోస్తేస్తు మహామాయే, శ్రీ పీఠేసురపూజితే,
శంఖచక్రగధాహస్తే, మహాలక్ష్మీ నమోస్తుతే,
యాదేవి సర్వభూతేషు 'లక్ష్మీ' రూపేణ సంస్థితా
నమస్తస్యై నమస్తస్యై నమస్తస్యై నమస్తస్యై
నమోనమః

వ్రత విధానం... వరలక్ష్మీ వ్రతం రోజున మహిళలు వేకువజామున నిద్రలేచి ఇళ్ళు, వాకిళ్ళు కడిగి ముగ్గులు పెట్టుకోవాలి. గుమ్మాలను మంగళ తోరణాలతో అలంకరించుకోవాలి. గడపలకు పసుపురాసి కుంకుమ బొట్లు పెట్టుకోవాలి. ఇంట్లో తూర్పుదిక్కున మండపం ఏర్పాటు చేయాలి. మండపం వెనుకవైపుగా లక్ష్మీ దేవి అమ్మవారి చిత్రపటాన్ని లేదా యథాశక్తి స్వర్ణ, రజిత మరేదైనా లోహాలతో చేసిన విగ్రహాన్ని ఉంచాలి. తొలుత పసుపుతో చేసిన గణపతిని పూజించి కలశంలోనికి దేవిని ఆవాహనం చేయాలి. షాడశోపచారాలు సమర్పించాలి. తర్వాత పూజ చేయాలి. దాని తర్వాత లక్ష్మీ అష్టోత్తర శతనామ పూజలతో నామాలు చదివి, ధూప, దీపం నైవేద్యాలు, తాంబూలాలు సమర్పించాలి. మంగళహారతి ఇవ్వాలి. తోరగ్రంధి పూజ చేసి తోరబంధన మంత్రం పఠిస్తూ సవ సూత్రాన్ని కుడిచేతికి కట్టుకోవాలి.పిండి వంటలు, పండ్లు మొదలైన వాటిని అమ్మవారికి సమర్పించి చివరిగా వాయినదాన మంత్రం పఠిస్తూ ముత్తైదువులకు తాంబూలాలు అందివ్వాలి.

వరలక్ష్మీ వ్రతం-వైద్యరహస్యాలు

శ్రావణమాసంలో ఆచరించే నోముల్లో అనేక అర్థాలు, పరమార్థాలుంటాయి. వాటితో పాటు వైద్యపరమైన రహస్యాలు కూడా దాగి ఉన్నాయంటున్నారు పండితులు. ఈ వ్రతంలో ప్రధానంగా వాడే పసుపు, కుంకుమలు శుభప్రదాలే కాకుండా ఆరోగ్యదాయకంగా కూడా పసుపు పవిత్రకు, శుభానికి చిహ్నం. పసుపు అందాన్ని, ఆరోగ్యాన్ని పెంపొందింప చేస్తుంది. పసుపులో క్రిమిసంహారక లక్షణాలు, ఔషధగుణాలు పుష్కలంగా ఉన్నాయి. శ్రావణమాసంలో నోములు నోచుకునే వారు నానబెట్టిన శనగలను తొటి వారికి వాయినాలుగా ఇస్తారు. మొలకెత్తిన శనగల్లో పోషక విలువలు ఉంటాయి,వీటిలో విటమిన్-ఎ, బీ కాంప్లెక్స్, సీ, ఈ వంటి విటమిన్లు ఉంటాయి.

వరలక్ష్మి వ్రతాన్ని భక్తి శ్రద్దలతో చేసుకునేందుకు జిల్లావాసులు సింసిద్ధులయ్యారు. దేవాలయాలను పరిశుభ్రం చేస్తున్నారు.ఇళ్ళు వాకిట్లు శుభ్రం చేసుకుంటున్నారు. మార్కెట్లు కిటకిటలాడుతున్నాయి. అన్ని వర్గాలవారు ఆధ్యాత్మికతతో శ్రద్ధాశక్తులను కనబరుస్తున్నారు. వరలక్ష్మీ వ్రతానికి ప్రధాన వస్తువు బంగారం, దీంతో బంగారు షాపులు కొనుగోలు దారులతో కిట కిలాడుతున్నాయి. వస్త్ర, కిరాణా, మిఠాయి దుకాణాల్లో కూడా అంతేస్థాలో ఉన్నాయి. ఆధ్యాత్మిక శ్రావణ శోభ జిల్లాంతటా నెలకొంది.

ఉన్నవాళ్లు, లేనివాళ్లు అనే తరతమ భేదం లేకుండా అందరూ వరలక్ష్మీ వ్రతాన్ని ఉన్నంతలో ఘనంగా చేసేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు.



పిఠాపురం పాదగయ పుష్కరిణిలో స్నానాలు ఆచరిస్తున్న భక్తులు

పాదగయకు పోటెత్తిన భక్తులు

పిఠాపురం: పట్టణంలోని పాదగయ క్షేత్రానికి భక్తులు పోటెత్తారు. ఇళ్ల వద్ద వరలక్ష్మి వ్రతం ఆచరించే మహిళలు పాదగయ పుష్కరణిలో పుణ్యస్నానాలు ఆచరించారు. గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకూ భక్తులరద్దీ కొనసాగింది. స్నానాలు ఆచరించిన భక్తులు కుక్కుటేశ్వరస్వామి, దత్తాత్రేయస్వామి, రాజరాజేశ్వరీదేవి, పురుహుతికా అమ్మవార్లను దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఆలయంలో దీపాలు వెలిగించి ప్రార్థనలు జరిపారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కొండేపూడి ప్రకాష్, ఈవో చందక దారబాబుల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు.

మహాలక్ష్మి అలంకారంలో వనదుర్గమ్మ

అన్నవరం: రత్నగిరి వనదేవతగా పూజలందుకుంటున్న వనదుర్గమ్మ జాతర మహోత్సవాలో భాగంగా గురువారం అ మ్మవారు మహాలక్ష్మిగా భక్తులకు దర్శన మిచ్చారు. అష్టైశ్వరాలు ప్రసాదించే మహా లక్ష్మిని భక్తులు దర్శించుకున్నారు. ఆలయంలో ఉదయం పారాయణలు, జపములు నిర్వహించగా సాయంత్రం లక్ష కుంకుమార్చలను రుత్విక్‌లు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.



అందమైన (ఖరీదైన) దండలు రెడీ

మండిన ధరలు..మధ్య తరగతి గగ్గోలు

నాగమల్లితోట జంక్షన్: ఈసారి ఎవరూ ఊహించని రీతిలో ధరలు ఆకాశాన్నంటాయి. చీరలు, బంగారం పక్కన పెడితే..కేవలం పూజ సామగ్రి, పిండి వంటల కోసం ఒక మధ్య తరగతి వారికి రూ.1000 నుంచి రూ.1500 ఖర్చయ్యింది. ఇక సామాన్య జనం మాత్రం పది రూపాయలకి రెండు చామంతి పువ్వులు ఇలా కొనుక్కుంటున్నారు. రూ.50 పువ్వులు, రూ.50 పండ్లు, రూ.200 కిరాణా, రూ.100 పూజ సామాను అంటే నెయ్యి, తదితర సామగ్రి, మరో రూ.100 పాలు ఇలా ఖర్చు చేసుకున్నారు. ఎంత లేదనుకున్నా తక్కువలో తక్కువ రూ.1000 వరకు అవుతుందని అంటున్నారు. ఎందుకంటే సాయంత్రం మళ్లీ వాయినాలు ఇవ్వాలి..జాకెట్లు ఇవ్వాలనుకుంటే మళ్లీ అది అదనం.. ఇలా ఉదయం నుంచి సాయంత్రం వరకు అంతా ధనలక్ష్మీ మయంగానే నడుస్తుంటుంది. ఎలా ఉన్నా.. ఎంత ఖర్చయినా మనస్ఫూర్తిగా చేసుకునే ఏకైక వ్రతం..వరలక్ష్మీ వ్రతంగానే చెప్పుకోవడం విశేషం.



అమ్మవారికి అందమైన గాజులు (పిఠాపురంలో)

What is Composite Cash Credit?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. **Legislative and regulatory changes made over the last 18 months had created an enabling and supportive operational environment for ARCs and for takeover of stressed assets by PE firms/special situation funds. In the abbreviation ARC, the letter A stands for what?**
a) Asset (ARC: Asset Reconstruction Company)
b) Art c) Aspect d) Atlas e) Actpr
2. **As per Foreign Exchange Regulations, NRIs may invest in which of the following, in of an Indian company under Foreign Direct Investment (FDI) Scheme, subject to the terms and conditions specified in Schedule 1?**
a) Company Shares
b) Compulsorily Convertible Preference Shares (CCPS)
c) Compulsorily Convertible Debentures (CCDs)
d) Warrants/ partly paid up shares
e) All the above
3. **The Social Security Scheme namely, AamAadmiBimaYojana (AABY) caters to unorganised sector persons under 48 various vocational groups. Who are such persons / workers?**
a) Beedi Workers b) Brick Kiln Workers,
c) Rickshaw Pullers d) Auto Drivers etc.
e) All the above
4. **What are the benefits available to all the RuPay ATM-cum-debit cardholders?**
a) All RuPay ATM-cum-debit cardholders are presently eligible for accidental death and permanent disability insurance cover.
b) RuPay Classic cardholders are eligible for cover of Rs.1 lakh, whereas RuPay Premium cardholders are eligible for cover of Rs.2 lakh.
c) Insurance premium is paid by the National Payments Corporation of India
d) All the above e) None of these
5. **Supervisory Colleges have been setup for which of the following Scheduled Commercial Banks which have sizeable international presence?**
a) State Bank of India, ICICI Bank Ltd.,
b) Bank of India, Bank of Baroda,
c) Axis Bank Ltd.
d) Punjab National Bank
e) All the above six banks
6. **With which bank Long Term Rural Credit Fund (LTRCF), was created with effect from 2014-15, in order to provide long term refinance to Cooperative banks and RRBs to meet the long term inve stment credit lending in agriculture, con tributed out of shortfall in achievement of Priority Sector Lending (PSL) targets by Scheduled Commercial Banks?**
a) NABARD b) NHB c) LIC
d) HDFC e) ICICI
7. **If any bank branch observes Monday as weekly off, that bank branch shall stay open on Monday, July 31, 2017, as it is the last date for payment of crop insurance premium. In order to facilitate collection of insurance premiums on crops. From whom crop insurance premiums are collected?**
a) Farmers b) Tailors c) Traitors
d) Tutors e) Cheaters
8. **The Monetary Policy Committee (MPC) scheduled to meet on August 1 and 2, 2017 for ________ the Monetary Policy Statement for 2017-18.**
a) Third Bi-monthly b) Fourth bi-monthly
c) Fifth bi-monthly d) Sixth bi-monthly
e) None of these
9. **'Bank charges' printed in the bank pass book, would give details about which of the following?**
a) Nature of the charges - fee/commission/fine/ penalty etc.
b) Reasons for the charges, in brief - e.g. return of cheque (number), commission/ fee on draft issued /remittance (draft number), cheque collection charge (number),
c) Charges for issuance of cheque book, SMS alerts, ATM fees, additional cash withdrawals, etc.
d) All the above e) None of these
10. **'Payment to third parties' printed in the bank pass book, should mention which of the following?**
a) Name of the payee
b) Mode - Transfer, clearing, inter-branch, RTGS/ NEFT, cash, cheque (number)
c) Name of the transferee bank, if the payment is made through clearing/inter-branch transaction/ RTGS/NEFT
d) All the above e) None of these
11. **When Reserve Bank of India (RBI) introduced the system of Primary Dealers (PDs) in the Government Securities (G-Sec) Market?**
a) 1935 b) 1995 c) 1949 d) 1980 e) 1969
12. **What are the objectives of the Primary Dealers (PD) system?**
a) To strengthen the infrastructure in G-Sec market
b) Development of underwriting and market making capabilities for G-Sec
c) Improve secondary market trading system
d) To make PDs an effective conduit for open market operations (OMO)
e) All the above
13. **At all times, at least how much of the paid-up share capital of the private sector banks shall be held by resident Indians?**
a) 49% b) 26 % c) 15% d) 25% e) 30%
14. **From all sources viz., Foreign Direct Investment, Foreign Institutional Investors, Non Resident Indians, foreign investment shall not exceed how much of paid-up capital of the private sector bank?**
a) 51% b) 74 % c) 26% d) 49% e) None
15. **Banks normally issue shares in which method?**
a) Public Issues [(i)Initial Public Offer (ii)Further Public Offer]
b) Private Placement (Preferential Issue / Qualified Institutional Placement)
c) Rights Issue d) Bonus Issues
e) All the above methods
16. **"A loan on which the interest rate is fixed for the entire tenor of the loan" is called as what?**
a) Fixed rate loan b) Bank rate loan
c) Repo rate loan
d) Reverse repo rate loan e) None of these
17. **What is "Floating rate loan"?**
a) A loan on which interest rate does not remain fixed during the tenor of the loan.
b) It is for a boat c) It is for a ship
d) It is for bus e) None of these
18. **What is "Term loan"?**
a) Loan for one day
b) A loan which is repayable after a specified term period
c) Loan for 6 days d) Loan for 10 days
e) None of these
19. **Interest shall be charged on all advances at which period?**
a) Monthly rests b) Half yearly c) Yearly
d) For 5 years e) None of these
20. **From which date all rupee loans sanctioned and credit limits renewed are priced with reference to the Marginal Cost of Funds based Lending Rate (MCLR) which will be the internal benchmark for such purposes?**
a) w.e.f. April 1, 2016 b) 1.1.2015
c) 2014 d) 2013 e) None of these
21. **The MCLR shall comprise, which of the following?**
a) Marginal cost of funds
b) Negative carry on account of CRR
c) Operating costs d) Tenor premium
e) All the above
22. **What is "Bulk Deposit"?**
a) It means Rupees one crore and above for Scheduled Commercial Banks other than Regional Rural banks
b) Rs. 50 lakhs c) Rs.25 lakhs
d) Rs.10 lakhs e) None of these

BANK PO/ CLERKS EXAM SPECIAL

23. **What is "Composite Cash Credit?**
a) It is withdrawal
b) It means a type of loan product having a cash credit limit with a fully savings module designed to take care of farmer's interest
c) It is a mortgage d) It is a pledge
e) None of these
24. **What is "Current Account"?**
a) It means a form of non-interest bearing demand deposit where from withdrawals are allowed any number of times depending upon the balance in the account or up to a particular agreed amount. and shall also be deemed to include other deposit accounts which are neither Savings Deposit nor Term Deposit
b) Only for housewives
c) Only for agriculturist
d) Only for teachers e) None of these
25. **What is "Daily product"?**
a) Production of cotton
b) It means the interest applied on the end of day balance
c) Production of milk
d) Production of rice e) None of these
26. **What is "Demand deposit"?**
a) Cash withdrawal
b) It means a deposit received by the bank, which is withdrawable on demand
c) Money payment d) Fixed deposit
e) None of these
27. **What is "Notice deposit"?**
a) Notice period
b) It means term deposit for specific period but withdrawable on giving at least one complete banking day's notice
c) Keys deposit d) Gold deposit
e) None of these
28. **What is "Scheduled commercial Bank"?**
a) Banks other than co-operatives banks included in second schedule of Reserve Bank of India Act, 1934.
b) Banks mentioned in Constitution of India
c) World Bank d) ADB e) None of these

Praturi Potayya Sarma

ANSWERS

1) a	5) e	9) d	14) b	19) a	24) a
2) e	6) a	10) d	15) e	20) a	25) b
3) e	7) a	11) b	16) a	21) e	26) b
4) d	8) a	12) e	17) a	22) a	27) b
		13) b	18) b	23) b	28) a

ఉద్యోగాలు

మిధాని

హైదరాబాద్, కంచన్ బాగ్‌లోని మిశ్రధాతు నిగమ్ లిమిటెడ్(మిధాని) - మేనేజర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 10
పోస్టులు: అడిషనల్ జనరల్ మేనేజర్/ డిప్యూటీ జనరల్ మేనేజర్(మెటీరియల్స్) 2, డిప్యూటీ జనరల్ మేనేజర్/ సీనియర్ మేనేజర్(మెల్ట్ ఆపరేషన్స్) 1, సీనియర్ మేనేజర్/ మేనేజర్/ డిప్యూటీ మేనేజర్(మార్కెటింగ్ - రింగ్ ప్రొడక్ట్స్ 1, డై, టూల్ స్టాక్ 1), డిప్యూటీ జనరల్ మేనేజర్ (మార్కెటింగ్) 2, సీనియర్ మేనేజర్ (మార్కెటింగ్) 3
వయసు: 45 నుంచి 48 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: అడిషనల్ జనరల్ మేనేజర్, డిప్యూటీ జనరల్ మేనేజర్(మెటీరియల్స్) పోస్టులకు 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్ + ఎంబిఏ లేదా స్పెషలైజేషన్ (మెటీరియల్స్ మేనేజ్‌మెంట్/ ప్రొడక్షన్ మేనేజ్‌మెంట్/ ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్/ సప్లయ్ చెయిన్ మేనేజ్‌మెంట్) పూర్తిచేసి ఉండాలి. పదిహేడేళ్ల అనుభవం ఉండాలి. డిప్యూటీ జనరల్ మేనేజర్ పోస్టులకు డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు పదమూడేళ్ల అనుభవం ఉండాలి. మిగిలిన పోస్టులన్నింటికీ సంబంధిత విభాగంలో ఇంజనీరింగ్ డిగ్రీ + నిర్దేశించిన మేర అనుభవం ఉండాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 16
వెబ్‌సైట్: www.midhani.com

ఎన్‌పిసిఐఎల్

న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్(ఎన్ పిసిఐఎల్)- **ట్రేడ్ అప్రెంటిస్**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 120
కర్ణాటకలోని ఖాళీలు: 80
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 15, టర్నర్ 5, మెషినిస్ట్ 5, ఎలక్ట్రీషియన్ 20, వెల్డర్ 10, ఇన్ స్ట్రుమెంట్ మెకానిక్స్ 15, ఎలక్ట్రానిక్ మెకానిక్ 10
గుజరాత్‌లోని ఖాళీలు: 40
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 9, టర్నర్ 3, ఎలక్ట్రీషియన్ 9, ఇన్ స్ట్రుమెంట్ మెకానిక్ 2, పాసా 9, వెల్డర్ 2, మెషినిస్ట్ 3
అర్హత: పదోతరగతి/ పన్నెండో తరగతి ఉత్తీర్ణతతోపాటు సంబంధిత ట్రేడ్‌లో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి
వయసు: జూలై 31 నాటికి 16 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులు ముందుగా www.apprenticeship.gov.in వెబ్‌సైట్లో రిజిస్టర్ చేసుకోవాలి. ఆ తరవాత ఎన్ పిసిఐఎల్ వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్ లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: గుజరాత్ పోస్టులకు ఆగస్టు 16, కర్ణాటక పోస్టులకు ఆగస్టు 24
కర్ణాటక చిరునామా: Manager(HRM), Nuclear Power Corporation of India Limited Kaiga Site, Via Karwar, Po- Kaiga, Uttara Kannada - 581400, Karnataka
గుజరాత్ చిరునామా: Manager(HRM), Nuclear Power Corporation of India Limited Kakrapar Gujarat Site, PO - Anumala, Via -Vyara Dt, Tapi - 394651, Gujarat
వెబ్‌సైట్: www.npcil.nic.in/Opportunities

ఎన్‌హెచ్‌డిసిఎల్

ఎన్‌హెచ్ డిసి లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 12
పోస్టులు: మెడికల్ ఆఫీసర్ 2, ట్రైనీ ఆఫీసర్(లా 2, కంపెనీ సెక్రటరీ 1, హెచ్ ఆర్ 3, ఫైనాన్స్ 3), సూపర్‌వైజర్ (సేఫ్టీ) 1
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 8 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
వెబ్‌సైట్: www.nhdcindia.com

సిమెంట్ తయారీలో వాడే ప్రధాన ముడి పదార్థం?

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ



వేములు అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

1. ఉప్పులో కరిగి ఉన్న మలినాలను తొలగించడానికి ఉపయోగపడేది?
ఎ) $CaCO_3$ బి) NaOH
సి) $Ca(OH)_2$ డి) $2nCO_3$
2. పరిశుద్ధమైన ఉప్పును పొందడానికి ఉప్పు ద్రావణంలోకి ఏ వాయువును పంపుతారు?
ఎ) Cl_2 బి) H_2 సి) HCl డి) N_2
3. బ్రైన్ ద్రావణం అంటే ....
ఎ) HCl ద్రావణం బి) క్లోరిన్ జలం
సి) బ్లీచింగ్ పౌడర్ డి) Nacl జల ద్రావణం
4. దూది, కాగితం, సిల్కు మొదలైన వాటిని విరంజనం చేయడానికి ఉపయోగించేది?
ఎ) SO_2 బి) Cl_2 సి) $CaOCl_2$ డి) $COCl_2$
5. టియర్ గ్యాస్ రసాయన ఫార్ములా?
ఎ) $COCl_2$ బి) $CHCl_3$ సి) $CaOCl_2$ డి) Cl_3CCNO_2
6. పాస్‌జీన్ రసాయన నామం?
ఎ) కాల్షియం క్లోరైడ్ బి) కార్బోనైల్ క్లోరైడ్
సి) కార్బన్ మోనాక్సైడ్ డి) ఏదీకాదు
7. తడిసిన రంగు పూలను క్లోరిన్ జాడీలో వేస్తే పూలు రంగును కోల్పోతాయి. దానికి కారణం? కోర్లిన్ ఏవిధంగా పనిచేస్తుంది?
ఎ) క్షయకరణి బి) విరంజనకారి
సి) ఉత్ప్రేరకం డి) ఏదీకాదు
8. ఆకుపచ్చ రంగు గల వాయువు?
ఎ) ఫ్లోరిన్ బి) క్లోరిన్ సి) బ్రోమిన్ డి) అయోడిన్
9. ఎముకల్లో ఉండేది?
ఎ) కాల్షియం పాస్ఫేట్ బి) కాల్షియం పాస్ఫైట్
సి) కాల్షియం హైడ్రాక్సైడ్
డి) కాల్షియం హైపో క్లోరేట్
10. పాస్పారికామ్లాన్ని దేనిలో కలిపి మట్టి పాత్రలో స్వేదనం చెందిస్తే పాస్పరస్ లభిస్తుంది?
ఎ) O_2 బి) C సి) H_2 డి) సల్ఫర్
11. పాస్పరస్ ఏ వాసనను కలిగి ఉంటుంది?
ఎ) కుళ్లిన కోడిగుడ్డు బి) ఘాటైన
సి) వెల్లుల్లి డి) అమ్మోనియం
12. ఆకాశంలో మెరుపులు ఏర్పడినప్పుడు వాతావరణంలో విడుదలయ్యే వాయువు?
ఎ) O_2 బి) CO_2 సి) N_2O డి) NO
13. గాలిలో నైట్రోజన్ భారశాతం, ఘన పరిమాణాత్మకత శాతాలు?
ఎ) 3/4, 4/5 బి) 1/5, 1/3
సి) 3/2, 4/3 డి) 1/2, 1/3
14. నైట్రోజన్ ఘనీభవన స్థానం?
ఎ) -210.5°C బి) -33°C
సి) 0°C డి) -330°C
15. జింక్, సల్ఫర్‌లను చీకటిలో నెమ్మదిగా వేడి చేసినప్పుడు ఏ రంగు మంట ఇస్తుంది?
ఎ) పసుపు బి) ఆరెంజ్
సి) ఆకుపచ్చ డి) బంగారు రంగు
16. సల్ఫర్ డై ఆక్సైడ్ గాలి కంటే ఎన్ని రెట్లు బరువైనది?
ఎ) 2 1/2 బి) 1 1/2 సి) 1 డి) 2
17. పెట్రోల్ హైడ్రోజనీకరణ ప్రక్రియను కనుగొన్న శాస్త్రవేత్త?
ఎ) హేబర్ బి) బెర్జిలియస్
సి) కావెండిష్ డి) డాల్టన్
18. ప్రయోగశాలలో సులువుగా ఆక్సిజన్ తయారు చేయడానికి వాడే రసాయనం?
ఎ) KCl బి) KNO_3 సి) $Kmno_4$ డి) $K_2Cr_2o_7$
19. సోడియం లోహాన్ని ఆక్సిజన్‌తో మండిస్తే ఏర్పడే జ్వాల వర్ణం?
ఎ) ఎరుపు బి) ఆకుపచ్చ సి) నీలం డి) బంగారం
20. జుట్టును విరంజనం చేయడానికి వాడే ద్రవం?
ఎ) $Kmno_4$ బి) H_2O సి) H_2O_2 డి) D_2O
21. ఉప్పునీటి ద్రావణాన్ని ఏమని అంటారు?
ఎ) బ్రైన్ ద్రావణం బి) కఠిన జలం
సి) భారజలం డి) ఏదీకాదు
22. నీటిని విద్యుత్ విశ్లేషణం చేస్తే వెలువడే ఆక్సిజన్, హైడ్రోజన్ వాయువుల ఘన పరిమాణాల నిష్పత్తి?
ఎ) 1:2 బి) 1:3 సి) 1:1 డి) 2:3
23. కాస్టిక్ సోడా అంటే?
ఎ) సోడియం కార్బోనేట్ బి) సోడియం బైకార్బోనేట్
సి) సోడియం హైడ్రాక్సైడ్ డి) సోడియం క్లోరైడ్
24. లెడ్ పెన్సిల్‌లో ఉండే నల్లని భాగం?
ఎ) లెడ్ బి) గ్రాఫైట్ సి) సీసం డి) జింక్
25. కింది వాటిలో ద్రవరూపంలో ఉండే లోహం?
ఎ) వెండి బి) బంగారం సి) ప్లాటినం డి) పాదరసం
26. కింది వాటిలో వాయువు కానిది?
ఎ) CO_2 బి) SO_2 సి) O_2 డి) Br_2
27. ఉప్పు, కర్పూరంల మిశ్రమాన్ని ఏ పద్ధతి ద్వారా వేరు చేస్తారు?
ఎ) భాష్పీభవనం బి) ద్రవీభవనం
సి) ఉత్పతనం డి) సంఘననం
28. ఘన పరిమాణాత్మకంగా గాలిలో ఎంత ఆక్సిజన్ ఉంటుంది?
ఎ) ఒకటో వంతు బి) రెండో వంతు
సి) ఐదో వంతు డి) నాలుగో వంతు
29. దుక్క ఇనుము లేదా పోత ఇనుములో కార్బన్ శాతం ఎంత?
ఎ) 3.4% బి) 2.0% సి) 8.0% డి) 1.2%
30. పోటాషియం లాటిన్ పేరు?
ఎ) నేట్రియం బి) కాలియం
సి) భాస్వరం డి) గంధకం
31. రుణ ధృవ కిరణాలను కనిపెట్టింది?
ఎ) జె.జె.థామ్సన్ బి) న్యూటన్
సి) జె.చాడ్విక్ డి) సోమర్‌ఫీల్డ్
32. అత్యధికంగా చొచ్చుకొని పోయే కిరణాలు?
ఎ) α - కిరణాలు బి) β - కిరణాలు
సి) γ - కిరణాలు డి) ఏదీకాదు
33. ఆహార పదార్థాలను నిల్వ చేయడానికి ఉపయోగించే పదార్థం?
ఎ) ఎసిటికామ్లం బి) సిట్రికామ్లం
సి) బోరికామ్లం డి) బెంజొయికామ్లం
34. కింది వాటిలో అత్యంత చల్లబరిచిన పదార్థం?
ఎ) పాదరసం బి) ఐస్‌క్రీం సి) టెఫ్లాన్ డి) గ్లాస్
35. సిమెంట్ తయారీలో వాడే ప్రధాన ముడి పదార్థం?
ఎ) సున్నపురాయి బి) కాల్షియం
సి) మెగ్నీషియం డి) అల్యూమినియం
36. మరకతం సాధారణ రంగు?
ఎ) పసుపుపచ్చ బి) ముదురు ఆకుపచ్చ
సి) ప్రష్యన్ నీలం డి) ఊదా రంగు
37. రేడియోథెరపీ పద్ధతిలో కోబాల్ట్-60 ఏ కిరణాలను విడుదల చేస్తుంది?
ఎ) α - కిరణాలు బి) β - కిరణాలు
సి) γ - కిరణాలు డి) X - కిరణాలు
38. తెల్ల స్పిరిట్ రసాయన నామం?
ఎ) పెట్రోలియం హైడ్రోకార్బన్ ల మిశ్రమం
బి) శుభ్రపరచిన ఈథనాల్
సి) సంపూర్ణ ఈథైల్ ఆల్కహాల్
డి) డినేచర్డ్ ఆల్కహాల్
39. భారతదేశంలో ఏ రాష్ట్రం నికోటిన్, పొగాకు కలిగి ఉన్న పదార్థాలను పూర్తిగా నిషేధించింది?
ఎ) హర్యానా బి) ఉత్తరప్రదేశ్
సి) గుజరాత్ డి) రాజస్థాన్
40. చల్లని నీటితో తీవ్రంగా ప్రతి చర్య జరిపే లోహం ?
ఎ) కాల్షియం బి) సోడియం
సి) మెగ్నీషియం డి) పోటాషియం
41. మానవ మూత్రపిండాల్లోని రాళ్లలో కనిపించే ప్రధానమైన రసాయన సమ్మేళనం?
ఎ) యూరికామ్లం బి) కాల్షియం ఆక్సలేట్
సి) కాల్షియం ఆక్సైడ్ డి) కాల్షియం క్లోరైడ్
42. జాతీయ పోషకాహార సంస్థ ఎక్కడుంది?
ఎ) బెంగళూరు బి) ముంబై
సి) హైదరాబాద్ డి) ఢిల్లీ
43. అంటుకోని వంటపాత్రలను దేనితో పూత పూస్తారు?
ఎ) సిలికాన్ బి) పి.వి.సి సి) గ్రాఫైట్ డి) టెఫ్లాన్
44. కింది వాటిలో సులభంగా లభించని లోహం?
ఎ) రేడియం బి) వెండి సి) స్ట్రాన్షియం డి) పాదరసం
45. సున్నపు నీరు రసాయనిక పేరు?
ఎ) కాల్షియం సల్ఫేట్ బి) కాల్షియం హైడ్రాక్సైడ్
సి) కాల్షియం కార్బోనేట్ డి) కాల్షియం ఆక్సైడ్
46. వేసవి ద్రవం అని ఏ మూలకానికి పేరు?
ఎ) గాలియం బి) థాలియం
సి) రేడియం డి) పోలోనియం
47. పెట్రోల్‌కు ప్రతి విస్ఫోటనకారిగా కలిపే పదార్థం?
ఎ) కార్బన్ మోనాక్సైడ్ బి) టెట్రా ఈథైల్‌లెడ్
సి) ఆల్కహాల్ డి) ఏదీకాదు
48. ఎల్‌పిజి లీకేజిని గుర్తించడానికి కలిపే పదార్థం?
ఎ) మిథైల్ లెడ్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) మిథైల్ మెర్కప్టాన్ డి) క్లోరాల్ హైడ్రేట్
49. కింది వాటిలో అత్యధిక కఠినమైన లోహం?
ఎ) టంగ్‌స్టన్ బి) వెండి సి) ఇత్తడి డి) ఉక్కు

సమాధానాలు

1) సి	8) బి	15) సి	24) బి	33) డి	42) సి
2) బి	9) ఎ	16) ఎ	25) డి	34) డి	43) డి
3) డి	10) బి	17) బి	26) డి	35) డి	44) ఎ
4) సి	11) సి	18) సి	27) సి	36) బి	45) బి
5) డి	12) డి	19) డి	28) సి	37) సి	46) ఎ
6) బి	13) ఎ	20) సి	29) ఎ	38) ఎ	47) బి
7) బి	14) ఎ	21) ఎ	30) బి	39) ఎ	48) సి
		22) సి	31) ఎ	40) బి	49) ఎ
		23) సి	32) సి	41) బి	

ఉద్యోగాలు

టిఎంఆర్‌బి

తమిళనాడు మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్- తాత్కాలిక ప్రాతిపదికన కింది విభాగాల్లో **అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 106**

విభాగం: హోమియోపతి **ఖాళీలు:** 4

అర్హత: ఆగస్టు 2 నాటికి పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా (ఎఫ్.ఎఫ్/ ఎంఎఫ్/ డిఎఫ్ - హోమియోపతి) లేదా వెస్ట్ బెంగాల్‌లోని ప్రముఖ సంస్థల నుంచి డిప్లొమా లేదా హైదరాబాద్‌లోని బోర్డ్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ వారి డిప్లొమా ఇన్ ఇంటిగ్రేటెడ్ మెడిసిన్ (హోమియోపతి) లేదా డిగ్రీ + డిప్లొమా లైసెన్స్ సర్టిఫికెట్ (ఆంధ్రా బోర్డ్ ఫర్ ఆయుర్వేద అండ్ హోమియోపతి, హైద్రాబాద్ తదితర సంస్థల నుంచి) లేదా డిప్లొమా(హోమియోపతి మెడిసిన్ అండ్ సర్జరీ) లేదా బిహెచ్ఎంఎస్/ ఎంబిఎస్ తదితర కోర్సులు పూర్తిచేసి ఉండాలి.

విభాగం: ఆయుర్వేద **ఖాళీలు:** 1

అర్హత:హెచ్‌పిఐఎం(ఆయుర్వేద)/జిసిఐఎం (ఆయుర్వేద) / ఎల్‌ఐఎం/ బిఎఎంఎస్ పూర్తిచేసి ఉండాలి.

విభాగం: సిద్ధ **ఖాళీలు:** 101

అర్హత: (హెచ్‌పిఐఎం/ జిసిఐఎం/ ఎండి/ బిఐఎం/ ఎల్‌ఐఎం)(సిద్ధ) లేదా బిఎస్ఎంఎస్ పూర్తిచేసి ఉండాలి.

వయసు: 35 ఏళ్లలోపుండాలి

ఎంపిక: అండర్ గ్రాడ్యుయేట్ లెవెల్ ఎగ్జామినేషన్ ద్వారా

అండర్ గ్రాడ్యుయేట్ లెవెల్ ఎగ్జామినేషన్: అక్టోబరు 8న

పరీక్ష కేంద్రం: చెన్నై **పరీక్ష ఫీజు:** రూ.750

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22

ఆఫ్‌లైన్ ఫీ పేమెంట్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 24

వెబ్‌సైట్: www.mrb.tn.gov.in

మద్రాస్ ఫెర్టిలైజర్స్

మద్రాస్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్- **గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ & డిప్లొమా అప్రెంటిస్**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 89

గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ అప్రెంటిసెస్‌లు

ఖాళీలు: 6

విభాగాలు - ఖాళీలు: కెమికల్ ఇంజనీరింగ్ 5, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ 1 **స్టయిపెండ్:** నెలకు రూ.10,000

అర్హత: బిఇ/ బిటెక్(కెమికల్/ ఎలక్ట్రికల్& ఎలక్ట్రానిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి.

టెక్నీషియన్(డిప్లొమా) అప్రెంటీసెస్ ఖాళీలు: 45

విభాగాలు - ఖాళీలు: కెమికల్ 13, మెకానికల్ 20, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ 5, సివిల్ 2, ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్ / ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్ ఇంజనీరింగ్ 5

స్టయిపెండ్: నెలకు రూ.9,000

అర్హత: డిప్లొమా(కెమికల్/ మెకానికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ సివిల్/ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్ ఇంజనీరింగ్) పూర్తిచేసి ఉండాలి.

డిప్లొమా ఇన్ మోడరన్ ఆఫీస్ ప్రాక్టీస్ అప్రెంటిసెస్

ఖాళీలు: 18

స్టయిపెండ్: నెలకు రూ.9,000

అర్హత: డిప్లొమా ఇన్ మోడరన్ ఆఫీస్ ప్రాక్టీస్

ట్రేడ్ అప్రెంటీస్‌లు **ఖాళీలు:** 20

ట్రేడ్స్ - ఖాళీలు: ఫిట్టర్ 6, టర్నర్ 1, వెల్డర్ 1, ఎలక్ట్రీషియన్ 4, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 4, రిఫ్రిజిరేటర్ & ఎసి మెకానిక్ 1, మెకానిక్ మోటార్ వెహికిల్ 1, మెకానికల్ డీజిల్ 1, డ్రాఫ్ట్స్‌మన్ మెకానిక్ 1

అర్హత: సంబంధిత విభాగంలో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి

స్టయిపెండ్: నెలకు రూ.8630 (డీజిల్ మెకానిక్ ట్రేడ్‌కు మొదటి ఏడాది రూ.7,666) **ట్రైనింగ్:** ఏడాది

అభ్యర్థులు తప్పనిసరిగా www.mhrdnats.gov.in వెబ్‌సైట్లో రిజిస్టరై ఉండాలి. డిగ్రీ/ డిప్లొమా పూర్తిచేసి మూడేళ్లు నిండకూడదు

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 9

దరఖాస్తు హార్డు కాపీ పంపాల్సిన చిరునామా:
The General Manager - P&A, Madras Fertilizers Limited, Post Bag No - 2, Manali, Chennai- 600068

వెబ్‌సైట్: www.madrasfert.nic.in

అడ్మిషన్స్

ఎన్ ఐఇఎల్ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ ఐఇఎల్‌ఐటి)- పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

విభాగాలు: విఎల్ఎస్ఐ& ఎంబెడెడ్ హార్డ్‌వేర్ డిజైన్, ఎలక్ట్రానిక్ సిస్టం డిజైన్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్

కోర్సు వ్యవధి: 24 వారాలు

అర్హత: బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ

కోర్సు ప్రారంభం: ఆగస్టు 21

వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

ఎన్ ఎల్ఎస్ఐయు

బెంగళూరులోని నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ దూరవిద్యా విభాగం- కింది కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

కోర్సులు: మాస్టర్ ఆఫ్ బిజినెస్ లాస్ (ఎంబిఎల్), ఏడాది పీజీ డిప్లొమా(హ్యూమన్ రైట్స్ లా/ మెడికల్ లా & ఎథిక్స్/ ఎన్విరాన్‌మెంటల్ లా/ ఇంటెలెక్చ్యువల్ ప్రాపర్టీ రైట్స్ లా/ చైల్డ్ రైట్స్ లా / కన్స్యూమర్ లా & ప్రాక్టీస్/ సైబర్ లా & సైబర్ ఫోరెన్సిక్స్)

అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31

వెబ్‌సైట్: http://ded.nis.ac.in

తల్లిపాలే శిశువుకు శ్రేష్టం

ప్రత్తిపాడు : తల్లిపాలే శిశువు ఆరోగ్యానికి దోహదపడి సంజీవినిగా పని చేస్తుందని అంగ న్వాడీ కార్యకర్తలు పేర్కొన్నారు. ప్రత్తిపాడు అంగన్‌వాడీ కేంద్రం వద్ద గురువారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. బాలి ంతలు, తల్లులు తల్లిపాల ప్రాముఖ్యతను గుర్తించాలన్నారు. కార్యక్రమంలో ఆర్.సత్యవేణి, కె.లీలా కుమారి, బి.రాఘవమ్మ, వీరలక్ష్మి, జి.వెంకటలక్ష్మి,సత్య నారాయణ, లక్ష్మి పాల్గొన్నారు.



చంద్రన్న బీమాతో బాధిత కుటుంబాలకు ధీమా

ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు

శంఖవరం: ప్రతీ ఒక్కరూ చంద్రన్న బీమాలో పేర్లు నమోదు చేయించుకోవాలని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో లబ్ధిదారులకు బాండ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో మరణించిన వారి కుటుంబసభ్యులకు రూ.75లక్షల బీమా సొమ్ము పంపిణీ చేసినట్టు తెలిపారు. మండలంలో 56వేల మందికి 26వేల మంది సభ్యులుగా నమోదయ్యారని, మిగతా వారిని కూడా సభ్యులుగా చేర్చేందుకు వెలుగు బృందం కృషి చేయాలని కోరారు. చంద్రన్నబీమాలో నమోదు చేయించుకున్నవారికి సాధారణ మరణానికి రూ.30వేలు, అంగవైకల్యానికి రూ.2లక్షలు, ప్రమాదవశాత్తు మృతి చెందితే రూ.5లక్షల వరకు బీమా నగదు వస్తుందన్నారు. త్వరలోనే బీమా పథకంలో నమోదుచేయించుకున్నవారు సాధారణ మరణం చెందినా రూ.2లక్షలు వచ్చే విధంగా ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేసినట్టు తెలిపారు. కత్తిపూడి,సీతయ్యమ్మపేటకు చెందిన తెలుగుదేశం కార్యకర్త తాటిపర్తి దొంగబ్బాయి భార్యకు రూ.2లక్షల పార్టీ సొమ్మును అందజేశారు. అన్నవరం పాలక మండలి సభ్యులు పర్వత రాజబాబు, పర్వత సురేష్, వైస్ ఎంపీపీ బొమ్మిడి సత్తిబాబు, వెన్నా శివ, రామారావు, ఎంపీడీవో మల్లవురెడ్డి శ్రీను, సర్పంచి దువ్వాడ సాల్మన్‌రాజు, సాధనాల లక్ష్మీబాబు, కంచిబోయిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.



బీమా బాండ్లు అందజేస్తున్న వరుపుల



ఏలేశ్వరంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్షుడు సూర్యనారాయణ

విశ్రాంత ఉద్యోగుల

నూతన కార్యవర్గం ఎన్నిక

ఏలేశ్వరం: తమ మేధాశక్తిని సమాజ శ్రేయస్సుకు ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు ఉపయోగించాలని జిల్లా పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎ.సూర్యనారాయణ, జిల్లా కార్యదర్శి జి.అప్పారావు పేర్కొన్నారు. గురువారం ఏలేశ్వరంలో మండల పెన్షనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు నిర్వహించారు. పట్టణంలోని పాత ఎంపీడీవో కార్యాలయం సమీపంలోని సంఘం భవనంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో విశ్రాంత ఉద్యోగులు హాజరయ్యారు. సంఘం జిల్లా అధ్యక్షుడు ఎ.సూర్యనారాయణ, జిల్లా కార్యదర్శి జి.అప్పారావు ముఖ్య అతిథులుగా ప్రసంగించారు. ఏలేరు ప్రాజెక్టు మాజీ సూపరింటెండెంట్ దాసరి నాగేశ్వరరావు నేతృత్వంలో జరిగిన కార్యవర్గ ఎన్నికల్లో అసోసియేషన్ అధ్యక్షుడిగా ఉద్దగిరి సోమరాజు, కార్యదర్శి బల్లా శ్రీరాములు, అసోసియేట్ అధ్యక్షుడిగా వసంత ప్రసాద్‌రావు, కోశాధికారిగా నడిశెట్టి తిరుపతిరావు, ఉపాధ్యక్షుడిగా అనపర్తి భాను, దాసరి నర్సన్న, పి.అంజలిదేవి, పి.ఆచార్యులు, ఎస్.భాస్కరరావు సహాయ కార్యదర్శులుగా బి.తమ్మారావు, జి.జాన్ విల్సన్ బాబు, సానా వెంకటేశ్వరరావు, బి.సాల్మాన్‌రాజు, పి.నాగరాజుతోపాటు మరో ఏడుగురు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఎండి ఇబ్రహీంఖాన్, కంపచట్ల కృష్ణ, సీహెచ్ సత్యగాంధీ, పి.గంగాధరరావు, కె.సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



శ్రావణశోభ

ప్రత్తిపాడు : వరలక్ష్మీ పూజ సందర్భంగా ప్రత్తిపాడులో గురువారం సాయంత్రం పూజ సామగ్రి కొనుగోలుతో మార్కెట్, ప్రధాన రహదారి సందడిగా మారాయి. స్థానిక అల్లూరి సీతారామరాజు సెంటర్ నుంచి మార్కెట్ సెంటర్ వరకు పూలు, పండ్లు, పత్రి, మొక్కజొన్న తదితర దుకాణాల వద్ద పెద్దఎత్తున మహిళలు కొనుగోలు జరిపారు.

ప్రత్తిపాడు, ధర్మవరంలో కాపుల ఆకలి కేకలు





ప్రత్తిపాడులో మోహరించిన పోలీసు బలగాలు ప్రత్తిపాడులో కంచాలు మోగిస్తూ నిరసన తెలుపుతున్న ఆందోళనకారులు

ప్రత్తిపాడు : కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభంకు మద్దతుగా గురువారం మం డలంలోని ప్రత్తిపాడు, ధర్మవరంలో కాపులు కంచాల మోతతో ఆకలి కేకలు వినిపించారు. ధర్మవరం రామారావుపేట కృష్ణుని గుడి వద్ద కొవ్వొత్తులతో ప్రభుత్వ తీరును నిరసిస్తూ ప్రదర్శన నిర్వహించారు. ముద్రగడ పాదయాత్రకు అనుమతులు ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం దారుణంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో కాపులకు ఇచ్చిన హామీ ఇప్పటి వరకు చంద్రబాబు ఎందుకు అమలుచేయలేదన్నారు. ప్రత్తి పాడులో జరిగిన ఆందోళనలో రావూరి రమణయ్యస్వామి, రాసంశెట్టి రాజా పాల్గొన్నారు.

మోహరించిన పోలీసు బలగాలు

ముద్రగడ పద్మనాభం గురువారం నుంచి తిరిగి పాద యాత్ర నిర్వహిస్తామని ప్రకటించడంతో పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. ప్రత్తిపాడులోని ఫారెస్టు చెక్‌పోస్టు సెంటర్, గోవిందపురం కొండ జంక్షన్, అంబేద్కర్ కళామందిర్ సెంటర్, ప్రగతిపాఠశాల పరి సరాల్లో పోలీసులు భారీ ఎత్తున మోహరించారు. ఈ చెక్‌పోస్టుల వద్ద వాహనాలు తనిఖీ చేసి కిర్లంపూడి వెళ్లే వాహనాలను సోదాలు చేశారు. అలాగే గ్రామంలో పలు చోట్ల పోలీసులు బందోబస్తు కొనసాగించారు. ధర్మవరంలో పలుచోట్ల పోలీసులు మోహ రించి అవాంచనీయ సంఘటనలు జరగ కుండా తనిఖీలు జరిపారు.

విద్యార్థులు

ఇష్టపడి చదవాలి

రౌతులపూడి: విద్యార్థులు ఇష్టపడి చదవాలని ఎమ్మెల్యే వరు పుల సుబ్బారావు అన్నారు. సమీకృత వసతి గృహాల్లో విద్యార్థులకు యూనిఫారాలు అందజేశారు. 190మందికి ఒక్కొక్కరికి 4జతలను అందజేశారు. ప్రభుత్వ పథకాలు సద్విని యోగం చేసుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్నవరం ట్రస్టుబోర్డు మెంబర్ పర్వత రాజుబాబు, ఎంపీపీ యిటంశెట్టి సూర్యభాస్కరరావు, జడ్పీటీసీ సభ్యుడు చెన్నాడ సత్తిబాబు, పర్వత సురేష్, గొల్లు చిన దివాణం, వార్డెన్ అప్పారావు, వాసిరెడ్డి భాస్కర్‌బాబు, గొల్లు రమణ, రాపర్తి రామకృష్ణ, సర్పంచ్ పైల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



'ప్రజలను మోసం చేస్తున్న చంద్రబాబు'

రౌతులపూడి:ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా మూడేళ్లుగా చంద్రబాబు ప్రజలను మోసం చేస్తున్నారని వైసీపీ ప్రత్తిపాడు కన్వీనర్ పర్వత ప్రసాద్ ఆరోపించారు. పి.చామవరం, ఎం.చామవరం గ్రామాల్లో మండల కన్వీనర్ జిగిరెడ్డి శ్రీను ఆధ్వర్యంలో బూత్ కమిటీ నియామకాలు నిర్వహించారు. ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని ఎన్నికైన కమిటీలకు పత్రా లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సోమరౌతు భాస్కర్, మానివెల్లి రమణ, బండారు ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.



రోడ్డుపై నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

రోడ్డు సమస్యకు శాశ్వత

పరిష్కారం చూపండి

శంఖవరం: 214, 16 జాతీయ రహదారుల ముఖ్య కూడలిలో ఉన్న రోడ్డుకు శాశ్వత పరిష్కారం చూపాలని, లేకపోతే జాతీయ రహదారిపై బైఠాయిస్తామని వెన్నా ఈశ్వరుడు అన్నారు. గురువారం జాతీయ రహదారిపై హైవే అధికారులను నిలిపివేసి నిరసన వ్యక్తం చేశారు. ప్రయాణికులు, వాహనచోదకులు గోతుల్లో పడి గాయపడుతున్నారని అన్నారు. మూడురోజుల్లో శాశ్వత పరిష్కారం చూపిస్తామని రాజమండ్రి హైవే అధికారులు హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు. కార్యక్రమంలో సర్పంచి దువ్వాడ సాల్మన్‌రాజు, శేఖర్, ఆనంద్, బుర్రా కాశీ, శివ, మచ్చా కొండ, దేశలింక నాగబాబు, దూది సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో కలసి మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే వరుపుల

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

● ఎమ్మెల్యే వరుపుల

రౌతులపూడి: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలని ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు అన్నారు. సమీకృత వసతి గృహ ఆవరణ విద్యార్థులతో కలసి ఆయన మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలను నాటాలన్నారు. పర్యావర ణంపై ప్రజలు అవగాహన కలిగించి విద్యార్థుల్లో చైతన్యం తీసుకు రావాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మొక్కలు నాటే కార్యక్రమాన్ని యజ్ఞంలా చేస్తు న్నారన్నారు. ఈ కార్యక్రమంలో అన్న వరం ట్రస్టు బోర్డు మెంబరు పర్వత రాజుబాబు, జడ్పీటీసీ సభ్యుడు చెన్నాడ సత్తిబాబు, పర్వత సురేష్, సర్పంచ్ పైలా సాంబశివరావు, గాడి కొండబాబు, వార్డెన్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

'వైసీపీతోనే ప్రజలకు సుపరిపాలన'




వైసీపీలో చేరుతున్న మండల వైస్ ఎంపీపీ

ఏలేశ్వరం : దివంగత నేత వైఎస్ రాజ శేఖర్‌రెడ్డి అందించిన సుపరిపాలన వైఎస్ జగన్‌తోనే సాధ్యమని వైసీపీ కోఆర్డినేటర్ పర్వత పూర్ణచంద్రప్రసాద్ అన్నారు. తెలుగు దేశం పార్టీ నాయకుడు, మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షుడు కొప్పుల బాబ్జి గురు వారం వైసీపీలో చేరారు. భద్రవరంలో నిర్వహించిన సమా వేశంలో పర్వత పూర్ణచంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీకు రాజీనామా చేసిన వైస్ ఎంపీపీ కొప్పుల బాబ్జి, ఎద్దు వీరబాబు, పులిమంతుల ఈశ్వరరావు, పసుపులేటి దొరబాబు, కాటుపల్లి శామ్యూల్ తదితరులను వైసీపీలోకి సాదరంగా ఆహ్వానించారు. జిల్లా వైసీపీ కార్యదర్శి అలమండ చలమయ్య, మున్సిపల్ కౌన్సిలర్ సామంతుల సూర్యకుమార్,కాశెపు నూకాపతిరావు, వాగు బలరాం, పల్లెల బ్రహ్మాజీరావు, రమేష్, బీశెట్టి అప్పలరాజు, బందిల అంకాలు, ఇజ్జనగిరి శివప్రసాద్, నీరుకొండ అర్జునరావు, నరసింహమూర్తి, రామారావు పాల్గొన్నారు.

ఏటీఎం నుంచి వచ్చిన

రూ.500 నోటుకు రంధ్రాలు



ప్రత్తిపాడు : స్థానికంగా ఉన్న ఓ ఏటీఎం కేంద్రంలో గురువారం పెద శంకర్లపూడికి చెందిన కర్రి ధర్మరాజుకు చిరిగిన రంధ్రాలు పడ్డ రూ.500 నోటు వచ్చింది. రూ.10వేలు విడివిడిగా ఏటీఎం కేంద్రం నుంచి డ్రా చేసుకుంటుండగా చిరిగిన రూ.500 నోటు వచ్చింది.

ఉచిత బస్‌పాసులు

సద్వినియోగం చేసుకోవాలి

శంఖవరం: ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత బస్‌పాసులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తుని డిపో మేనేజర్ డి.రామకృష్ణ అన్నారు. గురువారం కత్తిపూడి ఉన్నత పాఠశాలలో సుమారు మూడు వందలమంది విద్యార్థులకు ఉచిత బస్ పాసులను అందజేశారు.అన్నవరం లయన్స్‌క్లబ్ సభ్యులు అడపా సోమేష్‌ను ఆర్టీసీ అధికారి చెల్లారావు, ప్రధానోపాధ్యాయురాలు కృష్ణకుమారి, నరాల శ్రీను, పినకా సతీష్, పియన్ రావు, జివిన్ రావు, కృష్ణ, రాంబాబు, అప్పలరాజు, కన్నారావు, రాము, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

ఏలేశ్వరం:	
వెంకటసూర్య	ఫిదా
జయశ్రీ	గౌతమ్‌నంద
కత్తిపూడి:	
సత్యనారాయణ	నక్షత్రం
రౌతులపూడి:	
శ్రీమహాలక్ష్మి	గురు

గుబ్బాలమ్మకు వెండి కిరీటం బహూకరణ

గండేపల్లి: మండలంలోని మురారిలో గుబ్బాలమ్మ తల్లి ఆలయానికి వల్లూరి వంశీకులు మూడు కిలోల వెండితో తయారుచేయించిన కిరీటాన్ని బహూకరించారు. గురువారం అర్చకులు అమ్మవారికి ఈ కిరీటాన్ని అలంకరించారు. మొక్కుబడి నిమిత్తం రూ.1.50లక్షలు విలువైన కిరీటాన్ని తయారుచేయించి బహూకరించామన్నారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.



పోలీసుల ఆంక్షలు సడలింపు





జగ్గంపేట జాతీయరహదారిపై ఆందోళన చేస్తున్న కాపులు, కిర్లంపూడిలో..

జగ్గంపేట: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం నిరవధిక పాదయాత్ర దృష్ట్యా కిర్లంపూడిలో పోలీసు బలగాలు మళ్లీ మోహరించాయి. గతంలో మాదిరి తనిఖీలు చేయడం, ఆరా తీయడం తదితర వివరాలు తెలుసుకోవడం, గుర్తింపు కార్డులు చూపిస్తే కానీ పంపిచకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గత నెల 26 తరువాత నుంచి పోలీసు ఆంక్షలు సడలిస్తూ వచ్చారు. ముద్రగడ మళ్లీ గురువారం పాదయాత్ర చేపట్టడంతో పోలీసుల గస్తీ ముమ్మర పరిచారు. ఎక్కడా తనిఖీలు లేకుండా రాకపోకలకు అంతరాయం కలిగించలేదు. కిర్లంపూడిలో మాత్రం ఉదయం కొంత ఇబ్బంది నెలకొంది. ముద్రగడ పాదయాత్రను పోలీసులు అడ్డుకోవడంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకపోవడంతో ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. గ్రామంలో తమ పనులు చక్కబెట్టుకున్నారు. ముద్రగడను కలవడానికి వచ్చిన వారిని కూడా ఎటువంటి లోనికి పంపారు. ముద్రగడ ఇంటి చుట్టుపక్కల ప్రాంతాల్లో బందోబస్తు కొనసాగుతోంది.

జగ్గంపేటలో కాపుల నిరసన

ముద్రగడ పద్మనాభం నిరవధిక పాదయాత్రకు మద్దతుగా గురువారం జగ్గంపేటలో కాపు జేఏసీ నేత తుమ్మలపల్లి రమేష్, తులా శ్రీను ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. కాపులంతా జాతీయ రహదారిపె రాస్తారోకో చేపట్టారు. కార్యక్రమంలో నీలం వీరబాబు, మాదారపు వీరబాబు, గోకేడ ప్రసాద్, గందం లక్ష్మీ, గుద్దుముక్కల పెద్ద, గందం వెంకన్న, దుల్లా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ముద్రగడకు మద్దతుగా నిరసనలు

కిర్లంపూడి: ముద్రగడ పద్మనాభానికి మద్దతుగా గురువారం ఆందోళనలు జరిగాయి. కిర్లంపూడిలో మండపాక చలపతి, కరణం వెంకటేశ్వరరావు తదితర కాపు నాయకులు ఏనుగువీధిలో బైఠాయించి ఆందోళన చేపట్టారు. కాపు మహిళలు సంఘీభావం తెలిపారు. తామరాడ, రామచంద్రపురం, గోనేడ పరిసర గ్రామాల్లో తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో కాపుల ఆకలికేకలు తెలుపుతూ కంచాలను గరిటెలతో మోగించారు. సోమవరం, వేలంక గ్రామాల్లో అడబాల శ్రీను, నీలగిరి చిట్టిబాబు, దోమాల కృష్ణజడ్డి తదితరులు కొవ్వొత్తుల ప్రదర్శన చేపట్టారు. సింహాద్రిపురంలో మహిళలు, కాపులు మద్దతుగా నిరసన తెలిపారు. రాజుపాలెం, ముక్కొల్లు పరిసర గ్రామాల్లో నిరసనలు వెల్లువెత్తాయి.

పోలీస్ పికెట్ ఏర్పాటు

గోకవరం: మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం పాదయాత్ర నేపథ్యంలో ముందస్తు జాగ్రత్త చర్యగా మండలంలోని పలు చోట్ల పోలీస్ పికెట్ ఏర్పాటు చేశారు. గోకవరంలోని దేవీచౌక్ సెంటర్, కొత్తపల్లి తదితర ప్రాంతాలలో పికెట్లను ఏర్పాటు చేశారు.



మాట్లాడుతున్న పి.సతీష్

డ్రగ్స్‌కు దూరంగా ఉండండి: సతీష్‌రెడ్డి

జగ్గంపేట/గండేపల్లి: గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో డ్రగ్స్ వాడకం, దుష్పరిణామాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆదిత్య వైస్ చైర్మన్ ఎన్.సతీష్‌రెడ్డి, కాలికట్ ఎన్ఐటికి చెందిన పి.సతీష్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆదిరెడ్డి రమేష్ మాట్లాడారు. సతీష్‌రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్‌కు విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. డ్రగ్స్‌కు బానిసలై బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోరాదన్నారు. పి.సతీష్ మాట్లాడుతూ డ్రగ్స్ నేడు యావత్ ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న మహమ్మారని, తరిమికొట్టాల్సిన బాధ్యత విద్యార్థులపైనే ఉందన్నారు. యువత బానిస కావడం శోచనీయమన్నారు. అనంతరం విద్యార్థులతో మత్తు మందులకు బానిసలం కామని, ఎవరినీ బానిసలు కానీయమని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్లోబల్ బిజినెస్ స్కూల్ ప్రిన్సిపాల్‌కు సన్మానం



ఆదిత్య గ్లోబల్ బిజినెస్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.విశాలాక్షిని డైరెక్టర్ డాక్టర్ ఎన్.సుగుణారెడ్డి ఘనంగా సన్మానించారు. ఆదిత్య విద్యాసంస్థలలో ఉపాధ్యాయినిగా, అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా, అసోసియేట్ ప్రొఫెసర్‌గా, విభాగాధిపతిగా, పరీక్షల పర్యవేక్షణ విభాగాధిపతిగా, ప్రిన్సిపాల్‌గా వివిధ విభాగాలను సమర్ధవంతంగా 15 సంవత్సరాలుగా సేవలు దిస్తున్న డాక్టర్ ఎన్.విశాలాక్షి ఆదిత్య కుటుంబంలో సభ్యు రాలిగా విశిష్ట సేవలు అందించారన్నారు. అనంతరం ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది విద్యార్థులు డాక్టర్ విశాలాక్షిని అభినందించారు.

'220కెవి విద్యుత్ లైన్ భూములకు పరిహారమివ్వాలి'

జగ్గంపేట రూరల్: మండలంలోని జె.కొత్తూరు, గుర్రప్పాలెం, గొల్లలగుంట గ్రామాల్లో 220కెవి విద్యుత్ లైన్ కారణంగా నష్టపోయిన భూములకు నష్టపరిహారమివ్వాలని కోరుతూ గురువారం భారతీయ కిసాన్ సంఘం, రైతుల బృందం కలెక్టర్ కలిశారు. కాకినాడ వెళ్లి కలెక్టర్ కార్తికేయమిశ్ర కలిసి సమస్యను వివరించి వినతిపత్రం అందించారు. పెద్దాపురం ఆర్డీవో, పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం ఈఈను కలిశారు. దీనిపై కలెక్టర్ స్పందించి రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యల్లపు సూర్యనారాయణ, ఉప్పగంటి భాస్కరరావు, దొంగ నాగేశ్వరరావు, అల్లా శివ రామకృష్ణ, నరిసే నాగేశ్వరరావు, వెన్నేటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

'ఎమ్మెల్యే నెహ్రూను విమర్శించేస్థాయి 'ముత్యాల'కు లేదు'

గోకవరం: వైసీపీ జగ్గంపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ ముత్యాల శ్రీనువాస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడానికి ముందు మండలంలోని ఏదైనా పంచాయతీ వార్డు మెంబరుగా పోటీ చేసి గెలిస్తే తమ సత్తా తెలిసిపోతుందని టీడీపీ నాయకులు సవాల్ విసిరారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రు వైసీపీలో నెగ్గి టీడీపీలో పదవులు అనుభవిస్తున్నారంటూ శ్రీనువాస్ విమర్శించడాన్ని వారు ఖండించారు. గోకవరంలో గురువారం పలువురు నాయకులు మాట్లాడుతూ వైసీపీ రాజకీయ సలహాదారు ప్రశాంత్ కిషోర్ నియోజకవర్గంలో చేసిన సర్వేలో ముత్యాలకు టికెట్ ఇస్తే గెలవడం కష్టమని తేల్చినట్టు ఆ పార్టీ నాయకులే బహిరంగంగా చెప్పుకున్నారన్నారు. ఆయనకు మతిభ్రమించి ఎమ్మెల్యే నెహ్రూపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. వైసీపీ అధినేత జగన్‌తో కలిసి ప్రయాణం చేస్తే నియోజకవర్గ ప్రజలకు న్యాయం చేయలేమనే నెహ్రు సీఎం భరోసాతో టీడీపీ లోకి చేరారన్నారు. అందుకనుగుణంగానే జిల్లాలో ఏ ఒక్కరు తేలేని నిధులు తీసుకొచ్చి జగ్గంపేటను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దారన్నారు. శ్రీనువాస్‌కు దమ్ముంటే మండలంలోని 14 గ్రామ పంచాయతీలకు చెందిన ఏ వార్డు నుంచైనా పోటీ చేసి గెలవాలని వారు సవాల్ చేశారు. నెహ్రూను విమర్శించే స్థాయికి ముత్యాల ఎదగలేదని మండిపడ్డారు. సమావేశంలో టీడీపీ మండలాధ్యక్షుడు దొడ్డా విజయ్, నాయకులు పోసిన ప్రసాద్, మంగరాతి రాము, రాయవరపు శ్రీనువాస్ తదితరులు పాల్గొన్నారు.

శ్రావణశోభ



జగ్గంపేట/కిర్లంపూడి: శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని గురువారం జగ్గంపేట, కిర్లంపూడి గ్రామాల్లో శ్రావణశోభ సంతరించుకుంది. దుకాణాల వద్ద మహిళలు పువ్వులు, పండ్లు కొన్నారు. దుస్తులషాపులు, బంగారు దుకాణాలు మహిళలతో కళకళలాడాయి. ఇళ్లను శుభ్రపరుచుకుని నేటి పూజకు సిద్ధమవుతున్నారు.



అన్నపూర్ణ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వైసీపీ నేత

చంటిబాబుకు వైఎస్ జగన్ పరామర్శ

జగ్గంపేట: ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ జ్యోతుల చంటిబాబును వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి ఫోన్‌లో పరామర్శించారు. చంటిబాబు తల్లి అన్నపూర్ణ మృతి చెందడంతో విషయం తెలిసిన వైఎస్ జగన్ జగ్గంపేటలోని చంటిబాబుకు ఫోన్‌చేసి సంతాపం తెలిపారు. గురువారం వైసీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు అనంత ఉదయ్‌భాస్కర్(బాబు) జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామానికి వచ్చి చంటిబాబును పరామర్శించి అన్నపూర్ణ చిత్రపటం వద్ద పూలమాలలు ఉంచి నివాళులర్పించారు.

18 నుంచి కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

జగ్గంపేట: ఎస్సీబీసీకాపు కార్పొరేషన్ రుణాల ఇంటర్వ్యూలు ఈ నెల 18 నుంచి నిర్వహిస్తామని ఎంపీడీవో జి.వాసుదేవరావు తెలిపారు. 18న ఉదయం 11గంటలకు ఎస్‌బీఐ మెయిన్‌బ్రాంచ్, డీసీసీబీ, 19న సీజీజీబీ సోమవరం, 21న ఆంధ్రాబ్యాంక్ జెడ్.రాగంపేట, 22న ఆంధ్రా బ్యాంక్ కాట్రావులపల్లి, ఎస్‌బీఐ మార్కెట్‌రోడ్డు, కార్పొరేషన్ బ్యాంక్, 23న ఆంధ్రాబ్యాంక్ మల్లిశాల, 24న సీజీజీబీ రాజపూడిలో ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు. లబ్ధిదారులంతా గుర్తించి ఇంటర్వ్యూలకు హాజరుకావాలన్నారు.

'రుణాలను సద్వినియోగం చేసుకోవాలి'

జగ్గంపేట: బీసీ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వం మంజూరు చేస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని వైస్ ఎంపీపీ మారిశెట్టి భద్రం అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో వైస్ ఎంపీపీ భద్రం మాట్లాడుతూ ఇప్పటి వరకు రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హులకు రుణాలు మంజూరు చేస్తామన్నారు. ఇచ్చిన రుణాలతో వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల ఎంపీడీవోలు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

'ఆర్టీసీ పార్శిల్ సర్వీసును ఆదరించండి'

జగ్గంపేట: రాష్ట్రంలో అతిపెద్ద సంస్థ ఆర్టీసీ పార్శిల్ సర్వీస్ వేగంగా విస్తరిస్తుందని ఆర్టీసీ కమర్షియల్ ఈఈర్ దామోదర్ అన్నారు. గురువారం జగ్గంపేట ఆర్టీసీ కాంప్లెక్సులో పార్శిల్ సర్వీసును ఆయన ప్రారంభించారు. రాష్ట్రంలో 12వేల బస్సుల్లో ఈసేవలు వినియోగంలో ఉన్నాయన్నారు. అతితక్కువ ఖర్చుతో పార్శిల్, కవర్లు వేగంగా సర్వీసు ఇవ్వగలమన్నారు. కార్యక్రమంలో సీటీఎం అప్పలనాయుడు, ఏటీఎం గోపి, డీఎం ధామస్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనుల ప్రారంభం



గోకవరం: మండలంలోని రంపయర్రంపాలెంలో సిమెంట్ రోడ్డు పనులను గురువారం ఎంపీడీవో కె.రత్నకుమారి ప్రారంభించారు. సుమారు రూ.3 లక్షలతో రోడ్డు నిర్మిస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉంగరాల రాము, ఉపసర్పంచ్ పాటి అప్పలరాజు, మండల ఇంజనీరింగ్ అధికారి ఉమాశంకర్, పంచాయతీ కార్యదర్శి హనుమంతురావు, కర్రి శివరామకృష్ణ పాల్గొన్నారు.

● సినిమా గైడ్

జగ్గంపేట

శ్రీనివాస్ -1	ఫిదా
శ్రీనివాస్ -2	దర్శకుడు
రాజవేణి	ప్రేమలీల పెళ్లిగోల
కృష్ణవేణి	నక్షత్రం
వెంకటరత్నం	పెద్దలకు మాత్రమే
శ్రీ నాగేశ్వరా	గౌతమ్‌నంద


ఉపరాష్ట్రపతి అభ్యర్థిని కలిసిన ఎంపీ తోట



కిర్లంపూడి: టీడీపీ ఫ్లోర్‌లీడర్, కాకినాడ ఎంపీ తోట నరసింహం గురువారం ఉపరాష్ట్రపతి అభ్యర్థి వెంకయ్యనాయుడిని ఢిల్లీలో కలిసి మద్దతు తెలిపారు. దేశానికి అత్యున్నత సేవ చేసేందుకు ఉప రాష్ట్రపతిగా వెంకయ్యనాయుడిని ఎన్నిక చేయడం హర్షణీయమని ఎంపీ నరసింహం కొనియాడారు. ఈ విషయాన్ని టీడీపీ నాయకులు స్థానిక విలేకరులకు వివరించారు.

టంగ్ ట్విస్టర్స్

1.There those thousand thinkers were thinking how did the other three thieves go through.
2. Rory the warrior and Roger the worrier were reared wrongly in a rural brewery.
3.Green glass globes glow greenly.



సూక్తి

నీ సందేహం తీర్చడానికి ఎవరూ లేనపుడు నీ అనుభవమే నీకు మార్గదర్శి

చుక్కలు కలపండి



గోల్ఫ్ సాధించాడు



హరియాణాలోని పానిపట్‌కు సమీపంలో 'ఇస్రానా' గ్రామం ఉంటుంది. ఆ గ్రామంలో అడుగుపెడితే.. యువకులంతా కుస్తీపట్లలో మునిగిపోయి ఉంటారు. కానీ ఓ కుర్రాడు మాత్రం గోల్ఫ్ స్టిక్ పట్టుకుని పచ్చిక మైదానంలో సాధన చేస్తుంటాడు. అతడి పేరే 'శుభమ్ జగ్లాన్'. చిన్న గ్రామంలో పుట్టిన ఆ కుర్రాడు, ప్రపంచ గోల్ఫ్ వేదికలపై సత్తా చాటుతు న్నాడు. గోల్ఫ్ క్రీడలో దూసుకెళ్తున్న శుభమ్ ఇప్పటికే 100కు పైగా టోర్నీల్లో విజేతగా నిలిచాడు.



పానిపట్‌లోని ఇస్రానాలో ఎక్కువమంది రెజ్లింగ్ సాధన చేస్తుంటారు. శుభమ్ జగ్లాన్ కుటుంబ సభ్యుల్లో కూడా రెజ్లింగ్‌లో పట్టు సాధించిన వారున్నారు. కానీ శుభమ్ మనసు మాత్రం మట్టికోర్టు దాటి.. పచ్చిక మైదానం వైపు ఆలోచించింది. గోల్ఫ్ ఆటపై మక్కువ పెంచుకున్నాడు. సరిగ్గా అదే సమయంలో కపూర్‌సింగ్ అనే ఓ ఎన్ఆర్ఐ 'ఇస్రానా'లో గోల్ఫ్ అకాడమీని ప్రారంభించాడు. ఐదేళ్ల వయసులో గోల్ఫ్‌ను సాధన చేయడం ప్రారంభించాడు శుభమ్. రోజు రోజుకూ ఆటలో రాటుదేలుతూ జాతీయ, అంతర్జాతీయ గోల్ఫ్ టోర్నీల్లో సత్తా చాటాడు. ఇప్పటి వరకు దాదాపు 100కు పైగా టోర్నీల్లో విజేతగా నిలిచాడు.

"**ఓ** రోజు మా తాతయ్య మా గ్రామంలో కొత్తగా ప్రారంభించిన గోల్ఫ్ అకాడమీకి నన్ను తీసుకు వెళ్లాడు. అకాడమీ యజమాని కపూర్‌సింగ్‌తో నన్ను చేర్చుకోమని చెప్పాడు. అందరిలా నేను కూడా రెజ్లర్‌లా కాకుండా, మరేదైనా సాధించాలనే ఉద్దేశంతోనే ఆయన నన్ను గోల్ఫ్ అకాడమీలో చేర్చాడు. కానీ రెండు నెలల్లోనే ఆ అకాడమీని మూసివేశారు. గోల్ఫ్‌లో నా ప్రతిభను గమనించిన కపూర్ సార్, ఊరి నుంచి తిరిగి వెళ్తూ మా నాన్నతో నన్ను ప్రోత్సహించమని చెప్పారు. దాంతో మా ఇంటి వెనుక ఉన్న కొద్ది స్థలాన్ని నాన్న బాగు చేసి, గోల్ఫ్ మైదానంలా తీర్చిదిద్దారు. ఓ కంప్యూటర్ కొనిచ్చి, యూట్యూబ్‌లో వీడియోలు చూస్తూ, గోల్ఫ్ ఆటను నేర్చుకోమన్నారు. వారాంతాల్లో కర్నాల్ గోల్ఫ్ కోర్సుల వద్దకు నన్ను తీసుకెళ్లేవారు. దేశంలోనే ప్రఖ్యాతిగాంచిన 'ఢిల్లీ గోల్ఫ్ క్లబ్'కు ఓ రోజు ప్రత్యేకించి నన్ను తీసుకు వెళ్లారు నాన్న. దాని వ్యవస్థాపకుడు అమిత్X లుత్రాను కలిసి, నా గురించి వివరించారు. నా ఆటతీరును పరిశీలించిన ఆయన నన్ను వాళ్ల క్లబ్‌లో చేర్చుకున్నారు. అదే నా జీవితంలో మలుపు తీసుకు వచ్చింది. అంతే కాదు నాన్న నన్ను ఢిల్లీలోని 'లక్ష్మణ్ పబ్లిక్ స్కూల్లో' చేర్పించాడు.నా మకాం ఢిల్లీకి మారింది. ఉదయం స్కూల్లో పాఠాలు, సాయంత్రం గోల్ఫ్ క్లబ్‌లో సాధన. కొన్ని సంవత్సరాలుగా ఇదే నా జీవితం. నేను సాధించిన విజయాలు నాన్న కష్టాన్ని మరిపించాయి. అవి నాన్నను ఎంతో సంతోషపెట్టాయి'

- శుభమ్ జగ్లాన్



నవ్వుల్ నవ్వుల్

తల్లి : రవీ! తమ్ముడు ఎందుకు ఏడుస్తున్నాడు రా?
రవి : నేనే కొట్టానమ్మా!
తల్లి : ఎందుకు రా వెధవా!
రవి : నేనేం అడిగినా వాడు జవాబు చెప్పడం లేదు అమ్మా!
తల్లి : తమ్ముడికి ఇంకా మాటలు రాలేదు కదరా!
రవి : మరి ఆ మాట చెప్పొచ్చు కదమ్మా!
తల్లి : !!!!!!!!!!!!!!!!



మీకుతెలుసా?


'బీవర్' అనే జంతువు దంతాలు ఎప్పటికీ పెరుగుతూనే ఉంటాయి.



రంగులు వేయండి



బొమ్మ గీయండి



ఔనా!



- మనిషి తన జీవిత కాలంలో సుమారు 25 సంవత్సరాలు నిద్రకు కేటాయిస్తాడు.
- అందులో ఆరు సంవత్సరాలు కలలకే సరిపోతాయి. రోజుకు మూడు నుంచి ఏడు కలలొస్తాయట.
- నిద్ర లేచిన నిమిషం లోపే దాదాపు 90 శాతం కలలను మరిచిపోతాం.

మళ్లీ బ్రేక్


కిర్లంపూడి పోలీస్‌స్టేషన్‌లో మాట్లాడుతున్న ఎస్పీ విశాల్‌గున్ని

(ఒకటవ పేజీ తరువాయి)

పోలీసు అధికారులతో కొద్దిసేపు వాగ్వాదానికి దిగారు. 2009 సుప్రీం గైడెన్సులని అంటున్నారు, పాద యాత్ర నిలిపివేస్తున్నామంటున్నారు, అలా అయితే చంద్రబాబు 2014లో పాదయాత్ర చేసే అనుమతిచ్చా రని, ఇప్పుడు తనకెందుకు ఇవ్వరని ముద్రగడ ప్రశ్నిం చారు. తర్వాత పోలీసులకు, కాపు నేతల మధ్య వాగ్వాదం చోటుచేసుకోవడంతో చివరకు ముద్రగడ వెనుదిరిగి ఇంట్లోకి వెళ్లిపోయారు. యాత్రకు అనుమ తించే వరకు తన ప్రయత్నం కొనసాగుతుందని, ఇక నుంచి రోజూ పాదయాత్రకు ఉపక్రమిస్తానని ప్రకటించారు. ఆయన వెంట కాపు జేఏసీ నాయకులు ఆకుల రామకృష్ణ, వాసిరెడ్డి ఏసుదాసు, నేరెళ్ల ప్రకాశ్, గౌతుస్వామి, బొండా వెంకటరమణ, చల్లా సత్యనారా యణ, పలువురు న్యాయవాదులు ఉన్నారు. గత 26న జరగాల్సిన నిరవధిక పాదయాత్రను పోలీసులు అడ్డు కుని ముద్రగడను 24 గంటలపాటు గృహనిర్బంధం చేసిన విషయం తెలిసిందే. మళ్లీ మర్నాడు ముద్రగడ పాదయాత్రకు బయలుదేరగా అప్పుడు కూడా పోలీసులు అడ్డుకుని వారంపాటు నిషేధ ఉత్తర్వులను అమల్లోకి తెచ్చారు. గురువారం నాటితో ఆ ఉత్తర్వుల గడువు ముగియడంతో మళ్లీ ఆయన పాదయాత్రకు సిద్ధపడ్డారు. మళ్లీ పోలీసులు పాదయాత్రను అడ్డుకోవడంతోపాటు సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం పాదయాత్రకు అనుమతించమని నోటీసులు ముద్రగడ ఇంటి గేటుకు అంటించారు.

అనుమతి ఉంటేనే పాదయాత్ర
: ఎస్పీ విశాల్‌గున్ని

2009 సుప్రీంకోర్టు ఫుల్‌బెంచ్ మార్గదర్శకాల ప్రకారం పాదయాత్రకు అనుమతి తీసుకుంటేనే పాద యాత్ర జరగనిస్తామని జిల్లా ఎస్పీ విశాల్‌గున్ని అన్నారు. గురువారం కిర్లంపూడి పోలీస్‌స్టేషన్‌లో ఎస్పీ విశాల్‌గున్ని మీడియాతో మాట్లాడారు. ఎటువంటి అనుమతులు లేకుండా పాదయాత్ర చేయడం వల్లనే అడ్డుకోవడం జరుగుతుందన్నారు. పాదయాత్రకు అనుమతులు ఎందుకు ఇవ్వడంలేదో పేర్కొంటూ ముద్రగడకు నోటీసులు అందిస్తే వాటిని తిరస్కరించా రన్నారు. దీంతో ముద్రగడ తిరస్కరించిన నోటీసులను ఆయన ఇంటి గేటుకు అంటించడం జరిగిందన్నారు. ముద్రగడను సొంత పనుల నిమిత్తం ఇబ్బంది పెట్టలే దని, పాదయాత్రను మాత్రమే అడ్డుకుంటామన్నారు. వ్యక్తిగత పనులపై ముద్రగడ ఎక్కడైనా వెళ్లొచ్చన్నారు.

డిస్కౌంట్ మోజుకు 'కౌంట్ డౌన్'

(ఒకటవ పేజీ తరువాయి)

రూపాయల నష్టాలను చవిచూడాల్సివస్తోంది. కాట్రేని కోన మండలం చెయ్యేరు గ్రామంలో ఒక ప్రముఖ కార్పొరేట్ కంపెనీ నాణ్యతలేని రొయ్యసీడ్ సరఫరా చేయడం వల్ల సుమారు రూ.6కోట్ల పైనే ఇప్పటివరకు నష్టం వాటిల్లిందని రైతులు లబోదిబోమంటున్నారు. ఆక్వా సేద్యం అనూహ్యంగా విస్తరిస్తుండడంతో అం దుకు అవసరమైన రొయ్య సీడ్, ఫీడ్ ఉత్పత్తి కంపెనీ లు కోకొల్లలుగా పుట్టుకొస్తున్నాయి. ఎక్కడికక్కడే అను మతి లేకుండా రొయ్య పిల్లల ఉత్ప త్తి హేచరీలు ఇష్టా రాజ్యంగా వెలుస్తున్నాయి. అయినప్పటికీ కార్పొరేట్ కంపెనీల ప్రచారానికి ఆకర్షితులయ్యే రైతులు ఆ కంపె నీల నుంచి రొయ్య పిల్లలను కొనుగోలుచేసి ఆక్వాసేద్యా నికి శ్రీకారం చుట్టారు. గత ఏడాది కాలంలో దేశంలోనే పేరెన్నికగన్న ప్రముఖ ఆక్వాసీడ్ ఉత్పత్తి సంస్థ నుంచి కొనుగోలుచేసిన మిలియన్ల రొయ్య సీడ్ నిరుపయో గంగా మారి రైతులను నిలువునా నష్టాల ఊబిలోకి దింపేసింది. ఒక సీడ్ పిల్ల 35 పైసలు చెల్లించి కొనుగో లు చేస్తుంటారు. ఒక్కొక్క రైతు కు లక్షలు రొయ్య పి ల్లలు సరఫరా అవసరం కావడంతో ఆ ప్రముఖ కంపె నీకి బ్యాంకు ద్వారా డీడీలు, ఆర్‌టీజీఎస్ ద్వారా సొమ్ములు చెల్లించి కాట్రేనికోన మండలం చెయ్యేరు గ్రామానికి చెందిన అనేకమంది రైతులు కొనుగోలుచే శారు. ఆ సంస్థ ఉత్పత్తిచేసే రొయ్య పిల్లలతోపాటు వాటి ఎదుగుదలకు వివిధ దశల్లో అవసరమయ్యే ఫీడ్,ఇతర మెడిసిన్ కూడా ఆ సంస్థ నుంచే కొనుగోలు చేయాలనే నిబంధన విధించారు. ఆ ప్రముఖ కంపెనీకి భీమవరం సమీపంలోని హేచరీతోపాటు బాణాపురం, అల్లవరం గుండెపూడిలో మరో హేచరీ నుంచి రొయ్య పిల్లల ఉత్పత్తి చేసి రైతులకు సరఫరా చేస్తున్నారు. దీనిలో భాగంగా చెయ్యేరు, పరిసర ప్రాంతాలకు చెందిన అనేకమంది రైతులు మిలియన్ల రొయ్యల సీడ్ కొనుగోలుచేశారు. తీరా చెరువులో వేసి నెల నుంచి మూడునెలల వ్యవధి వరకు వివిధ దశల్లో రొయ్యల ఎదుగుదలను పర్యవేక్షించిన పలువురు ఆక్వా రైతు లకు జరిగిన మోసం ఏమిటో తెలుసుకుని లబోదిబో మంటున్నారు. రోజులవారీ, నెలవారీగా రొయ్యలకు అవసరమయ్యే ఫీడ్, మెడిసిన్‌లు వినియోగిస్తున్నప్ప టికీ ఆ కంపెనీ ఉత్పత్తి చేసిన రొయ్యసీడ్‌లో నాణ్యతా లోపం వల్ల ఎదుగుదల పూర్తిగా మందగించింది. 20 మంది రైతులకు పైగానే ప్రస్తుతం నష్టాలను చవిచూ శారు. రూ.6కోట్లపైనే నష్టం వచ్చిందని రైతులు ఆందో ళన చెందుతున్నారు. 200నుంచి 300వరకు కౌంట్ వస్తోందని చెబుతున్నారు. పైగా ఆ కంపెనీ సరఫరాచే సిన రొయ్యసీడ్‌కు బీహెచ్‌పీ సిండ్రోమ్ వంటి వ్యాధి కూడా సోకడంతో భారీగా నష్టాలు ఎదురవుతున్నాయి. ఇప్పటికే సీడ్ సరఫరా చేసిన కార్పొరేషన్ సంస్థ ప్రతి నిధులకు, మత్స్యశాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదుచే యడంతోపాటు వాస్తవ పరిస్థితులను రొయ్యల చెరు వుల వద్ద అధికారులు సైతం ప్రత్యక్షంగా పరిశీలించా రని కోనసీమ ఆక్వా రైతు పరిరక్షణ కమిటీ నాయకుడు త్సవటపల్లి నాగభూషణం చెప్పారు. ఈ వ్యవహారంపై ఉన్నతస్థాయి దర్యాప్తు జరిపి రైతులు నష్టం లేకుండా చూడాలని, ఇష్టారాజ్యంగా రొయ్యసీడ్ ఉత్పత్తిచేసి రైతు లను మోసగిస్తున్న కంపెనీలపై చర్యలు తీసుకోవాలని ఆక్వారైతులు కోరుతున్నారు.

భారీ నష్టాన్ని చవిచూశాం
: త్సవటపల్లి శ్రీనివాస్, ఆక్వారైతు, చెయ్యేరు


నాగభూషణం

ఒక ప్రముఖ కార్పొరేట్ సంస్థ నుంచి మూడు మిలి యన్ల రొయ్యసీడ్‌ను కొనుగోలుచేసి మా చెరువుల్లో వేయడం జరిగింది. 45 రోజులు గడిచినా ఆ రొయ్యల ఎదుగుదలలో మార్పు లేదు. దాంతో 200 కౌంట్‌లో పట్టుబడి పట్టడం జరి గింది. సుమారు రూ.50 లక్షలు పైనే నష్టాన్ని చవిచూడటంపాటు, విలు వైన కాలం వృధాఅయ్యింది. డిస్కౌంట్ల పేరిట రైతు లకు నాణ్యతలేని సీడ్ సరఫరా చేయడమే ఇందుకు కారణం.

రూ.6 కోట్లపైనే నష్టం
: త్సవటపల్లి నాగభూషణం, ఆక్వారైతు సంఘనేత, చెయ్యేరు


శ్రీనివాస్

ఒక్క చెయ్యేరు గ్రామంలో 15మందికి పైగా రైతు లు కార్పొరేట్ సీడ్ మాయాజాలంలో మోసపోయారు. సీడే కాదు,ఫీడ్ కూడా ఆ కంపెనీదే వాడాలనే నిబం ధన వారు అమలుచేస్తారు. సుమారు రూ.6కోట్లపైనే ప్రస్తుతానికి నష్టం వాటిల్లింది. రొయ్యసీడ్ ఎదుగుదలతో పాటు వివిధ రకాల తెగుళ్ల సోకడం వల్ల కూడా రైతులు నష్టపోయారు. గత ఏడాది కాలంలో ఈతరహా పరిస్థితులు రోజురోజుకూ తీవ్రమ య్యాయి. ఈవ్యవహారంపై అటు సీడ్ ఉత్పత్తి సంస్థకు, ఇటు మత్స్యశాఖ అధికారులకు ఫిర్యాదుచేసి శాంపిల్స్ అందించాం. రైతులకు న్యాయం చేయాలి.

ఇక ఫైటే

(ఒకటవ పేజీ తరువాయి)

కాలపరిమితి ముగిసింది. అప్పటి నుంచీ అదిగో ఎలక్షన్, ఇదిగో ఎలక్షన్.. అంటూ కాలయాపన జరిగింది. హైకోర్టు సైతం కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలు జరపాలంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. 2016 డిసెంబరులోగా జరపాలని గడువు కూడా విధించింది. అయితే రాష్ట్ర ప్రభుత్వం గౌరవ కోర్టును ఏవేవో కారణాలు చూపి వాయిదాలు కోరుతూ వచ్చింది. ఈ నేపథ్యంలో ఈనెల 29వ తేదీన కార్పొరేషన్ ఎన్నికలు నిర్వహిస్తున్నట్టు ఎన్నికల కమిషన్ ఇచ్చిన నోటిఫికేషన్‌తో రాజకీయ పార్టీలు ఉలిక్కిపడ్డాయి. 50 వార్డులున్న కాకినాడ కార్పొరేషన్‌లో గెలుపు టీడీపీకి అత్యంత ప్రతిష్ఠాత్మకం. 2019 ఎన్నికల నాటికి జిల్లాలో పునాదులు వేసుకునేందుకు కాకినాడ విజయం వైసీపీకి అత్యంత కీలకం. ఈ రెండు ప్రధాన పార్టీలతోపాటు.. గత కార్పొరేషన్ ఎన్నికలలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నుంచి కూడా కొన్ని వార్డులలో పోటీకి సిద్ధమవుతున్నారు. గెలిచేంత బలం లేకపోయినా గెలుపు, ఓటములను నిర్ణయించే శక్తిగా ఉంటామన్న ధీమాతో కాంగ్రెస్ పెద్దలు ఇప్పటికే ఏయే వార్డులలో పోటీ చేయాలో స్కెచ్ కూడా వేసుకున్నారు. రాజమహేంద్రవరంలో ఒక వార్డులో గెలుపొందిన బీఎస్పీ కూడా కాకినాడలో ఆరు వార్డులలో పోటీ చేయడానికి ఇది వరకే ప్రతిపాదనలు రూపొందించుకున్నారు. వార్డు రిజర్వేషన్లు ఖరారైనా.. మేయర్ రిజర్వేషన్ ఇంకా విడుదలకాలేదు. రాష్ట్ర విభజన ముందు రిజర్వేషన్ల ప్రక్రియలో ఇపుడు మార్పులు జరగనున్నాయి.

టీడీపీ, వైసీపీ హోరాహోరీ..

కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలలో టీడీపీ, వైసీపీలు హోరాహోరీగా తలపడనున్నాయి. ఏభై వార్డులలో 35 వార్డులలో గెలుపొందాలని టీడీపీ నేతలు.. గతంలోనే వ్యూహాలు రూపొందించుకున్నారు. వార్డుల సంగతెలా ఉన్నా.. మేయర్ పీఠాన్ని చేజిక్కించుకోవాలని ప్రతిపక్ష వైసీపీ నేతలూ ప్లాన్ చేసుకుంటున్నారు. టీడీపీ మిత్రపక్షం బీజేపీ వాళ్లు కార్పొరేషన్‌లో నాలుగైదు వార్డులైనా ఇవ్వాలని టీడీపీ నేతలపై ఒత్తిడి చేయడానికి చూస్తున్నారు.

టీడీపీకి రెఫరెండం..

కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలు అధికార టీడీపీకి రెఫరెండంలాంటివి. ఈ ఎన్నికల ఫలితాలను బట్టి 2019 ఎన్నికలు ఆధారపడతాయని ఆ పార్టీ నేతలు గట్టిగా నమ్ముతున్నారు. ఎన్నికలకు నెల రోజుల వ్యవధి కూడా లేనందున.. కార్పొరేటర్ అభ్యర్థులను హడా వుడిగా ఎంపిక చేయాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. సిటీ ఎమ్మెల్యేతోపాటు..కాకినాడ నగర టీడీపీ నేతలకు కార్పొరేటర్ అభ్యర్థుల ఎంపిక బాధ్యత అప్పగించను న్నారు. అలాగే జిల్లా మంత్రులు, ఇన్‌చార్జ్ మంత్రి, ఎంపీకి గెలుపు బాధ్యతలు అప్పగించనున్నారు.


మేయర్, డిప్యూటీ మేయర్
ఎన్నికకు మరో షెడ్యూల్

వార్డు ఎన్నికల తర్వాత మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికలకు మరో షెడ్యూల్ రానుంది. ఆగస్టు 29న ఎన్నిక, సెప్టెంబరు 1న ఫలితాలు విడుదలవుతాయి. ఆ తర్వాత మేయర్ ఎన్నికల షెడ్యూల్ వచ్చే ఛాన్స్ ఉంది.

ఇదీ ఎన్నికల షెడ్యూలు


కార్పొరేషన్: కాకినాడ నగరపాలక సంస్థ ఎన్ని కలకు సంబంధించి సెక్షన్ 11,14 ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ కార్పొరేషన్ యాక్టు 1994 సెక్షన్ 33 మున్సిపల్ కార్పొరేషన్స్ యాక్టు 1955 ప్రకారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేశారు. ఈనెల 7వ తేదీ ఉదయం 11 నుంచి వార్డుల రిటర్నింగ్ అధికారులు అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. 10వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు నామినేషన్ల స్వీకరణ గడువు ముగియనుంది. 11వ తేదీన నామినేషన్ల పరిశీలన నిర్వహించనున్నారు. 16వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉప సంహరణకు గడువు ఇచ్చారు. ఈ నెల 29వ తేదీ ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నారు. ఎక్కడైనా బూత్‌ల్లో పోలింగ్ సరళిపై అభ్యంతరాలు లేవనెత్తితే 31న రీపోలింగ్ నిర్వహిస్తారు. సెప్టెంబరు 1న కౌంటింగ్ చేసి ఫలితాలు ప్రకటిస్తారు.

దినఫలాలు




అదృష్టసంఖ్యలు : 6 7, 9


మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బోధన, రవాణా రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రు లతో ఉల్లాసంగా గడుపుతారు. సాంకేతిక కోర్సుల్లో చేరేందుకు చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవు తాయి. కీలక సమాచారం అందుకుంటారు.


వృషభరాశి: (ఏప్రిల్21-మే20): రుణప్రయ త్నాలు ఫలిస్తాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహా రాలు ఒక కొలిక్కి వస్తాయి. ఇంటికి అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. కుటుంబ సభ్యుల ఆరోగ్యం కలవరపెడుతుంది.


మిథునరాశి:(మే21-జూన్21): జనసంబం ధాలు విస్తరిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు, సంభాషణలు ఉల్లాసం కలిగిస్తాయి. భాగస్వామ్యాలు లాభిస్తాయి. విలువైన డాక్యుమెంట్లు కనిపించకుండా పోయే ప్రమాదం ఉంది.


కర్కాటకరాశి:(జూన్22-జూలై23): అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, సేవల రంగాల వారికి ఆర్థికంగా లాభి స్తుంది. ఉద్యోగ ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశాలు న్నాయి.


సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి. సృజనాత్మ కంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. చిన్నారుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.


కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ఎంతో కాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. ఇంట్లో వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. కుటుంబ వ్యవహారాల కారణంగా అ శాంతికి గురవుతారు.


తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యార్థులకు శుభప్రదం. విలువైన పత్రాలు అందు కుంటారు. కొత్త స్నేహాలు చిగురిస్తాయి. ప్రియత ములతో ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. రవాణా, బోధన రంగాల వారికి కొంత నిరుత్సాహకరంగా ఉంటుంది.


వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అవకాశం ఉంది. అదనపు ఆదాయం సమకూర్చుకుంటారు. బ్యాంకులు, చిట్‌ఫం డ్ల రంగాల వారికి నిరుత్సాహకరంగా ఉంటుంది.


ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. కొత్త వ్యూహాలను సమర్థవంతంగా అమలు చేయగ లుగుతారు. కళలు, సాహిత్యం, బోధన రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.


ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. కొత్త వ్యూహాలను సమర్థవంతంగా అమలు చేయ గలుగుతారు. కళలు, సాహిత్యం, బోధన రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.


మకరరాశి:(డిసెంబర్22-జనవరి21): పైచదువులు, విదేశీ ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రుణాలు మంజూర వుతాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు. గతం గుర్తు చేసుకుంటారు. ఆరోగ్యం మందగించే అవకాశం ఉంది.


మీనరాశి: (ఫిబ్రవరి19-మార్చి20): వృత్తి, వ్యాపారాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పెద్దల ఆరోగ్యం కొంత కలవరపెడ తుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ



ఐటీడీఏ పీవోకు స్వీట్ తినిపిస్తున్న కలెక్టర్ కార్తికేయ మిశ్రా

ఐటీడీఏ పీవో దంపతులకు కలెక్టర్ అభినందనలు

రంపచోడవరం: స్థానిక ప్రాంతీయ ఆసుపత్రిలో ప్రసవించిన రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్ విజయ్ కృష్ణన్, ఐటీడీఏ పీవో దంపతులను జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా అభినందించారు. ఏజెన్సీలో వైద్య సేవల పట్ల అభద్రతాభావాన్ని పారద్రోలేందుకు ఐఏఎస్ దంపతులు తీసుకున్న నిర్ణయం ఆదర్శనీయమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా జేసీ ఎ.మల్లిఖార్జున, రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కమీషనర్ విజయరామరాజు, అసిస్టెంట్ కలెక్టర్ ఓ.ఆనంద్‌లు దినేష్‌కుమార్, విజయ కృష్ణన్ దంపతులను అభినందించి, జనన ధృవ పత్రాన్ని, జననీశిశు సురక్షా యోజన చెక్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ కార్తిక్, వైద్యాధికారులు రాముడు, శివరామకృష్ణ, తహశీల్దారు పి.రామోజీ, ఎంపీడీవో బి.సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన పవిత్రోత్సవాలు

మూడ్రోజులపాటు వెంకన్న ఆలయంలో హోమాలు, పూజలు



ఆలయంలో హోమాలు నిర్వహిస్తున్న వేదపండితులు

ఆత్రేయపురం: కోనసీమ తిరుపతిగా ఖ్యాతినార్జిస్తున్న వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో మూడ్రోజులపాటు పవిత్రోత్సవాలు నిర్వహించారు. యేడాది పొడవునా స్వామివారికి నిర్వహించే పూజలు తదితర కార్యక్రమాలకు సంబంధించి సకలదోష పరిహారార్థం పవిత్రోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. ఆగమశాస్త్ర ప్రకారం శ్రీమాన్ ఖండవిల్లి రాజేశ్వర వరప్రసాదాచార్యులు ఆధ్వర్యంలో వేదపండితులు మంత్రోచ్ఛారణల నడుమ స్వామివారికి హోమాలు, పూజలు నిర్వహించారు. గురువారంతో స్వామివారి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. విశ్వక్సేనపూజ, పుణ్యాహవచనం, నీరాజన మంత్రపుష్పం, పూర్ణాహుతి, ఆలయ ప్రదక్షిణ, వాస్తు హోమం, శాంతిహోమం, ఆశీర్వచనం, పండితుల సత్కారం వంటి కార్యక్రమాలు రమణీయంగా నిర్వహించారు. ఆలయచైర్మన్ కరుటూరి నరసింహారావు, శ్రీమతి విశ్వేశ్వరి దంపతులు ఈ పూజల్లో పాల్గొన్నారు. ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణరాజు ఆధ్వర్యంలో ఏర్పాట్లు నిర్వహించారు. పవిత్రోత్సవాలకు హాజరైన భక్తులకు స్వామివారి పవిత్రాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. ధర్మకర్తలమండలి సభ్యులతోపాటు దేవాదాయశాఖ సిబ్బంది ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు.

'కృష్ణారావు సూపర్‌మార్కెట్' లొకేషన్ల పరిశీలన



లొకేషన్లను పరిశీలిస్తున్న నటీనటులు

కొత్తపల్లి: క్యారెక్టర్ ఆర్టిస్టు, హాస్యనటుడు గౌతమ్‌రాజు కుమారుడు కృష్ణంరాజు హీరోగా ఉప్పాడ కొత్తపల్లి తీరం ప్రాంతాల్లో 'కృష్ణారావు సూపర్‌మార్కెట్' సినిమా నిర్మించేందుకు గురువారం కృష్ణంరాజు లొకేషన్లను పరిశీలించారు. గౌతంరాజు సొంత బ్యానరైన బీజీఆర్ ఫిల్మ్ అండ్ టీవీ స్టూడియో ప్రొడక్షన్ నెం-1లో సినిమా నిర్మించేందుకు నటీనటులు ఉప్పాడ తీరంలో పర్యటించారు. గౌతంరాజు కుమారుడు కృష్ణంరాజుతోపాటు పలువురు కొత్తనటీనటులతో సినిమా షూటింగ్ ప్రారంభిస్తున్నట్టు డైరెక్టర్ శ్రీనాథ్ తెలిపారు. పూర్తి పల్లెటూరి వాతావరణంలో ఈ చిత్రాన్ని నిర్మించేందుకు ఉప్పాడ కొత్తపల్లిలో లొకేషన్లను పరిశీలించేందుకు విచ్చేసినట్టు గౌతంరాజు తెలిపారు.

మళ్లీ కాపు జ్వాలలు



కిర్లంపూడిలో బైఠాయించిన కాపు నాయకులు



కిర్లంపూడిలోని స్వగృహంలో కాపు ఉద్యమనేత ముద్రగడ కంచాలతో నిరసన



అమలాపురం : కాపు నాయకుల నిరసన ర్యాలీ



ప్రభుత్వ తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్న ముద్రగడ



భారీగా మోహరించిన పోలీసు బలగాలు

5,6 తేదీల్లో రాష్ట్ర స్థాయి అకాడమీలకు క్రీడాకారుల ఎంపిక

కాకినాడ స్పోర్ట్స్: జిల్లా క్రీడా మండలి ఆధ్వర్యంలో ఈ నెల 5, 6 తేదీల్లో రాష్ట్ర స్థాయి అకాడమీలకు క్రీడాకారుల ఎంపికలు నిర్వహిస్తున్నట్టు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి సయ్యద్ సాహెబ్ గురువారం తెలిపారు. కాకినాడలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాకినాడలో త్వరలో ప్రాంభం కానున్న జూడో, వెయిట్‌లిఫ్టింగ్, జిమ్నాస్టిక్స్, నెల్లూరులో ప్రారంభం కానున్న అథ్లెటిక్స్ క్రీడలకు రాష్ట్రస్థాయి ఎంపికలను కాకినాడలోని జిల్లా క్రీడా మైదానంలో నిర్వహించేందుకు శాప్ ఎండీ ఆదేశాల మేరకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. 13 జిల్లాల నుంచి 139 మంది బాలికలు ఈ ఎంపికలకు హాజరవుతారని తెలిపారు. 15 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలు పైబడినావారు, ఆయా జిల్లాలలో ఎంపికైన క్రీడాకారిణులు ఈ ఎంపికల్లో పాల్గొంటారన్నారు. ఒక్కో క్రీడా విభాగంలో కొన్ని ప్రామాణిక పరీక్షలు నిర్వహించి, 20 మందిని రాష్ట్ర స్థాయి అకాడమీలకు ఎంపిక చేస్తామని తెలిపారు. ఈ కమిటీకి శాప్ వీసీ, ఎండీ బంగార్రాజు చైర్మన్‌గా, రాష్ట్ర ఒలింపిక్ సంఘ కార్యదర్శి ఆర్‌కే పురుషోత్తం, ఒలింపియన్, ధ్యాన్‌చంద్ అవార్డు గ్రహీత ఎస్.గీత, అంతర్జాతీయ జిమ్నాస్టిక్స్ క్రీడాకారిణి ఎం.శ్రీదేవి, అర్జున అవార్డీ, అంతర్జాతీయ వెయిట్‌లిఫ్టింగ్ క్రీడాకారిణి ఎన్.లక్ష్మి సభ్యులుగా ఉన్నారన్నారు. వీరితో పాటు ఏపీ అథ్లెటిక్స్ సంఘ కార్యదర్శి ఏవీ రాఘవేంద్రరావు, జిమ్నాస్టిక్స్ సంఘ కార్యదర్శి ఎన్.సుబ్బారావు, జూడో సంఘ కార్యదర్శి ఎన్.వెంకట్, వెయిట్‌లిఫ్టింగ్ సంఘ కార్యదర్శి కె.సూర్యనారాయణ, శాప్ ఏడీ టెక్నికల్ ఎస్‌వీ రమణ, శాయ్ అథ్లెటిక్స్ కోచ్ వినాయక్‌ప్రసాద్ (విజయవాడ), డీఎస్‌ఏ అథ్లెటిక్స్ కోచ్ ప్రసాద్‌రెడ్డి (విజయవాడ), జిమ్నాస్టిక్స్ కోచ్ ఎన్.సురేష్ (పశ్చిమ), జిమ్నాస్టిక్స్ కోచ్ ఎల్‌వీ రమణ (విశాఖ), జూడో కోచ్ డీఎంఎం శేషగిరి (కాకినాడ), వెయిట్‌లిఫ్టింగ్ కోచ్ ఎం.రమేష్ బాబు (విజయనగరం), కె.ఝాన్సీలక్ష్మి (విశాఖ) సభ్యులుగా ఉన్నారు. వీరందరూ ఎంపికలకు హాజరవుతారని, వచ్చిన క్రీడాకారిణుల్లో ప్రతిభ కలిగిన వారిని ఎంపిక చేసి ఉచిత విద్య, వసతితో పాటు శిక్షణ ఇస్తారని డీఎస్‌డీవో చెప్పారు.



డీఎస్‌డీవో సయ్యద్‌సాహెబ్

తెలుగుదనం ఉట్టిపడేలా..

యానాంలో ఫ్రాన్స్ దేశస్థుల వివాహం



యానాం: కేంద్రపాలిత ప్రాంతమైన యానాంకు చెంది ఫ్రాన్స్‌లో స్థిరపడ్డ చింత వెంకట్ తన కుమారుడి వివాహాన్ని సంప్రదాయ రీతిలో నిర్వహించాడు. ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో పనిచేస్తున్న ఆన్ షరలోత్, చింతా రమేష్‌కృష్ణ క్రైస్తవ పద్ధతిలో అక్కడ పెళ్లి చేసుకున్నారు. తల్లిదండ్రుల కోరిక మేరకు యానాం వచ్చి గురువారం తెలుగు సంప్రదాయ రీతిలో తిరిగి వివాహం చేసుకున్నారు. పెళ్లికూతురు చేతిలో కొబ్బరి బొండాం పట్టుకుని పల్లకిలో పెళ్లికుమారుడు బంధుమిత్రులతో కలిసి చక్కగా అలంకరించిన అశ్వ రథంపై ఊరేగారు. రాత్రి తాళ్లరేవు మండలం మల్లవరంలోని ఓ కల్యాణ మండపంలో వీరిద్దరి వివాహం వైభవంగా జరిగింది.



గుర్రపు బగ్గీ, పల్లకీలో ఊరేగుతున్న వధూవరులు

ఎస్పీసీఏకు పూర్వ వైభవం తీసుకువస్తాం



సమావేశంలో పాల్గొన్న కమిటీ సభ్యులు

నాగమల్లితోట జంక్షన్(కాకినాడ): జంతు హింస నివారణ సంఘం (ఎస్పీసీఏ)కు పూర్వ వైభవం తీసుకువచ్చి పశువులను కమిటీ ఆధ్వర్యంలో చక్కగా సంరక్షిస్తామని కమిటీ చైర్మన్, కాకినాడ ఆర్డీవో ఎల్.రఘుబాబు తెలిపారు. ఎస్పీసీఏలో బుధవారం సాయంత్రం ఆయన ఆధ్వర్యంలో కమిటీ సమావేశం జరిగింది. ఎస్పీసీఏ ప్రాంగణంలోని 160 ఎద్దులను వ్యవసాయ సాగు నిమిత్తం ఏజెన్సీకి, 200 పశువులను చెందుర్తి గోశాలకు తరలించగా మిగిలిన 153పశువుల సంరక్షణ నిమిత్తం చర్చించారు. పశువుల ఆహారం, పారిశుధ్యం, నిర్వహణపై దృష్టి సారించినట్లు చైర్మన్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పుడు జరిగిన నష్టాన్ని భర్తీ చేస్తూ కలెక్టర్ కార్తికేయ మిశ్రా ఆదేశాల మేరకు కమిటీ ఆధ్వర్యంలో ఎస్పీసీఏకు పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. స్వాధీనం చేసుకున్న పాత కమిటీ దస్త్రాలను జిల్లా రిజిస్ట్రార్ పరిశీలించి నివేదిక అందించాని కోరినట్లు తెలిపారు. నిర్వహణకు ఆదాయ వనరులపై కూడా దృష్టి సారించడం జరుగుతుందన్నారు. కొత్త కమిటీ నిర్వహణ దస్త్రాలను సక్రమంగా నిర్వహించాలని సూచించినట్లు తెలిపారు. పశువులకు కావాల్సిన పోషణ, పర్యవేక్షణ, సిబ్బంది నియామకం వంటి అంశాలతో త్వరలో కలెక్టర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించేందుకు ఏర్పాట్లుచేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు సహకరించిన జంతు ప్రేమికులకు కృతజ్ఞతలు తెలిపారు. మరింత మంది పశువుల సంరక్షణకు సహకరించాలని కోరారు. సమావేశంలో చర్చించిన అంశాలను నివేదిక కలెక్టర్‌కు అందజేస్తామని తెలిపారు. సమావేశంలో పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, కాకినాడ అర్బన్ తహసీల్దార్ బాలసుబ్రహ్మణ్యం, రామకృష్ణ సేవాసమితి చైర్మన్ సూర్యనారాయణ, మనోవికాస కేంద్రం చైర్మన్ ఎస్‌పీ రెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రసాయనిక ఎరువుల వాడకంతో ఇబ్బందులు

అల్లవరం: రసాయనిక ఎరువులు అతిగా వాడటం వ ల్ల భూసారం దెబ్బతింటుందని ఆరోగ్యవంతమైన పంట పండించేందుకు ప్రకృతి వ్యవసాయంపై రైతులు శ్రద్ధ చూపాలని మండల వ్యవసాయాధికారి కె.ధర్మప్రసాద్ అన్నారు. కోడూరుపాడులో రైతులకు గురువారం ప్రకృతి వ్యవసాయ సాగుపై అవగాహన కల్పించారు. ఎంపీపీ చింతా ఝాన్సీలక్ష్మీ గౌరి, చింతా శ్రీనివాస్, పంచాయతీ కార్య దర్శి అడబాల శ్రీరామచంద్రమూర్తి, పిల్లా సూర్యనారా యణ, వంకా నరసింహమూర్తి, ఏఈవో డి.ప్రేమ్‌కుమార్, ఎంపీఈవోలు జి.మల్లేశ్వరి, రమేష్‌బాబు, సీఆర్‌పీ అప్పల రాజు పాల్గొన్నారు.

● మినీ ఇంటర్వ్యూ



పల్స్ సర్వే ఆధారంగా లబ్ధిదారుల ఎంపిక

బి.సువర్ణరాజు,
హౌసింగ్ ఏఈ

● గృహనిర్మాణ లబ్ధిదారుల ఎంపిక ఎలా?

2016లో నిర్వహించిన పల్స్‌సర్వే డేటా ఆధారంగా గృహనిర్మాణ లబ్ధిదారుల ఎంపిక చేపట్టాం. ఇందుకోసం గ్రామస భలు నిర్వహిస్తున్నాం. 2017-18 సంవత్సరానికి లబ్ధిదారులను గ్రామసభ ద్వారా ఎంపిక చేస్తున్నాం.

● బండారులంక పల్స్ సర్వే డేటా అందుబాటులో ఉందా?

ప్రస్తుతం ప్రభుత్వం అందజేసిన డేటా ప్రకారం బండారులంక గ్రామానికి సంబం ధించిన వివరాలు ఇంతవరకు అందలేదు. అందుకే గ్రామసభను వాయిదావేశాం.

● మరి 2011 చెక్‌డేటా మాటేమిటి?

2011 చెక్ డేటా ఆధారంగా ఇప్పటికే పీఎంఏవై-జీ రుణాలకు లబ్ధిదారులను ఎంపిక చేసి మంజూరుచేశాం. ఇంకా ఎవరైనా ఉంటే వారికి కూడా రూ.2 లక్షలు చొప్పున గృహనిర్మాణరుణాలు అందజేస్తాం.

● అమలాపురం రూరల్

'అందరికీ ఇళ్లు' పత్రాల సమర్పణకు గడువు పెంపు

అమలాపురంటౌన్: అందరికీ ఇళ్ల పథకం లబ్ధిదారులు డీడీలు, ఇతర ధ్రువీకరణ పత్రాలు అందించేందుకు ఈనెల 10వ తేదీ వరకు గడువును పొడిగించినట్లు మున్సిపల్ కమిషనర్ సీహెచ్‌వీవీఎస్ బాపి రాజు తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస్‌యో జన పథకం కింద అల్లవరం మండలం బోడసకుర్రు శివారు దేవర్లంకలోని ఎన్టీఆర్ నగర్‌లో అపార్ట్‌మెంట్లు నిర్మించనున్నట్లు చెప్పారు. లబ్ధిదారులు ఆధార్, రేషన్‌కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, బ్యాంకుఖాతా, ఆదాయ ధ్రువీకరణ పత్రాల నకళ్లు, పాస్ పోర్టు సైజ్ ఫొటోలు 5, డీడీని ఈనెల 10వ తేదీలోగా అందించాలని కమిషనర్‌ను కో రారు. కేటగిరి-1 కింద రూ.500, కేటగిరి-2 కింద రూ.50 వేలు, కేటగిరి-3 కింద రూ.లక్ష అందించాలని కోరారు.

● సినిమా గైడ్

అమలాపురం

శ్రీవెంకటపద్మావతి
స్క్రీన్-1 వైశాఖం
స్క్రీన్-2 బాహుబలి
గణపతి నిన్నుకోరి
రమా శమంతకమణి
శేఖర్ స్క్రీన్-1 శమంతకమణి
స్క్రీన్-2 మాయామాల్
శ్రీలలిత దువ్వాడ జగన్నాథం
వెంకటరామ దండుపాళ్యం-2
వెంకటరమణ ఫిదా

లోకంలో ప్రతి సంఘటన మహాభారతంలోనిదే

విశ్రాంత ప్రిన్సిపాల్ పోచినపెద్ది సత్యనారాయణ



గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న సోమయాజులు

అమలాపురంటౌన్: లోకంలోజరిగే ప్రతి సంఘటన మహాభారతంలోనిదేనని విశ్రాంత ప్రిన్సిపాల్ పోచిన పెద్ది కామసత్యనారాయణ అన్నారు. మహాభారతంలో చెప్పనిది లోకంలో ఎక్కడా జరగదన్నారు. పుత్సా కృష్ణకా మేశ్వర్ రచించిన శ్రీమదాంధ్ర మహాభారతం-సరళవ చనం గ్రంథావిష్కరణ కార్యక్రమం గురువారం అమలా పురం శ్రీకామాక్షి పీఠంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పూచి కృష్ణప్రసాద్ మాట్లాడుతూ మహాభా రతం లాంటి గొప్ప ఇతిహాసాన్ని సామాన్యులకు సైతం అర్థమయ్యేలా సరళవచనంలో రచించిన కృష్ణకామేశ్వర్ అభినందనీయుడన్నారు. చక్కా సత్యనారాయణమూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విశ్రాంత మండల వి ద్యాశాఖాధికారి ఆకెళ్ల సోమయాజులు గ్రంథాన్ని ఆవి ష్కరించారు. విశ్రాంత ప్రిన్సిపాల్ కామసత్యనారాయణ గ్రంథ సమీక్ష నిర్వహించారు. సరళవచనంలో మహాభారతాన్ని అందించే లక్ష్యంతో మొదటి సిరీస్‌గా ఆదిసభాపర్వాలను రచించినట్లు కృష్ణకామేశ్వర్ వివరించారు. మన పండుగలు సంస్థ అధ్యక్షుడు వీవీవీ గురునాథరాజు మాట్లాడుతూ మహా భారతంలోని మిగిలిన 16 పర్వాలను ఇదే రీతిలో సరళమైన భాషలో కృష్ణకామేశ్వర్ రాయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విశ్రాంత ప్రిన్సిపాల్ మంథా సాంబశివశాస్త్రి, లయన్స్‌క్లబ్ కార్యదర్శి కూచిమంచి రాంబాబు, రామలింగేశ్వర స్వామి దేవస్థానం ఛైర్మన్ మాచిరాజు రవికుమార్, తణుకు జయచంద్రప్రసాద్, ఇవటూరి రవిసుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

మార్కెట్ కిటకిట

ట్రాఫిక్‌తో వాహనదారుల అవస్థలు



ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తున్న సీఐ శ్రీనివాస్

అమలాపురం టౌన్: వరలక్ష్మి వ్రతం కావడంతో గురువారం మార్కెట్ కిటకిటలాడింది. వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు అధికసంఖ్యలో తరలిరావడంతో పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోయాయి. ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించేందుకు అమలాపురం డీఎస్పీ ఏవీఎల్ ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో చర్యలు చేపట్టారు. నేరు గా పట్టణ సీఐ వైఆర్‌కే శ్రీనివాస్ రంగ ప్రవేశం చేసి గడియా రస్తంభం సెంటర్‌లో ట్రాఫిక్‌ను నియంత్రించారు.

రుణ మంజూరులో అక్రమాలపై విచారణ



విచారణ నిర్వహిస్తున్న ఏపీఎం

అల్లవరం: తుమ్మలపల్లిలో ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్ రుణ అక్రమాలపై గురువారం మండల మహిళా సమాఖ్య పరిధిలో ఏపీఎం జి.వెంకటరమణ విచారణ నిర్వహించారు. మండల ప రిషత్ కోఆప్షన్ సభ్యురాలు వడ్డి సుభాషిణి బీసీ అయినప్పటికీ ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్ రుణం పొందారని పత్రికల్లో వచ్చిన కథనా లపై దర్యాప్తు నిర్వహించారు. సుభాషిణి, వీవో యానిమేటర్ నళిని, ఇతర లబ్ధిదారులను విచారించారు. రుణ మంజూరు సమయంలో కుల ధ్రువీకరణ పత్రం అడగలేదని అందుకే రుణం తీసుకున్నామని సుభాషిణి ఏపీఎంకు వివరించారు. సుభాషిణి, మోకా పూర్ణానందరాజామణి, మెడపల ఎస్తేరురాణి రుణాలు తీసుకోవడానికి అనర్హులని, వారు ముగ్గురు రూ.50 వేలు వంతున తీసుకున్న రూ.1.50 లక్షలు తిరిగి కట్టేయాలని ఏపీఎం అన్నారు. తుమ్మలపల్లి గ్రామంలో పది మందికి ఎస్సీ రుణాలు ఇచ్చామన్నారు. తిరిగి రుణసొమ్ము చెల్లిస్తామని వారు లిఖితపూర్వకంగా పత్రాలు అందించారన్నారు. డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ మల్లిబాబుకు నివేదిక అందిస్తామని తెలిపారు. ఆయన వెంట కమ్యూనిటీ కోఆర్డినేటర్ పీవీవీ రమణ పా ల్గొన్నారు.

వైసీపీ నేతల ఫిర్యాదు



ఫిర్యాదు చేస్తున్న వైసీపీ నాయకులు

తుమ్మలపల్లికి చెందిన మండల కోఆప్షన్ సభ్యు రాలు వడ్డి సుభా షిణి కుటుంబస భ్యులు అక్రమంగా పొందిన రుణాలపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వైసీపీ నాయకులు అమలా పురం ఆర్డీవో కార్యాలయంలో గురువారం ఫిర్యాదు చేశారు. మండలంలో పాడి గేదెల కొనుగోలుకు సంబంధించి రూ.83 లక్షల మేర రుణాల పంపిణీలో అవకతవకలు జరిగాయన్నారు. దీనిపై దర్యాప్తు జరిపించి అర్హులైన ఎస్సీలకు న్యాయం చేయాలని కోరారు. నాయకులు కొనుకు బాపూజీ, బొమ్మి ఇజ్రాయిల్, దాసం శ్రీరామచంద్రమూర్తి, కలగట ఏసు, మెరికల శ్రీను, పులసుగంటి గంగాధర్, పెచ్చెట్టి దడేలు, వాసంశెట్టి నర సింహారావు ఉన్నారు.

మున్సిపల్ ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్ రూపొందించాలి



వినతిపత్రం అందిస్తున్న ఉపాధ్యాయ సంఘం నేతలు

అమలాపురంటౌన్: మున్సిపల్ ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్ రూపొందించడంతో పాటు పురపాలక సంఘ పాఠశా లల్లో తెలుగు మాధ్యమాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ అమలాపురం మున్సిపల్ కార్యాలయం ఎదుట ఏపీ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య(ఫ్యాప్టో) ఆధ్వర్యంలో పలువురు ఉపాధ్యాయులు నిరసన చేపట్టారు. ఆంగ్లమాధ్య మాన్ని స్వాగతిస్తున్నామని, అదే రీతిలో మాతృభాషను కొనసా గించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఉపాధ్యాయ సంఘం నేతలు తెలిపారు. పండితులు, వ్యాయామోపాధ్యాయుల పోస్టులకు వెంటనే పదోన్నతులు కల్పించాలని స్కూల్ అసిస్టెంట్ పోస్టులు మంజూరు చేయాలని, పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు, ఏకరూపు దుస్తులను అందజేయాలని నినాదా లతో హోరెత్తించారు. సుమారు 21 డిమాండ్లతో ఫ్యాప్టో ఆధ్వ ర్యంలో నిరసన తెలిపారు. తెలుగు మీడియం రద్దును పురపా లకశాఖ ఉపసంహరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో ఆగస్టు 17న మున్సిపల్ డైరెక్టరేట్ కార్యాలయం ఎదుట విద్యా ర్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థిసంఘాల ప్రతిని ధులతో మహాధర్నాకు దిగుతామని హెచ్చరించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులు మున్సిపల్ కమిషనర్ సీహెచ్‌వీవీఎస్ బాపిరాజుకు అందజేశారు. ఎం.వెంకటేశ్వర రావు, నెల్లి శ్రీనివాస్, బి.రామకృష్ణ, కె.సుబ్రహ్మణ్యేశ్వరరావు, బీఎన్ వెంకటేశ్వరరావు, ఎంఎస్ఎన్ మూర్తి, డి.దుర్గారావు, కేవీ సత్యనారాయణ, మూర్తి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

విద్యార్థిని సమాచారంతో సకాలంలో బీమా సొమ్ము మంజూరు

బాలికను సత్కరించిన వెలుగు అధికారులు



విద్యార్థినిని సత్కరిస్తున్న అధికారులు

ఉప్పలగుప్తం: ఓ విద్యార్థిని అందించిన సమాచారం ఒక కుటుంబానికి సకాలంలో చంద్రన్న బీమా సొమ్ము అందేలా చేసి ఆర్థికంగా ఆదుకుంది. బాధ్యతాయుతంగా వ్యవహరించిన ఆ బాలికను గురువారం వెలుగు కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఎన్.కొత్తపల్లిలో లంకె పల్లంరాజు అనే వ్యక్తి చనిపోయాడు. అయితే ఆ కుటుంబానికి చంద్రన్న బీమా పథకం వర్తిస్తుంది. కానీ సకాలంలో కాల్ సెంటర్‌కు ఫోన్ చేసి చనిపోయిన సమాచారం అందిస్తేనే అది దక్కుతుంది. కరెక్టుగా అదే పనిని గ్రామంలోని ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న లంకె కమలప్రియ చేసింది. పల్లంరాజు చనిపోయిన వెంటనే కాల్ సెంటర్‌కు పనిచేసి మరణ సమాచారాన్ని అందించింది. దీంతో కాల్‌సెంటర్ సిబ్బంది అధికారులను అప్రమత్తం చేసి సకాలంలో సహాయం అందేలా చేశారు. ఇటీవల పాఠశాలలో వెలుగు సిబ్బంది చంద్రన్న బీమా పొందడానికి ఏమి చేయాలనేదానిపై అవగాహన కల్పించారు. ఆ విషయాలను తెలుసుకున్న కమలప్రియ సకాలంలో స్పందించి స్ఫూర్తిదాయకంగా నిలిచింది. విద్యార్థిని సమయస్ఫూర్తిని పలువురు అభినందించారు. వెలుగు ఏపీఎం ఇ.సత్యనారాయణ, ఎం.లక్ష్మి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సేవలు ఆదర్శనీయం



ఉపాధ్యాయుడికి సత్కారం

అల్లవరం: విధి నిర్వహణలో బాధ్యతగా పనిచేసి బోడసకుర్రు జడ్పీ హైస్కూల్‌లో విద్యాభివృద్ధికి కృషి చేసిన ప్రధానోపాధ్యాయుడు కంచుస్తంభం వీరన్నబాబు, ఇతర ఉపాధ్యాయుల సేవలు ఆదర్శనీయ మని వక్తలు అన్నారు. జడ్పీ హైస్కూల్‌లో బదిలీ అయిన ఉపాధ్యా యులను గురువారం సత్కరించారు. హెచ్ఎం వీరన్నబాబుతో పాటు పీఈటీ యువీ ముసలయ్య, డీఆర్ఎస్ వర్మ, ఎ.రమాసత్యవతిను గ్రామస్థులు సత్కరించారు. సర్పంచ్ దొమ్మేటి శ్యాంప్రకాష్, కలిగినీడి ఉదయభాస్కరరావు, కంచర్ల రామలింగేశ్వరరావు, మొయిల గణపతి రావు, అడపా శ్రీనివాసరావు,నెల్లి బాబు పాల్గొన్నారు.



ఘనంగా ఓంశక్తి సత్సంగ వార్షికోత్సవం

బిక్కవోలు: కొంకుదురు సుబ్రహ్మణ్యస్వామి దేవాలయం వద్ద ఓం శక్తి సత్సంగ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా మాధవపట్నం శ్రీజగన్నాథ ప్రశాంత ఆశ్రమ పీఠాధిపతి శ్రీత్రినాథ్ గురూజీ ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. అనంతరం ఆయనను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సత్సంగ సభ్యులు పడాల గంటారెడ్డి, పులగం సత్తిరాజు, మల్లిడి ప్రభాకరరెడ్డి, మేడపాటి సుబ్బారెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

16 నుంచి రుణాల మంజూరుకు ఇంటర్వ్యూలు

బిక్కవోలు:: మండలంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, కాపు, మైనార్టీలకు ఆయా కార్పొరేషన్ల ద్వారా రూ.15.88 కోట్ల సబ్సిడీతో కూడిన రుణాలకు ఈనెల 16 నుంచి 24 వరకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్టు ఎంపీడీవో పి.విజయభాస్కర్ తెలిపారు. బీసీ కార్పొరేషన్ ద్వారా 115 మందికి రూ. 1. 15 కోట్ల సబ్సిడీ రుణాలు, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 69 మందికి రూ. 6.66 కోట్ల సబ్సిడీ రుణాలు, కాపు కార్పొరేషన్ ద్వారా 80 మంది కాపులకు రూ. 80 లక్షల సబ్సిడీ రుణాలు, మైనార్టీ కార్పొరేషన్ ద్వారా ముగ్గురు ముస్లింలకు, ఇద్దరు క్రిస్టియన్‌లకు రూ.5లక్షలు సబ్సిడీతో రుణాలు, ఇద్దరు ఎస్టీలకు రూ. 2లక్షల సబ్సిడీతో రుణాలు అందించనున్నట్టు తెలిపారు. రుణాలు అందించడానికి ఆంధ్రాబ్యాంకు బిక్కవోలు, రాయవరం, గొల్లల మామిడాడ, బలభద్రపురం, అనపర్తి, వెదురుపాక, ఎస్‌బీఐ పందలపాక, బిక్కవోలు, అనపర్తి, గొల్లల మామిడాడ, ఎస్‌బీహెచ్ గొల్లల మామిడాడ, కెనరాబ్యాంకు అనపర్తి, సెంట్రల్ కో-ఆపరేటివ్ గ్రామీణబ్యాంకు కొమరిపాలెం, హెచ్‌డీఎఫ్‌సీ కొమరిపాలెం, విజయాబ్యాంకు నరసాపురపుపేట శాఖలు ముందుకు వచ్చాయన్నారు. ఈ నెల 16 నుంచి ఆయా బ్యాంకు కార్యాలయాలలో గాని, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో గాని ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్టు తెలిపారు.

7 వతేదీన
ఉపాధి సోషల్ ఆడిట్

రంగంపేట:మండల పరిధిలోని గ్రామాలలో ఉపాధి హామీ పథకంలో జరిగిన సుమారు రూ.10 కోట్ల విలువైన పనులకు సామాజిక తనిఖీ సభలు జరుగుతున్నాయి. మండల పరిషత్ కార్యాలయంలో మండల సామాజిక తనిఖీని ఈనెల 7 వతేదీ ఉదయం 10గంటలకు నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో కిషోర్‌కుమార్ తెలిపారు. తనిఖీ బృందాలు గ్రామాలలో జూలై 22నుంచి ఈనెల 5 వరకు తనిఖీలు నిర్వహిస్తారన్నారు.

రోడ్ల దుస్థితిపై
వైసీపీ పాదయాత్ర

అనపర్తి : అనపర్తి నుంచి కొప్పవరం మీదుగా కొమరిపాలెం వరకు, కొప్పవరం నుంచి లక్ష్మీనరసాపురం వరకు ఉన్న రోడ్ల దుస్థితిపై ఈనెల 5న పాదయాత్ర నిర్వహించనున్నట్టు నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రోడ్ల దుస్థితిపై పాదయాత్ర నిర్వహిస్తామన్నారు. శనివారం ఉదయం కొప్పవరంలోని వైఎస్‌ఆర్ విగ్రహం నుంచి అనపర్తి ఎంపీడీవో కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించి, ఎంపీడీవోకు వినతిపత్రం అందజేస్తామన్నారు. రోడ్ల దుస్థితిపై పాలకులకు కనువిప్పు కలిగించేందుకు పాదయాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామాల ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.



సత్తి సూర్య నారాయణరెడ్డి

● సినిమా గైడ్

అనపర్తి:

సూర్యశ్రీ ఫిదా

సత్యగౌరి గౌతమ్‌నందా

మొక్కల పెంపకం అందరి బాధ్యత

అనపర్తి: మొక్కలు పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని ఐసిఐసిఐ బ్రాంచి మేనేజర్ శ్రీనివాసరావు అన్నారు. గురువారం అనపర్తిలోని శ్రీచైతన్య పాఠశాలలో జరిగిన పర్యావరణ పరిరక్షణ అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. మొక్కలు మానవ జాతి మనుగడకు ప్రధానమన్నారు. భవిష్యత్ తరాల వారికి స్వచ్ఛమైన గాలి అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని అన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.రాజన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న శ్రీచైతన్య విద్యార్థులు

రూ. 2.74 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణాలు

బిక్కవోలు: అనపర్తి నియోజకవర్గంలోని పలు గ్రామాలలో రూ.2కోట్ల 74 లక్షల 40 వేలతో అంతర్గత సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణాలకు కలెక్టరు నుంచి ఉత్తర్వులు అందినట్టు పంచాయతీరాజ్ డీఈఈ ఏ.వీ. సూర్యనారాయణ తెలిపారు. వీటిలో 90 శాతం ఉపాధి హామీ నిధులు కాగా, 10 శాతం అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రత్యేక అభివృద్ధి నిధులని తెలిపారు. రూ. 86. 60 లక్షలతో ఎస్సీ వాడలు, రూ. 187. 80 లక్షలతో ప్లెయిన్ ఏరియాల్లో రోడ్లు, డ్రైన్లు నిర్మిస్తామన్నారు. ఎస్సీ ఏరియాలకు సంబంధించి పెదపూడి మండలం దోమాడలో రూ. 15లక్షలు, కైకవోలులో రూ. 29 లక్షలు, పైనలో రూ. 17.60 లక్షలు, రంగంపేట మండలం సుభద్రమ్మపేటలో రూ. 15 లక్షలు, బిక్కవోలు మండలం మెళ్లూరులో రూ. 10 లక్షలతోను, జనరల్ ఏరియాలో పెదపూడి మండలం దోమాడలో 10 లక్షలు, పుట్టకొండలో రూ.47 లక్షలు, కుమారప్రియంలో రూ.40 లక్షలు, కైకవోలులో రూ. 25 లక్షలు, పైనలో రూ.10 లక్షలు, చింతపల్లిలో రూ. 30 లక్షలు, సుభద్రంపేటలో రూ. 15 లక్షలు, మెళ్లూరులో రూ. 10. 80 లక్షలతో రోడ్లు, డ్రైన్లు నిర్మించనున్నట్టు తెలిపారు.



గ్రామ సభ నిర్వహిస్తున్న అధికారులు

గృహ నిర్మాణ లబ్ధిదారుల
జాబితాపై గ్రామ సభ

అనపర్తి : అనపర్తి మండలంలో గృహ నిర్మాణం కోసం ఎంపిక చేసిన జాబితాలో అర్హులను గుర్తించేందుకు గురువారం అనపర్తి పంచాయితీ కార్యాలయంలో గ్రామ సభ నిర్వహించారు. తహసీల్దార్ ఆదినారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభలో జాబితాను నోటీసు బోర్డులో ఉంచి సభ నిర్వహించారు. తహసీల్దార్ ఆదినారాయణ మాట్లాడుతూ మండలంలో నిర్వహించిన సర్వే ప్రకారం సుమారు 3400 కుటుంబాలకు గృహాలు అవసరమని గుర్తించినట్టు తెలిపారు. వీరిలో అర్హులను గుర్తించేందుకు సభ నిర్వహించామని అన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ యామిని, పంచాయతీ కార్యదర్శి జగజ్జీవన్‌రావు, వీఆర్‌వోలు పాల్గొన్నారు.

ఎనభై శాతం పింఛన్ల పంపిణీ

అనపర్తి : మండలంలో శుక్రవారం సాయంత్రానికి సుమారు 80శాతం పింఛన్ల పంపిణీ పూర్తి చేసినట్టు ఎంపీడీవో సుబ్రహ్మణ్యం తెలిపారు. పలు గ్రామాలలో వేలు ముద్రలు పడక అనేక మంది వృద్ధులు గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చింది. పింఛన్ల పంపిణీ కోసం బ్యాంకర్లు పాత పది రూపాయల కట్టలను అందించడంతో అనేక మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నోట్ల కట్టల్లోని కొన్ని చినిగిపోయి ఉండటం, లెక్కించేందుకు కూడా వీలు లేకపోవడంతో వారు ఇబ్బందులు పడుతున్నారు. వచ్చే నెలలోనైనా మంచి నోట్లు పింఛన్లుగా అందించాలని, పది నోట్ల కట్టలో సుమారు 20నుంచి 30శాతం నోట్లు చినిగిపోయి ఉండటం చాలా ఇబ్బందిగా ఉందని వృద్ధులు వాపోతున్నారు.





ఎన్టీఆర్‌ను పరామర్శిస్తున్న అనపర్తి మాజీ ఎమ్మెల్యే శేషారెడ్డి తదితరులు

ఎన్టీఆర్‌కు పలువురు పరామర్శ

అనపర్తి : మాతృ వియోగంతో బాధపడుతున్న వైసీపీ రాష్ట్ర యువజన విభాగపు కార్యదర్శి నల్లమల్లి దుర్గాప్రసాదరెడ్డి(ఎన్టీఆర్)ను గురువారం పలువురు ప్రముఖులు పరామర్శించారు. ఎన్టీఆర్‌ను పరామర్శించిన వారిలో అనపర్తి మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి శేషారెడ్డి, వైసీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కొల్లి నిర్మలాకుమారి, నియోజకవర్గ కోఆర్డినేటర్ వేగుళ్ల పట్టాభిరామయ్య, అనపర్తి నియోజకవర్గ వైసీపీ లీగల్‌సెల్ అధ్యక్షుడు వెలగల లక్ష్మీనారాయణరెడ్డి తదితరులున్నారు.

వైభవంగా వెంకటేశ్వరుని కల్యాణం

అనపర్తి: అనపర్తిలోని శేషగిరిరావు పేటలోని సాయిరామ్ మందిరంలో వెంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం స్వామి వారి కల్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. ద్వారకా తిరుమల నుంచి వచ్చిన వేద పండితులు కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు కర్రి సత్యనారాయణరెడ్డి, కమిటీ సభ్యులు పడాల కళ్యాణ్‌రెడ్డి, చింతా ప్రకాశరెడ్డి, కర్రి శ్రీనివాసరెడ్డి, డీవీఆర్‌ఎస్ పాపిరెడ్డి, బెండమూరి రాజశేఖర్, మల్లిడి రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కల్యాణ మహోత్సవం నిర్వహిస్తున్న వేద పండితులు



బిక్కవోలు ఉన్నతపాఠశాల హెచ్ఎంకు సీలింగ్ ఫ్యాన్లు అందిస్తున్న విద్యార్థులు

పాఠశాలకు సీలింగ్
ఫ్యాన్లు బహూకరణ

బిక్కవోలు: బిక్కవోలు ఉన్నత పాఠశాలలో 1980-81లో పదవతరగతి చదివిన విద్యార్థులు గురువారం పది సీలింగ్ ఫ్యాన్లను బహూకరించారు. వీటిని పాఠశాల హెచ్‌ఎం వీర్రాఘవరెడ్డికి అందజేశారు. తాము చదువుకున్న పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం ఫ్యాన్లు అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు మొయ్య రాము, అంబటి గోలింగేశ్వరరెడ్డి, వంగా వీర్రాఘవరెడ్డి, బుద్దాల కన్నారావు, బొండా శ్రీనివాస గుప్తాజీ, ఏసురాజు, జల్లూరి పుల్లయ్య, మానుకొండ పద్మిని, జాన్సీరాజు మాష్టారు పాల్గొన్నారు.

13న మండల పరిషత్ సమావేశం

రంగంపేట: ఈ నెల 13 వతేదీ ఆది వారం రంగంపేట మండల పరిషత్ సర్వసభ్యసమావేశం నిర్వహిస్తున్నట్టు ఎంపీ డీవో కిషోర్‌కుమార్ తెలిపారు. సమావేశంలో ఉపాధి హామీ పథకంలో సుమారు రూ 68లక్షల విలువైన పనుల ఆమోదానికి సభలో ఉంచుతామన్నారు. ఈవోపీఆర్డీ వినియోగించి వదిలివేసిన టెలిఫోన్ బిల్లు చెల్లించటానికి సభ్యుల ఆమోదం కోరుతూ తీర్మానం చేస్తామన్నారు. కార్యాలయం ఆవరణలోని వచ్చగడ్డి పాట ద్వారా వచ్చిన రూ.10వేల ఐదు వందల పాటను ఖరారుచేసే ఉత్తర్వులు జారీ చేసినందున ఈ అంశం తీర్మానించాలని ఎంపీడీవో తీర్మానాలు ప్రవేశపెడుతున్నారు. ఎస్టీరాజపురం అంగన్‌వాడీ భవన అసంపూర్తిపనులు చేయటానికి రూ. లక్షా, ముప్పై ఐదువేలు, అచ్యుతాపురం పాఠశాల ప్రహరీ నిర్మాణానికి రూ.2లక్షలు, ఎస్టీకాలనీ పాఠశాల ప్రహరీ నిర్మాణానికి రూలక్షా ముప్పై వేలు, సుభద్రంపేట పాఠశాల వంటగది మరమ్మతులకు రూ. 50వేలు, దొడ్డిగుంట ఎస్సీ ఏరియాలో ఇంటర్నల్ రోడ్డు వేయటానికి రూ.93వేలు, రంగంపేటలోని చేతిపంపుల నిర్వహణకు రూ.1.50లక్షలు మంజూరు చేయటానికి సభ్యుల ఆమోదం కోసం ప్రవేశపెడుతున్నామని ఎంపీడీవో తెలిపారు.

ఈదల కుటుంబానికి పరామర్శ

ఆలమూరు: మాతృవియోగంతో ఉన్న వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు ఈదల శ్రీనివాసరావును గురువారం పలువురు పరామర్శించారు. శ్రీనివాసరావు మాతృమూర్తి రామలక్ష్మి(74) బుధవారం మృతి చెందారు. శ్రీనివాసరావు కుటుంబసభ్యులను అమరావతి మెట్రో ఎండీ, సీఆర్‌డీఏ డైరెక్టర్ ఎన్.రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, ఈదల నల్లబాబు, వంటిపల్లి సతీష్, జొన్నాడ అబ్బు, తాడి శ్రీనివాసరెడ్డి, తమలంపూడి కృష్ణారెడ్డి, ఈదల రాంబాబు, వెత్సా నెహ్రూ, నల్లమిల్లి శ్రీనివాసరెడ్డి, ఎన్.వీరెడ్డి తదితరులు పరామర్శించారు.



ఈదల కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న అమరావతి మెట్రో ఎండీ రామకృష్ణారెడ్డి



పోలీసు నిర్బంధం ఇంకెంతకాలం

- కాపు ఉద్యమ నేతలు నల్లా విష్ణుమూర్తి, పవన్ కుమార్
- కల్వకొలను తాతాజీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన



నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం

అమలాపురం టౌన్: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభంపై పోలీసు నిర్బంధం ఇంకెంతకాలం కొనసాగిస్తారని కాపు నాయకులు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ముద్రగడకు మద్దతు తెలుపుతూ కాపులు గురువారం అమలాపురంలో నిరసన ప్రదర్శనలు, ర్యాలీలు నిర్వహించారు. పరిస్థితిని ముందుగానే గుర్తించిన పోలీసులు అదనపు పోలీసు బలగాలను, రోబో పోలీసులను రప్పించారు. అమలాపురం డీఎస్పీ ఏవీఎల్ ప్రసన్నకుమార్, పట్టణ సీఐ వైఆర్కే శ్రీనివాస్ ఆధ్వర్యంలో అదనపు పోలీసు బలగాలతో పట్టణ పురవీధుల్లో కవాతు నిర్వహించారు. కాపు ఉద్యమనేత కల్వకొలను తాతాజీ ఆధ్వర్యంలో మోబర్లీపేట నుంచి ఎన్టీఆర్ మార్గ్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ కాపు రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు నల్లా విష్ణుమూర్తి, రాష్ట్ర జేఏసీ జాయింట్ కన్వీనర్ నల్లా పవన్‌కుమార్ ఆధ్వర్యంలో నల్లజెండాలతో నిరసన ప్రదర్శనలు జరిపారు.

పోలీసులతో వాగ్వివాదం.. నల్ల జెండాలతో నిరసన

కాపు ఉద్యమనేత నల్లా విష్ణుమూర్తి ఆధ్వర్యంలో ముద్రగడకు మద్దతుగా గురువారం ఉదయం కిర్లంపూడి బయలుదేరుతుండగా పోలీసులు అడ్డుకున్నారు. దాంతో డీఎస్పీ ప్రసన్నకుమార్, సీఐ వైఆర్కే శ్రీనివాస్‌లతో విష్ణుమూర్తి, కాపు నాయకులు వాగ్వివాదానికి దిగారు. కిర్లంపూడి వెళ్లేందుకు పోలీసులు నిరాకరించడంతో నల్లా పవన్‌కుమార్ ఆధ్వర్యంలో రోడ్డుపై నల్ల జెండాలతో నిరసన తెలిపారు. కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన కాపు నాయకులు పాల్గొన్నారు.

నిరసన ర్యాలీ

కాపు అనుబంధ కులాల బంగారు భవితకోసం పాటుపడుతున్న కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభంకు మద్దతుగా కాపు ఉద్యమనేత కల్వకొలను తాతాజీ ఆధ్వర్యంలో గురువారం నిరసన ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వం తీరు మార్చుకుని కాపు అనుబంధ కులాలకు రిజర్వేషన్లు కల్పించకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. రిజర్వేషన్లు తక్షణం కల్పించే ఉద్దేశమే ఉంటే ముద్రగడ పాదయాత్రను ఎందుకు అడ్డుకుంటున్నారని నాయకులు ప్రశ్నించారు. అనంతరం ప్రభుత్వతీరును నిరసిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబుతీరును దుయ్యబడుతూ మోబర్లీపేట నుంచి ఎన్టీఆర్ మార్గ్‌మీదుగా కాపుయువతతో కలిసి నిరసన ర్యాలీ నిర్వహించారు. ప్రదర్శనలో నాయకులు వంటెద్దు వెంకన్నాయుడు, మేడిద రమేష్, గండు రాజు, మామిడిపల్లి రాము, సుంకర పెదకాపు, యాళ్ల బాబి, చింతపల్లి చిన్న, మద్దింశెట్టి కృష్ణ, అడపా సూరిబాబు, సుంకర వెంకన్నబాబు, సాధనాల మురళి, కల్వకొలను బాబి, ఎం.రవి, సలాది రమణ, పినిశెట్టి బాను, యేడిద శ్రీను,వర్రే శేషు పాల్గొన్నారు.



తాతాజీ ఆధ్వర్యంలో నిరసన

నల్ల వస్త్రం కట్టుకుని నిరసన

అల్లవరం: కాపుల భావితరాల భవిష్యత్తు కోసం ముద్రగడ పద్మనాభం చేపట్టిన నిరవధిక పాదయాత్రను పోలీసులు అడ్డుకోవడం దారుణమని పలువురు కాపు సంఘం నాయకులు అన్నారు. పోలీసుల తీరుకు నిరసనగా గురువారం అల్లవరం సెంటర్‌లో నోటికి నల్ల వస్త్రం కట్టుకుని ఆందోళన చేపట్టారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కాపులను బీసీల్లో చేర్చాలని, లేకుంటే ప్రభుత్వం మూల్యం చెల్లించక తప్పదని నాయకులు హెచ్చరించారు. మండల కాపు కన్వీనర్ చిట్నీడి శ్రీనివాస్, మెరికల సుబ్బారాయుడు, కంకిపాటి నాగన్న, వంగా దొరయ్యనాయుడు, బండిగుప్పాపు పాండు, కంకిపాటి అబ్బులు, పువ్వల రామకృష్ణ, మాకిరెడ్డి సూర్యనారాయణ, కురసాల వెంకటరమణ, మేడిద సత్తిబాబు, బండిగుప్పాపు పెదరాయుడు, అరిగెల సూర్యనారాయణ పాల్గొన్నారు.

బందోబస్తు కొనసాగుతుంది

కాపుల ఉద్యమం శాంతియుతంగా జరుగుతున్నందున ఎటువంటి ఇబ్బందులు లేవని, ముందు జాగ్రత్త చర్యగా పోలీసు బందోబస్తు కొనసాగుతుందని అమలాపురం డీఎస్పీ ఏవీఎల్ ప్రసన్నకుమార్ అన్నారు. తొలిసారిగా గురువారం అల్లవరం పోలీస్‌స్టేషన్‌ను ఆయన సందర్శించారు. సాధారణ తనిఖీల్లో భాగంగా పోలీస్‌స్టేషన్‌ను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. డివిజన్‌లో శాంతిభద్రతల పరిస్థితి అదుపులో ఉందన్నారు. అడిషినల్ ఎస్పీ దామోదర్ అంతకు ముందు అల్లవరం పోలీస్‌స్టేషన్‌ను సందర్శించి వెళ్లారు. అల్లవరంలో పరిస్థితులను ఎస్ఐ డి.ప్రశాంత్‌కుమార్ ఉన్నతాధికారులకు వివరించారు.

రూ.3.45 కోట్లతో పంచాయతీ భవనాల నిర్మాణం

ఎమ్మెల్యే ఆనందరావు



భూమి పూజ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ఆనందరావు

ఉప్పలగుప్తం: నియోజకవర్గంలో రూ.3.45 కోట్లతో 23 పంచాయతీ భవనాల నిర్మాణం జరుగుతున్నట్టు ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు తెలిపారు. వానపల్లిపాలెంలో పంచాయతీ భవన నిర్మాణానికి గురువారం ఆయన భూమిపూజ చేశారు. సర్పంచ్ దొనిపాటి ఈశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అల్లవరం మండలంలో తొమ్మిది, అమలాపురం మండలంలో ఎనిమిది, ఉప్పలగుప్తం మండలంలో ఆరు పంచాయతీ భవనాల నిర్మాణం జరుగుతోందన్నారు. వానపల్లిపాలెం పంచాయతీ పరిధిలో మూడేళ్ల కాలంలో రూ.కోటి అభివృద్ధి పనులు జరిగాయన్నారు. ఎంపీపీ శిరంగు రాజు, జడ్పీటీసీ సభ్యుడు దేశంశెట్టి వెంకటలక్ష్మీనారాయణ, ఉపసర్పంచ్ నల్లా నరసింహరావు, టీడీపీ గ్రామకమిటీ అధ్యక్షుడు నల్లా బాబంద్, నల్లా వీరరాఘవులు, మండల ఇంజనీరింగ్ అధికారి పబ్బినీడి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి దాసరి కృష్ణాజీ, మాజీ సర్పంచ్ వీరవెంకటసత్యనారాయణ పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితునికి పరామర్శ

ఉప్పలగుప్తం: నంగవరంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో నష్టపోయిన కుడుపూడి పెదవెర్రియ్య కుటుంబాన్ని ఎమ్మెల్యే ఆనందరావు గురువారం పరామర్శించారు. మనుమరాలి పెళ్లికి సిద్ధం చేసుకున్న రూ.6 లక్షల నగదు, బంగారం అగ్నికి ఆహుతయ్యాయని బాధితులు ఎమ్మెల్యే వద్ద మొరపెట్టుకున్నారు. బాధిత కుటుంబానికి గృహనిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే హామీనిచ్చారు. జడ్పీటీసీ సభ్యుడు దేశంశెట్టి వెంకటలక్ష్మీనారాయణ, టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గుర్రింక చిన్న, గుర్రింక వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

సంగీత శ్రావణి కార్యక్రమం

అమలాపురంటౌన్: గుళ్లపల్లి వెంకటరామయ్య, మహాలక్ష్మి సేవా ట్రస్టు ఆధ్వర్యంలో సంగీత శ్రావణి పేరుతో సంగీత కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ట్రస్టు అధ్యక్షుడు గుళ్లపల్లి సత్యనారాయణ తెలిపారు. గురువారం భూపయ్య అగ్రహారంలోని గుళ్లపల్లి ప్రాంగణంలో పట్టణ ప్రముఖుల సమక్షంలో రేడియో, టీవీ కళాకారుడు ఎన్వీఎల్ సంగీత ఆలాపన కార్యక్రమం శ్రోతలను ఎంతగానో ఆకట్టుకుంది. బెంగళూరు కిశోర్ మృదంగ సహకారం అందించారు. పెద్దాడ సూర్యకుమారి, తాతపూడి సౌమ్య, గొలకోట నాగకమల పాల్గొన్నారు.

వాడపర్రులో లక్ష్మీగణపతి ఆలయ రజతోత్సవం

ఉప్పలగుప్తం: వాడపర్రులో లక్ష్మీగణపతి ఆలయ రజతోత్సవాన్ని పురస్కరించుకుని మంచెం శివసత్యసాయి నారాయణమూర్తి(శివాజీ), వరలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో విశేషపూజలు నిర్వహించారు. రాష్ట్రప్రభుత్వ అవార్డు గ్రహీత సుదర్శనం వెంకటజనార్దనాచార్యులు పర్యవేక్షణలో శాంతిహోమ సహిత దివ్యతిరుకల్యాణ మహోత్సవం నిర్వహించారు. అనంతరం సాయంత్రం అన్నసమారాధన జరిగింది.

చెస్ పోటీల్లో ఆదిత్య విద్యార్థుల ప్రతిభ

అమలాపురంరూరల్: వివిధ ప్రాంతాల్లో జరిగిన చదరంగం పోటీల్లో కామనగరువు ఆదిత్య ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారని పాఠశాల యాజమాన్య ప్రతినిధులు తెలిపారు. రాజమహేంద్రవరంలో జిల్లా చెస్ అసోసియేషన్ నిర్వహించిన అండర్-19 బాలబాలికల ఓపెన్ చాంపియన్‌షిప్ పోటీల్లో 6వ తరగతి విద్యార్థి డీఎస్ఎస్‌య సాత్విక్ నాలుగో స్థానం సాధించాడు. ఎన్.లోహిత్‌కుమార్ గుంటూరులో జరిగిన ఏపీ స్టేట్ చాలెంజర్ చెస్ చాంపియన్‌షిప్-2017 పోటీల్లో అండర్-10 విభాగంలో ఎనిమిది రౌండ్లకు గాను అయిదు పాయింట్లతో ద్వితీయస్థానం సాధించాడు.

ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి, డైరెక్టర్ ఎన్.శృతిరెడ్డి, ప్రిన్సిపాల్ కె.జయలక్ష్మి, వైస్‌ప్రిన్సిపాల్ పి.విజయగౌరి విద్యార్థులను అభినందించారు.

పందులను పట్టుకునేందుకు చెన్నై బృందం రాక

అమలాపురంటౌన్: పురపాలక సంఘంలో పందులు స్వైరవిహారం చేస్తున్నందున మున్సిపల్ అధికారులు, పాలకవర్గం ప్రత్యేక చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా గురువారం పట్టణ పరిధిలో స్వైరవిహారం చేస్తున్న పందులను పట్టుకుని ఇతర ప్రాంతాలకు తరలించేందుకు చెన్నై నుంచి 20 మంది సభ్యులతో కూడిన ప్రత్యేక బృందం వచ్చింది. ప్రత్యేక వాహనాలపై సుమారు 120 పందులను పట్టుకుని ఇతర ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేసినట్టు మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్ తెలిపారు. అంతే కాకుండా వార్డుల్లో స్వైరవిహారం చేస్తున్న 250 వీధి కుక్కలకు మత్తు ఇంజక్షన్లు ఇచ్చి ఇతర ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేశామన్నారు. ముందుగానే పందుల పెంపకందారులకు 48 గంటలపాటు గడువు ఇచ్చామని గడువు అనంతరం పట్టుకున్నామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సీహెచ్‌వీవీఎస్ బాపిరాజు, కౌన్సిలర్ ఆశెట్టి ఆదిబాబు పాల్గొన్నారు.

బీవీసీలో రెడ్‌హేట్ అకాడమీ ప్రారంభం



అకాడమీని ప్రారంభిస్తున్న దృశ్యం

అల్లవరం: ఓడలరేవు బీవీసీ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రముఖ మల్టీ నేషనల్ కంపెనీ రెడ్‌హేట్ అకాడమీని స్థాపించింది. ఈ కంపెనీ దేశవ్యాప్తంగా ఉన్న ఇంజనీరింగ్ కళాశాలల్లో మౌలిక సదుపాయాలు, ఫ్యాకల్టీ, ప్రయోగశాలలు, గ్రంథాలయాలపై అధ్యయనం చేస్తోంది. బెంగళూరు ప్రధాన కేంద్రంగా పనిచేస్తున్న ఈ సంస్థ ఓడలరేవు బీవీసీ కళాశాలను ఎంపిక చేసింది. సంస్థ ప్రతినిధి అనూష్ పీవీ ఆధ్వర్యంలోని బృందం విద్యార్థులకు తగిన నైపుణ్యం పెంపొందించేందుకు కృషి చేస్తుంది. బీవీసీలో లైనక్స్ ప్రయోగశాలను ప్రారంభించారు. ఓపెన్ సోర్స్, లైనక్స్, ప్రొడక్ట్ గురించి వివరించారు. కార్యక్రమంలో బీవీసీ విద్యాసంస్థల అధినేత బోనం కనకయ్య, చైర్మన్ బోనం వెంకటరాజేష్, వైస్‌చైర్మన్ బోనం కృష్ణసతీష్, ప్రిన్సిపాల్ డాక్టర్ డీఎస్వీ ప్రసాద్, ప్రొఫెసర్ వీఎస్ రామకృష్ణ, బీవీఎన్ మధుకుమార్, టీవీ జనార్దనరావు పాల్గొన్నారు.

కొబ్బరి మార్కెట్

కొబ్బరి రకం	ధర (రూ.ల్లో)
కొత్తకొబ్బరి(క్వింటాల్)	8000-8500
కొత్తకొబ్బరి (రెండవరకం)	6500
కురిడీ కొబ్బరి(పాతవి)	
గండేరా (వెయ్యి)	10000
గటగట (వెయ్యి)	6500
కురిడీ కొబ్బరి (కొత్తవి)	
గండేరా (వెయ్యి)	9000
గటగట (వెయ్యి)	6,000
నీటికాయ	
పాత(ముక్కుడు)(వెయ్యి)	7000-7500
కొత్త(పచ్చి) (వెయ్యి)	8000-8500
కొబ్బరి నూనె (15 కిలోలు)	2,500
ఒక కిలో	170

- అంబాజీపేట

సమాచారం...

అరటి మార్కెట్

(గెల రేటు)

రకం	కనిష్ఠ రూ.	గరిష్ఠ రూ.
కర్పూర	100	200
చక్రకేళి (తెలుపు)	150	350
ఎర్రచక్కర కేళి	200	400
అమృతపాణి	100	300
బుషావళి	100	200
అరటి (బొంత)	100	200

- రావులపాలెం

నగరానికి శ్రావణ వరలక్ష్మి శోభ

కిటకిటలాడుతున్న మార్కెట్లు... చుక్కలనంటుతున్న పూలు, పండ్ల ధరలు

దేవీచౌక్(రాజమహేంద్రవరం): నగరానికి శ్రావణ వరలక్ష్మి శోభ గురువారమే వచ్చేసింది. మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో చేసుకునే శ్రావణమాసంలోని వరలక్ష్మి వ్రత సందడిలో నగరవాసులు మునిగిపోయారు. మార్కెట్లన్నీ మహిళామణులతో కిటకిటలాడుతున్నాయి. ప్రధాన కూడళ్లు అయిన దేవీచౌక్, కంబాలచెరువు, పుష్కర ఘాట్, వీఎల్ పురం, ఏవీ అప్పారావు రోడ్ జంక్షన్, మెయిన్ రోడ్, కోటిపల్లి బస్టాండ్, రైల్వే స్టేషన్ ఏరియా, ఐదుబళ్ల మార్కెట్ తదితర సెంటర్లు పూలు, పండ్ల బండ్లతో నిండిపోయాయి. ద్విచక్ర వాహనాలు కూడా వెళ్లలేనంతగా ట్రాఫిక్ మారిపోయింది. పవిత్ర గోదావరి నదిలో స్నానం చేసి పత్రి, పూలు, పండ్లు వంటి పూజా సామాగ్రి కొనుగోలు చేయడం పుష్కరఘాట్, కోటిలింగాల ఘాట్లతోపాటు అన్ని గోదావరి ఘాట్‌లలో సందడి కనిపించింది. అమ్మవారి దేవాలయాలను విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు.



పూజా సామాగ్రి కొనుగోలు చేస్తున్న మహిళలు

● చుక్కలనంటిన ధరలు

వరలక్ష్మి వ్రతాన్ని పురస్కరించుకుని పూజా సామాగ్రి చుక్కలను తాకింది. మహిళామణులు బేరాలు కుదరక ఒకింత అసహనానికి గురయ్యారు. చేతినిండా డబ్బులు పట్టుకు వెళ్లినా సంచినిండా దేవుడి సరుకులు రాని పరిస్థితి. ఈ పూజలో అమ్మవారికి చామంతి పూలు ప్రీతిపాత్రమైనవని చెబుతారు. దీంతో ఒక్క చామంతి పువ్వు రూ.3 చొప్పున అమ్ముతున్నారు. బంతి, రేక బంతి, లిల్లీ, గులాబీ, మందార, సంపెంగ పూలది కూడా అదే దారి. రూ.50 ఇస్తే 25 పువ్వులు రాని పరిస్థితి. కాని తప్పదు మరి. పండ్ల ధరలు కూడా అలాగే పెంచేశారు. ఏ పూజకైనా అరటిపండ్లు లేనిదే కార్యక్రమం జరగదు. అందువల్ల వీటిది ప్రముఖ పాత్ర. ఇప్పుడు వేలెడంత కర్పూర అరటిపండ్లు డజను రూ.50 చేసేశారు. మిగతారోజుల్లో కిలో రూ.60 నుంచి రూ.80 ఉండే నల్ల ద్రాక్ష ఏకంగా రూ.140, రూ.10 ఉండే దానిమ్మ రూ.25కి విక్రయిస్తున్నారు. ఇక పత్రి కూడా ఏమీ తీసిపోలేదు. నగరంలో మామిడాకులు కూడా కొనుక్కోవాల్సిందే. వాటిని కూడా ఆకుల లెక్కన అమ్ముతున్నారంటే అతిశయోక్తి కాదు. ఒక రెమ్మ చొప్పున ఉసిరి, బిల్వ, మామిడి ఆకులను కలిపి చిన్న కట్టగా చేసి రూ.10 నుంచి రూ.20కి విక్రయిస్తున్నారు. ఇలా వరలక్ష్మి వ్రత పండుగ ధరలు నగరవాసులకు చుక్కలు చూపించాయి.



రద్దీగా ఉన్న కంబాలచెరువు ప్రాంతం


ఎగ్జిబిషన్ వచ్చేసింది

నేటి నుంచి హేండ్‌లూమ్, హేండీక్రాఫ్ట్ ఫన్ ఫెయిర్ ఎగ్జిబిషన్

దేశంలోనే తొలిసారిగా రోబోటిక్ యానిమల్ షో

స్నో వరల్డ్, క్లిక్ ఆర్ట్ మ్యూజియం, ఎమ్యూజ్‌మెంట్ రైడ్స్

దేవీచౌక్(రాజమహేంద్రవరం): నగరంలో శుక్రవారం అద్భుతమైనఎగ్జిబిషన్ ప్రారంభం కానుంది. స్థానిక వీఎల్‌పురం జంక్షన్ సమీపంలో మోరంపూడి వెళ్లే రోడ్డు పక్కన మార్గాని ఎస్టేట్స్‌లో హేండ్‌లూమ్, హేండీ క్రాఫ్ట్, ఫన్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసినట్టు నిర్వాహకులు రాజశేఖరరెడ్డి అన్నారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో ఈ ఎగ్జిబిషన్ విశేషాలను వెల్లడించారు. దేశంలోనే తొలిసారిగా రోబోటిక్ యానిమల్ షో పిల్లలను అబ్బురపరుస్తుందన్నారు. డ్రాగన్స్, ఏనుగులు, టెడ్డీబేర్, అనకొండ వంటి ఏడెనిమిది అడుగుల ఎత్తు జంతు నమూనాలు ఉండి వాటి వద్దకు వెళ్లగానే కదులుతూ అవి చేసే అరుపులు నిజమైన జంతువులను చూసినట్టు ఉంటుందన్నారు. సహజత్వం ఉట్టిపడేలా ఉండడంతోపాటు సందర్శకులను అలరిస్తాయని చెప్పారు. విదేశాల్లో కనిపెట్టిన 3డి క్లిక్ ఆర్ట్ పెయింటింగ్స్‌ను కేరళ వాసి శ్రీధర్ వేస్తున్నారని, వాటిని కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. పెయింటింగ్ వేసిన ఫొటో వద్ద ఎవరైనా ఫొటో తీసుకుని తర్వాత ఆ ఫొటో చూసుకుంటే నిజంగానే మనం ఆ పెయింటింగ్ ఉన్న చిత్రంతో ఫొటో దిగినట్టు ఉండడం వీటి ప్రత్యేకతని వివరించారు. ఇవి రెండూ నగరంలో తొలిసారిగా ఖర్చుకు వెనకాడకుండా ఏర్పాటు చేశామన్నారు. దీన్ని ట్రిక్ ఆర్ట్ సెల్ఫీ షో అంటారన్నారు. దక్షిణ భారత దేశంలోనే 15 ఏళ్లుగా నగరంలో భారీ స్థాయిలో ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నామని తెలిపారు. వందకుపైగా స్టాల్స్‌లో సందర్శకులకు అవసరమైన రకరకాల వస్తువులు, తినుబండారాలు అందుబాటులో ఉంటాయన్నారు. చిన్నారులను ఆకట్టుకుని ఆనందపరచేలా వాటర్ బోటింగ్, స్నో వరల్డ్, జెయింట్ వీల్, ఎమ్యూజ్‌మెంట్ రైడ్స్ కూడా ఉన్నాయని చెప్పారు. నగరవాసులకు పూర్తిస్థాయి వినోదాన్ని పంచుతుందనడంలో సందేహం లేదన్నారు. ఎగ్జిబిషన్ సందర్శించిన వాళ్లు ఆనందం, ఆహ్లాదంతో తిరిగి వెళ్తారన్నారు. ఈ కార్యక్రమంలో కె.సత్య, మౌలానా పాల్గొన్నారు.



ఎగ్జిబిషన్ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

మొక్కలే ఆయన ప్రాణం

నడక ఆయన ఆరోగ్యం

ప్లాంటేషన్ మీద మక్కువే

కంబాల పార్కు పచ్చదనానికి దోహదం

గోదావరి సిటీ: సామాజిక జీవన విధానంలో ప్రతి వ్యక్తికి తన మనస్తత్వానికి, పెరిగిన వాతావరణానికి అనుగుణంగా అభిరుచి అనేది ఏర్పడుతుంది. ఒక వ్యక్తిలోని అభిరుచి సామాజిక అభివృద్ధికి దోహదం చేస్తుందనడానికి నిదర్శనం రాజమహేంద్రవరానికి చెందిన విశ్రాంత ఉద్యోగి చెన్నం వెంకటేశ్వరరావు ఆర్మీలో ఆరేళ్లు సేవలందించిన తర్వాత 34ఏళ్లు అటవీశాఖ సెక్షన్ ఆఫీసర్‌గా సేవలందించి రిటైర్మెంట్ తీసుకున్న ఆయన క్రమశిక్షణకు మారుపేరు. కంబాలచెరువు పార్కు చుట్టూ అనేక మొక్కలను నాటి వాటిని సంరక్షించడం, నడవండి, నడిపించండి ఆరోగ్యంగా జీవించండి అనే నినాదంతో ప్రతి రోజు వాకింగ్ చేస్తూ అందరికీ వాకింగ్ చేయమని ప్రోత్సహిస్తూ చుట్టూ పచ్చని ఆహ్లాదకరమైన వాతావరణం కావాలని తపించే వ్యక్తిత్వం ఆయనది. ఆయనకున్న ప్లాంటేషన్ మీద మక్కువే ఈనాడు పార్కు చుట్టూ ఉన్న గ్రీనరీ అని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేపట్టిన వనం-మనం కార్యక్రమానికి స్పందించిన వెంకటేశ్వరరావు ఆయన మనోభావాల్ని ఆంధ్రజ్యోతితో పంచుకున్నారు.

● నాటి మొక్కలే నేడు ఎంతో విలువైన చెట్లు

కంబాలచెరువు పార్కు చుట్టూ 2012లో వెంకటేశ్వరరావు నాటిన మొక్కలు నేడు ఎంతో విలువైన చెట్లుగా ఎదిగి పార్కులో పచ్చగా ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. 200 మొక్కల్ని ఆనాడు నాటగా అందులో నేటికి 125 మాత్రమే కనిపిస్తున్నామంటే నిరంతరం ఆయన పర్యవేక్షణ సంబంధిత సిబ్బందితో సన్నిహితంగా బాధ్యతాయుతంగా వాటిని రక్షించడమే కారణం. ఎర్ర చందనం, ఇరుగుడు చేవ, బండారు, వేగిశ, కదంబ, నల్ల వాలి, గుమ్మడి, చోట్రుగ, బాదం, నల్లమద్ది, వేప, జామ, మారేడు, సర్వే, బొగడ, సంపంగి, నాగమల్లి, మామిడి, ఉసిరి, జమ్మి, నేరేడు, తెల్ల జిల్లేడు, అశోక మొక్కలు, పారిజాతం, ఏడాకుల పాల, పనస, సపోట తదితర ఎంతో విలువైన చెట్లు నేడు పార్కులో పచ్చగా దర్శనమిస్తున్నాయి.



పార్కులో ఎదిగిన రెడ్ సాండల్ (ఎర్ర చందనం), కదంబ చెట్లు

● మొక్కలు నాటడమే కాదు.. సంరక్షణ చాలా ముఖ్యం

వృత్తిత్యా అటవీశాఖలో పనిచేయడంవల్ల నాకున్న ప్లాంటేషన్ మీద అభిరుచి మరింత ఎక్కువైంది. 2012 నుంచి 2014 వరకు కంబాలచెరువు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు 200 మొక్కలను కంబాలచెరువు పార్కు చుట్టూ వేశారు. వాటిలో చాలా వరకు సంరక్షణ లేక చచ్చిపోయాయి. మొక్కలు నాటడమే కాదు వాటి సంరక్షణ చాలా ముఖ్యం. ఇంకా పార్కులో ఏదైనా మొక్క పాడైతే వెంటనే దాని సంరక్షణ చూడడం వల్ల నేటికి 125 మొక్కలు చెట్లుగా ఎదిగాయి. మొక్కల మీద ఉన్న ప్రేమతో నా ఇంటి పైభాగంలో కూడా నేను ప్లాంటేషన్ వేసి ద్రాక్ష, తులసి, బంతి ఇతర పాదులతో పరిసర ప్రాంతాల్ని పచ్చదనంతో నింపాను. ఈ రోజు మొక్కలు నాటుతున్న ప్రతిఒక్కరూ అంతటితో పని అయిపోయిందనుకోకుండా ఆ మొక్కని సంరక్షించి దాని ఎదుగుదల పర్యవేక్షించినప్పుడే ఈ రోజు చేస్తున్న కష్టానికి ప్రతిఫలం దక్కుతుంది.

-చెన్న వెంకటేశ్వరరావు, రాజమహేంద్రవరం

బాలల హక్కులపై అవగాహన

యానాం: ఉమా ఎడ్యుకేషనల్ టెక్నికల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చైల్డ్‌లైన్ నిర్వాహకులు బాలల హక్కులు, ఇతర సమస్యలపై కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. టోల్‌ఫ్రీ నెంబరు 1098 ఇరవై నాలుగు గంటలూ పని చేస్తుందన్నారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. కార్యక్రమంలో గ్రామ ప్రతినిధులు బి.బలరాం, జి.అప్పారావు, చైల్డ్‌లైన్ సంస్థ ప్రతినిధి శ్రీనివాస్, జి.శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



తెరపైకి మేయర్ రిజర్వేషన్ పిల్

కోర్టు వాయిదాలో పాల్గొనేందుకు కమిషనర్ హైదరాబాద్ పయనం

కార్పొరేషన్: కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేసిన పరిస్థితుల్లో అనూహ్యంగా తెరపైకి మేయర్ రిజర్వేషన్ ప్రజా ప్రయోజన వ్యాజ్యం తేవడం ఆసక్తికరంగా మారింది. ఎన్నికల జాప్యంలో హైకోర్టులో శుక్రవారం జరగనున్న వాయిదాకు రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కరికాల్ వల్లవన్ స్వయంగా హాజరు కానున్నారు. ఇందుకు సంబంధించిన సమాచారంతో నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్.అలీంబాషాతో పాటు అధికారులు గురువారం హైదరాబాద్ బయలుదేరి వెళ్లారు. రాష్ట్ర విభజన ముందు ఖరారు చేసిన మేయర్ రిజర్వేషన్‌ను ఇప్పుడు వర్తింపజేయడం సరికాదని పిటిషనర్ ఆ వ్యాజ్యంలో పేర్కొన్నారు. గతంలో బీసీ మహిళకు మేయర్‌గా అవకాశం కల్పించినందున తాజాగా రిజర్వేషన్ను ఖరారు చేసి ఎస్సీ మహిళకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ ఏడాది మార్చి 16న ఈ పిల్ దాఖలు చేయగా 17న నమోదు అయ్యింది. పెండింగులో ఉన్న ఈ వ్యాజ్యం వరుస క్రమంలో ఉంది.

6,7 తేదీల్లో ఐసెట్ రెండో దశ కౌన్సెలింగ్

ప్రతాప్‌నగర్ (కాకినాడ): ఐసెట్-2017లో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ఈ నెల 6,7 తేదీల్లో కాకినాడ రూరల్ మండలం తిమ్మాపురంలోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, ఎంఎస్ఎన్ పీజీ సెంటర్లో రెండో దశ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్టు క్యాంపస్ ప్రత్యేకాధికారి డాక్టర్ అశోక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తొలి విడత కౌన్సెలింగ్‌కు హాజరుకాని అర్హులైన అభ్యర్థులు రెండు రోజుల పాటు నిర్వహించే ధ్రువపత్రాల పరిశీలనకు హాజరుకావాలన్నారు. అనంతరం పీజీ సెంటర్లోని ఎంబీఏ, ఎంసీఏ ప్రథమ సంవత్సర ప్రవేశాల కోసం ఆప్షన్లు నమోదు చేసుకోవచ్చని సూచించారు. ఎంఎస్ఎన్ పీజీ సెంటర్‌లో ప్రవేశాలు పొం దగోరే వారు ఏకేఎన్‌కేఎస్ఎఫ్ కళాశాల కోడ్‌ను ఉపయోగించాలన్నారు. ఇతర వివరాల కోసం 98485 43226 నెంబరుకు ఫోను చేయాలని సూచించారు.

నేటి నుంచి బీసీ ఉద్యమ నేత పెద్దింశెట్టి నిరవధిక నిరాహార దీక్ష

కాకినాడ సిటీ: కాపులను బీసీ జాబితాలో చేర్చొద్దంటూ శుక్రవారం కలెక్టరేట్ ఎదుట నిరవధిక నిరాహార దీక్ష చేపట్టనున్నట్టు బీసీ ఉద్యమ నేత పెద్దింశెట్టి వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం ఆయన ఆంధ్రజ్యోతితో మాట్లాడారు. బీసీ మహిళను వేధించిన సీఐను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కాపులను బీసీ జాబితాలోకి చేర్చితే బీసీల్లోని పిల్లల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం కాపులను బీసీలో చేర్చే విషయమై ఆచితూచి స్పందించాలన్నారు. ముద్రగడ పాదయాత్రకు దరఖాస్తు చేసుకుంటే అనుమతి ఇస్తామని చెప్తున్న ప్రభుత్వం తాము సైకిల్ యాత్ర చేస్తామని దరఖాస్తు చేసుకుంటే తిరస్కరించడం సమంజసం కాదన్నారు. కలెక్టరేట్ వద్ద చేపట్టే దీక్షలో జిల్లాలోని బీసీలందరూ పాల్గొనాలన్నారు.



సామూహిక సీమంతాలు నిర్వహిస్తున్న దృశ్యం

రమణయ్యపేటలో సామూహిక సీమంతాలు

రమణయ్యపేట (ప్రతాప్‌నగర్): కాకినాడ రూరల్ మండలం రమణయ్యపేట గ్రామ పరిధిలోని రాయుడుపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో మాజీ సర్పంచ్ అడబాల రత్నప్రసాదరావు సహకారంతో గురువారం సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజకుమారి మాట్లాడుతూ గర్భిణీ మనసు ప్రశాంతంగా, ఉత్సాహంగా ఉండాలనే భావనతో సీమంతాన్ని పండుగ వాతావరణంలో నిర్వహిస్తున్నామన్నారు. అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లోనూ సీమంతాలు నిర్వహించేందుకు సహకరిస్తున్న రత్నప్రసాదరావుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మణ్‌ప్రసాద్, రాఘవరావు, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ భవనాలను నవంబరు 14కి పూర్తి చేయాలి

కాకినాడ రూరల్ ఎమ్మెల్యే అనంతలక్ష్మి



సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే అనంతలక్ష్మి

సూర్యారావుపేట (ప్రతాప్‌నగర్): కాకినాడ రూరల్ మండలానికి మంజూరైన అంగన్‌వాడీ కేంద్ర భవనాల నిర్మాణాన్ని నవంబరు 14కల్లా పూర్తి చేయాలని ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి కోరారు. సూర్యారావుపేట బీసీ కాలనీ, లైట్‌హౌస్‌పేటలలో రూ.10.50 లక్షల 14వ ఆర్థిక సంఘం, రూ.14 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించే అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి ఎమ్మెల్యే గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో ఈ ఏడాది మొత్తం 33 అంగన్‌వాడీ కేంద్రాలకు నూతన భవనాలు నిర్మించేందుకు కలెక్టర్ అనుమతి మంజూరు చేశారన్నారు. ఇప్పటివరకు 31 కేంద్రాల నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. అంతే కాకుండా ఏపీ టూరిజం ద్వారా సూర్యారావుపేటలో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. గ్రామంలో ప్రధానంగా ఉన్నటువంటి మంచినీటి సమస్యను తీర్చేందుకు త్వరలో వాటర్ ట్యాంక్ కూడా నిర్మించనున్నామన్నారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి సత్తిబాబు, ఎంపీడీవో విశ్వనాథరెడ్డి, ఎంపీపీ పుల్ల సుధాచందు, జడ్పీటీసీ సత్యవతీచలపతి, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

'ఆదిత్య'లో రక్తగ్రూపు నిర్ధారణ పరీక్షలు

ప్రతాప్‌నగర్ (కాకినాడ): స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో రోటరీ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో డిగ్రీ విద్యార్థులకు రక్తగ్రూపు నిర్ధారణ పరీక్షలు నిర్వహించినట్టు అకడమిక్ కో-ఆర్డినేటర్ బీఈవీఎల్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేయడానికి ప్రతి విద్యార్థీ తన రక్తగ్రూపు తెలుసుకోవడం చాలా అవసరమన్నారు. రోటరీ బ్లడ్ బ్యాంక్ వైద్యాధికారి డాక్టర్ కామరాజు మాట్లాడుతూ ఆదిత్య డిగ్రీ కళాశాలలో 626 మంది విద్యార్థులకు రక్తగ్రూపు నిర్ధారణ చేసి గుర్తింపు కార్డులు అందజేశామన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు తేజేశ్వరరావు, దివాకరరావు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థినులకు రక్త గ్రూపు నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

'కాంట్రాక్టు వర్కర్లను పర్మినెంట్ చేయాలి'

కార్పొరేషన్: రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సంస్థల్లో కాంట్రాక్టు వర్కర్లను పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ యూనియన్-327 జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పీఎస్ఎస్ వెంకటేశ్వరరావు, డి.రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నగరంలోని డీ-4 సెక్షన్‌లో జరిగిన విద్యుత్ ఉద్యోగుల 327 యూనియన్ సమావేశంలో వారు మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా షిఫ్ట్ ఆపరేటర్లుగా, కంప్యూటర్ ఆపరేటర్లుగా, పీక్ లోడ్ స్టాఫ్‌గా, స్పాట్ బిల్లింగ్ వర్కర్లుగా వేలాది మంది కాంట్రాక్టు పద్ధతిన పని చేస్తున్నారన్నారు. వీరు చాలీచాలని జీతాలతో ఆర్థికంగా ఇబ్బందిపడతూ ఉద్యోగ భద్రత లేకుండా విధులు నిర్వర్తిస్తున్నారన్నారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం 21 వేల మంది కాంట్రాక్టు కార్మికులను కాంట్రాక్టు ఉద్యోగులుగా రెగ్యులరైజ్ చేస్తూ జీవో జారీ చేసిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పని చేస్తున్న కాంట్రాక్టు వర్కర్లను పర్మినెంట్ చేయాలని, లేనిపక్షంలో వారికి మద్దతుగా పోరాటం చేయడానికి తమ యూనియన్ సిద్ధంగా ఉందన్నారు. సమావేశంలో యూనియన్ కాకినాడ అధ్యక్షుడు జాన్‌వెస్లీ, కార్యదర్శి పి.రాజేంద్రప్రసాద్, సహాయక కార్యదర్శి డి.సింహాచలం, డివిజన్ కోశాధికారి జే.వీరభద్రరావు, డీబీజీ తిలక్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ముద్రగడకు సంఘీభావం

వలసపాకల (ప్రతాప్‌నగర్): ముద్రగడ పాదయాత్రకు ఆంక్షలు తొలగించాలని కోరుతూ కాకినాడ రూరల్ మండలం వలసపాకల రోడ్డులో పలువురు కాపు మహిళలు, నాయకులు కంచాలపై గరిటెలతో మోగిస్తూ నిరసన తెలియజేశారు. ముద్రగడ ఉద్యమానికి సంఘీభావం తెలిపారు. కాపులను బీసీల్లో చేర్చాలని కోరుతూ ముద్రగడ చేపట్టిన పాదయాత్రను అధికార ప్రభుత్వం అన్ని విధాలుగా అడ్డుకుంటోందని ఆరోపించారు. కార్యక్రమంలో వాసిరెడ్డి లీలావతి, సానా శ్రీను, శ్రీను, పలువురు కాపు మహిళలు, నాయకులు పాల్గొన్నారు.



కంచాలపై గరిటెతో కొడుతూ నిరసన తెలుపుతున్న మహిళలు

అన్నదాన పథకానికి విరాళాలు

అన్నవరం: సత్యదేవుని నిత్య అన్నదాన పథకానికి గురువారం ఇద్దరు భక్తులు రూ.రెండు లక్షలు విరాళంగా అందించారు. కాకినాడకు చెందిన బి.నారాయణరావు రూ.1,01,116ను ఈవో జగన్నాథరావుకు అందజేశారు. హైదరాబాద్‌కు చెందిన చలమలశెట్టి అనిల్‌కుమార్ రూ.లక్ష విరాళంగా అందజేశారు. నారాయణరావు ఇచ్చిన విరాళంపై వచ్చే వడ్డీతో ప్రతీయేటా నవంబరు 23న మట్ట శివరామనరసింహమూర్తి, లక్ష్మీరాఘవమ్మ పేరున అన్నదానం జరిపించాలని కోరారు.

ఇద్దరి సిద్ధాంత వ్యాసాలకు పీహెచ్‌డీలుగా జేఎన్టీయూకే ఆమోదం

జేఎన్టీయూకే: పరిశీలకుల బృందం సిఫార్సుల మేరకు యూవీ రత్నకుమారి, కె.దాసునాయుడు సిద్ధాంత వ్యాసాలకు పీహెచ్‌డీగా జేఎన్టీయూకే ఆమోద ముద్ర లభించినట్టు పీఆర్వో ప్రొఫెసర్ సీహెచ్ సాయిబాబు తెలిపారు. రత్నకుమారికి ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో, దాసుకు గణిత విభాగంలో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ అవార్డు లభించిందన్నారు. రత్నకుమారి జేఎన్టీయూకే విశ్వవిద్యాలయంలోని యూసీఈకేలో ఈసీఈ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా, దాసునాయుడు రాజాంలోని జీఎంఆర్ఐటీ కళాశాల గణిత విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు.



వాలీబాల్ విభాగంలో రన్నర్స్‌గా నిలిచిన జేఎన్టీయూకే నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ జట్టు సభ్యులతో ఉప కులపతి ప్రొఫెసర్ కుమార్

క్రీడలతో మానసికోల్లాసం

జేఎన్టీయూకే: మానసికోల్లాసాన్ని పెంపొందించేందుకు క్రీడలు ఎంతో దోహదపడతాయని జేఎన్టీయూకే ఉప కులపతి ప్రొఫెసర్ వీఎస్ఎస్ కుమార్ పేర్కొన్నారు. తిరుపతి వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో జూలై 30, 31 తేదీల్లో జరిగిన ఇంటర్ యూనివర్శిటీ నాన్ టీచింగ్ ఎంప్లాయీస్ క్రికెట్, వాలీబాల్ టోర్నమెంటులో పాల్గొన్న జేఎన్టీయూ జట్టు సభ్యులు గురువారం వీసీని కలిశారు. వాలీబాల్ విభాగంలో రన్నర్స్‌గా నిలిచినట్టు నాన్ టీచింగ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడు వైవీ మురళీకుమార్, కార్యదర్శి ఆదిరెడ్డి అప్పారావు తెలిపారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఉద్యోగులు పని ఒత్తిడిని జయించాలంటే క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. రన్నర్స్‌గా నిలిచిన వాలీబాల్ జట్టుకు అప్పన కొండ కెప్టెన్‌గా వ్యవహరించారు. సభ్యులుగా శ్రీనివాస్, బంగార్రాజు, రమేష్, కృష్ణార్జున్, పురుషోత్తమరాజ్ ఉన్నారు. షేక్ రహమాన్ మేనేజర్‌గా వ్యవహరించారు. అనంతరం జట్టు సభ్యులను వీసీ కుమార్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వీవీ సుబ్బారావు, యూసీఈకే ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జీవీఆర్ ప్రసాదరాజు అభినందించారు.

ఉపాధ్యాయుల సమస్యలను సత్వరం పరిష్కరించాలి

ఫ్యాప్టో ఆధ్వర్యంలో ధర్నా

కార్పొరేషన్: ఉపాధ్యాయుల సమస్యలను సత్వరం పరిష్కరించాలని కోరుతూ గురువారం సాయంత్రం కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఉపాధ్యాయ సర్వీసు రూల్స్‌కు సవరణలు చేపట్టాలని, మునిసిపల్ పాఠశాలల్లో అన్ని తరగతులకు తెలుగు మీడియం కొనసాగించాలని, సమస్యలను వెంటనే పరిష్కరించాలని నినాదాలు చేశారు. ధర్నానుద్దేశించి ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ మునిసిపల్ ఉపాధ్యాయులకు రూపొందించిన సర్వీసు రూల్స్‌లో సవరణలు చేయాలని పలుమార్లు విజ్ఞప్తి చేశామన్నారు. తెలుగు, ఇంగ్లీషు మీడియాలను సమాంతరంగా కొనసాగించాలని, కొంతకాలంగా మునిసిపల్ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరినా పరిష్కారం చేయలేదన్నారు. దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న సమస్యలకు పరిష్కారం లభించకపోవడంతో మునిసిపాలిటీలు, కార్పొరేషన్ల కార్యాలయాల ఎదుట ధర్నాలు చేయాలని ఫ్యాప్టో రాష్ట్ర కమిటీ నిర్ణయించిందన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 17న మునిసిపల్ అడ్మినిస్ట్రేటివ్, పట్టణాభివృద్ధి శాఖ డైరెక్టర్ కార్యాలయం ఎదుట రాష్ట్రవ్యాప్త ధర్నా తలపెట్టామని తెలిపారు. అనంతరం 20 సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ధర్నా వద్దకు వచ్చిన అదనపు కమిషనర్ కె.శ్రీనివాసరావుకు సమర్పించారు. ధర్నాలో ఎస్టీయూ నాయకులు సుబ్బరాజు, శేఖర్, యూటీఎఫ్ నాయకులు ప్రభాకరవర్మ, జోగా అప్పారావు, సీహెచ్‌వీ రమణ, ఏపీటీఎఫ్ నాయకుడు వెంకట్రాజు, ఏపీటీఎఫ్ 1938 నాయకుడు వెంకట్రావు, యూటీఎఫ్ నగర శాఖ నాయకులు సూర్యచక్రం, జేవీవీ సుబ్బారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఉపాధ్యాయులు

నంద్యాల ఉప ఎన్నికలో గెలుపు మాదే

టీడీపీ జిల్లా అధ్యక్షుడు నామన రాంబాబు



చంద్రబాబు వీడియో సమావేశంలో పాల్గొన్న రాంబాబు, గంగ సూర్యనారాయణ

కాకినాడ సిటీ: నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ ఘన విజయం సాధిస్తుందని టీడీపీ జిల్లా అధ్యక్షుడు నామన రాంబాబు ధీమా వ్యక్తం చేశారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు, సీఎం చంద్రబాబు గురువారం విజయవాడ నుంచి వీడియో సమావేశం నిర్వహించారు. ఇందులో కాకినాడలోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయనతో పాటు సమన్వయ కార్యదర్శి మందాల గంగ సూర్యనారాయణ పాల్గొన్నారు. బెల్టుషాపుల ఎత్తివేత, సమన్వయ కమిటీ సమావేశాల నిర్వహణ, సంక్షేమ పథకాల అమలు తీరు, సెప్టెంబరు 1 నుంచి ఇంటింటికీ టీడీపీ, జిల్లా కమిటికీ, అనుబంధ సంఘాల నిర్మాణాలు, ఆన్‌లైన్‌లో నమోదు వంటి అంశాలపై సీఎం చంద్రబాబు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నేతలకు వివరించారు. అనంతరం నామన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతోందన్నారు. కాపులను బీసీల్లోకి చేర్చేందుకు తమ పార్టీ కట్టుబడి ఉందన్నారు. ఈ విషయంలో ధర్నాలు, ఆందోళనలు చేయాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ నెల 11వ తేదీ రాత్రి 7.30 గంటలకు పార్టీ జిల్లా నూతన కార్యాలయ భవనంలో గృహప్రవేశం చేస్తామన్నారు. అందులో ఉప ముఖ్యమంత్రి, హోం శాఖ మంత్రి నిమ్మకాయల చినరాజప్ప, టీడీపీ ప్రజా ప్రతినిధులు పాల్గొంటారన్నారు.



టీకాల కార్యక్రమంలో పాల్గొన్న లయన్స్ క్లబ్ ఫేర్స్ సభ్యులు, బీజేపీ నాయకులు

చిన్న పిల్లలు టీకా వేయించుకునేలా ప్రోత్సహించాలి

భానుగుడి: చిన్న పిల్లలు ఎంఆర్ టీకా వేసుకునేలా ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు యెనిమిరెడ్డి మాలకొండయ్య కోరారు. సినిమారోడ్డులో గల సీబీఎం పాఠశాలలో లయన్స్ క్లబ్ ఫేర్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎంఆర్ టీకాలు వేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మాలకొండయ్య మాట్లాడుతూ ఎంతో ఖరీదైన ఈ వైద్యాన్ని పేద, మధ్య తరగతి వారికి అందించేందుకు కృషి చేస్తున్న సంస్థ సభ్యులను అభినందించారు. ఈ సేవలు పట్టణాల నుంచి గ్రామాల వరకు అందించేలా కృషి చేయాలని కోరారు. అందుకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు తమ వంతు సహకారం అందిస్తారన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఫేర్స్ రీజనల్ ఛైర్మన్ చిట్నీడి శ్రీనివాసరావు, అధ్యక్షురాలు వడ్డాది నాగిని, సభ్యులు, బీజేపీ నాయకులు రామకృష్ణ, రామారావు, అప్పాజీ, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

24 గంటలు విద్యుత్ సరఫరా అందించేందుకు చర్యలు

ట్రాన్స్‌కో డీఈ సాల్మన్‌రాజు



కాకినాడ సిటీ: *రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు 24 గంటలు విద్యుత్ సరఫరా అందజేసేందుకు అన్ని చర్యలూ చేపడుతున్నామని ఏపీఈపీడీసీఎల్ డీఈ పి.సాల్మన్‌రాజు పేర్కొన్నారు. కాకినాడలోని తన చాంబర్‌లో గురువారం సాయంత్రం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వివిధ మరమ్మతుల నిర్వహణ, ప్రకృతి వైపరీత్యాలు సంభవించేటప్పుడు విద్యుత్ సరఫరాలో కొంత అంతరాయాలు ఏర్పడే అవకాశం ఉంటుందన్నారు. ఎటువంటి సమాచారం లేకుండా విద్యుత్ సరఫరాకు అధికారికంగా అంతరాయం ఏర్పడే సమస్య లేదన్నారు. డివిజన్ పరిధిలో అధికారులు, సిబ్బంది అన్నివేళలా సరఫరా విషయంలో అందుబాటులో ఉంటారన్నారు. ఎటువంటి సమస్య తలెత్తినా 1912 టోల్‌ఫ్రీ నెంబరుకు ఫోన్ చేస్తే సిబ్బంది అందుబాటులోకి వచ్చి సంబంధిత సమస్యను పరిష్కరిస్తామన్నారు. లో ఓల్టేజీ సమస్యలు ఏమైనా ఉన్నట్టయితే తమకు తెలియజేయాలని కోరారు. రైతులకు, అపార్టుమెంట్లలో ఏర్పడే లో ఓల్టేజీ సమస్యతో తమకు సంబంధం లేదన్నారు. డివిజన్ పరిధిలో తాళ్లరేవు, కాజులూరు, కరప, పెద్దాపురం, సామర్లకోట, పిఠాపురం, గొల్లప్రోలు, యు.కొత్తపల్లి, కాకినాడ అర్బన్, కాకినాడ రూరల్ ప్రాంతాలు ఉన్నాయన్నారు.*

ఏఎన్ఎం శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

కలెక్టరేట్: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఏలూరు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆరోగ్య కార్యకర్తల శిక్షణకు ఇంటర్ పాసైన మహిళల నుంచి దరఖాస్తులు కోరుతున్నామని ఎమ్మెల్సీ, ఏలూరు రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షుడు రాము సూర్యారావు గురువారం ఒక ప్రకటనలో కోరారు. రెండేళ్ల పాటు శిక్షణ ఇస్తామని, ఉభయగోదావరి జిల్లాలకు చెందిన మహిళలు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. వివరాలకు 08812 226722, 240698 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

● సినిమా గైడ్

ఆనంద్	నక్షత్రం
అంజని	ఇదేం దెయ్యం
గీత్	జబ్ మేరీ మీట్ సీజల్ (హిందీ)
సంగీత్	గౌతమ్‌నంద
దేవీస్క్రీన్1	గౌతమ్‌నంద
దేవీస్క్రీన్ 2	ఫిదా
దేవీస్క్రీన్ 3	జబ్ మేరీ మీట్ సీజల్ (హిందీ)
శ్రీప్రియ	వశం
పద్మప్రియ	డీజే దువ్వాడ జగన్నాథం
సీ1	దర్శకుడు
సీ2	నక్షత్రం
మయూరి	నక్షత్రం
సత్యగౌరి	వాయర్ (ఇంగ్లీషు)
తిరుమల	నిన్ను కోరి
వీర్‌కమల్	అమీతుమీ
లక్ష్మి	నక్షత్రం

యానాంలో జాబ్‌మేళాలు నిర్వహించాలి: కళ్యాణ్‌బాబు

యానాం: యానాం నియోజకవర్గంలో జాబ్‌మేళాలు నిర్వహించి నిరుద్యోగ యువతను ఆదుకోవాలని అంబేద్కర్ స్టూడెంట్ అసోసియేషన్ కో-ఆర్డినేటర్ తిరుకోటి కళ్యాణ్‌బాబు యానాం కార్మిక శాఖను కోరారు. యానాంలో నిరుద్యోగ సమస్య రోజురోజుకూ అధికమవుతోందని, ప్రతి గ్రామంలోనూ 70 మందికిపైగా నిరుద్యోగ యువత ఉంటున్నారన్నారు. దీనికి కారణం ఈ ప్రాంతంలో సరైన పరిశ్రమలు లేకపోవడమేనన్నారు. యువతకు ఉద్యోగాల కల్పనకు జాబ్‌మేళాల ఏర్పాటు కోరుతూ కార్మిక శాఖ అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జయచంద్ర, కార్తీక్, పెట్టా మధు, పృధ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

గూడు లేనివారందరికీ పీఎంఏవై పథకం వర్తింపు

గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ విశ్వేశ్వరప్రసాద్



పాతర్లగడ్డలో జరిగిన గ్రామసభలో మాట్లాడుతున్న విశ్వేశ్వరప్రసాద్

కరప: గూడు లేని నిరుపేదలందరికీ ప్రధానమంత్రి అవాస్ యోజన (పీఎంఏవై) పథకంలో గృహ నిర్మాణ రుణాలు అందజేస్తామని జిల్లా గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ వి.విశ్వేశ్వరప్రసాద్ తెలిపారు. కరప మండలం పాతర్లగడ్డ గ్రామంలో గురువారం ఏర్పాటుచేసిన గ్రామ సభకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. 2016 ప్రజా సాధికార సర్వే ప్రకారం గూడు లేని నిరుపేదలను గుర్తించామన్నారు. వీరందరికీ పీఎంఏవై పథ కంలో ఇల్లు నిర్మించుకోవడానికి రూ.2 లక్షల వంతున కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయనుందన్నారు. ప్రజాసాధికార సర్వేలో మండలంలో 10,400 కుటుంబాలకు ఇళ్లు లేవని వెల్లడైందన్నారు. పాతర్లగడ్డలో 170 కుటుంబాలు అద్దె ఇళ్లల్లో నివసిస్తున్నాయన్నారు. జాబితాననుసరించి గ్రామంలో మృతి చెందినా, ఇల్లు కట్టుకున్నా, గ్రామాంతరం వెళ్లిన వారిని తొలగించడానికి గ్రామసభలు నిర్వహిస్తున్నామన్నారు. ఇళ్లు కట్టుకునేవారి జాబితాను సిద్ధంచేసి ప్రభుత్వానికి నివేదిక పంపుతామన్నారు. ఏఈ ఎం.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో లబ్ధిదారుల జాబితాను రూపొందించడానికి ఎంపీడీవో, తహసీల్దార్ నేతృత్వంలో సభలు నిర్వహిస్తున్నామన్నారు. 2వ తేదీన కరప, వేళంగి, కొరుపల్లి, కూరాడ, 3న నడకుదురు, పెనుగుదురు, గురజనాపల్లి, పాతర్లగడ్డలలో గ్రామ సభలు నిర్వహించామన్నారు. 5న వలసపాకల, అరట్లకట్ట, జడ్.బావారం, గొడ్డటిపాలెం, 7న వాకాడ, యండమూరు, వేములవాడ, పెదకొత్తూరు, 8న గొర్రిపూడి, పెద్దాపురప్పాడు, కొంగోడు, విజయరాయుడుపాలెం, 9న జి.బావారం, ఉప్పలంక, సిరిపురంలలో పంచాయతీ కార్యాలయాల వద్ద ఉదయం 9 గంటల నుంచి గ్రామసభలు నిర్వహిస్తామన్నారు. అర్హులైన వారందరూ గృహ నిర్మాణ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ బండారు కామేశ్వరి, జడ్పీటీసీ సభ్యుడు బుంగా సింహాద్రి, పంచాయతీ కార్యదర్శి ఎస్.శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.







ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టిన కేఎస్ రామచంద్రరావు (గొర్రిపూడి), రాణాప్రతాప్ (కూరాడ), ఎం.శ్రీనివాస్ (వేములవాడ), రామకృష్ణ (కరప), బీఆర్‌వీ ప్రసాద్ (గురజనాపల్లి)

ముగిసిన ఉపాధ్యాయుల బదిలీలు

కరప: మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయుల బదిలీలు పూర్తయినట్టు మండల విద్యాశాఖాధికారిణి కొప్పుల బులికృష్ణవేణి తెలిపారు. కరపలో గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ కరప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా రామకృష్ణ, వేములవాడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా ఎం.శ్రీనివాస్, గురజనాపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా బీఆర్‌వీ ప్రసాద్, కూరాడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా రాణాప్రతాప్, గొర్రిపూడి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా కేఎస్ రామచంద్రరావు బదిలీపై వచ్చారన్నారు. నడకుదురు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా వీఎస్ఆర్‌సీ మూర్తి, కరప మెయిన్ పాఠశాలకు కె.సూర్యకళ, రామకంచిరాజునగర్‌కాలనీ పాఠశాలకు జాన్‌రత్నం, గురజనాపల్లి పాఠశాలకు సీహెచ్‌జే సాల్మన్‌రాజు, వేములవాడ పాఠశాలకు మద్దుల రామకృష్ణ బదిలీపై వచ్చి చార్జి తీసుకున్నారని చెప్పారు. మండలంలోని ప్రాథమిక పాఠశాలలకు 45 మంది ఉపాధ్యాయులు, ఐదుగురు ప్రధానోపాధ్యాయులు బదిలీలపై వచ్చారన్నారు. భవిత కేంద్రంలో ఐఈఆర్‌టీ ఉపాధ్యాయుడిగా ఎం.శేషగిరిరావు ముమ్మిడివరం నుంచి వచ్చారన్నారు. మండలం నుంచి పలువురు ఉపాధ్యాయులు బదిలీపై ఇతర మండలాలకు వెళ్లిపోయారని ఎంఈవో తెలిపారు. మధ్యాహ్న భోజన పథకంలో ఇక నుంచి వారానికి మూడు కోడిగుడ్లు వేస్తున్నట్టు ఆమె చెప్పారు. మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు జూన్ నెల వరకు ఉన్న అన్ని బకాయిలను చెల్లించామన్నారు. బదిలీపై వచ్చిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను ఎంఈవో బులికృష్ణవేణి అభినందించారు.

జోనల్ స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీల్లో విజేతలు వీరే

యానాం: ప్రాంతీయ విద్యా శాఖ ఆధ్వర్యంలో పలు పాఠశాలల విద్యార్థులకు జోనల్ స్థాయిలో టేబుల్ టెన్నిస్ (టీటీ) పోటీలను గురువారం నిర్వహించారు. అండర్-14 బాలుర విభాగంలో రాజీవ్‌గాంధీ ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విన్నర్‌గా, మహాత్మాగాంధీ ప్రభుత్వ బాలుర పాఠశాల రన్నర్‌గా నిలిచాయి. అండర్-17 బాలుర విభాగంలో రాజీవ్‌గాంధీ ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం విన్నర్‌గా, గిరియంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల రన్నర్‌గా నిలిచాయి. విజేతలను ప్రాంతీయ విద్యాశాఖాధికారి కాలే సాయినాథ్, ఉపాధ్యాయులు అభినందించారు.



ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో విద్యాశాఖాధికారి సాయినాథ్

● సినిమా గైడ్

యానాం

శ్రీపద్మ	గౌతమ్‌నంద
శ్రీవీరేశ్వర	నక్షత్రం
సత్య (నీలపల్లి)	దర్శకుడు
దేవీమహల్(తాళ్లరేవు)	నక్షత్రం





రాష్ట్రపతి కోవింద్‌ను సత్కరిస్తున్న ముఖ్యమంత్రి నారాయణస్వామి, మంత్రులు

రాష్ట్రపతిని కలిసిన పుదుచ్చేరి మంత్రివర్గం

యానాం: నూతన రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను పుదుచ్చేరి మంత్రివర్గ సభ్యులు బుధవారం రాత్రి మర్యాదపూర్వకంగా కలిశారు. ముఖ్యమంత్రి వి.నారాయణస్వామితో పాటు మంత్రులు నమశ్శివాయం, మల్లాడి కృష్ణారావు, ఎంవోహెచ్ఎఫ్ షాజహాన్, ఎం.కందస్వామి, కమల్‌కన్నన్, జాన్‌కుమార్ రాష్ట్రపతిని సత్కరించారు. ఈ సందర్భంగా పుదుచ్చేరికి సంబంధించిన పలు అంశాలను ఆయనకు వివరించారు.



రాహుల్ గాంధీతో ముఖ్యమంత్రి నారాయణస్వామి, మంత్రులు

పుదుచ్చేరి సమస్యలను పార్లమెంటులో చర్చించాలి

రాహుల్ గాంధీని కోరిన ముఖ్యమంత్రి నారాయణస్వామి

యానాం: కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలో నెలకొన్న పలు సమస్యలపై పార్లమెంటులో చర్చించాలని ముఖ్యమంత్రి వి.నారాయణస్వామి కోరారు. గత మూడు రోజులుగా ఢిల్లీ పర్యటనలో ఉన్న పుదుచ్చేరి మంత్రుల బృందం బుధవారం రాత్రి ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి రాహుల్ గాంధీతో భేటీ అయ్యారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రులు నమశ్శివాయం, మల్లాడి కృష్ణారావు, ఎంవోహెచ్ఎఫ్ షాజహాన్, ఎం.కందస్వామి, కమల్‌కన్నన్, జాన్‌కుమార్ రాహుల్‌తో సమావేశమయ్యారు. పుదుచ్చేరిలో రాజకీయ అంశాలు, సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. వీటిపై పార్లమెంటులో చర్చిస్తానని రాహుల్ హామీ ఇచ్చారు.

పరిపాలనాధికారి పుదుచ్చేరి పయనం

యానాం: యానాం పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు గురువారం మధ్యాహ్నం పుదుచ్చేరి వెళ్లారు. పుదుచ్చేరిలో రెండు రోజుల పాటు పాలనాపరమైన అంశాలపై జరిగే పలు సమావేశాల్లో ఆయన పాల్గొంటారు.

సీఎస్ఆర్ నిధులు విడుదల చేయాలి

చమురు సంస్థల ప్రతినిధులతో మంత్రి మల్లాడి భేటీ

యానాం: యానాం నియోజకవర్గానికి చమురు సంస్థలు ఇవ్వాల్సిన సీఎస్ఆర్ నిధులను విడుదల చేయాలని పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు కోరారు. మూడు రోజులుగా ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన పుదుచ్చేరి ఎంపీ పొన్ రాధాకృష్ణన్, అమలాపురం ఎంపీ పండుల రవీంద్రబాబు, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు, బీజేపీ నాయకులు కర్రి చిట్టిబాబు, పలువురు మత్స్యకార నాయకులతో కలిసి జీఎస్‌పీసీ, ఓఎన్జీసీ అధికారులతో సమావేశమయ్యారు. జీఎస్‌పీసీ జాయింట్ సెక్రటరీ అమర్‌నాథ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. చమురు సంస్థల కార్యకలాపాల వల్ల నష్టం వాటిల్లిన మత్స్యకారులకు చెల్లించడానికి అంగీకరించిన నిధులను విడుదల చేయాలని కోరారు. చమురు సంస్థల్లో పలువురికి ఉపాధి కల్పన, సీఎస్ఆర్ అభివృద్ధిలో భాగంగా నిధులను కూడా ఇచ్చి సహకరించాలన్నారు. ఓఎన్జీసీ, జీఎస్‌పీసీ అధికారులు మాట్లాడుతూ ఈ అంశాలను బోర్డు దృష్టికి తీసుకువెళ్లి ఎంతవరకు సమస్యను పరిష్కరించగలిగే అంశాలను చర్చించి ఈ నెలాఖరునాటికి నిధులు విడుదల చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.



అర్హులను గుర్తించేందుకు గ్రామసభలు

రావులపాలెం రూరల్: ఇళ్లులేని నిరుపేదలను గుర్తించి వారికి ఇళ్లను మంజూరు చేసేందుకే గ్రామసభలు నిర్వహిస్తున్నట్టు రావులపాలెం ఎంపీడీవో వై.ఉమామహేశ్వరరావు తెలిపారు. ముమ్మిడివరప్పాడు పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ నిచ్చెనకోళ్ల వెంకటేశ్వరరావు అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమంలో సెక్రటరీ వై.గంగాధరరెడ్డి, హౌసింగ్ ఏఈ వీవీ కృష్ణారావు పాల్గొన్నారు.



ఆత్రేయపురంలో ఉపాధి సిబ్బందితో సమీక్షిస్తున్న ఎంపీడీవో జేఏ ఝాన్సీ

వర్మీ కంపోస్టు యూనిట్లు ఏర్పాటు చేయాలి

ఆత్రేయపురం: ఉపాధిహామీ పథకం ద్వారా రైతులకు అందిస్తోన్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో జేఏ ఝాన్సీ అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో ఆమె సమీక్షించారు. ఉపాధి ద్వారా రైతులకు ఎన్నో పథకాలు ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ఎన్టీఆర్ జలసిరి, వర్మీ కంపోస్టు, న్యూట్రిగార్డెన్స్ వంటి పథకాలను ఫీల్డు అసిస్టెంట్లు రైతులకు వివరించాలన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. అనంతరం వివిధ పథకాలపై ఏపీవో సత్యవతితో ఆమె చర్చించారు. కార్యక్రమంలో సాంకేతిక ఇంజనీర్ సాగర్, ఫీల్డు అసిస్టెంట్లు పాల్గొన్నారు.

కాపుల ఆందోళన

ఆత్రేయపురం: కాపులను బీసీల్లో చేర్చాలని కోరుతూ కాపు యువత ఆందోళన బాట పట్టారు. ర్యాలి, వాడపల్లి, లొల్ల, పులిదిండి గ్రామాల్లో కాపులు నిరసన వ్యక్తం చేశారు. చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండు చేశారు. కాపులను బీసీల్లో చేర్చాలని నినాదాలు చేశారు. పుణ్యక్షేత్రాల్లో కాపు జేఏసీ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి కాపులను బీసీల్లో చేర్చాలని స్వామివారికి వినతిపత్రాలు అందజేశారు.

బాబా ఆలయంలో పూజలు

ఆత్రేయపురం: షిరిడీ సాయి మందిరాల్లో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజామున బాబాకు క్షీరాభిషేకం నిర్వహించారు. ఆత్రేయపురం, వెలిచేరు, ర్యాలి గ్రామాల్లోని బాబా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వాడపల్లి వేంకటేశ్వరస్వామి, ర్యాలి జగన్మోహిని కేశవస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణ శుక్రవారం సందర్భంగా ఆలయాలు ముస్తాబు చేశారు.

గర్భిణులకు సీమంతాలు

ఆత్రేయపురం: గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గురువారం ఆత్రేయపురం, ర్యాలి, ఉచ్చిలి, పులిదిండి గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వరలక్ష్మి ఆధ్వర్యంలో అన్న అమృతహస్తం ద్వారా గర్భిణులకు పౌష్టికాహారం అందజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

● సినిమా గైడ్

రావులపాలెం:

అక్షర-1	నిన్ను కోరి
అక్షర-2	వైశాఖం
పద్మశ్రీ	వాసుకి
వెంకటేశ్వర	ఫిదా

ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలి

వ్యవసాయశాఖ ఏడీఏ బాబూరావు

ఆత్రేయపురం: రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలని వ్యవసాయశాఖ ఏడీఏ కె.బాబూరావు పేర్కొన్నారు. గురువారం ఆత్రేయపురం మండలం అంకంపాలెంలో పెట్టుబడిలేని ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరోగ్యవంతమైన పంటను పండించేందుకు ప్రకృతి వ్యవసాయం ఎంతో ఉపయోగకరమన్నారు. గోమూత్రం, జీవామృతం తదితర ప్రకృతి వ్యవసాయం ద్వారా పెట్టుబడిలేని దిగుబడులు సాధించాలన్నారు. డీసీ చైర్మన్ కుడిప కృష్ణమూర్తి ప్రకృతి వ్యవసాయం సాగులో తీసుకోవాల్సిన చర్యలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారిణి కె.సునీత, ఉపసర్పంచ్ కరుటూరి వరప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో విస్తరణాధికారులు మృదుల, అశ్వినీకుమారి, శోభన్‌బాబు, వెంకటరమణ, అశోక్, కరుటూరి నరసింహమూర్తి, పెండెం కిశోర్‌కుమార్, నల్లా కొండలరావు, కరుటూరి వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.



అంకంపాలెంలో ప్రకృతి వ్యవసాయంపై సూచనలందిస్తున్న ఏడీఏ

షిరిడీ సాయికి వెండి హారం బహూకరణ



రావులపాలెంలో స్వామివారికి వెండి కవచాన్ని బహూకరిస్తున్న దాతలు

రావులపాలెం రూరల్: రావులపాలెం మునసిరామాలయం ప్రాంగణంలోని శ్రీషిరిడీసాయిబాబా ఆలయంలో స్వామివారికి రావులపాలెం ఎంపీటీసీ సభ్యుడు బొక్కా ప్రసాద్, దీప్తి దంపతులు వెండిహారం బహూకరించారు. ఆలయకమిటీ చైర్మన్ పోతంశెట్టి కనికరెడ్డి ఆధ్వర్యంలో అర్చకస్వాములు ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ తమ అత్తమామల కుమారుడు దిలీప్‌కుమార్‌కు అమెరికాలో ఉద్యోగం రావ డంతో ఈ హారాన్ని స్వామివారికి అందజేసినట్టు తెలిపారు. శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో రావులపాలెంకు చెందిన సత్తి రామచంద్రారెడ్డి, విజయలక్ష్మి దంపతులు సీతారామచంద్రస్వామికి వెండికుచ్చాన్ని బహూకరించారు. మేడపాటి సూర్యనారాయణరెడ్డి దంపతులు వెండి బిందె, వెండిపళ్లెం బహూకరించారు.

'టీడీపీ అభివృద్ధికి పాటుపడాలి'



లొల్లలో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న బండారు సంజీవ్

ఆత్రేయపురం:టీడీపీ అభివృద్ధికి యువత పాటుపడాలని బండారు సంజీవ్ పేర్కొన్నారు. గురువారం ర్యాలి, మెర్లపాలెం, లొల్ల తదితర గ్రామాల్లో యువతతో సమావేశాలు నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమలు చేస్తోన్న పథకాలను యువత ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలన్నారు. అనంతరం లొల్లలో అనారోగ్యంతో మృతిచెందిన అనిశెట్టి వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాయల వెంకట్రావు, పర్చన్ ఇన్‌చార్జి కల్లూరి సత్తిబాబు, నీటిసంఘం అధ్యక్షుడు కాయల జగన్నాధరావు, యువత పాల్గొన్నారు.

వేదఘోషతో సంస్కృతి ప్రతిబింబిస్తుంది: ఆర్ఎస్

కొత్తపేట: వేదఘోషతో సనాతన సాంప్రదాయం, సంస్కృతి ప్రతిబింబిస్తాయని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. గురువారం కొత్తపేట మండలం మోడేకుర్రులో శ్రీవల్లపల్లి రాజేశ్వరీ వేదసంస్కృత పాఠశాల పునః ప్రారంభోత్సవాన్ని చేశారు. సర్పంచ్ సరెళ్ల సరిత అధ్యక్షతన జరిగిన సభలో శాసనమండలి ఇన్‌చార్జి చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బండారు సత్యానందరావు ప్రసంగించారు. సంస్కృత పాఠశాలను ప్రారంభింపజేయడం శుభపరిణామమన్నారు. వేదాలు భారతీయ సంస్కృతికి చిహ్నాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి అనంతకుమారి, జడ్పీటీసీ సభ్యుడు ధర్నాల రామకృష్ణ, మండలపార్టీ అధ్యక్షుడు కంఠంశెట్టి శ్రీనివాస్, ఎంపీడీవో పి.వీణాదేవి, తహసీల్దార్ ఎన్.శ్రీధర్, పునర్నిర్మాణ కమిటీ కందుకూరి రామకృష్ణసూర్యనారాయణ, చుండూరి శ్రీనివాసరావు, ఎంఆర్‌బీ కృష్ణ, పీసపాటి శ్రీకృష్ణమూర్తి, తోపెల్ల ప్రభాకరం, సరెళ్ల రాజబాబు, చిలకలపూడి సుబ్రహ్మణ్యేశ్వరరావు, యలమంచిలి వెంకటేశ్వరరావు, బొక్కా వెంకటకుమార్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలోమాట్లాడుతున్న రెడ్డి సుబ్రహ్మణ్యం



ఆలమూరులో ర్యాలీని అడ్డుకున్న పోలీసులు

కాపుల నిరసన ర్యాలీ

ఆలమూరు: ముద్రగడ పద్మనాభం పాదయాత్రను అడ్డుకోవడంపై ఆలమూరు మండలం కాపు సంఘం నాయకులు నిరసన వ్యక్తం చేశారు. మండల కాపు సంఘం అధ్యక్షుడు చల్లా ప్రభాకరరావు ఆధ్వర్యంలో కాపులు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా పోలీసులు అడ్డుకున్నారు. కాపులను బీసీలలో చేర్చాలని డిమాండ్ చేస్తూ ముద్రగడ చేపట్టిన నిరసన యాత్రను అడ్డుకోవడం అన్యాయమని పాదయాత్రకు అనుమతి ఇవ్వాలని కోరుతూ మహిళలు ర్యాలీ చేపట్టారు. అయితే అనుమతులు లేని ర్యాలీలు నిర్వహించరాదని పోలీసులు అడ్డుకున్నారు.



కిటకిటలాడుతున్న రావులపాలెం కళావెంకట్రావు సెంటర్

కళావెంకట్రావు సెంటర్‌కు శ్రావణశోభ

రావులపాలెం రూరల్: రావులపాలెం కళా వెంకట్రావు సెంటరు శ్రావణశోభ సంతరించుకుంది. నేడు వరలక్ష్మీ వ్రతాన్ని పురస్కరించుకుని గురువారం సర్వీసురోడ్డు, మార్కెట్‌రోడ్డు, కళావెంకట్రావు సెంటర్ కిటకిటలాడాయి. పూజా సామగ్రి, పత్రి, పువ్వులు కొనుగోలు చేశారు. అమ్మవారి ఆలయాలను విద్యుద్దీపాలతో అలంకరించారు. అమ్మవారి ఆలయాల్లో ఏర్పాట్లు చేశారు.

పలువురికి వైద్యపరీక్షలు

రావులపాలెం రూరల్: రావులపాలెం సత్యసాయి సేవాకేంద్రంలో గురువారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రామానికి చెందిన పలువురికి వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు.

'గ్రామాల్లో మౌలిక సదుపాయాలు'

కొత్తపేట: గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేస్తోందని మండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. గురువారం మండలం పరిధి అవిడిలో పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. అవిడి గ్రామపంచాయతీ భవనాన్ని, గౌడ కమ్యూనిటీ హాలును ఆయన ప్రారంభించారు. సర్పంచ్ నెల్లి పద్మవేణి అధ్యక్షతన జరిగిన సభలో మండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బండారు సత్యానందరావు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి అనంతకుమారి, జడ్పీటీసీ సభ్యుడు ధర్నాల రామకృష్ణ, కంఠంశెట్టి శ్రీనివాసరావు, బండారు వెంకటసత్తిబాబు, రెడ్డి రామకృష్ణ, రెడ్డి శ్రీనివాస్, సరెళ్ల రాజబాబు, చిలకలపూడి సుబ్రహ్మణ్యేశ్వరరావు, యలమంచిలి వెంకటేశ్వరరావు, ఐరెడ్డి రామారావు, యల్లమిల్లి జగన్మోహన్, తులా రాజు, గుబ్బల మూర్తి, ఎంపీడీవో పి.వీణాదేవి, తహసీల్దార్ ఎన్.శ్రీధర్, పంచాయతీ కార్యదర్శి దాసరి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ రోడ్డెక్కిన కాపులు

కొత్తపేట: ముద్రగడ పాదయాత్రకు మద్దతుగా కొత్తపేట కాపు జేఏసీ ఆధ్వర్యంలో కాపు యువకులు, నాయకులు గురువారం బోడిపాలెం వంతెననుంచి పాతబస్టాండ్ వరకు భారీ ర్యాలీ చేశారు. రాస్తారోకో చేయడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. ఎస్ఐ డి.విజయకుమార్ ఆధ్వర్యంలో ఆందోళనకారులతో చర్చలు జరిపి రాస్తారోకోను విరమింపజేశారు. అనంతరం ఈ ర్యాలీలో పాల్గొన్నవారిపై కేసునమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

వృత్తి నైపుణ్యం పెంపునకు ప్రత్యేక శిక్షణ



శిక్షణను పరిశీలిస్తున్న రాము

కొత్తపేట: భవన నిర్మాణ రంగ కార్మికుల వృత్తినైపుణ్యాలను పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు భవననిర్మాణరంగ సంక్షేమ బోర్డు సభ్యుడు గళ్ల రాము పేర్కొన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటుచేసిన శిక్షణ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 3872మంది భవన నిర్మాణరంగంలో ఉన్న కార్మికులకు రూ.1,49,07,800ల వ్యయంతో ప్రత్యేకశిక్షణనిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో పి.శ్రీనివాస్, సహాయ కార్మిక అధికారి జి.ఉదయభాస్కరరావు, శిక్షణా అధ్యాపకులు పి.శ్రీనివాస్, కె.ముత్యాలరావు, కె.ప్రకాష్, కె.శ్రీరామచంద్రమూర్తి, యేపూరి నరసన్న, గదల రాము పాల్గొన్నారు.



అర్హులను గుర్తించేందుకు గ్రామసభలు

రావులపాలెం రూరల్: ఇళ్లులేని నిరుపేదలను గుర్తించి వారికి ఇళ్లను మంజూరు చేసేందుకే గ్రామసభలు నిర్వహిస్తున్నట్టు రావులపాలెం ఎంపీడీవో వై.ఉమామహేశ్వరరావు తెలిపారు. ముమ్మిడివరప్పాడు పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ నిచ్చెనకోళ్ల వెంకటేశ్వరరావు అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమంలో సెక్రటరీ వై.గంగాధరరెడ్డి, హౌసింగ్ ఏఈ వీవీ కృష్ణారావు పాల్గొన్నారు.



ఆత్రేయపురంలో ఉపాధి సిబ్బందితో సమీక్షిస్తున్న ఎంపీడీవో జేఏ ఝాన్సీ

ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలి

వ్యవసాయశాఖ ఏడీఏ బాబూరావు

ఆత్రేయపురం: రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలని వ్యవసాయశాఖ ఏడీఏ కె.బాబూరావు పేర్కొన్నారు. గురువారం ఆత్రేయపురం మండలం అంకంపాలెంలో పెట్టుబడిలేని ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరోగ్యవంతమైన పంటను పండించేందుకు ప్రకృతి వ్యవసాయం ఎంతో ఉపయోగకరమన్నారు. గోమూత్రం, జీవామృతం తదితర ప్రకృతి వ్యవసాయం ద్వారా పెట్టుబడిలేని దిగుబడులు సాధించాలన్నారు. డీసీ చైర్మన్ కుదప కృష్ణమూర్తి ప్రకృతి వ్యవసాయం సాగులో తీసుకోవాల్సిన చర్యలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారిణి కె.సునీత, ఉపసర్పంచ్ కరుటూరి వరప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో విస్తరణాధికారులు మృదుల, అశ్వినీకుమారి, శోభన్‌బాబు, వెంకటరమణ, అశోక్, కరుటూరి నరసింహమూర్తి, పెండెం కిశోర్‌కుమార్, నల్లా కొండలరావు, కరుటూరి వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.



అంకంపాలెంలో ప్రకృతి వ్యవసాయంపై సూచనలందిస్తున్న ఏడీఏ

వర్మీ కంపోస్టు యూనిట్లు ఏర్పాటు చేయాలి

ఆత్రేయపురం: ఉపాధిహామీ పథకం ద్వారా రైతులకు అందిస్తోన్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో జేఏ ఝాన్సీ అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో ఆమె సమీక్షించారు. ఉపాధి ద్వారా రైతులకు ఎన్నో పథకాలు ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ఎన్టీఆర్ జలసిరి, వర్మీ కంపోస్టు, న్యూట్రిగార్డెన్స్ వంటి పథకాలను ఫీల్డు అసిస్టెంట్లు రైతులకు వివరించాలన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. అనంతరం వివిధ పథకాలపై ఏపీవో సత్యవతితో ఆమె చర్చించారు. కార్యక్రమంలో సాంకేతిక ఇంజనీర్ సాగర్, ఫీల్డు అసిస్టెంట్లు పాల్గొన్నారు.

షిరిడీ సాయికి వెండి హారం బహూకరణ



రావులపాలెంలో స్వామివారికి వెండి కవచాన్ని బహూకరిస్తున్న దాతలు

రావులపాలెం రూరల్: రావులపాలెం మునసిరామాలయం ప్రాంగణంలోని శ్రీషిరిడీసాయిబాబా ఆలయంలో స్వామివారికి రావులపాలెం ఎంపీటీసీ సభ్యుడు బొక్కా ప్రసాద్, దీప్తి దంపతులు వెండిహారం బహూకరించారు. ఆలయకమిటీ చైర్మన్ పోతంశెట్టి కనికరెడ్డి ఆధ్వర్యంలో అర్చకస్వాములు ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ తమ అత్తమామల కుమారుడు దిలీప్‌కుమార్‌కు అమెరికాలో ఉద్యోగం రావడంతో ఈ హారాన్ని స్వామివారికి అందజేసినట్టు తెలిపారు. శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో రావులపాలెంకు చెందిన సత్తి రామచంద్రారెడ్డి, విజయలక్ష్మి దంపతులు సీతారామచంద్రస్వామికి వెండికుచ్చాన్ని బహూకరించారు. మేడపాటి సూర్యనారాయణరెడ్డి దంపతులు వెండి బిందె, వెండిపళ్లెం బహూకరించారు.

'టీడీపీ అభివృద్ధికి పాటుపడాలి'



లొల్లలో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న బండారు సంజీవ్

ఆత్రేయపురం: టీడీపీ అభివృద్ధికి యువత పాటుపడాలని బండారు సంజీవ్ పేర్కొన్నారు. గురువారం ర్యాలి, మెర్లపాలెం, లొల్ల తదితర గ్రామాల్లో యువతతో సమావేశాలు నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమలు చేస్తోన్న పథకాలను యువత ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలన్నారు. అనంతరం లొల్లలో అనారోగ్యంతో మృతిచెందిన అనిశెట్టి వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాయల వెంకట్రావు, పర్సన్ ఇన్‌చార్జి కల్లూరి సత్తిబాబు, నీటిసంఘం అధ్యక్షుడు కాయల జగన్నాధరావు, యువత పాల్గొన్నారు.

కాపుల ఆందోళన

ఆత్రేయపురం: కాపులను బీసీల్లో చేర్చాలని కోరుతూ కాపు యువత ఆందోళన బాట పట్టారు. ర్యాలి, వాడపల్లి, లొల్ల, పులిదిండి గ్రామాల్లో కాపులు నిరసన వ్యక్తం చేశారు. చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండు చేశారు. కాపులను బీసీల్లో చేర్చాలని నినాదాలు చేశారు. పుణ్యక్షేత్రాల్లో కాపు జేఏసీ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి కాపులను బీసీల్లో చేర్చాలని స్వామివారికి వినతిపత్రాలు అందజేశారు.

అక్రమ ఇసుకనిల్వలపై ఉక్కుపాదం: ఆర్‌ఎస్

ఆలమూరు: పేద ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోన్న ఉచిత ఇసుకపథకాన్ని కొందరు తప్పుదోవపట్టిస్తున్నారని, అక్రమ ఇసుక నిల్వలపై ఉక్కుపాదం మోపాలని అధికారులకు శాసనమండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం సూచించారు. అక్రమ ఇసుక నిల్వలు తక్షణం సీజ్ చేసి, అభివృద్ధి కార్యక్రమాలు వినియోగించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆలమూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం ఎంపీపీ కొత్తపల్లి ధనలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఎన్టీఆర్ గృహాలు, అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. మడికి శివారు నాగులపేట కాలనీలో పట్టాలు ఇవ్వలేదని సర్పంచ్ సీతామహాలక్ష్మి ఫిర్యాదు చేశారు. అయితే పట్టాలు ఇవ్వడం ద్వారా ఇళ్ల నిర్మాణం జరిగిందని, ఈ పట్టాలన్నీ గృహ నిర్మాణశాఖలో ఉన్నాయని బాకీలు చెల్లిస్తే పట్టాలు ఇస్తారని తహసీల్దార్ పద్మావతి, గృహనిర్మాణ శాఖ ఏడీ జేజుబాబు తెలిపారు. నిబంధనల ప్రకారం మద్యం షాపులు ఏర్పాటు చేయలేదని వైస్ ఎంపీపీ గుత్తుల శ్రీనివాస్, సర్పంచ్‌లు కొత్తూరి వీరన్ననాయుడు, గెద్దాడ నారాయణమూర్తి ఆరోపించారు. చింతలూరులో ఒకే చోట రెండు షాపులు ఏర్పాటు చేయడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. ఎక్సైజ్ అధికారులు మాట్లాడుతూ నిబంధనల మేరకే షాపులకు లైసెన్సులు మంజూరు చేసినట్టు తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ సభ్యులు దండంగి మమత, ఎంపీడీవో నాతి బుజ్జి, తహసీల్దార్ పద్మావతి, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న రెడ్డి సుబ్రహ్మణ్యం



ఆలమూరులో ర్యాలీని అడ్డుకున్న పోలీసులు

కాపుల నిరసన ర్యాలీ

ఆలమూరు: ముద్రగడ పద్మనాభం పాదయాత్రను అడ్డుకోవడంపై ఆలమూరు మండలం కాపు సంఘం నాయకులు నిరసన వ్యక్తం చేశారు. మండల కాపు సంఘం అధ్యక్షుడు చల్లా ప్రభాకరరావు ఆధ్వర్యంలో కాపులు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా పోలీసులు అడ్డుకున్నారు. కాపులను బీసీలలో చేర్చాలని డిమాండ్ చేస్తూ ముద్రగడ చేపట్టిన నిరసన యాత్రను అడ్డుకోవడం అన్యాయమని పాదయాత్రకు అనుమతి ఇవ్వాలని కోరుతూ మహిళలు ర్యాలీ చేపట్టారు. అయితే అనుమతులు లేని ర్యాలీలు నిర్వహించరాదని పోలీసులు అడ్డుకున్నారు.

బాబా ఆలయంలో పూజలు

ఆత్రేయపురం: షిరిడీ సాయి మందిరాల్లో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజామున బాబాకు క్షీరాభిషేకం నిర్వహించారు. ఆత్రేయపురం, వెలిచేరు, ర్యాలి గ్రామాల్లోని బాబా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వాడపల్లి వెంకటేశ్వర స్వామి, ర్యాలి జగన్మోహినీ కేశవస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణ శుక్రవారం సందర్భంగా ఆలయాలు ముస్తాబు చేశారు.

'గ్రామాల్లో మౌలిక సదుపాయాలు'

కొత్తపేట: గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేస్తోందని మండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. గురువారం మండల పరిధి అవిడిలో పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. అవిడి గ్రామపంచాయతీ భవనాన్ని, గౌడ కమ్యూనిటీ హాలును ఆయన ప్రారంభించారు. సర్పంచ్ నెల్లి పద్మవేణి అధ్యక్షతన జరిగిన సభలో మండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బండారు సత్యానందరావు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి అనంతకుమారి, జడ్పీటీసీ సభ్యుడు ధర్నాల రామకృష్ణ, కంఠంశెట్టి శ్రీనివాసరావు, బండారు వెంకటసత్తిబాబు, రెడ్డి రామకృష్ణ, రెడ్డి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఆటోడ్రైవర్ నిజాయితీ..



ఆలమూరు: ఆటోలో మరిచిపోయిన బ్యాగునుపోలీసులకు అప్పగించి అందరి మన్ననలు అందుకున్న ఆటో డ్రైవర్ సాపిరెడ్డి సతీష్ వివరాలు ఇలా ఉన్నాయి. కొత్తూరు సెంటర్ నుంచి జొన్నాడ వెళ్లిన ఆటోలో పలువురు ప్రయాణికులు ఎక్కిదిగారు. అయితే జొన్నాడలో చూచేసరికి ఆటో బ్యాగ్ ఉంది. దీంతో జొన్నాడ సెంటర్లోని పోలీస్ అవుట్‌పోస్టులో ఉన్న ఎస్ఐ నాగరాజు, రైటర్ సత్తిబాబులకు అందించాడు. ఆటోడ్రైవర్ సతీష్‌ను ఎస్ఐ పి.దొరరాజుతోపాటు పలువురు అభినందించారు.

గర్భిణులకు సీమంతాలు

ఆత్రేయపురం: గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గురువారం ఆత్రేయపురం, ర్యాలి, ఉచ్చిలి, పులిదిండి గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వరలక్ష్మి ఆధ్వర్యంలో అన్న అమృతహస్తం ద్వారా గర్భిణులకు పౌష్టికాహారం అందజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

వృత్తి నైపుణ్యం పెంపునకు ప్రత్యేక శిక్షణ



శిక్షణను పరిశీలిస్తున్న రాము

కొత్తపేట: భవన నిర్మాణ రంగ కార్మికుల వృత్తినైపుణ్యాలను పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు భవననిర్మాణరంగ సంక్షేమ బోర్డు సభ్యుడు గళ్లా రాము పేర్కొన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటుచేసిన శిక్షణ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 3872మంది భవన నిర్మాణరంగంలో ఉన్న కార్మికులకు రూ.1,49,07,800ల వ్యయంతో ప్రత్యేకశిక్షణనిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో పి.శ్రీనివాస్, సహాయ కార్మిక అధికారి జి.ఉదయభాస్కరరావు, శిక్షణా అధ్యాపకులు పి.శ్రీనివాస్, కె.ముత్యాలరావు, కె.ప్రకాష్, కె.శ్రీరామచంద్రమూర్తి, యేపూరి నరసన్న, గదల రాము పాల్గొన్నారు.

మళ్లీ రోడ్డెక్కిన కాపులు

కొత్తపేట: ముద్రగడ పాదయాత్రకు మద్దతుగా కొత్తపేట కాపు జేఏసీ ఆధ్వర్యంలో కాపు యువకులు, నాయకులు గురువారం బోడిపాలెం వంతెనవంద్ద పాతబస్టాండ్ వరకు భారీ ర్యాలీ చేశారు. రాస్తారోకో చేయడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. ఎస్ఐ డి.విజయకుమార్ ఆధ్వర్యంలో ఆందోళనకారులతో చర్చలు జరిపి రాస్తారోకోను విరమింపజేశారు. అనంతరం ఈ ర్యాలీలో పాల్గొన్నవారిపై కేసునమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

18 పంచాయతీ భవనాల నిర్మాణం: డీఈ

ఆలమూరు: కొత్తపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాలలో 18 పంచాయతీ భవనాలు నిర్మాణం జరుగుతున్నట్టు పంచాయతీరాజ్ డీఈ ఎంపి.రామరాజు తెలిపారు. గురువారం ఆలమూరులో విలేకరులతో ఆయన మాట్లాడారు. ఆలమూరు మండలంలో ఎనిమిది, కొత్తపేటలో ఐదు, రావులపాలెంలో మూడు, ఆత్రేయపురంలో రెండు నిర్మాణాలు జరుగుతున్నట్టు తెలిపారు. వీటిలో కొన్ని ప్రారంభోత్సవానికి సిద్ధమైనట్లు, మరికొన్ని నిర్మాణ దశలో ఉన్నట్టు చెప్పారు.

• సినిమా గైడ్

రావులపాలెం:

అక్షర-1	నిన్ను కోరి
అక్షర-2	వైశాఖం
పద్మశ్రీ	వాసుకీ
వెంకటేశ్వర	ఫిదా

ఇన్‌స్పైయిర్ అవార్డుకు సంతోషి సాయిలక్ష్మి ఎంపిక

కపిలేశ్వరపురం: మండలంలోని అంగర సిద్దార్థ జూనియర్, డిగ్రీ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివిన మోటూరి సంతోషి సాయిలక్ష్మి ఇన్‌స్పైయిర్ అవార్డుకు ఎంపికైంది. ఎంపీసీలో 983 మార్కులు సాధించినందుకు ఈ అవార్డు దక్కింది. ఉన్నత చదువులు చదువుకునేందుకు ఏడాదికి రూ.80వేలు చొప్పున ఐదేళ్లపాటు ప్రభుత్వం రూ 4.లక్షలు అందజేస్తోందని ప్రిన్సిపాల్ పి. వెంకటరమణ తెలిపారు. ఆ విద్యార్థినిని కళాశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తదితరులు అభినందించారు.





మాట్లాడుతున్న ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిన్నఅప్పారావు

దళితుల అభివృద్ధికి టీడీపీ తోడ్పాటు

రాయవరం: దళితుల అభివృద్ధికి టీడీపీ సర్కారు పెద్దపీట వేస్తోందని, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఆ పార్టీ ఎస్సీసెల్ మండలాధ్యక్షుడు కోడి చిన్నఅప్పారావు పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని మాచవరం శివాలయం సమీపంలో ఉన్న కల్యాణ మండపంలో జరిగిన సమావేశం ఆయన మాట్లాడుతూ రుణాలతోఆర్థిక పరిపుష్టి సాధించాలన్నారు. టీడీపీ మండలాధ్యక్షుడు కొవ్వూరి రాజగోపాలరెడ్డి, ప్రధాన కార్యదర్శి వై.ఆర్యేపరమహంస మాట్లాడుతూ సబ్‌ప్లాన్ నిధులతో దళితవాడలను అభివృద్ధిపరుస్తున్న ఘనత టీడీపీకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాకన సురేష్, కర్రి వెంకటరామకృష్ణారెడ్డి, మండ దర్మారెడ్డి, సత్తి భామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వెదురుపాక ఏబీ మేనేజర్‌గా కుమారస్వామి



రాయవరం: మండలంలోని వెదురుపాక ఆంధ్రాబ్యాంక్‌మేనేజర్‌గా వి.కుమారస్వామి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడి మేనేజర్ నాగదేవర వీర్రాజు కాకినాడ బదిలీ య్యారు. ఢిల్లీ సౌత్ క్యాంపస్ నుంచి కుమారస్వామి ఇక్కడికి వచ్చారు. బదిలీపై వెళ్తున్న మేనేజర్ వీర్రాజును బ్యాంక్ సిబ్బంది, గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సహకారసంఘం డైరెక్టర్ సత్తిశ్రీనివాసరెడ్డి, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.



వి.సావరంలో సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

రాయవరం: మండలంలోని వి.సావరం శివారు షిర్డీ సాయిబాబా ఆలయ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. బాబాకు పంచద్రవ్యాలతో అభిషేకాలు జరిపి అలంకరించారు. కాకి సత్తిబాబు దంపతులు రూ.26 వేల విలువైన వెండి పాదుకలను బహూకరించారు. సాయిబాబాను సర్పంచ్ కేతానాగేశ్వరరావు దర్శించారు. అనంతరం జుత్తుక రమణ ఆధ్వర్యంలో అన్నసమారాధన జరిపారు. కార్యక్రమంలో పంపన వీరప్రకాషరావు, పరిసర గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

శ్రావణ శుక్రవారంతో ధరలకు రెక్కలు





మండపేటలో శ్రావణ శుక్రవారం సందర్భంగా కళకళలాడుతున్న మార్కెట్

మండపేట: మార్కెట్‌కు శ్రావణశోభ వచ్చింది. మండపేటలో గురువారం మార్కెట్ ప్రజలతో కిటకిటలాడింది. శుక్రవారం వరలక్ష్మీవ్రతం కావడంతో కేపీరోడ్డులోని బంగారు, పండ్లు, పువ్వులు, వస్త్ర దుకాణాలు మహిళలతో పోటెత్తాయి. లక్ష్మీదేవికి ప్రీతిపాత్రమైన తామర పువ్వులు, పండ్లు, పత్రుల ధరలను భారీగా పెంచారు. తామరపువ్వు ఒకటి రూ. 20, డజను అరటి పండ్లు రూ 50 వంతున అమ్మారు. కొబ్బరికాయ ఒకటి రూ.20కి విక్రయించారు. పూజాసామగ్రి ధరలు ఆకాశాన్ని అంటడంతో సామాన్యులు కొనేందుకు ఇబ్బందిపడ్డారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

వరలక్ష్మీ వ్రతాలకు ఆలయాల ముస్తాబు

వరలక్ష్మీ పూజ పురస్కరించుకుని భక్తుల కోసం ఆలయాలను ముస్తాబు చేశారు. మండపేట పట్టణంలోని బూరుగుంట చెర్వువద్ద నిర్మించిన మహలక్ష్మీ ఆలయం వద్ద వరలక్ష్మీవ్రతాలు చేసేందుకు నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పట్టణంలోని కలవ పువ్వు సెంటర్‌లోని ఆలయాన్ని కూడా ముస్తాబు చేశారు.

మున్సిపల్ పాఠశాలల్లో 'తెలుగు' రద్దు వద్దు

ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య

మండపేట: మున్సిపల్ పాఠశాలల్లో తెలుగు మీడియాన్ని రద్దు చేయడాన్ని నిరసిస్తూ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య గురువారం మండపేటలోని మున్సిపల్ కార్యాలయం వద్ద ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. మాతృభాష తెలుగును రద్దుచేయడం తగదని వినతిపత్రాన్ని మున్సిపల్ కమిషనర్‌కు అందజేశారు. ఇంగ్లిషు మీడియాన్ని కూడా సమాంతరంగా సాగించాలని వారు కోరారు. విద్యార్థుల అభీష్టానికి వ్యతిరేకంగా ఇంగ్లిషు మీడియం రుద్దడం తగదని ఉపాధ్యాయులు అన్నారు. ఫౌండేషన్ కోర్సుల పేరిట డిప్యుటేషన్‌లు వద్దన్నారు. సీఎం జోక్యం చేసుకుని తెలుగుమీడియం కొనసాగించేలా ఉత్తర్వులివ్వాలని వారు కోరారు. పాఠశాలల్లో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించి, మౌలిక వసతులు కల్పించాలంటూ కమిషనర్ వీ.వీ.కన్యాకుమారికి ఉపాధ్యాయసంఘాల తరపున యూటీఎఫ్ నాయకుడు కె.గోపాలకృష్ణారెడ్డి, జి.శ్రీరామకృష్ణ, బి.సతీష్‌బాబు ఉపాధ్యాయులు వినతిపత్రాన్ని అందజేశారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని కమిషనర్ వారికి హామీ ఇచ్చారు.



ఆందోళన చేస్తున్న ఉపాధ్యాయులు

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం

మండపేట: మండపేటలోని పలు వార్డులకు చెందిన టీడీపీ కార్యకర్తలు వివిధ కారణాలతో మరణించారు. వారి కుటుంబ సభ్యులకు పార్టీ తరఫున అండగా ఉంటామని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు భరోసా ఇచ్చారు. పట్టణంలోని 2వవార్డుకు చెందిన చిట్టూరి మునీంద్ర, 13వ వార్డుకు చెందిన ఉండవల్లి సత్యనారాయణ, 18వవార్డుకు చెందిన సోమిశెట్టి కోటేశ్వరరావు మరణించారు. వారి కుటుంబ సభ్యులను వేగుళ్ల జోగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్‌ల పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి వెంట టీడీపీ నాయకులు వల్లూరి నారాయణమూర్తి, రెండవవార్డు కౌన్సిలర్ చుండ్రు రాంబాబు, చుండ్రు రామకృష్ణ, కె.శ్రీను, రామకృష్ణచౌదరి తదితరులు ఉన్నారు.



పరామర్శిస్తున్న ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్

అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లండి: వేగుళ్ల

మండపేట: మూడేళ్ల టీడీపీ పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. నియోజకవర్గ నాయకులు కార్యకర్తల సమావేశం గురువారం పార్టీ కార్యాలయంలో జరిగింది. రైతులకు విద్యుత్‌సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టామన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా ప్రభుత్వం పనిచేస్తోందని, నిరంతరం సీఎం శ్రమిస్తున్నారని ఆయన అన్నారు. ప్రతి కార్యకర్త ప్రభుత్వ పథకాలను ప్రజల్లో తీసుకువెళ్లి పార్టీపటిష్టతకు పాటుపడాలని కోరారు. బూత్‌కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. ఎమ్మెల్యే వేగుళ్ల నియోజకవర్గ అభివృద్ధికి శ్రమిస్తున్నారని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి అన్నారు. సమావేశంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు వి.సాయికుమార్‌బాబు, రాష్ట్ర కల్లుగీత ఫెడరేషన్ డైరెక్టర్ కాదా ప్రభాకరరావు, కపిలేశ్వరపురం ఎంపీపీ కాదా వెంకటరమణ రాంబాబు, రాయవరం, కపిలేశ్వరపురం మండల అధ్యక్షులు కొవ్వూరి రాజగోపాల్ రెడ్డి, ముత్యాల వెంకటరావు, ఆలమూరు మాజీ ఏఎంసీ చైర్మన్ పువ్వల చిట్టిబాబు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వేగుళ్ల జోగేశ్వర రావు



ర్యాలీ చేస్తున్న అంగన్‌వాడీలు, ప్రజాప్రతినిధులు

తల్లిపాలతోనే సంపూర్ణ ఆరోగ్యం

రాయవరం: తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమౌతుందని, క్రమం తప్పకుండా తల్లిపాలను అందజేయాలని చెల్లూరు సర్పంచ్ మోరంపూడి రాజ్‌కుమార్ అన్నారు. గురువారం అంగన్‌వాడీల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. మోరంపూడి రాజ్‌కుమార్ మాట్లాడుతూ తల్లిపాలను బిడ్డకు ఇవ్వడంపై గర్భిణుల్లో ఉన్న అపోహలను అంగన్‌వాడీ కార్యకర్తలు తొలగించాలన్నారు. ముర్రిపాలు అందజేయడం ద్వారా బిడ్డలో వ్యాధినిరోధక శక్తి పెరిగేందుకు తల్లిపాలు ఉపకరిస్తాయన్నారు. గర్భిణులకు పౌష్టికాహారంపై అవగాహన, చిన్నారుల ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ దేవు వెంకట్రాజు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



బైరామును సన్మానిస్తున్న సర్పంచ్, వైస్‌ఎంపీపీ

ఉపాధ్యాయుడికి సన్మానం

రాయవరం: వెదురుపాక మొయిన్ ప్రాథమిక పాఠశాలలో పనిచేసి కపిలేశ్వరపురం మండలం అచ్యుతాపురం పాఠశాలకు బదిలీ అయిన ఉపాధ్యాయుడు బైరామును గురువారం పాఠశాలలో నిర్వహించారు. హెచ్‌ఎం పిల్లి రాంబాబు, సర్పంచ్ కె.సత్యప్రభ, వైస్ ఎంపీపీ సత్తిహిమరాణి సావిత్రిదేవి మాట్లాడుతూ విధి నిర్వహణలో అందించిన ఉత్తమసేవలే గుర్తింపునిస్తాయన్నారు. కార్యక్రమంలో సహకార సంఘం డైరెక్టర్ సత్తి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయుడు యాకల విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.



వ్యాక్సిన్ ను అందజేస్తున్న సిబ్బంది

చిన్నారులందరికీ వ్యాక్సిన్ అందేలా చూడాలి

కపిలేశ్వరపురం: చిన్నారులందరికీ ఎంఆర్ వ్యాక్సిన్ అందేలా చూడాలని సర్పంచ్ నేల వెంకట్రావు అన్నారు. గురువారం మండలంలోని మాచర ప్రాథమిక పాఠశాలలో వాకతిప్ప పీహెచ్‌సీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎంపీహెచ్ఎస్ జె. మల్లికార్జునుడు మాట్లాడుతూ రెండు రకాల వ్యాధుల నివారణకు ప్రభుత్వం ఈ వ్యాక్సిన్ అందజేస్తోందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వాసంశెట్టి శ్రీనివాసరావు, నాయకులు కరెడ్ల చిన్న, గుడాల జయబాబు, ఉపాధ్యాయ, వైద్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

● సినిమా గైడ్

మండపేట	
సత్యశ్రీ	వాసుకీ
రాజారత్న	దండుపాళ్యం 2
రాజారత్న మినీ	మాయ బజార్
అంబికా	శమంతకమణి
సప్తగిరి	గౌతమ్‌నందా
సప్తగిరి మినీ	నిన్ను కోరి
కృష్ణ	బాహుబలి
విజయమహల్	మాయ బజార్
కపిలేశ్వరపురం	
అంగర:శ్రీభీమేశ్వర	ఫిదా
శ్రీవెంకట మాణిక్యాంబ	గౌతమ్‌నంద

కాపు నాయకుల అరెస్ట్

ముమ్మిడివరం: కాపు నాయకుడు ముద్రగడ పద్మనాభం పాదయాత్రను పురస్కరించుకుని శాంతిభద్రతల దృష్ట్యా ముందస్తు చర్యలలో భాగంగా ముమ్మిడివరం మండలానికి చెందిన నలుగురు కాపు నాయకులను అరెస్ట్‌చేసినట్టు ఎస్ఐ బి.ప్రభాకరరావు తెలిపారు. బీసీల్లో రిజర్వేషన్ల కోసం కాపునాయకులు చేపట్టిన ఉద్యమాలు, నిరసనలు దృష్ట్యా సీహెచ్ గున్నేపల్లి ఎంపీటీసీ గొలకోటి సాయిబాబా, గొలకోటి వెంకటేశ్వరరావు, ముమ్మిడివరానికి చెందిన గణేశుల బ్రహ్మానందం, యేడిద శ్రీధర్(దొరబాబు)ను అరెస్ట్‌చేసి వ్యక్తిగత పూచీకత్తులపై విడుదల చేశామన్నారు. వారి ఇళ్ల వద్ద పోలీస్ పికెట్‌లను ఏర్పాటుచేసినట్టు ఎస్ఐ తెలిపారు.

ఆర్థికభారాన్ని తగ్గించేందుకు జనరిక్ మందులు

ముమ్మిడివరం: పేదప్రజలకు ఇంగ్లీష్ మందులను అందుబాటు ధరలలో ఇచ్చేందుకే జనరిక్ మందుల షాపులను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని వెలుగు జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు నాగదుర్గ అన్నారు. స్థానిక సామాజిక ఆరోగ్యకేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన అన్న సంజీవని ప్రభుత్వ జనరిక్ మందులషాపును నాగదుర్గ ప్రారంభించారు. ఆసుపత్రి వైద్యులు డయానా అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాగదుర్గ పాల్గొని మాట్లాడారు. బ్రాండెడ్ కంపెనీలు మందుల ధరలు విపరీతంగా పెంచడంతో పేదలు ఆర్థికభారానికి గురవుతున్నారన్నారు. దీనికి అధిగమించేందుకు జనరిక్‌మందులను తక్కువ ధరలకు అందిస్తున్నామని, వీటిని ప్రజలు వినియోగించుకోవల్సిందిగా సూచించారు. బ్రాండెడ్ కంపెనీల మందుల ధరలకు జనరిక్ మందుల ధరలకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని డయానా వివరించారు. కార్యక్రమంలో కాంగ్రేగుల సోమేష్, ఆసుపత్రి వైద్యులు, పాల్గొన్నారు.



జనరిక్ మందులషాపును ప్రారంభిస్తున్న దృశ్యం

ఏపీయూడబ్ల్యూజే మండలాధ్యక్షుడిగా నాయుడు

కాట్రేనికోన: ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఏపీయూడబ్ల్యూజే) మండలాధ్యక్షుడిగా పీఎస్ నాయుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే కార్యవర్గాన్ని సభ్యులు ఎన్నుకున్నారు. కార్యదర్శిగా అయితాబత్తుల శ్రీనుబాబు, ఉపాధ్యక్షుడిగా వెలిగట్ల భైరవస్వామి, కోశాధికారిగా కొంకి రవి ఎన్నికయ్యారు. నూతనంగా కమిటీని ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు కేవీ స్వాతిప్రసాద్, కార్యదర్శి సుంకర ప్రసాద్, జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు ఎంఎన్‌వీ ప్రసాద్, జిల్లా కమిటీ సభ్యుడు గుద్దటి ప్రసాద్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు, జడ్పీటీసీ నాగిడి నాగేశ్వరరావు, ఎంపీపీ ఆకాశం సత్యనారాయణమూర్తిఅభినందించారు. విలేకరులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి కృషిచేస్తామని కమిటీ పేర్కొంది. కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే మండల గౌరవాధ్యక్షుడు రంబాల శ్రీమహావిష్ణు, తాడి శ్రీనివాస్, గ్రంధి నానాజీ, జగడం శ్రీనివాస్, నల్లా రాంబాబు, సురేష్, శేఖర్ పాల్గొన్నారు.



పీఎస్ నాయుడు



శ్రీనుబాబు

పరిసరాలను శుభ్రతతో ఆరోగ్యం



పరిశుభ్రతపై చిన్నారులకు వివరిస్తున్న వాలంటీర్లు

తాళ్లరేవు: భోజన సమయంలో చేతులను శుభ్రం చేసుకుని ఆహారం తీసుకోవాలని బీమాబాయి మహిళామండలి కోఆర్డినేటర్ కనకాంబరం అన్నారు. గురువారం బీమాబాయి మహిళామండలి కార్యాలయంలో పరిశుభ్రత-జాగ్రత్తలపై చిన్నారులకు అవగాహన కలిగించారు. ఇంటిపరిసరాలను శుభ్రంగా ఉంచాలని, పని చేసిన తర్వాత చేతులను తప్పనిసరిగా కడుగుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మండలి అధ్యక్షురాలు వాసంశెట్టి నందివర్ధన, రామయ్యశెట్టి, గనికమ్మ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

'దళితుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి'

తాళ్లరేవు: ప్రభుత్వం దళితుల అభివృద్ధికి పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని టీడీపీ ఎస్సీసెల్ మండలాధ్యక్షుడు మోర్త భైరవమూర్తి అన్నారు. గురువారం స్థానిక అంబేద్కర్ భవనంలో టీడీపీ మండల ఎస్సీసెల్ విభాగ సమావేశం ఏఎంసీ డైరెక్టర్ జక్కల ప్రసాద్‌బాబు అధ్యక్షతన నిర్వహించారు. మోర్త భైరవమూర్తి మాట్లాడుతూ దళితుల అభివృద్ధికి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వం ఎన్ఎస్ఎఫ్‌డీసీ, ఎన్ఎస్‌కెఎస్ఎఫ్‌డిసీ, బ్యాంకు లింకేజీల ద్వారా రుణాలను అందిస్తోందన్నారు. టీడీపీ ప్రభుత్వం ఎస్‌జెఆర్‌వై పథకాలను పునరుద్ధరించిందన్నారు. దళితుల అభివృద్ధికి చేస్తున్న కృషిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు, విశ్వజన కళామండలి సభ్యులు ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు. కార్యక్రమంలో దున్నా మురళీకృష్ణ, దడాల భైరవమూర్తి, బి.వేణుగోపాల్, డి.సుబ్రహ్మణ్యం, బండి నాగేంద్రరావు, కె.సత్యనారాయణ పాల్గొన్నారు.

పలువురికి పితాని బాలకృష్ణ పరామర్శ



కాట్రేనికోన మండలంలో వైసీపీ కోఆర్డినేటర్ పితాని బాలకృష్ణ పరామర్శలు

కాట్రేనికోన: ముమ్మిడివరం నియోజకవర్గ వైసీపీ కోఆర్డినేటర్ పితాని బాలకృష్ణ గురువారం పలువురిని పరామర్శించారు. గొరగనమూడికి చెందిన అంగర ఈశ్వరమ్మ, కాట్రేనికోన పరిధిలోని లచ్చిరాజుచెరువు, కొంకివారిపేట, దొమ్మేటివారివీధిలో వజ్రపు వెంకటరెడ్డి, వజ్రపు ముసలయ్య, దూనబోయిన నాగేంద్రప్రసాద్ ఇటీవల మరణించారు. గురువారం వారి కుటుంబసభ్యులను బాలకృష్ణ పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు ఆయన పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వైసీపీ మండలాధ్యక్షుడు నల్లా నరసింహమూర్తి, కాశి మునికుమారి, మాజీ ఎంపీపీ కొప్పిశెట్టి వామనమూర్తి, ముదునూరి శ్రీనురాజు, మోకా అప్పాజీ, పాలెపు ధర్మారావు, అక్కల శివరామ్, అంగాని నరసింహమూర్తి, పెమ్మాడి ప్రసాద్, బొమ్మిడి శ్రీను, మట్టపర్తి వెంకటేశ్వరరావు, తేటకాయల శివశంకర్, గంటి సుధాకర్, చొల్లంగి వెంకటేశ్వరరావు, వంకా ఏడుకొండలు, గుత్తుల మోహన్ పాల్గొన్నారు.

తాళ్లరేవు: మండలంలోని పత్తిగొందిలో కేరళలో చనిపోయిన డ్రైవర్ కుటుంబాన్ని, మాతృవియోగంతో ఉన్న వైసీపీ కార్యకర్త దున్నా కుటుంబరావును, నీలపల్లిలో రేషన్ షాపు డీలరు కుడిపూడి వెంకటేశ్వర్లు కుటుంబాన్ని పితాని బాలకృష్ణ పరామర్శించారు. సర్పంచ్‌లు కుడిపూడి శివన్నారాయణ, రేవు మల్లీశ్వరి, వైసీపీ మండల కన్వీనర్ మల్లాడి భైరవమూర్తి, మండల కార్యదర్శి చీకట్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

విడతల వారీగా ఎమ్మార్ వ్యాక్సినేషన్



కాట్రేనికోనలో మీజిల్స్-రూబెల్లా వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న నరసింహరాజు

కాట్రేనికోన: భావిభారత పౌరుల సంపూర్ణ ఆరోగ్యం కోసమే ప్రభుత్వం మీజిల్స్-రూబెల్లా వ్యాక్సిన్ అందిస్తున్నట్టు స్థానిక పీహెచ్‌సీ అభివృద్ధికమిటీ అధ్యక్షుడు ఈదరపల్లి నరసింహరాజు అన్నారు. గురువారం ఆయన స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మీజిల్స్-రూబెల్లా వ్యాక్సిన్ వేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని తహసీల్దార్ ఎన్.రమేష్, ఎంపీడీవో ఎస్ఎస్ శర్మ సంయుక్తంగా ప్రారంభించారు. కాట్రేనికోన, దొంతికుర్రు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు వ్యాక్సిన్ వేశారు. కార్యక్రమం ఈనెల 22వ తేదీవరకు ప్రతి గ్రామంలో విడతల వారీగా జరుగుతుందని, 15 ఏళ్ల లోపు పిల్లలకు వ్యాక్సిన్ వేస్తామని పీహెచ్‌సీ వైద్యాధికారిణి ఎస్.రమాదేవి తెలిపారు. కార్యక్రమంలో సీహెచ్‌వో శర్మ, సూపర్‌వైజర్ ఎం.సోమరాజు, ఎంఈవో చిక్కం సత్యప్రసాద్, హెచ్ఎం పి.బాలఈశ్వరరావు, ఉపాధ్యాయులు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన

ఐ.పోలవరం: ఆత్మ సౌజన్యంతో కేశనకుర్రు గ్రామంలో గురువారం ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రైతులకు ప్రకృతి వ్యవసాయరంగంపై శిక్షణ ఇచ్చారు. రసాయనిక ఎరువుల వినియోగం తగ్గించుకుని, పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయాన్ని రైతులు అలవాటు చేసుకోవాలని అధికారులు సూచించారు. అంతేకాకుండా భూసారం పరిరక్షించుకునేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఖరీఫ్ పంటకు సంబంధించి వరినాట్లు త్వరితగతిన పూర్తిచేసి మూడవ పంటకూడా సాగుచేపట్టేవిధంగా రైతులు చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి ఎం.సత్యాదేవి సూచించారు.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన



రాణేలంకలో స్వచ్ఛభారత్‌లో భాగంగా రోడ్లు శుభ్రం చేస్తున్న యువకులు

ముమ్మిడివరం: స్వచ్ఛభారత్ పక్షోత్సవాల్లో భాగంగా చైతన్యయూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముమ్మిడివరం మండలం రాణేలంకలో యువకులు స్వచ్ఛభారత్ నిర్వహించారు. రోడ్డుకు ఇరువైపులా పిచ్చిమొక్కలను, రోడ్డుపై ఉన్న చెత్తను తొలగించారు. దోమలు వ్యాప్తిచెందకుండా బ్లీచింగ్ చల్లారు. గ్రామస్థులకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. బహిరంగ మలవిసర్జన వల్ల కలిగే నష్టాలను వివరించారు. వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకుని వాటిని వినియోగించుకోవాలని సూచించారు. చైతన్యయూత్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కన్నీడి వెంకటేశ్వరరావు, రాయుడు చినలోవబాబు, ఇసుకపట్ల వెంకటేశ్వరరావు, బంగారుబాబు పాల్గొన్నారు.

నారసింహుడిని దర్శించుకున్న తెలంగాణ సీఎం కార్యదర్శి

అంతర్వేది: అంతర్వేది శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయానికి తెలంగాణ ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి కె.బోపాల్‌రెడ్డి విచ్చేశారు. ఆయనకు ఆలయ అర్చకస్వాములు ఘనస్వాగతం పలికారు. అనంతరం అంతరాలయంలో దర్శనం నిర్వహించి వేదపండితులతో మహదాశీర్వచనం నిర్వహించారు. అర్చకస్వాములు ఆలయ చరిత్రను, ఆలయ విశిష్టతను వారికి వివరించారు.

కె.బోపాల్‌రెడ్డి స్వాగతం → పలుకుతున్న ఆలయ అర్చకులు



● సినిమా గైడ్

ముమ్మిడివరం:

శ్రీవెంకటేశ్వర	ఫిదా
శ్రీకృష్ణ	దండుపాళ్యం-2



నింగినంటిన పూలు, పండ్ల ధరలు

సామర్లకోట: శ్రావణ మాసం వరలక్ష్మి వ్రతం మహాపర్వదినం పురస్కరించుకుని స్థానిక మార్కెట్లులో పూలు, పండ్ల ధరలకు గిరాకీ ఏర్పడింది. ధరలు ఎక్కువైనా పూజా సామగ్రి కొనుగోలు చేశారు. బంగారం దుకాణాలు, వస్త్ర దుకాణాలు కిటకిటలాడాయి. నాణ్యమైన ఒక గ్రాము బంగారం వరలక్ష్మీ రూపులు మార్కెట్లులో రూ.3వేలు నుంచి రూ.3,150 పలుకుతున్నాయి.



ఎన్‌టీఆర్ కాలనీ ప్రధాన ద్వారం వద్ద మురుగునీరు

ఎన్‌టీఆర్ కాలనీలో పారిశుధ్యం అస్తవ్యస్తం

● పట్టించుకోని అధికారులు

పెద్దాపురం రూరల్ : పెద్దాపురం - జగ్గంపేట ప్రధాన రహదారిలోని ఎన్‌టీఆర్ కాలనీలో అపారిశుధ్యం తాండవిస్తోంది. మురుగు పేరుకుపోయి పరిసరాలు దుర్గంధం వెదజల్లుతున్నాయి. దీంతో కాలనీ వాసులు అవస్థ పడుతున్నారు. సుమారు 1200 గృహాలు ఉన్న ఆ ప్రాంతంలో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా ఉంది. కాలనీ ప్రధాన ద్వారంలో మురుగునీరు పేరుకు పోయింది. దీంతో ఈగలు, దోమలు పెరిగిపోయాయి. తక్షణమే మున్సిపల్ అధికారులు స్పందించి మురుగు పారే విధంగా చర్యలు చేపట్టాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ స్తంభాలు

సామర్లకోట:సామర్లకోట మండలంలో విద్యుత్ స్తంభాలు పాదులు, పొదలు దట్టంగా అలుముకొని ప్రమాదకరంగా మారాయి. స్థానిక ఇస్కా యిల్‌నగర్ మొదటి వీధి శివారు వైకుంఠం ఇంటి సమీపంలో విద్యుత్ స్తంభంపై లైన్లు పాదులు అల్లుకున్నాయి. దీంతో పలువురు విద్యుత్ ఘాతానికి గురయ్యే ప్రమాదం ఉంది. విద్యుత్ అధికారులు సత్వరం స్పందించి పాదులు, తుప్పలు తొలగించాలని పలువురు కోరుతున్నారు.



● సినిమా గైడ్

సామర్లకోట:

జయలక్ష్మి1	ఫిదా
జయలక్ష్మి 2	వాసూకీ
సత్యకృష్ణ	గౌతమ్‌నంద
విఘ్నేశ్వర	---

పెద్దాపురం:

లలిత	వాసూకీ
శ్రీలలిత	శమంతకమణి
అరుణ	రాధ
వీరభద్ర	నిన్ను కోరి
శోభ	ఫిదా

నగదురహిత కొనుగోలుకు ఇక మంగళం

రేషన్‌షాపుల్లో నగదుతో సరుకులు

సామర్లకోట: చౌక ధరల దుకాణాల్లో నగదురహిత విధానం నిర్బంధంగా అమలు చేయవద్దని, దీనిని ఉల్లంఘిస్తే రేషన్ డీలర్లపై కేసు నమోదు చేస్తామని పౌరసరఫరాల మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ప్రకటన ముఖంగా హెచ్చరించినప్పటికీ కొంత మంది డీలర్లు నగదు రహితం పేరుతో వినియోగదారులను ఇబ్బందికి గురిచేశారు. ఆ వంకతో కొన్ని చోట్ల రేషన్ ఎగవేసిన సంఘటనలు ఉన్నాయి. డీలర్ల తీరుపై ఫిర్యాదులు సైతం అందాయి. ఈ ఏడాది ఏప్రిల్‌లో ఆంధ్రజ్యోతిలో రేషన్ సరుకుల కష్టాలపై నగదు రహితం, నరకప్రాయం పేరిట కథనం ప్రచురితమైన విషయం విదితమే. ఈ కథనంతో జిల్లా మానవహక్కుల పరిరక్షణ సంఘం నాయకుడు నూతలపాటి అప్పలకొండ పౌర సరఫరాల మంత్రికి, ముఖ్యమంత్రికి వినతిపత్రాలు అందజేశారు. దీంతో ఎట్టకేలకు ప్రభుత్వం తన పాత నిర్ణయాన్ని ఉపసంహరించుకుంది. సబ్సిడీపై ఇచ్చే పంచదారను కేంద్ర ప్రభుత్వం ఎత్తివేసింది. కిరోసిన్ కోటాను కూడా ఎత్తివేశారు. కందిపప్పు, గోధుమలు వంటి సరుకులు ఎప్పుడో ఎత్తివేశారు.ఈ నేపథ్యంలో తాజాగా ప్రభుత్వం జి.ఓ. జారీ చేసింది. నగదుర హిత కొనుగోళ్లను నిలుపుదల చేశామని, నేరుగానే నగదుతోనే రేషన్ సరుకులు పొం దవచ్చని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆగష్టు 1 నుంచి పూర్తిగా నగదు చెల్లింపు ద్వారానే చౌకధరల దుకాణాలలో లావాదేవీలు నిర్వహించాలని ప్రకటించడంతో రేషన్ డీలర్లు బియ్యం పంపిణీకి నగదు ద్వారానే లావాదేవీలు నిర్వహిస్తున్నారు.

తల్లిపాలతో వ్యాధి నిరోధక శక్తి పెరుగుదల

పెద్దాపురం రూరల్ : చిన్నారుల సం పూర్ణ ఆరోగ్యానికి తల్లిపాలు ఎంతో శ్రేష్టమైనవని మండల కోఆప్షన్ సభ్యుడు బొడ్డు వెంకన్న అన్నారు. మండలంలోని జి.రాగంపేటలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాలలో ఆయన గురువారం పాల్గొన్నారు. తల్లిపాలలో వ్యాధి నిరోధక శక్తి అధికంగా ఉంటుందన్నారు. ప్రభుత్వ చిన్నారుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వారికి పౌష్టిహారాన్ని అందచేస్తున్నట్టు తెలిపారు. అనంతరం పాలప్యాకెట్లను అందచేశారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో ఆదుర్తి విజయలక్ష్మీ, పంచాయతీ కార్యదర్శి సెలెట్‌రాజు అంగన్ వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



పాల ప్యాకెట్లను అందజేస్తున్న వెంకన్న

సామూహిక వరలక్ష్మి వ్రత పూజలకు సన్నాహాలు

సామర్లకోట: సామర్లకోట బడేలమ్మ చెరువు సమీపంలోని నవదుర్గ సమేత దుర్గా మల్లేశ్వరస్వామి ఆలయంలో వరలక్ష్మి వ్రతపూజలు శుక్రవారం నిర్వ హించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆలయ వ్యవస్థాపకురాలు కనకవిజయలక్ష్మి అమ్మవారి ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ పూజలలో శుక్రవారం ముందుగా ఎనిమిది మంది ముత్తైదువులతో అష్టలక్ష్మి పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. అనంతరం 2017 మంది ముత్తైదువులకు సామూహిక వ్రత పూజలు నిర్వహిస్తారు. 108 మంది ముత్తైదువులకు లాటరీ ద్వారా అమ్మ వారి చీరలు మరో 108 మంది మహిళలకు వెండి దుర్గా ప్రతిమలు పంపిణీ చేయనున్నట్టు వ్యవస్థాపకురాలు కనకవిజయలక్ష్మి చెప్పారు. వేదపండితులు పూజ్యం సాంబశివరావు సోదరుల వేదమంత్రోచ్ఛారణ మధ్య మల్లేశ్వరస్వామికి కోడూరి సత్యనారాయణ, భారతి, వంకా వీర్రాజు, వెంకటలక్ష్మి దంపతులతో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్టు చెప్పారు. ఈ పూజలకు హోం మంత్రి నిమ్మకాయల చినరాజప్ప, ఎంపీ తోట నరసింహం, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు తదితరులు హాజరుకానున్నారు.



ముస్తాబైన నవదుర్గాలయం

అంతటా శ్రావణ శోభ

పెద్దాపురం రూరల్ :జిల్లా అంతా శ్రావణ శోభ సంతరించుకుంది. దేవాలయాలు కళకళలాడుతున్నాయి. వ్రతాచరణ పూజా సామగ్రి ధరలు అమాంతంగా పెరిగాయి. మామూలు ధరలకంటే రెండింతలు పెరిగిపోయాయి.

గృహ నిర్మాణ పనులు పకడ్బందీగా నిర్వహించాలి



మాట్లాడుతున్న ఆర్‌డీఓ

పెద్దాపురం:ఎన్‌టీఆర్ గ్రామీణ గృహ నిర్మాణాలకు ఎడా ప్షన్ అధికారులను నియమించాలని ఆర్‌డీవో వి.విశ్వేశ్వర రావు అన్నారు. ఆయన గురువారం ఆర్ డీవో కార్యాలయంలో తహసీల్దార్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ల సమీక్షా సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఎన్‌టీఆర్ గృహనిర్మాణ పనులను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఎన్‌టీఆర్ గృహ నిర్మాణాల పర్యవేక్షణకు పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్స్ వీఆర్‌వోలు, వీఆర్‌ఏలను నియమించి వారి జాబితాను పంపించాలని తహసీల్దార్లను ఆదేశించారు. అర్జీలు వెంటనే పరిష్కరించాలన్నారు కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ విద్యాసాగర్, పెద్దాపురం తహసీల్దార్ వరహాలయ్య తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు రుణాలకు ఇంటర్వ్యూలు

పెద్దాపురం: స్థానిక పురపాలక సంఘ పరిధిలో 2017-18 సంవత్సరానికి ఓబీఎంఎంఎస్ పథకం కింద దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 4వతేదీ నుంచి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టు మున్సిపల్ కమిషనర్ బీఆర్ శేషాద్రి గురువారం విలేకరులకు తెలియజేశారు. ఈ ఆన్‌లైన్ బెనిఫిషరీ మేనేజ్‌మెంట్ అండ్ మోనిటరింగ్ సిస్టమ్ కింద దరఖాస్తు చేసుకున్న ఎస్‌సీ, బీసీ, ఎస్‌టీ, కాపు తదితరులు దరఖాస్తులతో ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు. బ్యాంకులు ఇంటర్వ్యూలు నిర్వహించే తేదీలు ఈ విధంగా ఉన్నాయి. 4వతేదీ ఉదయం 10 గంటలకు ఐడీబీఐ బ్యాంకు, 7వతేదీన ఉదయం 10గంటలకు జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు, కరూర్ వైశ్యా బ్యాంకు, 8వతేదీన 2గంటలకు ఇండి యన్ బ్యాంకు, 3గంటలకు ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు, ఉదయం 10గంటలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఏడీబీ), 9వతేదీన ఉదయం 10గంటకు యాక్సిస్ బ్యాంకు, చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు, రెండు గంటలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(మెయిన్), 3గంటలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, 11వ తేదీన ఉదయం 10 గంటలకు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆంధ్రా బ్యాంక్, కార్పొరేషన్ బ్యాంకు, 3 గంటలకు బ్యాంక్ ఆఫ్ బరోడాలలో ఇంటర్వ్యూలు జరుగుతాయని మున్సిపల్ కమిషనర్ తెలిపారు.



గీతాపారాయణం నిర్వహిస్తున్న ప్రచార సమితి సభ్యులు

వైభవంగా గీతా పారాయణం

పెద్దాపురం రూరల్ : మండలంలోని కట్టమూరులో కేశవ, పట్టాభి రామస్వామి దేవస్థానంలో భగవద్గీత ప్రచార సమితి ఆధ్వ ర్యంలో గీతాపారాయణం గురువారం వైభవంగా జరిగింది. సమితి వ్యవస్థాపకులు మల్లిఖార్జున స్వామి పర్యవేక్షణలో లలిత, విష్ణు సహస్రనామ పారాయణం చేశారు. లోక కల్యాణార్థం నిర్వహించిన ఈ కార్యక్రమంలో సమితి కన్వీనర్ పచ్చిపాల ప్రసాదరావు, నేతి వీరభద్రరావు, ఆర్గనైజర్ సత్యకుమార్, పెచ్చెట్టి నూకామణి, ముమ్మిడి జంగుమయ్య, గీతాపారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో రంగనాథం శ్రీనివాసరావు, జోకా సతీష్, నల్లల గోవిందు, మేడిది దొరబాబు, మేడిది కాట్రాజు, కొండపల్లి సత్తిబాబు, కుంచె అచ్చారావు, పాలపర్తి సత్యనారాయణ, తోట రాము ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఉపాధ్యాయులు

సమస్యలు పరిష్కరించాలని ఉపాధ్యాయుల ధర్నా

సామర్లకోట: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సామర్లకోట మున్సిపల్ కార్యాలయం ఎదుట ఉపాధ్యాయులు గురువారం సాయంత్రం ధర్నా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య పిలుపు మేరకు నిర్వహించిన ఈ ధర్నా అనంతరం మున్సిపల్ ఇన్‌ఛార్జి కమిషనర్ సోమేశ్వరరావుకు ఉపాధ్యాయసంఘ ప్రతినిధి పి.గిరిధర గోపాలరావు ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. మున్సిపల్ పాఠశాలల్లో అన్ని తరగతులకు తెలుగు మాధ్యమాన్ని కొనసాగించాలని, పురపాలక సంఘాల పాఠశాలల్లో ఏర్పడిన ఖాళీలకు పాత పద్ధతిలో పదోన్నతులు చేపట్టాలన్నారు. స్కూలు అసిస్టెంటు పోస్టులు మంజూరు చేయాలని ప్రధానోపాధ్యాయులకు గెజిటెడ్ హోదా కల్పిస్తూ జి.ఓ.నెం.40లో ఉన్న అధికారాలను కట్టబెట్టాలన్నారు. కార్యక్రమంలో ఉపా ధ్యాయ సంఘ నాయకులు జి.శంకర్, యండ్రు ప్రభాకరరావు, కె.శ్రీనివాస్, రాజేంద్ర కుమార్, జాన్‌కెన్నడీ, టివివి సత్యనారాయణ, కె.అరుణ, శ్రీవల్లీ తదితరులు పాల్గొన్నారు.

షాపుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

పెద్దాపురం: స్థానిక మండల రెవెన్యూ కార్యాలయం ఎదురుగా ఉన్న ఎస్‌సీ కార్పొరేషన్ షాపింగ్ కాంప్లెక్స్ లో ఖాళీగా ఉన్న షాపుల కోసం ఎస్‌సీ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ బీఆర్ శేషాద్రి గురువారం విలేకరులకు తెలియజేశారు. ఈకాంప్లెక్స్‌లో 4,5,7,8,11, 14షాపులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఎస్‌సీ కులాలకు చెందిన వారు వ్యాపారాలు చేసుకునేందుకు వీటిని కేటాయించిన్నట్టు తెలిపారు. దరఖాస్తు చేసుకోవడానికి కాకినాడ ఎస్‌సీ కార్పొరేషన్ అధికారులను సంప్రదించాలని కమి షనర్ పేర్కొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలి

ఆత్రేయపురం: రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలని ఏడీఏ కె.బాబూరావు అన్నారు. గురువారం ఆత్రేయపురం మండలం అంకంపాలెంలో పెట్టుబడిలేని ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరోగ్యవంతమైన పంటను పండించేందుకు ప్రకృతి వ్యవసాయం ఎంతో ఉపయోగకరమన్నారు. గోమూత్రం, జీవామృతం ద్వారా దిగుబడులు సాధించాలన్నారు. ఇప్పటికే చాలా మంది రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అవలంబిస్తున్నారన్నారు. డీసీ చైర్మన్ కుదప కృష్ణమూర్తి ప్రకృతి వ్యవసాయం సాగులో తీసుకోవాల్సిన చర్యలను రైతులకు వివరించారు.

'కొబ్బరి' కార్మికులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

ఎమ్మెల్యే పులపర్తికి కార్మికుల వినతిపత్రం

పి.గన్నవరంరూరల్: రాష్ట్ర కొబ్బరి దింపు, ఒలుపు కార్మికులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆర్థికంగా ఆదుకోవాలని రాష్ట్ర కొబ్బరి కార్మికుల సంఘం అధ్యక్షుడు బొడ్డపల్లి నాగేశ్వరరావు కోరారు. ఎమ్మెల్యే పులపర్తి నారాయణమూర్తికి గురువారం ఆయన వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలతో పాటు విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం, కృష్ణాజిల్లాల్లో కొబ్బరిపంట అధికంగా ఉందని, ఈ కొబ్బరిపంటపై ఆధారపడి వేలాదిమంది దింపు, ఒలుపు కార్మికులు జీవనోపాధి పొందుతున్నారన్నారు. తరచూ అనేక ప్రమాదాల బారిన పడి అంగవైకల్యం, మరణాలు సంభవిస్తున్నాయని వినతిపత్రంలో పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఆమ్‌ఆద్మీ బీమాయోజన పథకం వర్తింపజేశారని ప్రస్తుత ప్రభుత్వం ఈ పథకం రద్దుచేయడంతో కొబ్బరి, దింపు, ఒలుపు కార్మికులు ఆర్థికసాయం అందక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా గుర్తింపుకార్డులను రెన్యువల్ చేయాలని, 50 సంవత్సరాలు దాటిన కార్మికులకు పెన్షన్ మంజూరు చేయాలని, ప్రమాదాలు సంభవించినపుడు కార్మికుల కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జోగి ఏడుకొండలు, రాష్ట్ర డైరెక్టర్ చిర్రా శ్రీను, గుబ్బల కృష్ణ, లంక నరసింహమూర్తి, ఉండ్రాజవరపు సోమరాజు, ఆకుమర్తి సంతోషం, పెచ్చెట్టి సహదేవుడు, ఆకుమర్తి వెంకటేశ్వరరావు, జి.సూరప్పాడు, ఎం.శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందిస్తున్న కార్మిక సంఘం నేతలు, కార్మికులు

ప్రతి చిన్నారికి ఎంఆర్ వ్యాక్సిన్ వేయాలి

ఎమ్మెల్యే పులపర్తి నారాయణమూర్తి



వ్యాక్సినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

మామిడికుదురు: తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఎంఆర్ వ్యాక్సిన్ వేయించేలా ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే పులపర్తి నారాయణమూర్తి కోరారు. మొగలికుదురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారుల్లో వచ్చే తట్టు, రుబెల్లా వ్యాధులు ఈ టీకా వల్ల రాకుండా ఉంటాయని, కావున అర్హులైన చిన్నారులందరికీ ఈ వ్యాక్సిన్ వేయించాలని కోరారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ సూదా బాబ్జి, సర్పంచ్ లక్కింశెట్టి శుభలక్ష్మి, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ మెంబర్ కొల్లాబత్తుల వెంకటరమణ, ఎంపీటీసీ సభ్యుడు చొల్లంగి రామకృష్ణ, నాయకులు దొంగ సత్యనారాయణ, సాపే ఏకాదశి, పీహెచ్‌సీ వైద్యాధికారి కె.ప్రభాకర్, ఎస్ఎంసీ చైర్మన్ పదముత్తం రాజేష్, మద్దాల శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాక్సిన్ పంపిణీ

పి.గన్నవరం రూరల్: మీజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్‌ను ప్రతిచిన్నారికి తప్పక వేయించి భావితరాలను కాపాడుకోవాలని ఎమ్మెల్యే పులపర్తి నారాయణమూర్తి అన్నారు. నరేంద్రపురం జిల్లాపరిషత్ పాఠశాలలో విద్యార్థులకు గురువారం వ్యాక్సిన్ అందించారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఎంఆర్ వ్యాక్సిన్‌ను ప్రతిగ్రామంలో 9 నెలల నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలకు పూర్తిస్థాయిలో అందేటట్టు చూడాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. అలాగే మానేపల్లి పాఠశాలలో సర్పంచ్ గోగి రమేష్ ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

చంద్రన్న బీమా సహాయ పంపిణీ

నరేంద్రపురం గ్రామానికి చెందిన భూసారపు పార్వతి ఇటీవల మృతి చెందింది. ఆమె కుటుంబ సభ్యులకు చంద్రన్న బీమా పథకం ద్వారా మంజూరైన రూ.5 వేలను ఎమ్మెల్యే పులపర్తి అందజేశారు. సర్పంచ్ తరపట్ల సుభాషిణి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి డొక్కా నాథ్‌బాబు, నక్కా సత్యనారాయణ, నేలపూడి సత్యనారాయణ, గుత్తుల చంటి, కె.సత్యనారాయణరాజు, ఎంఈవో కె.హెలీనా, ముచ్చెర్ల సాయి, కట్టా అబ్బు, త్సల్లా బిందుమాధవరావు, సంసాని పెద్దిరాజు, ఫైడి బుజ్జి, విత్తనాల ఆదినారాయణ, బీమామిత్ర ఆర్ఎస్ఎల్‌కే దుర్గ తదితరులు పాల్గొన్నారు.

మాచవరం పంచాయతీలో అవకతవకలపై దృష్టి సారించాలి

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి: పలువురు వార్డు సభ్యులు

అంబాజీపేట: మాచవరం పంచాయతీ పాలనపై ఉన్నతాధికారులు దృష్టి సారించకపోవడంతో అవినీతి, అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని పలువురు వార్డు సభ్యులు ఆరోపించారు. కోఠి వారి అగ్రహారంలోని కొల్లూరి సుబ్రహ్మణ్యశర్మ నివాసంలో వార్డు సభ్యులు గురువారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎనిమిది మంది వార్డు సభ్యులు మాట్లాడుతూ కొన్నేళ్ళ కిత్రం మాచవరం పరిధిలో నిర్మించిన కామయ్యకోడు మంచినీటి పథకానికి రూ. 7.50 లక్షలు మంజూరయ్యాయన్నారు. ఆ నిధులతో తాగునీటి పైపులైన్లు ఏర్పాటు చేయాలని నిబంధనలు ఉన్నప్పటికీ అలా కాకుండా జిల్లాపరిషత్ నిధులు రూ. 20 లక్షలు, పంచాయతీకి సంబంధించిన 14వ ఆర్థిక సంఘం నిధులతో పైపులైన్లు ఏర్పాటు చేశారన్నారు. ఎజెండాలో పొందుపర్చకుండా తీర్మానం చేసి నిధులు విడుదల చేయించారన్నారు. మాచవరం వెంకటేశ్వరకాలనీ నుంచి పోతాయిలంక కామయ్యకోడు వరకూ ఉన్న పాతపైపులైన్లు తొలగించి వార్డు సభ్యులు, ప్రజలకు తెలియకుండా సర్పంచ్ సుంకర సత్యవేణి మాయం చేశారని ఆరోపించారు. కామయ్యకోడులో సర్పంచ్ భర్త ఇసుక అక్రమాలకు పాల్పడ్డారన్నారు. కొర్లపాటివారిపాలెం 3వ వార్డులో పంచాయతీ తీర్మానం లేకుండా పాతరోడ్డు తొలగించి, కొత్తగా డ్రైనేజీ పైపులైన్లు వేసి పాత రోడ్డు మెటీరియల్ వినియోగించి రూ. 6 లక్షలు డ్రా చేశారని ఆరోపించారు. ఇలా ప్రతిపనిలోను అవినీతికి పాల్పడుతున్నారని అయితే అధికారులకు తెలియజేసినా పట్టించుకోవడం లేదని అన్నారు.

ఆ పనులు ప్రత్యేకాధికారి పాలనలో జరిగాయని చెబుతున్నట్లు తెలిపారు. ఇటీవల సర్పంచ్, ఆమె భర్త సమక్షంలో వారి అనుచరులు పంచాయతీ సమావేశం జరుగుతుండగా వచ్చి 16వ వార్డు సభ్యుడు కొల్లూరి సీతారామశర్మపై అనుచితంగా ప్రవర్తించారన్నారు. మనస్తాపం చెందిన ఆయన ఎంపీడీవో టి.ఎస్.విశ్వనాథ్‌కు రాజీనామాను అందించారన్నారు. ఈ మొత్తం అంశాలపై పంచాయతీ కార్యదర్శి ఎస్‌బీఎస్.శర్మను వివరణ కోరగా తమకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు అందిస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. వార్డు సభ్యులు కొత్తరి కామేశ్వరి, పితాని ఆనందరావు, ఉందుర్తి నాగబాబు, క్రాప శ్రీను, గుత్తుల సత్యవతి పాల్గొన్నారు.

సిద్ధి వినాయకుని ఆలయంలో మండలి డిప్యూటీ చైర్మన్ ఆర్ఎస్ పూజలు



స్వామివారి దర్శనం చేసుకుంటున్న సుబ్రహ్మణం దంపతులు

అయినవిల్లి: అయినవిల్లి సిద్ధి వినాయకుని ఆలయంలో శాసన మండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం పూజలు నిర్వహించారు. గురువారం కుటుంబసమేతంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధానార్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వేదాశీర్వచనం అందించారు. ఆలయ చైర్మన్ రావిపాటి సుబ్బరాజు శేషవస్త్రంతో సత్కరించారు. అనంతరం డిప్యూటీ చైర్మన్ నూతన వాహనానికి పూజలు నిర్వహించారు.

కాపుల నిరసనలు



నిరసన వ్యక్తం చేస్తున్న కాపులు

అంబాజీపేట: కాపులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం చేపట్టే పాదయాత్రకు సంఘీభావం తెలుపుతున్న కాపు నేతలను పోలీసులు గృహ నిర్బంధం చేశారు. పత్తి దత్తుడు, మైపాల తాతాజీ, శిరిగినీడి వెంకటేశ్వరరావును ఇంటికే పరిమితం చేశారు. ఎక్కడా ఉద్యమంలో పాల్గొనకుండా పోలీసులు కట్టుదిట్టం చేశారు. ముద్రగడ పాదయాత్రకు మద్దతుగా అంబాజీపేట సెంటర్‌లో కంచాలు వాయిస్తూ నిరసన తెలిపారు. పాదయాత్రకు అనేక ఆంక్షలను పెట్టి అడ్డుకోవడం దారుణమని పలువురు నేతలు అన్నారు. పాదయాత్రకు వెళ్ళే వారిపై బైండోవర్ కేసులు నమోదు చేసి భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. ముద్రగడ వెంటే తామంతా ఉంటామన్నారు. అరిగెల సూరిబాబు, వంగా రామకృష్ణ, బండారు శ్రీను, అప్పన శ్రీను, మంచాల వెర్రబ్బాయి, సుదాత్తుల రాము, కుంపట్ల శ్రీనుబాబు, గాదె నెహ్రూ తదితరులు పాల్గొన్నారు

పూజా సామగ్రికి గిరాకీ



పి.గన్నవరంరూరల్: మార్కెట్లకు శ్రావణ శోభ వచ్చింది. వరలక్ష్మి వ్రతం కావడంతో అన్ని మార్కెట్లు కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్నాయి. పూలు, అరటిపండ్లు, పండ్లరకాల అమ్మకాలు జోరుగా సాగాయి. ఫ్యాన్సీ దుకాణాలు సైతం కిక్కిరిసాయి. చామంతిపూలు, పండ్లు గిరాకీగా ఉన్నాయని వినియోగదారులు అంటున్నారు. పూజా సామగ్రి, పండ్లరకాల ధరలు సామాన్యునికి అందుబాటులో లేవని వినియోగదారులు వాపోతున్నారు. అయితే ధరలు అధికంగా ఉండడంతో వినియోగదారులు కొనుగోలు చేయడానికి ముందుకు రావడం లేదని వ్యాపారాలు సరిగ్గా సాగడం లేదని వ్యాపారులు అంటున్నారు.

● సినిమా గైడ్

తాటిపాక:

శ్రీలక్ష్మి	ఫిదా
పద్మప్రియ	ఏజెంట్ భైరవ
వెంకటేశ్వర	వాసుకి
శ్రీనివాస	గౌతమ్‌నంద

అంబాజీపేట:

వీరభద్ర	దువ్వాడ జగన్నాథం

సేంద్రియ సాగుతో లాభాలు

అంబాజీపేట: రైతులు సేంద్రియ వ్యవసాయం చేపట్టడం వల్ల లాభాలు సాధించవచ్చునని పి.గన్నవరం వ్యవసాయ సహాయ సంచాలకుడు జె.ఎలియాజర్ తెలిపారు. ముక్కామల అభ్యుదయ కర్షక పరిషత్ ఆధ్వర్యంలో గురువారం రైతు సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ ఖరీఫ్‌లో రైతులు అవసరం మేరకే ఎరువులు, పురుగు మందులను వినియోగించాలన్నారు. రైతుల వ్యవసాయంలో ఖర్చు తగ్గించుకొనేందుకు శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలన్నారు. ఎలాంటి ఖర్చు లేకుండా ప్రకృతి సిద్ధంగా లభించే ఆకులు, పండ్లు, నూనెలతో ఎరువులు తయారు చేయవచ్చునని చెప్పారు. జీరో బడ్జెట్ న్యాచురల్ సేర్ఫని ఎల్.సన్నిబాబు ప్రయోగాత్మకంగా వివరించారు. మండల వ్యవసాయాధికారి ఎం.విజయలక్ష్మి, ఏఈవోలు డి.దుర్గారావు, డి.ఎస్.సుధాకర్, రైతులు దువ్వూరి బాలకృష్ణమూర్తి, అయ్యగారి కృష్ణమూర్తి, వీరా రామచంద్రుడు, రావేప్ పాల్గొన్నారు.



పండ్లు రెడీ


పెద్ద మార్కెట్ కిటకిట


అన్నిరకాల పత్రి, పువ్వులు సిద్ధం

మార్కెట్‌లో..శ్రావణ శోభ

కిటికిటలాడిన కాకినాడ మార్కెట్ ☆ జీఎస్‌టీతో పెరిగిన పసిడి, వస్త్రాల ధరలు
ముస్తాబవుతున్న అమ్మవారి ఆలయాలు



పోర్టు సిటీ: సిరి, సంపదలనిచ్చే కల్పవల్లిగా వరలక్ష్మీ వ్రతం కోసం మహిళల హడావుడితో నగరం కిక్కిరిసింది. పౌర్ణమికి ముందు వచ్చే శ్రావణ మాసపు శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించడం ఆనవాయితీగా వస్తోంది. దీంతో శుక్రవారం నాటి వ్రత ఏర్పాట్లతో మహిళా మణులు సందడిగా కనిపించారు. నగరంలోని పెద్ద మార్కెట్, సంతచెరువు, భానుగుడి, కొత్తపేట మార్కెట్, బాలాజీచెరువు, జగన్నాధపురం వంతెన తదితర ప్రాంతాల్లో వ్రతానికి సంబంధించిన పత్రి, పూలు, పండ్లు తదితర వ్యాపార సముదాయాలు పెద్ద సంఖ్యలో ఏర్పాటు చేశారు. నగర పరిధిలోనే కాకుండా సమీప గ్రామాల ప్రజలు కూడా నగరానికి వచ్చి కొనుగోలు చేయడంతో మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. దీంతో మెయిన్ రోడ్ భానుగుడి ప్రాంతాలు ట్రాఫిక్ స్థంభించింది. శుక్రవారం నాటి వ్రత ఏర్పాట్లతో నగరంలో శ్రీబాలాత్రిపుర సుందరీ సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయంతో పాటు, అమ్మ వార్ల దేవాల యాలు సర్వాంగ సుందరంగా అలకరించారు. పూజ చేసుకున్న ప్రతీ మహిళ అమ్మవారి దేవాలయానికి రావడం జరుగుతుంది. అందుకు తగ్గ ఏర్పాట్లు దేవస్థాన అధికారులు సిద్ధం చేశారు. మహిళలకు సంబంధించిన వ్రతమైనప్పటికి ఇళ్లంతా పండుగ శోభ ఈ వ్రతం ప్రత్యేకత.

ఆకాశన్నంటిన పువ్వుల, పండ్ల ధరలు: ప్రతీ యేటా లాగే వరలక్ష్మీ వ్రతం పుణ్యమాని పువ్వులు, పండ్లధరలకు రెక్కలొచ్చాయి. ఈ వ్రతానికి చామంతి పువ్వులకు మంచి డిమాండ్ ఉంటుంది. దీంతో మార్కెట్‌లో చామంతి పూలకు మూర లెక్కన కంటే ఒక్కోటి చొప్పున లెక్కించి ఒక్క పువ్వు వచ్చి రూ.2, గులాబీలు రూ.10కి మూడు, వీటికి తోడు పండ్ల ధరలను కూడా విపరీతంగా పెంచేశారు. పూజకు ఉపయోగించే బత్తాయి, ద్రాక్ష, దానిమ్మ, అరటిపండ్లు, కొబ్బరి ఇలా అన్నీ అవసరానికి తగ్గట్టే మార్కెట్‌లో అమ్మకాలు జరిగాయి. గగ్గోలు పెడుతూనే మహిళలు కొని పట్టుకెళ్లారు.

బంగారం, వస్త్రాలపై జీఎస్‌టీ భారం: సిరులిచ్చే వరలక్ష్మీ వ్రతానికి అతి ముఖ్యమైన వస్తువులుగా బంగారం, వస్త్రాలు ఈ రెండు లేని పూజ ఉండదనే చెప్పచ్చు. ఇటీవల జీఎస్‌టీ దెబ్బతో ఈ రెండింటిపై పన్నుల్లు భారీగానే వడ్డించారు. మహిళలు తమ తమ స్థాయిని బట్టి అర గ్రాము అంతకు మించిన కొనుగోలు చేయడం ఆనవాయితీ. పెరిగిన ధరలతో కొంచెం దిగాలు పడ్డారనే చెప్పచ్చు. ఏది ఏమైనా సిరిసంపదలిచ్చే వరలక్ష్మీ వ్రతం నియమ నిష్టలతో చేస్తే అందుకు తగ్గ ఫలితాలు ఉంటాయని మహిళల నమ్మకం. దీంతో ఎవరి స్థాయిలో వారు ఈ వ్రతం నగరంలోని అన్ని వర్గాల మహిళలు సందడితో శుక్రవారం శోభ సంతరించుకుంది

రూ.10కి రెండు చామంతులా?

చుక్కలనంటిన పువ్వుల ధరలు☆ రైతు బజార్ తరహాలో ఏర్పాటు చేయాలని మహిళల డిమాండ్


మహిళల కంట కన్నీరు తెప్పిస్తున్న పువ్వులు

సర్పవరం (ప్రతాప్‌నగర్): శ్రావణమాసం సర్వశుభకార్యాలకు శుభప్రదం. మహిళలకు అత్యంత పవిత్రమైన మాసం అష్టలక్ష్మిలలో వరలక్ష్మికి ప్రత్యేకమైన వారం శ్రావణ శుక్రవారం సందర్భంగా గురువారం కాకినాడ రూరల్ మండలంలోని గ్రామాల్లో పువ్వుల ధరలు ఎవరూ ఊహించని రీతిలో ఉండటంతో మహిళలు గగ్గోలు పెడుతున్నారు. మనుషుల బలహీనతలను ఆసరా చేసుకొని.. ఎలాగైనా కొంటారు.. ఎంత ధరకైనా కొంటారనే భావనతో ఇష్టం వచ్చిన రీతిలో పువ్వుల ధరలు పెంచేశారని ఆరోపిస్తున్నారు. వీటిపై ఎవరి నియంత్రణా లేకపోవడంతో వీరిది ఆడింది ఆట, పాడింది పాటలా ఉందని విమర్శిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం.. ఈ పండుగల రోజుల్లో తమపాలిట శాపంలా మారిందని అంటున్నారు. ఇంత దారుణంగా వసూలు చేస్తుంటే అధికారులు ఎలా ఊరుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. .ఇలాగైతే వరలక్ష్మీ వ్రతం చేసేదెలా అంటూ పలువురు మహిళలు ఆవేదన చెందుతున్నారు. బంతిపువ్వులు, చామంతులు, గులాబీలు, మల్లెపూలు, సన్నజాజులు, తులసి ఆకు, కలువ పువ్వులు వంటివి అత్యధిక ధరలకు విక్రయిస్తున్నారు. రెండు చామంతి పువ్వులు రూ.10కి లెక్కపెట్టి మరీ ఇస్తున్నారు. వాటిని చూస్తుంటే మహిళల కళ్లు గిర్రున తిరుగుతున్నాయి. ఏ పువ్వులైనా సరే కేజీ రూ.450కు పైనే విక్రయించడంతో.. ఉన్నంతలో తక్కువ పువ్వులతో చేద్దామని, మనసు సరిపెట్టుకొని కొనుగోలు చేస్తున్నారు. తెలుగురాష్ట్రాల్లోని మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరిస్తారు. ఇదే అదనుగా సాధారణ రోజుల్లో రూ.20లు విక్రయించే పూలు నేడు రూ.100కు విక్రయిస్తున్నారు. పువ్వుల దండలైతే..రూ.500 పైనే చెబుతున్నారు. ఇక అక్కడ వారు చెప్పిందే వేదంలా ఉంది. వారు పలికిందే మంత్రంలా ఉంది. ఉన్నతాధికారులు స్పందించి ధరలను నియంత్రించాలని కోరుతున్నారు. రైతు బజార్ తరహాలో వీటిని విక్రయించేలా చర్యలు తీసుకోవాలని మహిళాభక్తులు డిమాండ్ చేస్తున్నారు.


దండలకు డిమాండ్

ఉమా మనోవికాస కేంద్రంలో.. ట్రై సైకిళ్ల పంపిణీ

వాకలపూడి (ప్రతాప్‌నగర్): కాకినాడ రూరల్ మండలం వాకలపూడిలోని దివ్యాంగులకు పీపుల్స్ 7 ఆర్గనైజేషన్ ఛైర్మన్ తాతపూడి దుర్గాప్రసాద్ మూడు చక్రాల సైకిళ్లను గురువారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమా మనోవికాస కేంద్రం గత 30 ఏళ్లుగా దివ్యాంగులకు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. దుర్గాప్రసాద్‌కు ఉమా మనోవికాస కేంద్రం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్‌పీ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కృత్రిమ అవయవాల తయారీకి అవసరమైన ముడి సరుకులు ఫ్యాబ్రికేషన్ నిమిత్తం అవసరం ఉందని, దాతలు ముందుకు వచ్చి దివ్యాంగుల జీవితంలో మరింత అభివృద్ధి సాధించే దిశగా సహాయాన్ని అందజేయాలని కోరారు.


దివ్యాంగులకు ట్రైసైకిళ్ల పంపిణీ చేస్తున్న దుర్గాప్రసాద్

ముద్రగడ పాదయాత్ర నేపథ్యంలో..మళ్లీ పికెట్లు

కాకినాడ క్రైం: కాపు నేత ముద్రగడ పద్మనాభం పాదయాత్ర నేపథ్యంలో జిల్లా పోలీసు శాఖ అప్రమత్తమైంది. గత నెల 26న ముద్రగడ పాదయాత్ర ప్రారంభిస్తానని ప్రకటిం చిన రోజున పోలీసు శాఖ సుమారు 6 జిల్లాల నుంచి 6 వేల మంది ప్రత్యేక అదనపు బలగాలను రప్పించి భద్రత ను పటిష్టం చేసింది. ఈ నేపథ్యంలో జిల్లాలోని సుమారు 90 సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అయితే ముద్రగడ తిరిగి పాదయాత్ర చేస్తానని ప్రకటిస్తుండటంతో మళ్లీ పోలీసు యంత్రాంగం అప్రమత్తమై ముఖ్య కూడళ్లలో పికెట్లు ఏర్పాటు చేసింది. రాజకీయ కారణాలు, సమీకరణాల మధ్య పోలీసులు నలిగిపోతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అక్కడ సరైన సౌకర్యాలు లేవని పోలీసు సంఘాలు ఆరోపిస్తున్నాయి.ఎక్కడెక్కడ నుంచో వస్తున్నవారు యూనిఫారాలు ఉతుక్కోలేక.. పాతవి వేసుకోలేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి కారణాలున్నా పోలీసులతో ఆడుకోవడం సరికాదని, ఇది చివరికి ప్రజల దగ్గర పోలీసు వ్యవస్థ చులకనై పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సమస్యకు త్వరగా ముగింపు పలకాలని కోరారు.


భానుగుడి జంక్షన్‌లో పోలీసుల పికెట్

ఎల్ఈడీ బల్బుల మార్పునకు అవకాశం

పిఠాపురం: విద్యుత్ వినియోగదారులకు ఏపీఈపీడీసీఎల్ సరఫరా చేసి ప్రస్తుతం పనిచేయని ఎల్ఈడీ బల్బులను మార్చుకునే అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎలక్ట్రికల్ ఏడీఈ తిరుమలరావు కోరారు. విద్యుత్ సబ్స్టేషన్ వద్ద ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశామని తెలిపారు. పనిచేయని బల్బులతో పాటు, విద్యుత్ బిల్లు, ఆధార్ కార్డు తీసుకుని రావాలని సూచించారు. నియోజకవర్గంలోని వినియోగదారులంతా అవకాశాన్ని వినియోగించుకుని బల్బులు మార్చుకోవాలని, ఇందు నిమిత్తం ఎటువంటి రుసుము చెల్లించనవసరం లేదని స్పష్టం చేశారు.

పాదయాత్ర అడ్డుకోవడంపై కాపుల నిరసన



గొల్లప్రోలులో కంచాలు కొడుతూ కాపుల నిరసన

పిఠాపురం: మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం పాదయాత్రను పోలీసులను అడ్డుకోవడాన్ని నిరసిస్తూ పిఠాపురం పట్టణంలో కాపు జేఏసీ నాయకులు గురువారం రాత్రి ప్రదర్శన నిర్వహించారు. పట్టణంలోని ఆర్ఆర్ పార్కు నుంచి చర్చి సెంటర్ వరకూ కాగడాలతో ప్రదర్శన జరిపారు. కాపులను బీసీల్లో చేర్చాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీని నెరవేర్చమనే కోరుతూ ముద్రగడ పాదయాత్ర తలపెట్టారని జేఏసీ నాయకులు తెలిపారు. శాంతియుతంగా పాదయాత్ర చేస్తానని ముద్రగడ ప్రకటించినా అనుమతి లేదని ప్రభుత్వం, పోలీసులు ప్రకటించడాన్ని వారు తప్పు పట్టారు. ప్రజాస్వామ్యంలో ఇంత దారుణమైన పరిస్థితిని ఎప్పుడు చూడలేదన్నారు. కార్యక్రమంలో కాపు జేఏసీ నాయకులు గుండా వెంకటరమణ, తలిశెట్టి వెంకటేశ్వరరావు, గండేపల్లి బాబీ, బొజ్జా రామయ్య, ఆనాల సుదర్శన్, బాలిపల్లి రాంబాబు, బత్తుల సాయి తదితరులు పాల్గొన్నారు.

గొల్లప్రోలు: కాపులను బీసీల్లో చేర్చాలని డిమాండ్ చేస్తూ మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం గురువారం కిర్లంపూడి నుంచి తలపెట్టిన పాదయాత్రను పోలీసులు అడ్డుకోవడాన్ని నిరసిస్తూ గొల్లప్రోలులో కాపు నాయకులు ఆందోళన చేశారు. కంచాలు కొడుతూ నిరసన తెలిపారు. శాంతియుతంగా పాదయాత్ర చేస్తానని ముద్రగడ ప్రకటించినా ప్రభుత్వం అనుమతించకపోవడం దారుణమన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు అందరికీ ఉంటుందనే విషయాన్ని పోలీసులు గుర్తుంచుకోవాలన్నారు. ఆందోళనలో కాపు నాయకులు మొగిలి అయ్యారావు, దాసం లోవబాబు తదితరులు పాల్గొన్నారు.

దుర్గాడలో మహిళల నిరసన



దుర్గాడలో నిరసన తెలుపుతున్న మహిళలు

గొల్లప్రోలు రూరల్: మండలంలోని దుర్గాడ గ్రామంలో గురువారం మహిళలు ఆందోళన నిర్వహించారు. మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం చేపట్టిన పాదయాత్రను పోలీసులు అడ్డుకోవడాన్ని నిరసిస్తూ వీధుల్లో కంచాలు కొడుతూ తమ నిరసన తెలిపారు. ముద్రగడ పాదయాత్రకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని, ఎప్పుడు చేపట్టినా తామంతా అందులో భాగస్వాములు అవుతామని వారు చెప్పారు. గ్రామంలో కాపులు గురువారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. తక్షణం ముద్రగడ పాదయాత్రకు అనుమతి ఇవ్వాలని, కాపులను బీసీల్లో చేర్చాలని నినాదాలు చేశారు.



పిఠాపురం ఆర్ఆర్ పార్కు నుంచి చర్చి సెంటర్ వరకూ కాగడాల ప్రదర్శన నిర్వహిస్తున్న కాపు జేఏసీ నాయకులు

పాదయాత్రకు అనుమతివ్వాలని కాపుల ఆందోళన

కొత్తపల్లి: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం చేపట్టిన అమరావతి పాదయాత్రకు అనుమతివ్వాలని మండల కాపు నాయకులు కొత్తపల్లిమెయిన్రోడ్డుపై గురువారం బైఠాయించారు. పోలీసులు కావాలనే అనుమతివ్వడం లేదని వారు విమర్శించారు. శాంతియుతంగా పాదయాత్ర చేస్తానని పద్మనాభం చెబుతున్నా మొండివైఖరితో వ్యవహరించడం అన్యాయమన్నారు. పొన్నాడ శివారు రావివారిపోడుకు చెందిన కాపునాయకుడు జ్యోతుల బాబులు ఆధ్వర్యంలో కొండెవరం కాపునేతలు గాది వీరభద్రరావు, మారిశెట్టి శ్రీను, కొత్తపల్లికి చెందిన మాదిరెడ్డి దొరబాబు, రావివారిపోడుకు చెందిన బావిశెట్టి వీరబాబు, రావి రమేష్, బావిశెట్టి హరి, ఆనాల సుదర్శన్, ఇంటి తాతబ్బాయి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



కొత్తపల్లి మెయిన్రోడ్డుపై బైఠాయించిన కాపులు

సభలు, సమావేశాలు నిర్వహిస్తే చర్యలు

● ఎస్ఐ సత్యనారాయణ



కొత్తపల్లి మెయిన్రోడ్డులో పహారా కాస్తున్న పోలీసులు

కొత్తపల్లి: అనుమతిలేకుండా సభలు, సమావేశాలు నిర్వహిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా మండలంలో సెక్షన్30 అమలులో ఉందని ఎస్ఐ కడలి వెంకట సూర్య సత్యనారాయణ గురువారం తెలిపారు. ముద్రగడ పాదయాత్రలో భాగంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా మండలంలో మూడు పికెట్లు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. పలుకాపు నాయకులు ఉన్నచోట షాడో టీమ్లను ఏర్పాటుచేసినట్టు ఎస్ఐ చెప్పారు.

పాదగయకు భక్తుల వెల్లువ

పిఠాపురం: పట్టణంలోని పాదగయ క్షేత్రానికి భక్తులు పోటెత్తారు. ఇళ్ల వద్ద వరలక్ష్మీ వ్రతం ఆచరించే మహిళలు పాదగయ పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించారు. గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకూ భక్తుల రద్దీ కొనసాగింది.

● సినిమా గైడ్

పిఠాపురం:

పూర్ణా	ఏజెంటు భైరవ
అన్నపూర్ణ	దువ్వాడ జగన్నాథమ్
వెంకటేశ్వర	--
శివదుర్గ	రెండు రెళ్లు ఆరు
శ్రీసత్యా	నిన్ను కోరి



గాజులు కొనుగోలు చేస్తున్న మహిళలు



మార్కెట్సెంటర్లో ట్రాఫిక్ రద్దీ

వరలక్ష్మీవ్రత శోభ

వ్రతరూపులు, పూజాసామగ్రి కొనుగోలుదారులతో రద్దీగా మారిన రహదారులు

పిఠాపురం: శ్రావణమాసం.. మహిళలు అత్యంత పవిత్రంగా భావించే రోజులివి.. అందులో వరలక్ష్మీ వ్రతం ఆచరించే శ్రావణ శుక్రవారమంటే మహిళా భక్తుల హడావుడి ఇంతా అంతా కాదు.. వ్రతానికి అవసరమయిన బంగారం, వెండి లేదా రాగి వ్రతరూపులు, పండ్లు, పుష్పాలు, పూజాసామగ్రి కొనుగోలుదారులతో గురువారం మార్కెట్లన్నీ కిటకిటలాడాయి. రెండు రోజులుగా పట్టణంలోని వీధులన్నీ కొనుగోళ్ల దారులతో కిక్కిరిశాయి.

పట్టణంతో పాటు నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లోనూ మార్కెట్లకు వరలక్ష్మీ వ్రతశోభ చేకూరింది. వ్రతాన్ని ఆచరించే భక్తులు సామాన్లు కొనుగోలు నిమిత్తం గురువారం వివిధ ప్రాంతాల నుంచి తరలిరావడంతో పట్టణంలోని అన్ని ప్రాంతాలు జనసమ్మర్దంగా మారాయి. రూపులు కొనుగోలు చేసేందుకు రావడంతో బంగారు దుకాణాలన్ని కిటకిటలాడాయి. మార్కెట్లోని పండ్లు, పువ్వులు, బట్టల దుకాణాలు కొనుగోలుదారులతో రద్దీగా మారాయి. మార్కెట్ సెంటర్ నుంచి కోటగుమ్మం, పెద్దబజార్, ఉప్పాడ సెంటర్ వరకూ, పాదగయ వద్ద వరలక్ష్మీవ్రతానికి సంబంధించి పూజా సామగ్రి, పండ్లు, పువ్వులు, అమ్మవార్ల ఫోటోలు విక్రయించే ప్రత్యేక దుకాణాలు వెలిశాయి. రాత్రి వరకూ ఇదే పరిస్థితి కనిపించింది.

స్తంభించిన ట్రాఫిక్

పట్టణంలో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ స్తంభించింది. మార్కెట్, కోటగుమ్మం సెంటర్ ప్రాంతాలు జనంతో రద్దీగా మారడం, ఆటోలు, ఇతర వాహనాలు ఇష్టారాజ్యంగా నిలపడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడంతో భారీగా ట్రాఫిక్ జామయింది. మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం పాదయాత్ర బందోబస్తు విధుల్లో పోలీసులు ఉండటంతో ట్రాఫిక్ను నియంత్రించే వారు కరువయ్యారు. దీనితో వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

సమస్యల పరిష్కారం కోరతూ ఉపాధ్యాయుల ఆందోళన



మునిసిపల్ కమిషనర్ రామ్మోహన్కు వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయ సంఘాల నేతలు

పిఠాపురం: మునిసిపల్ పాఠశాలల ఉపాధ్యాయులు తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పురపాలకసంఘ కార్యాలయం వద్ద వారి సంఘాల ఆధ్వర్యంలో గురువారం మధ్యాహ్న భోజన విరామసమయంలో ఆందోళన నిర్వహించా రు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పురపాలక సంఘ పాఠశాలల్లో తెలుగు మీడియాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సర్వీసురూల్సుకు సంబంధించి అసంబద్ధంగా ఉన్న ప్రభుత్వ ఉత్తర్వులను సరిచేయాలన్నారు. ప్రాథమిక పాఠశాలలకు ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎమ్ పోస్టులు మంజూరు చేయాలని, అప్గ్రేడ్ పీఈటీ, స్కూలు అసిస్టెంటు, తెలుగు, హిందీ పండిట్ పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని కోరారు. అనంతరం మునిసిపల్ కమిషనరు ఎమ్.రామ్మోహన్ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఆందోళనలో యూటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి.శ్రీనివాస్, పి.వెంకటరెడ్డి, ఆనందకుమార్, లోవకుమార్, మురళీకృష్ణ, రవిశ్రీనివాస్, ఎస్ఎమ్ ఖాన్, మాధవ, వి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'అర్హులందరికీ హౌసింగ్ రుణాలు'

గొల్లప్రోలు రూరల్: అర్హులందరికీ గృహనిర్మాణం నిమిత్తం రుణాలు మంజూరు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తహసీల్దార్ వై.జయ తెలిపారు. మండలం లోని చినజగ్గంపేట, వన్నెపూడి గ్రామాల్లో గురువారం గ్రామసభలు నిర్వహించారు. ప్రజాసాధికార సర్వే ద్వారా గృహాలు లేనట్టు గుర్తించిన వారి పేర్లను చదివి ప్రజలు నుంచి అభ్యంతరాలు స్వీకరించారు. అర్హులను గుర్తించారు. వారికి ప్రాధాన్య క్రమంలో ప్రభుత్వం మంజూరు చేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ బవిరిశెట్టి సత్యఅనంతలక్ష్మి రాంబాబు, సర్పంచ్లు గాది వెంకన్న, గుడాల వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు. కొడవలిలో నిర్వహించిన గ్రామసభలో ఎంపీడీవో విజయథామస్, హౌసింగ్ ఏఈ సత్యనారాయణ, చేబ్రోలులో సర్పంచ్ వడ్డమూరి నాగరత్నం, ఈవోపీ ఆర్డీ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి రాజబాబు పాల్గొన్నారు.



గ్రామ సభలో మాట్లాడుతున్న తహసీల్దార్ జయ

★★★★★
ఆంధ్రజ్యోతి
రామచంద్రపురం
4
శుక్రవారం 4/8/2017
రామచంద్రపురం | కె.గంగవరం | కాజులూరు | ద్రాక్షారామ

కూళ్ల - వాకతిప్ప రహదారి అధ్వానం

కె.గంగవరం: మండల పరిధిలోని కూళ్ళ గ్రామం నుంచి వాకతిప్ప రహదారి అధ్వానంగా తయారైంది. ముఖ్యంగా కూళ్ల ఏటిగట్టు రహదారి నుంచి కూళ్ల గ్రామంలోకి వెళ్లే రహదారిలో పెద్ద పెద్దగోతులు పడ్డాయి. వర్షం నీరు నిలిచిపోయి వాహనాలు రాకపోకలకు ఇబ్బంది అవుతుంది. ఈరహదారిని అభివృద్ధి చేసి చాలా సంవత్సరాలు గడిచిందని, రహదారిని పునఃనిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.



అధ్వానంగా ఉన్న కూళ్ల - వాకతిప్ప రహదారి

చేనేత రంగాన్ని ట్యాక్స్‌ఫ్రీ ప్రకటించకుంటే ఆందోళనే

రామచంద్రపురం: ఈనెల ఐదో తేదీన జరగనున్న జీఎస్‌టీ కౌన్సిల్ సమావేశంలో చేనేతను ట్యాక్స్‌ఫ్రీ రంగంగా కొనసాగించే విధంగా కేంద్రప్రభుత్వం అనుకూలమైన నిర్ణయం తీసుకుంటుందన్న ఆశాభావాన్ని చేనేత సహకార సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు దొంతశెట్టి విరూపాక్షం వ్యక్తం చేశారు. గురువారం పట్టణంలో జరిగిన చేనేత ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమస్యల సంక్షోభంలో అల్లాడుతున్న చేనేతపై జీఎస్‌టీ చట్టం చావుదెబ్బ తీసిందన్నారు. 5న జరిగే సమావేశంలో సానుకూలమైన నిర్ణయం వస్తే ఈనెల 7న జరిగే ప్రపంచ చేనేత దినోత్సవాన్ని ఆనందోత్సాహాలతో జరుపుకుంటామని లేకుంటే ఆ రోజు నుంచి ఆందోళన బాట పట్టడానికి సమావేశం నిర్ణయించిందన్నారు. సమావేశంలో జిల్లా సంఘాల అధ్యక్షుడు చింతక్రింద రాము, డీసీసీ బ్యాంక్ డైరెక్టర్లు అంకం వీర్రాజు, పేరిశెట్టి లాలయ్య, అంగర, మురమండ, ఆదివారపుపేట, అద్దం పల్లి, మండపేట, చేనేత సహకార సంఘాల అధ్యక్షులు, పులుగుర్త, పసలపూడి, మండపేట సంఘాల కార్యదర్శులు పాల్గొన్నారు.

డివిజన్‌లో నిరంతర విద్యుత్ సరఫరా

రామచంద్రపురం: డివిజన్ పరిధిలోని రామంద్రపురం, కె.గంగవరం, కపిలేశ్వరపురం, మండపేట, అనపర్తి, బిక్కవోలు, రాయవరం, ఆలమూరు మండలాలకు 24గంటలు నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు డీఈ ఎస్.సురేష్‌బాబు తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్యుత్ సరఫరాకు సంబంధించి ఏమైనా సమస్యలు వస్తే సంబంధిత అధికారులకు లేదా టోల్‌ఫ్రీనెంబర్ 1912కు ఫోన్‌చేసి తెలియజేయాలన్నారు. వ్యవసాయ వినియోగదారులకు ఈనెల 1వ తేదీనుంచి 7గంటల పాటు నిరంతరాయంగా మొదటి విడతలో ఉదయం 5గంటల నుంచి 12గంటల వరకూ, రెండో విడతలో మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 7గంటల వరకూ సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. రామచంద్రపురం పట్టణానికి సంబంధించి ఏఈ 9440812643, రూరల్ మండలం ఏఈ 9440812689, కె.గంగవరం ఏఈ 9440812644, కపిలేశ్వరపురం ఏఈ 9440812645, ఏడీఈ 9440812602, మండపేట ఏఈ 9440812646, ద్వారపూడి ఏఈ 9440812648, ఆలమూరు ఏఈ 9440812647, డీఈ 9440812601, అనపర్తి ఏఈ 9440812649, బిక్కవోలు ఏఈ 9440812650, రాయవరం ఏఈ 9440812651, డీఈ 9440812603 నెంబర్లకు ఫోన్ చేయాలని ఆయన కోరారు.

పురపాలక సంఘాల్లో అన్ని తరగతుల్లో

తెలుగు మాధ్యమాన్ని కొనసాగించాలని నిరసన



బైఠాయించిన ఉపాధ్యాయులు

రామచంద్రపురం: పురపాలక సంఘాలలో అన్ని తరగతులకు తెలుగు మాధ్యమాన్ని కొనసాగించాలంటూ ఏపీ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు మున్సిపల్ కార్యాలయం వద్ద బైఠాయించి ధర్నా చేశారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ప్రధానగేటు వద్ద ఉపాధ్యాయులు ధర్నా నిర్వహించి తెలుగుమాధ్యమాన్ని కొనసాగించాలని ఇతర సమస్యలను పరిష్కరించాలంటూ నినాదాలు చేశారు. ఈఆందోళను ఉద్దేశించి పలువురు నాయకులు మాట్లాడుతూ తెలుగుమాధ్యమాన్ని కొనసాగించాలని, ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్‌కు సంబంధించి ప్రభుత్వ ఉత్తర్వులలో ఉన్న అసంబద్దాలను సవరించాలని, పాత పద్దతిలోనే పదోన్నతులు కల్పించాలని, మున్సిపల్ ఉపాధ్యాయులను ఏకీకృత సర్వీసురూల్స్ పరిధిలోకి తేవాలని, మున్సిపల్ విద్యాశాఖాధికారులు, ఉప విద్యాశాఖాధికారుల పోస్టులను భర్తీచేయాలని పరస్పర, స్పౌజ్ ఆధారిత బదిలీలు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం ఇన్‌ఛార్జి కమీషనర్ జి.రాధాకృష్ణకు వారు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సమాఖ్యనాయకులు సీహెచ్‌వివిఎస్ మూర్తి, జి.వీరహనుమాన్, ఎం.మేరీమాలతి, కేఎస్‌వి సూర్యనారాయణ, వై అప్పారావు, డీ ఏడుకొండలు, ఎస్‌వీ నాయుడు, వి.సుబ్బారావు, కేవివి సత్యనారాయణ, జి.గోవిందు, ఆర్.శ్రీనివాస్, జి.ఈశ్వరరావు, డి.వీరేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజి సౌకర్యం కల్పించండి



కె.గంగవరం: మండల పరిధిలోని ఊడిమూడిలో డ్రైనేజి నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. పంచాయతీ ఏరియాలో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో అవస్థలు పడుతున్నారు. ప్రతీ ఇంటిలో నుంచి వచ్చే వాడకం నీరు ఇంకుడు గుంటల్లోకి మళ్లిస్తున్నారు. ఇంకుడు గుంటల్లో దోమలు చేరుతున్నాయి. దుర్వాసన వస్తున్నాయని వాపోతున్నారు. అన్ని వీధులకు డ్రైనేజీ సౌకర్యం కలిగించాలని ప్రజలు కోరుతున్నారు.

రామచంద్రపురంలో శ్రావణ శోభ



వెంకన్న పూల దుకాణంలో సందడి



జనంతో కిటకిటలాడుతున్న మార్కెట్ వీధి

రామచంద్రపురం: పట్టణంలో శ్రావణ శుక్రవారం సందడి నెలకొంది. స్థానిక మెయిన్‌రోడ్డు వెంబడి రెండుప్రక్కలా పూజా సామగ్రి, పళ్ల దుకాణాలు ఏర్పాటుచేయటంతో రోడ్డంతా కిటకిటలాడుతూ జనంతో నిండిపోయింది. ముఖ్యంగా మార్కెట్‌సెంటర్, రాజగోపాల్ సెంటర్, సూర్యాకాంప్లెక్స్‌ల వద్ద పూజాసామగ్రి పత్రి, పువ్వులు, పలురకాల పళ్ల అమ్మకాల దుకాణాలు ఏర్పాటుచేయడంతో సందడి వాతావరణం నెలకొంది. మహిళలతోసహా ప్రజలంతా పూజాసామగ్రి కొనేందుకు రోడ్డుపై వేసిన దుకాణాలకు రావడంతో కిక్కిరిసిన రోడ్డుతో ట్రాఫిక్ నిలిచిపోయింది. బంగారం షాపులు కొనుగోలుదారులతో నిండిపోయి జోరుగా వ్యాపారం సాగింది. పువ్వులు, పూజాసామగ్రి, అరటిపళ్ళ ధరలు బాగా పెరిగాయి.

మార్కెట్‌లో శ్రావణ సందడి



ద్రాక్షారామ పూల దుకాణం వద్ద మహిళల సందడి

ద్రాక్షారామ: శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతం పురస్కరించుకుని గురువారం ద్రాక్షారామ మార్కెట్ కళకళలాడింది. జ్యూయలరీ షాపులు, పూల దుకాణాలు, పండ్ల దుకాణాలు మహిళలతో కిటకిట లాడాయి. బోసు బొమ్మసెంటర్ నుంచి బస్టాండు, భీమేశ్వరాలయం ఎదుట ప్రధాన రహదారి కిటకిటలాడింది. ద్రాక్షారామ పోలీసులు ట్రాఫిక్ క్రమబద్ధీకరించారు.

సేంద్రీయ వ్యవసాయంపై శిక్షణ



తాడాల రాంబాబును సన్మానిస్తున్న దృశ్యం

కె.గంగవరం: మండల పరిధిలోని కూళ్ల, కె.గంగవరం గ్రామాల్లో గురువారం సేంద్రీయ వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. రామచంద్రపురం ఆత్మ బ్లాక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఏడిఏ రత్నకుమార్, ఆత్మ ఛైర్మన్ అల్లూరి దొరబాబులు పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో సేంద్రీయ వ్యవసాయంపై ర్యాలీ నిర్వహించారు. జీవామృతం, కషాయం వంటి సేంద్రీయ మందుల తయారీ విధానం వివరించారు. కె.గంగవరానికి చెందిన ఆదర్శ ఆభ్యుదయ రైతు తాడాల రామకృష్ణను ఏడిఏ రత్నకుమార్, ఆత్మ ఛైర్మన్ దొరబాబులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏవో సత్యప్రసాద్, ఏఈవో సతీష్, ఎంఈవో ఏ.నాగరాజు, ఉపాధ్యాయులు బ్రహ్మానందం, చిట్టూరి సత్యప్రసాద్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి 10న దళిత క్రైస్తవుల బ్లాక్‌డే



సమావేశంలో క్రైస్తవ సంఘాల ప్రతినిధులు

ద్రాక్షారామ: అఖిల భారత క్రైస్తవ ఫెడరేషన్ ఆధ్వర్యంలో క్రైస్తవుల సమస్యలు పరిష్కారానికి ఈనెల 10న నిర్వహించనున్న బ్లాక్‌డేను విజయవంతం చేయాలని జి.విజయరాజు అన్నారు. గురువారం ద్రాక్షారామలో జాన్‌బెన్ని చర్చిలో ఏఐఈఎఫ్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఏఐసీఎఫ్ అధికార ప్రతినిధి పలివెల జాన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాల్మన్ రాజు, కోశాధికారి టీజీ గ్రేస్‌పాల్ తదితరులు మాట్లాడారు. 10న కాకినాడ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించనున్న బ్లాక్‌డే కార్యక్రమానికి క్రైస్తవ సంఘాలు, సంఘ నాయకులు సహకరించాలని కోరారు. సమావేశంలో రామచంద్రపురం నియోజకవర్గ కన్వీనర్‌గా రెవ వి.జాన్‌బెన్నిను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కాకినాడ పార్లమెంటు ఇన్‌చార్జి రెవ ఎంస్ గిద్యోను, పెద్దాపురం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడు ఎల్.పురుషోత్తందాసు, పి.జాన్‌బాబు, రామచందపురం, ద్రాక్షారామ పరిసర ప్రాంతాలు క్రైస్తవులు పాల్గొన్నారు.

వైద్య శిబిరంలో మోడరన్ విద్యార్థులు

రామచంద్రపురం: మోడరన్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్థానిక స్టీల్‌వెల్‌పేట, వైఎస్ఆర్‌నగర్, శీలంవారి సావరం, రాజబాబునాగర్, అనిశెట్టివారి సావరం, శాంతినగర్‌లో జరిగిన రూబెల్లా వ్యాక్సిన్ శిబిరాల్లో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొని వైద్య సిబ్బందికి సహకరించారు. మోడరన్ అధినేత జీవీ రావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు జి.మాణిక్యం, జి.పద్మావతి, ఏరియా ఆసుపత్రి వైద్యురాలు డా. కోటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.



శిబిరంలో పాల్గొన్న మోడరన్ విద్యార్థులు

బోస్‌కు వైసీపీ నేతల పరామర్శ

కడియం: ఇటీవల సోదరి వియోగం పొందిన మాజీ మంత్రి, వైసీపీ నాయకుడుపిల్లి సుబాష్‌చంద్రబోస్‌ను గురువారం కడియం మండల వైసీపీ నాయకులు పరామర్శించారు. వైసీపీ రాష్ట్ర కార్యదర్శి రావిపాటి రామచంద్రరావు, నరాల గణపతిరావు, బడుగు ప్రశాంతకుమార్, యడ్ల రాజారమేష్, విప్పర్తి ఫణికుమార్, వట్టికూటి అచ్చారావు, మెల్లిమి భాస్కరావు, గవర మోహనరావు తదితరులు సుబాష్‌చంద్రబోస్‌ను పరామర్శించారు.

● సినిమా గైడ్

రామచంద్రపురం

అన్నపూర్ణ	వాసుకి
రాజగోపాల్	పటేల్ సర్
కిషోర్	
సూర్య స్క్రీన్-1	గౌతమ్‌నంద
సూర్య స్క్రీన్-2	ఏజెంట్‌భైరవ

ద్రాక్షారామ

శివరంజని	వాసుకి
శ్రీలక్ష్మి	గౌతమ్‌నంద
సూర్య	డీజే

'పేపకాయల'పై పోలీస్ నిఘా

దివాన్‌చెరువు: భూపాలపట్నం సొసైటీ అధ్యక్షుడు వైసీపీ నాయకుడు పేపకాయల విష్ణుమూర్తిపై పోలీస్‌లు నిఘా ఉంచారు. కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం పాదయాత్ర ప్రకటన నేపథ్యంలో గత వారంలో కొద్ది రోజులపాటు విష్ణుమూర్తికి గృహ నిర్బంధం విధించిన విషయం విధితమే. ఆ తర్వాత దానిని ఉపసంహరించిన పోలీస్‌లు గురువారం నుంచి మళ్లీ పేపకాయల కదలికలపై నిఘా వేసి ఉంచారు. పేపకాయల స్వగ్రామం పుణ్యక్షేత్రంలోని వారి గృహంలోనే పేపకాయల ఉన్నారు. ఈసందర్భంగా పేపకాయల 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ఎక్కడికి వెళ్లినా తాము కూడా వెంట ఉంటామని పోలీసులు చెప్పారని అన్నారు.

దీనావస్థలో వృద్ధురాలు

వృదురాలిని చేర్చుకునేందుకు 'జీవకారుణ్య' నిరాకరణ

రాజానగరం: రాజానగరంలో అనాథగా వదిలిపెట్టిన వృద్ధురాలి పరిస్థితి మరింత దయనీయంగా మారింది. స్థానిక సాయిమందిరం వద్ద దీనావస్థలో పడి ఉన్న వృద్ధురాలిని రాజమహేంద్రవరంలోని జీవకారుణ్య సంఘంలో చేర్పించేందుకు గురువారం రాజానగరం పోలీసులు ప్రయత్నించారు. సదరు వృద్ధురాలిని కుటుంబ సభ్యులు తొలుత జీవకారుణ్య సంఘానికి తీసుకొచ్చారని, నడవలేని స్థితిలో ఉండటంతో చేర్చుకునేందుకు తిరస్కరించినట్లు నిర్వాహకులు పోలీసులకు వివరించినట్లు రాజానగరం పోలీసులు తెలిపారు. దీంతో రాజానగరంలో ఉన్న వృద్ధాశ్రమంలో చేర్పించాలని తాము సూచించడంతో బాబా ఆలయం చెంతన వదిలి ఉంటారని జీవకారుణ్య సంఘం నిర్వాహకులు వివరించినట్లు పోలీసులు వివరించారు.

టీడీపీ బూత్ కమిటీలు ఏర్పాటుపై సమీక్ష


మండల సమావేశానికి హాజరైన నాయకులు

కోరుకొండ: కోరుకొండ మండలంలోని 20గ్రామ పంచాయతీలలో గల బూత్ లెవెల్ కమిటీలను ఏర్పాటు చేయాలని తెలుగుదేశం మండల స్థాయి కమిటీ నిర్ణయించింది. కోరుకొండ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాజమహేంద్రవరం మార్కెట్ కమిటీ ఛైర్మన్ తనకాల నాగేశ్వరరావు అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ మండల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా బూత్ పోలింగ్ బూత్ స్థాయిలో ఒక కన్వీనర్ ప్రతి వందమంది వాటర్లకు ఒక సభ్యుడు చొప్పున నియమించాలని సమావేశం నిర్ణయించింది. ఈసమావేశంలో పార్టీ మండల కన్వీనర్ మింగి లక్ష్మీనారాయణ, మాదబోయిన అప్పారావు, మళ్లా అప్పలనరసారావు, పుద్దా బాపూజీ అన్ని గ్రామాలకు చెందిన తెలుగుదేశంపార్టీ గ్రామస్థాయి అధ్యక్షులు, కార్యదర్శులు, ఎంపీటీసీ సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

సాయిబాబాకు ప్రత్యేక పూజలు


సాయిబాబాకు పూజలు చేస్తున్న దృశ్యం

కోరుకొండ: పవిత్ర శ్రావణమాసం ఏకాదశి గురువారం సందర్భంగా కోరుకొండ మండలం బూరుగుపూడి ద్వారాకా షిరిడీ సాయిబాబా వారికి ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ గురుదేవులు మామిడిపల్లి రామారావు లక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేకపూజలు అభిషేకాలు నిర్వహించారు. భక్తులు సమర్పించిన 108లీటర్లపాలతో సాయిబాబాకు పంచామృతాభిషేకం జరిగింది. అనంతరం సహస్ర తులసీదళ అర్చన, సాయపంచహారతులు, సాయిచాలీసా పారాయణ, సాయిసచరిత్ర ప్రవచనం జరిగాయి. అనంతరం తదుపరి అన్నసమారాధన నిర్వ హించారు. అదేవిధంగా కోరుకొండ పెట్రోల్ బంక్ వద్ద గల షిరిడీసాయిబాబా ఆలయం, శివాలయం రోడ్డులోగల ద్వారాకా సాయి ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగా యి. ఈసందర్భంగా భారీఎత్తున అన్న సమారాధన జరిగింది.


రాజానగరంలో బస్టాండ్ ప్రాంతంలో నెలకొన్న రద్దీ


కళకళలాడుతున్న పండ్లు, పూల దుకాణాలు

మార్కెట్లకు శ్రావణ శోభ

రాజానగరం: శ్రావణ మాసంలో మహిళలు అత్యంత పవిత్రంగా భావించే వరలక్ష్మీ వ్రతాన్ని పురస్కరించుకుని నియోజకవర్గ కేంద్రమైన రాజానగరంలోని ఆర్టీసీ బస్టాండ్, మార్కెట్ ప్రాంతం గురువారం శ్రావణ శోభను సంతరించుకుంది. నిత్యం రద్దీగా ఉండే బస్టాండ్ ప్రాంతంలో పలు రకాల పండ్లు, పూల దుకాణాలు, వివిధ రకాలు పూజా సామగ్రి విక్రయించే చిరువ్యాపారులతో కిటకిటలాడాయి. దీంతో ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో ప్రయాణికులు ఇబ్బందులు పడకతప్పలేదు.

ఆకాశన్నంటిన ధరలు..

వరలక్ష్మీ వ్రతాన్ని ఆసరాగా చేసుకున్న కొంతమంది వ్యాపారులు అమాయక ప్రజలను నిలువునా దోచుకున్నారు. పూల ధరలతోపాటుగా అరటి, యాపిల్ పండ్లు, కొబ్బరికాయలు, మొక్కజొన్న పొత్తుల ధరలను అమాం తంగా పెంచి విక్రయించారు. కలువ పూలతోపాటు తామర పువ్వులను సైతం అధిక ధరలకు విక్రయించారు.

ట్రాఫిక్ చిక్కులు

నిత్యం రద్దీగా ఉండే రాజానగరం ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతం వరలక్ష్మీ వ్రతం పేరుతో మరింత రద్దీగా మారింది. వివిధ రకాలు వ్యాపారులతోపాటు గ్రామీణ ప్రాంతాలు పూజా సామగ్రి కొనుగోలు కోసం వచ్చిన భక్తులుతో కిక్కిరిపోయింది.

గ్రామాలకు శ్రావణ కళ

దివాన్‌చెరువు: శ్రావణ మాసంలో రెండో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం కావడంతో గ్రామాలలో శ్రావణశోభ సంతరించుకున్నాయి. వస్త్ర దుకాణాలు, పండ్ల వ్యాపారాలు కళకళలాడాయి. మహిళలు వ్రతాలు, నోములు మాసంగా శ్రావణమాసాన్ని భావిస్తారు. శ్రావణమాసంలో మంగళవారాలు, శుక్రవారాలు రోజుల్లో అమ్మవారిని పూజించడం ఆనవాయితీ. మరీ ముఖ్యంగా శ్రావణమాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారాన్ని మహిళలు వరలక్ష్మీ వ్రతంగా ఆచరిస్తారు. ఆ రోజు లక్ష్మీదేవిని వివిధ రకాల పండ్లు, పిండి వంటలతోను, బంగారంతో తయారుచేసిన లక్ష్మీ రూపులు, కొత్త చీరలతో అమ్మవారిని పూజించడం ఆనవాయితీ. దీనితో వరలక్ష్మీదేవి వ్రతానికి సంబంధించిన పండ్లు, పూలు, ఇతర పూజా సామగ్రిని సిద్ధం చేసుకోవడంలో మార్కెట్లో గురువారం సందడి కన్పించింది. అయితే వరలక్ష్మీదేవీ వ్రతమాచరించడానికి చామంతి పూలను విధిగా వాడతారు. దీంతో చామంతి పూలకు మంచి గిరాకీ ఏర్పడింది.


చినకొండేపూడి అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్

ఎమ్మార్పీఎస్ రిలే దీక్షలు

సీతానగరం: శీతాకాల సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి ఆమోదింపజేయాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా మంద కృష్ణమాదిగ పిలుపుమేరకు జరుగుతున్న రిలేదీక్షలలో భాగంగా గురువారం చినకొండేపూడి గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మండల ఎమ్మార్పీఎస్ గౌరవ అధ్యక్షుడు చిడిపి బంగారయ్య, చిడిపి స్టాలిX ఆధ్వర్యంలో రిలేదీక్షలు చేపట్టారు. ఈ రిలే దీక్షలలో చిడిపి కృపయ్య, జొన్నకూటి స్వామి, వరిగేటి యేసు, చిడిపి.మాసరయ్య, యాండ్రపాటి వెంకటేశులు, జొన్నకూటి చిన నాగేశ్వరరావు, ముప్పిడి వెంకట్రావు, చిడిపి పోశియ్య తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక నైపుణ్యంతోనే ఉద్యోగ అవకాశాలు

అక్కు ఉపకులపతి ముత్యాలునాయుడు

దివాన్‌చెరువు: ప్రస్తుత ఆధునిక సమాజంలో సాంకేతిక పరిజ్ఞానంతోనే ఉద్యోగవకాశాలు లభిస్తాయని ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయ ఉపకులపతి ఆచార్య ముర్రు ముత్యాలు నాయుడు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ)కి నన్నయ విశ్వవిద్యాలయానికి మధ్య గురువారం అవగాహన ఒప్పందం కుదిరింది. విద్యార్థులకు నేటి తరం ఉద్యోగాలకు కావలసిన సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించడమే ఈ ఎంవోయూ ముఖ్య ఉద్దేశమన్నారు. విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యం చాలా అవసరమన్నారు. ఏపీఎస్ఎస్‌డీసీ విశ్వవిద్యాలయంలో 90ల్యాప్‌టాప్‌లు, 90ట్యాబ్‌లు, 6 ఎల్ఈడీ టీవీలు, రెండు సోలార్ సిస్టమ్‌లు ఏర్పాటుచేశారన్నారు. వీటి ద్వారా విశ్వ విద్యాలయంలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటుచేసి విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యాలపై శిక్షణ తరగతులు నిర్వహిస్తారని తెలిపారు. యువతలో నైపుణ్యాభివృద్ధి పెంచేందుకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు వ్యయపరిచి అనేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు. యువత వాటిని సద్వినియోగం చేసుకుని మెరుగైన సమాజంలోని పయనించాలని సూచించారు. విశ్వ విద్యాలయంలో జరిగే ఈ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు ద్వారా యువతలో సాంకేతిక నైపుణ్యాలను పెంచడంతోపాటు భవిష్యత్‌లో అనేక ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయన్నారు. వీటితోపాటు ఆయా సంస్థలు ద్వారా విశ్వ విద్యాలయంలో జాబ్‌మేళాలు ఏర్పాటుచేసి విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రయత్నిస్తామని ఉపకులపతి ముత్యాలు నాయుడు తెలిపారు. ఈకార్యక్రమంలో ఏపీఎస్ ఎస్‌డీసీ ఉభయ గోదావరి జిల్లాల మేనేజర్ ఎ.కృష్ణారెడ్డి ననయ్య విశ్వవిద్యాలయం ఇన్‌చార్జి రిజిస్ట్రార్ డాక్టర్ టి.మురళీధర్, ప్లేస్‌మెంట్ అధికారి డాక్టర్ బి.జగన్మోహనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ఎంవోయూ పత్రాలను అందుకుంటున్న ఇన్‌చార్జి రిజిస్ట్రారు మురళీధర్

దివ్య కళాశాలలో ఫ్రెషర్స్ డే



వేదికపై కొలువుదీరిన టీడీపీ నాయకులు

రాజానగరం: రాజానగరంలోని దివ్య జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డేను స్థానిక శ్రీరాజా కాండ్రేగుల జోగి జగన్నాథరావు బహుద్దూర్ పంతులు అన్నదాన సత్రంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల డైరెక్టర్ బర్ల విజయ్ మాట్లాడుతూ విద్యారంగంలో సంతరించుకుంటున్న మార్పులకు అనుగుణంగా తమ కళాశాలలో విద్యాబోధన సాగిస్తున్నామన్నారు. విద్యార్థులకు మెరుగైన ఫలితాలు సాధించేందుకు అహర్నిశలు కృషిచేస్తున్నామన్నారు. రాజమహేంద్రవరం ఎయిర్ పోర్టు అడ్వైజరీ కమిటీ సభ్యులు మోది సత్తిబాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు సూరపురెడ్డి నారాయణస్వామి, నూనె వెంకన్న, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ సభ్యులు తోటకూర నాగేశ్వరరావు, జిల్లా సాంఘిక సంక్షేమశాఖ ఆఫీసర్ కాదా వెంకటరమణ, జన్మభూమి కమిటీ సభ్యులు దొండపాటి లాజర్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

పాఠశాల వార్షికోత్సవంలో భాగంగా చిన్నారులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. చిన్నారులు వివిధ వేషధారణలు, నృత్య ప్రదర్శనలు, గీతాలాపనలు మంత్రముగ్ధులను చేశాయి.

ప్రజాస్వామ్య వ్యవస్థపై విద్యార్థులకు అవగాహన


ఓటు వేసేందుకు వరుసలో నిలుచున్న విద్యార్థులు

దివాన్‌చెరువు: ప్రజాస్వామ్య వ్యవస్థ, ఎన్నికల విధానం గురించి విద్యార్థులకు అవగాహన పరిచే విధంగా పాఠశాలలో విద్యార్థులకు ఎన్నికలు నిర్వహించామని దివాన్‌చెరువు గ్రామంలోని శ్రీచైతన్య టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ బీకేవీ రాజు తెలిపారు. దివాన్‌చెరువు గ్రామం నుంచి శ్రీరామ్‌పురం వెళ్లే మార్గంలో గల శ్రీచైతన్య టెక్నో పాఠశాలలో పోస్ విధానంలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు తమ నాయకులను రహస్య బ్యాలెట్ విధానం గురువారం ఎన్నుకున్నారు. సాధారణ ఎన్నికలో పోలింగ్ కేంద్రంలో అనుసరించే పద్ధతులను పాఠశాల ఎన్నికలలో కూడా అనుసరించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఓటేశారు. పాఠశాల ఉపాధ్యాయులు కూడా ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

నేడు కుంకుమ పూజలు

దివాన్‌చెరువు: శ్రావణ మాసంలో రెండో శుక్రవారం సందర్భంగా ఆగమాశ్రమంలో అమ్మవార్లకు ప్రత్యేక కుం కుమ పూజలు జరుగుతాయని ఆలయ అర్చకులు ఆర్.శ్రీనివాసాచార్యులు తెలిపారు. గురువారం విలేఖర్లతో ఆయన మాట్లాడుతూ ఆలయ ప్రాంగణంలో గల లక్ష్మీదేవికి, కాశీ విశాలాక్షి, గాయత్రీ దేవి అమ్మవార్లకు వేదమం త్రాలతో కుంకుమార్చనలు, అభిషేకాలు,అనంతరం అలం కరణ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

'ఇన్ స్పైర్'కు ముగ్గురి ఎంపిక

మండపేట: కేంద్రప్రభుత్వం ఇచ్చే ఇన్ స్పైర్ స్కాలర్ షిప్‌లకు మండపేటలోని విద్యావికాస్ కాలేజీలో ఇంటర్ లోమంచి మార్కులు సాధించిన ముగ్గురు ఎంపికయ్యార ని ప్రిన్సిపాల్ కె.వి.సత్యనారాయణ తెలిపారు. ఇంటర్‌లో ఇప్పు గంటి లక్ష్మణరాజు ఎంపీసీలో 988 మార్కులు, బేతా రాజశేఖర్ 985, సుంకర నాగేంద్రకుమార్ 986 సాధించారు. ఏటా ఒక్కో విద్యార్థికి రూ.80వేలు వంతున ఐదేళ్ల పాటు ఉపకారవేతనాన్ని అందించనున్నారు. ఆ విద్యార్థులను ప్రిన్సిపాల్‌తోపాటు అధ్యాపకులు, విద్యా ర్థులు అభినందించారు.

రెండు కోట్ల చేప పిల్లలను పెంచుతాం

జిల్లా మత్స్యశాఖ సహాయ సంచాలకుడు కోటేశ్వరరావు



ఏలేరు రిజర్వాయర్‌లో చేప పిల్లలు విడిచిపెడుతున్న జిల్లా, మండల మత్స్యశాఖాధికారులు

ఏలేశ్వరం: జిల్లాలో ఈ ఏడాది 22 మత్స్యకార సహకార కో ఆపరేటివ్ సొసైటీల ద్వారా నీటి వనరుల్లో 2కోట్ల చేప పిల్లలను పెంచి మత్స్యసంపదను అభివృద్ధి చేసేలా చర్యలు చేపట్టామని జిల్లా మత్స్యశాఖ సహాయ సంచాలకులు పి.కోటేశ్వరరావు తెలి పారు. గురువారం ఆయన పలువురు మత్స్యశాఖాధికారులతో కలిసి ఏలేరు రిజర్వా యర్‌ను సందర్శించారు. కోఆపరేటివ్ సొసై టీలకు చెందిన మత్స్యకారులు కేజ్ కల్చర్ విధానంలో చేపడుతున్న చేపపిల్లల పెం పకం, ఉత్పత్తి కేంద్రాలను పరిశీలించారు. కేజ్ కల్చర్ కేంద్రంలో పెంపకం నిమిత్తం మత్స్య కారులకు 4 లక్షలు చేప పిల్లలు పంపిణీ చేసి ప్రాజెక్టు నీటిలో విడిచిపెట్టారు. అనంతరం మత్స్యసంపద అభివృద్ధికి ప్రభుత్వం అం దిస్తున్న ప్రోత్సాహం, పథకాలు, రాయితీలపై మత్స్యకారులకు అవగాహన కల్పిం చారు. జిల్లాలో ఏలేరు, ధవళేశ్వరం గోదావరి, ఆనకట్టలతోపాటు గ్రామాల్లో ఉన్న నీటివనరు ల ద్వారా చేపపిల్లల పెంపకం చేపట్టి మత్స్యకారులకు ఆర్థికంగా ఉపాధి కల్పించే చర్యలు చేపట్టామన్నారు. దీనిలో భాగంగా చేపనారు ఉచితంగా అందించి ప్రోత్సహిస్తు న్నామన్నారు. లైసెన్సు పొందిన మత్స్యకారుల తోపాటు కోఆపరేటివ్ సొసైటీల ద్వారా రెం డు పద్ధతుల్లో మత్స్యసంప ద అభివృద్ధికి చర్య లు చేపడుతున్నామన్నారు. ఏలేరు రిజర్వా యర్‌లోనే రూ.కోటితో కేజ్ కల్చర్ విధానంలో చేప పిల్లల పెంపకాన్ని చేపట్టామన్నారు. కార్యక్రమంలో రామకృష్ణ, ఎ.సునీత, శ్రీని వాసరావు, పి.సత్యనారాయణ, పి.రమణ, మత్స్యకార సహకార సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఉపరాష్ట్రపతి అభ్యర్థిని కలిసిన ఎంపీ తోట

కిర్లంపూడి: టీడీపీ ఫ్లోర్‌లీడర్, కాకినాడ ఎంపీ తోట నరసింహం గురువారం ఉపరాష్ట్రపతి అభ్యర్థి వెంకయ్యనాయుడిని ఢిల్లీలో కలిసి మద్దతు తెలిపారు. దేశానికి అత్యున్నత సేవ చేసేందుకు ఉప రాష్ట్రపతి గా వెంకయ్యనాయుడిని ఎన్నిక చేయడం హర్షణీయమని ఎంపీ నరసింహం కొనియా డారు. ఈ విషయాన్ని టీడీపీ నాయకులు స్థానిక విలేకరులకు వివరించారు.

ఇష్టారాజ్యం!

నిర్లక్ష్యం నీడలో బాలికల వసతి గృహం

పట్టించుకోని అధికారులు

రాజానగరం: నియోజకవర్గ కేంద్రమైన రాజానగరంలోని ప్రభుత్వ వెనుకబడిన తరగతుల బాలికల వసతి గృహంపై నిర్లక్ష్యం నీడలు అలుముకున్నాయి. వసతి గృహం వార్డెన్ సక్ర మంగా విధులకు హాజరుకాకపోవడంతో విద్యార్థినులు ఆడిందే ఆట పాడిందే పాటగా సాగిపోతోంది. గ్రామంలోని ప్రభుత్వ కార్యాలయాలు సముదాయంలో కొనసాగుతున్న బాలికల వస తిగృహంలో మూడు నుంచి పదో తరగతి వరకు 28మంది విద్యార్థినులు విద్యనభ్యసిస్తున్నారు. ఈనేపథ్యంలో బుధవారం ఉదయం వర్షం పడుతున్న సమయంలో స్థానిక హైస్కూల్‌కు వెళ్లిన వారిలో ఏడుగురు విద్యార్థులు 24గంటలు గడిచినా వసతిగృహానికి తిరిగిరాలేదు. అయినప్పటికీ వసతి గృహ వార్డె న్‌గానీ, ఇతర సిబ్బందిగానీ ఏమాత్రం పట్టించుకోకుండా విష యాన్ని గోప్యంగా ఉంచారు. ఇదేసమయంలో బుధవారం మధ్యాహ్నం వసతి గృహంలో ఉంటున్న తన కుమార్తెను చూసుకునేందుకు వసతిగృహానికి చేరుకుంది. తమ కుమార్తె గురించి అడగ్గా హైస్కూల్‌కు వెళ్లిందని వసతిగృహ సిబ్బంది బదులివ్వడంతో ఆమె హైస్కూల్‌కు వెళ్లి చూడగా సదరు విద్యార్థిని వసతి గృహానికి రాలేదని అక్కడ ఉపాధ్యాయులు బదులు చెప్పడంతో ఆందోళన చెందిన విద్యార్థిని తల్లి తిరిగి వసతి గృహానికి చేరుకుని సిబ్బందిని నిలదీయగా అసలు విషయం బయటపడింది. వసతిగృహంలోని ఒకవిద్యార్థిని స్వల్ప అనారోగ్యంతో బాధపడుతుండ టంతో ఇంటికి వెళ్లిందని, స్నేహితురాలిని చూసేం దుకు మిగిలిన ఏడుగురు వెళ్లినట్టు గుర్తించారు. దీంతో ఆ విద్యార్థులకు ఫోన్ చేయడంతో వారిలో ఇద్దరు తిరిగి రాగా, మిగిలిన ఐదుగురు విద్యార్థినులు గురువారం ఉదయం పది గంటలైనా వసతి గృహానికి చేరుకోలేదు. దీంతో విషయం తెలుసుకున్న రాజానగరం ఎస్ఐ జగన్మోహన్ తన సిబ్బందితో వసతి గృహానికి చేరుకుని విద్యార్థినులను విచారించగా వారి నుంచి పొంతన లేని సమాధానాలు రావడంతో సిబ్బంది బాధ్యతారాహిత్యం వల్లే విద్యార్థినులు వసతి గృహం నుంచి బయటకు వెళ్లినట్లుగా నిర్ధారించుకున్నారు. రాజమహేంద్ర వరంలో ఉన్న ఐదుగురు విద్యార్థి నులను ఎస్ఐ జగన్మోహన్ వసతి గృహానికి చేర్చారు. విష యం తెలుసుకున్న ఐసీడీఎస్ బ్యూవో నాగలక్ష్మి విద్యార్థినులను విచారించగా తన స్నేహితు రాలిని చూసేందుకు వెళ్లినట్లుగా చెప్పారని బదులిచ్చారు.



భవిత కేంద్రంలో ఇద్దరు పిల్లలు మాత్రమే ఉన్న దృశ్యం



రంగులు దిద్దుకున్న భవిత కేంద్ర ఏర్పాటుచేసిన భవనం

భవిత ఉపకేంద్రం భవిష్యత్తు ప్రశ్నార్థకం

- ఇద్దరే పిల్లలు ● ఇద్దరు కార్యకర్తలు
- ఒక ఆయా ● అధికారులు ప్రజాప్రతినిధులు ముందడుగు వేసినా ప్రయోజనం ఏది?
- 13మంది పిల్లల నమోదు హాజరు మాత్రం ఇద్దరే

సీతానగరం: సీతానగరం మండల కేంద్రంలో ఉన్న భవిత ఉపకేంద్రం (ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల వనరుల కేంద్ర) భవిష్యత్తు ప్రశ్నార్థకంగానే ఉంది. మొన్నటివరకు రఘుదేవపురం శివారు రాపాక గ్రామంలోని ప్రాథమిక పాఠ శాలలో రాపాక గ్రామానికి చెందిన 13మంది పిల్లలతో ఉండే కేంద్రాన్ని అధికారులు మండల కేంద్రమైన సీతానగరం గ్రామంలోని పంచాయతీ పాఠశాల వద్దనున్న గదిలోకి మార్చారు. ఇక్కడకు మార్చడంతో ఆ కొద్దిమంది పిల్లలను ఇక్కడకు(సీతానగరం) పంపడానికి తల్లిదండ్రులు నిరాకరించ డంతో వారికి రిక్షాలు ఏర్పాటుచేసి ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి పిల్లలనువచ్చే ఏర్పాటుచేసినా పిల్లలు అంతంత మాత్రంగానే వస్తున్నారు. గురువారం ఇద్దరు పిల్లలు మాత్రమే ఉన్నారు. ఈ కేంద్రానికి ఇప్పటి వరకు శైలజ అనే ఒక కార్యకర్త మాత్రమే ఉండగా ప్రస్తుతం విశ్వేశ్వరి అనే మరొక కార్యకర్తను నియమించారు. ఒక ఆయా ఉన్నారు. ఈ భవనానికి అధికారులు ప్రజాప్రతిని ధులు చేతులు కలిపి భవనాన్ని మరమ్మతులు చేశారు. ఎంపీడీవో దబ్బాడ శ్రీనివాసరావు, ఎంపీపీ చిట్టూరి శారద, జడ్పీటీసీ కాండ్రు త్రివేణిలు కలసి సున్నాలు, రంగులువేసి సుందరంగా తీర్చిదిద్దారు. కానీ కేంద్రం మనుగడకు అవసర మైన పత్యేక అవసరాలు కలిగిన పిల్లలు మాత్రం లేరు. దీంతో కేంద్ర భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది.

గంజాయి కేసులో ఇద్దరికి పదేళ్ల జైలు, రూ.లక్ష జరిమానా

మారేడుమిల్లి: ఏజెన్సీ ఎగువ ప్రాంతం నుంచి ఇతర రాష్ట్రాలకు గంజాయి అక్రమ రవాణాకు పాల్పడిన ఇద్దరికి పదేళ్ల జైలు శిక్ష, రూ. లక్ష జరిమానా విధిస్తూ రాజమహేంద్రవరం మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఎ.వి.రవీంద్రబాబు తీర్పునిచ్చారు. 2016 జనవరి 25న మారేడుమిల్లి గ్రామ శివారులో అప్పటి ఇన్ చార్జి సీఐ గీతారామకృష్ణ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహి స్తున్నారు. వాహనంలో 80 కిలోల గంజాయిని తరలిస్తున్న వరం గల్ జిల్లా నర్సాపేటకు చెందిన అజ్మీర వీరన్న, నెల్లూరి రాంబాబు లను అరెస్టు చేసి కోర్టుకు తరలించారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.శేషయ్య వాదించగా నేర నిరూపణ కావడంతో న్యాయమూర్తి రవీంద్రబాబు నిందితులకు గురువారం శిక్షను ఖరారు చేస్తూ తీర్పును వెల్లడించినట్టు మారేడుమిల్లి ఎస్ఐ తులసీరామ్ తెలిపారు.

'ఎమ్మెల్యే నెహ్రూను విమర్శించేస్థాయి లేదు'

గోకవరం: వైసీపీ జగ్గంపేట నియోజకవర్గ కోఆర్డినే టర్ ముత్యాల శ్రీనివాస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయ డానికి ముందు మండలంలోని ఏదైనాపంచాయతీ వార్డు మెంబరుగా పోటీచేసి గెలిస్తే తమ సత్తా తెలిసిపోతుం దని టీడీపీ నాయకులు సవాల్ విసిరారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ వైసీపీలో నెగ్గి టీడీపీలో పదవులు అను భవిస్తున్నారంటూ శ్రీనువాస్ విమర్శించడాన్ని వారు ఖం డించారు. గోకవరంలో గురువారం పలువురు నాయకు లు మాట్లాడుతూ వైసీపీ రాజకీయ సలహాదారు ప్రశాం త్ కిశోర్ నియోజకవర్గంలో చేసిన సర్వేలో ముత్యాలకు టికెట్ ఇస్తే గెలవడం కష్టమని తేల్చినట్టు ఆ పార్టీ నాయకులే బహిరంగంగా చెప్పుకున్నారన్నారు. ఆయనకు మతిభ్రమించి నెహ్రూపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నా రని ఆరోపించారు. వైసీపీ అధినేత జగన్‌తో కలిసి ప్రయాణించేప్పే నియోజకవర్గ ప్రజలకు న్యాయం చేయ లేమనే నెహ్రూ సీఎం భరోసాతో టీడీపీలోకి చేరారన్నారు.

'బదిలీ ఉపాధ్యాయులను విడుదల చేయాలి'

దివాన్‌చెరువు: బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే వారి పూర్వ స్థానాల నుంచి విడుదలచేసి కొత్త పాఠశాలలో చేరేందుకు అవకాశం కల్పించాలని ఎస్‌టీ యూ జిల్లా అధ్యక్షుడు పి.సుబ్బరాజు, ప్రధాన కార్యదర్శి కేవీ శేఖర్ కోరారు. గురువారం వారు విలేకర్లతో మాట్లా డుతూ దీని వల్ల పాఠశాలలు తీవ్రంగా నష్టపోతాయన్నా రు. ఇప్పటికే విద్యా సంవత్సరంలో రెండు నెలలు నష్టం జరిగిందని, ఇప్పటికైనా ఉపాధ్యాయులు కోరుకున్న పాఠ శాలలకు పంపిస్తే బోధనలో నిమగ్నమవుతారని చెప్పారు. ముందు ఉపాధ్యాయులందరినీ రిలీవ్ చేసి ఎవైనా పాఠశా లలో ఉపాధ్యాయుల సంఖ్య తక్కువగా ఉంటే సమీప పాఠశాల నుంచి పని సర్దుబాటు ద్వారా బదిలీ చేయవచ్చు న్నారు. సుమారు రెండు నెలలు విద్యా సంవత్సరం నష్ట పరచి బదిలీలు పూర్తిచేసినా అధిక సంఖ్యలో ఉపాధ్యా యులు కొత్త పాఠశాలలకు వెళ్ల లేకపోతున్నారన్నారు. దీని వల్ల రెండు పాఠశాలల్లో విద్యాభివృద్ధి కుంటుపడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. జూలై 29 నాటికే స్కూలు అసి స్టెంట్ బదిలీలు పూర్తిఅయినా, నేటికీ కొందరు ఉపాధ్యా యులకు ఉత్తర్వులు జారీ కాబడలేదన్నారు. ప్రతి చిన్న విషయానికి విద్యాశాఖ డైరెక్టర్ నుంచే నియంత్రించడం, డీఈవోలను కేవలం ఆజ్ఞలు పాటించేందుకే పరిమితం చేయడం వల్ల, అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయ న్నారు. కిందిస్థాయి సమస్యలు పరిష్కారంలో డీఈవోలకు నిర్ణయాధికారం ఇస్తే పలు సమస్యలు పరిష్కారమవుతా యన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. మొత్తం బదిలీల ప్రక్రియ ఆగస్టు మొదటి వారానికైనా పూర్తి చేసి విద్యాభివృ ద్ధిపై దృష్టి పెట్టాలని వారు కోరారు. విద్యార్థులు ఎక్కువగా ఉన్న పాఠశాలకు పని సర్దుబాటు ద్వారా వెంటనే ఉపా ధ్యాయులను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎస్‌టీ యూ నాయకులు పీవీవీ భీమేశ్వరరావు, ఎస్‌జే త్రినాథ్ బాబు, వెంకటరెడ్డి తదితరులు ఈసమావేశంలో పాల్గొన్నారు.

ముగిసిన మావోయిస్టు వారోత్సవాలు

చింతూరు: మావోయిస్టు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు గురువారంతో ముగిశాయి. జూలై 28 నుంచి ఆగస్టు మూడు వరకు మావోయిస్టు అమరవీరుల సం స్మరణ సభలు జరుపుకుందామంటూ మావోయిస్టులు పలు ప్రదేశాల్లో కరపత్రాలతో పిలుపునిచ్చారు. పోలీసులు అప్రమత్తమయ్యారు. విలీన మండలాల్లో పోలీసులు వారోత్సవాలు ప్రారంభమైన నాటి నుంచి వాహన తనిఖీ లు ముమ్మరంచేశారు. మావోయిస్టులు ఎటువంటి విధ్వం సకర సంఘట నలకు పాల్పడలేదు. వాస్తవానికి ఈఏడాది ఫిబ్రవరి 26 రాత్రి చింతూరు మండలం కొత్తూరు పరిసర ప్రాంతంలోని విజయవాడ-జగదల్‌పూర్ జాతీయ రహ దారిపై భారీఎత్తున మందుపాతర అమర్చేందుకు మావోయిస్టులు రంగం సిద్ధం చేసుకున్నారు. పోలీసులు ఇన్‌ఫార్మర్లుగా వ్యవహరిస్తున్నారని చింతూరు మండలం లోని పలువురిని మావోయిస్టులు హత్య చేశారు. అప్పటి వరకు ఏడుగురాళ్లపల్లి-మల్లెంపేట రహదారికే మందు పాతర్లను అమర్చే విషయంలో పరిమితమైన మావోయి స్టులు ఓ అడుగు ముందుకేసి చింతూరు - భద్రాచలం మధ్య (విజయవాడ-జగదల్‌పూర్ జాతీయ రహదారి) ఫిబ్రవరి 26 రాత్రి మావోయిస్టుదళ నాయ కుడైన కాక కన్నయ్య నేతృత్వంలో మందుపాతర అమర్చే ప్రయత్నం చేయడం కాగా ఆ పాతర అకస్మాత్తుగా పేలి ఒక మావోయిస్టు అక్కడికక్కడే మృతి చెంద డంతోపాటు కాక కన్నయ్య తీవ్రగాయాలై పాలవడం తెల్సిందే. విషయం తెలుసుకున్న పోలీసులు మావోయిస్టు మృత దేహంతో పాటు తీవ్రంగా గాయపడిన కాక కన్నయ్యను అదుపులోకి తీసుకుని చికిత్స చేయించారు.

వారం క్రితం తిరిగి మావోయిస్టు అమర వీరుల సంస్మరణ సభల నిర్వహణ నేపథ్యంలో చింతూరు మండలంలో ఉనికి చాటుకున్నారు.

● సినిమా గైడ్

సీతానగరం:	
గీతా బాలాజీ :	గౌతమ్‌నంద
రామదుర్గ	: నిన్నుకోరి
కోరుకొండ:	
రామకృష్ణ	: శమంతకమణి

ఇద్దరు మందుబాబులకు జైలు

రాజమహేంద్రవరం సిటీ: మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ఇద్దరికి జైలు శిక్ష విధించారు. ట్రాఫిక్ డీఎస్పీ వైవీ రమణకుమార్ ఆధ్వర్యంలో సీఐలు చింతా సూరిబాబు, బాజిలాల్ సిబ్బంది కలిసి నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 11మంది మందుబాబులను అదుపులోకి తీసుకున్నారు. వీరిని కోర్టులో హాజరుపర్చగా రాజమహేంద్రవరం ఫస్ట్ స్పెషల్ సెకండ్‌క్లాస్ మేజిస్ట్రేట్ గరిమళ్ల నర్సింహారావు నిందితుల్లో 8మందికి ఒక్కొక్కరికి రూ.2వేలచొప్పున జరిమానా విధించారు. ఒకరికి రూ.500 విధించారు. మద్యంతాగి వాహనాలు నడుపుతున్న క్వారీ సెంటరుకు చెందిన ఆటోడ్రైవర్ కలుపాక సురేష్‌కు ఐదు రోజులు జైలుశిక్ష, రూ.వెయ్యి జరిమానా, వెస్టుబెంగాల్‌కు చెందిన లారీడ్రైవర్ బిపాల్ చక్రబర్తికి వారంరోజులు జైలుశిక్ష రూ.వెయ్యి జరిమానా విధించారు.

● మినీ ఇంటర్వ్యూ



లేపాక్షిలో ఏటా రూ.2 కోట్ల అమ్మకాలు

షేక్ సిరాజుద్దీన్, లేపాక్షి హస్తకళల అభివృద్ధి సంస్థ మేనేజర్

ప్రశ్న: లేపాక్షి లక్ష్యం ఏమిటి ?

చేనేత, హస్తకళాకారుల సంక్షేమం, అభివృద్ధికోసం లేపాక్షి హస్తకళల అభివృద్ధి సంస్థ పనిచేస్తోంది. ఏటా రూ.2కోట్ల మేర హస్త, చేనేత వస్తువుల విక్రయాలు జరుగుతున్నాయి. అన్నిరకాల చేనేత,హస్తకళా వస్తువులు లేపాక్షిలో దొరుకుతాయి. ఏటా నాలుగు ఎగ్జిబిషన్లు, మూడు ప్రత్యక్ష తయారీ, విక్రయ ప్రదర్శనలు, ఒక క్రాఫ్ట్ బజార్ నిర్వహిస్తుంటాం. దేశంలోని ఒడిస్సా, కోల్‌కత్తా, ఢిల్లీ, హైదరాబాద్, గుజరాత్ వంటి వివిధ రాష్ట్రాల నుంచి కళాకారులు వచ్చి ఇక్కడి ఎగ్జిబిషన్లలో తమ ఉత్పత్తులు ప్రదర్శన, అమ్మకాలు చేస్తుంటారు.

ప్రశ్న: కళలు అంతరించిపోకుండా ఏం చర్యలు తీసుకుంటున్నారు ?

ఇటీవలి కాలంలో చేనేత, హస్తకళలను పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నాం. కళాకారులకు శిక్షణపై ప్రత్యేక దృష్టిపెట్టాం. రాకోటలో వెదురుతోను, సీతపల్లి, చినభీంపల్లి, తిరుమలాయపాలెంల్లో తాటిఆకులతోను, రాజమహేంద్రవరంలో పాలపిట్టలు, కొత్తపేటలో క్వాయర్ ఉత్పత్తుల తయారీపై హస్త కళాకారులకు శిక్షణ ఇచ్చాం.

ప్రశ్న: విస్తరించే ఆలోచన చేస్తున్నారా ?

ప్రస్తుతం రాజమహేంద్రవరం,కాకినాడల్లో బ్రాంచిలు ఉన్నాయి. త్వరలో ఇక్కడి లేపాక్షిపై అంతస్తుకు ఎక్స్‌టెన్షన్ చేస్తున్నాం. మధురపూడి ఎయిర్‌పోర్టులో స్టాల్ పెట్టుకోడానికి అనుమతికోరాం. సూత్రప్రాయంగా అంగీకారం వచ్చినా అధికారికంగా ఉత్తర్వులు రాలేదు. అందినవెంటనే ఎయిర్‌పోర్టులోనూ స్టాల్ ఏర్పాటు చేస్తాం.

● రాజమహేంద్రవరం అర్బన్

● సినిమా గైడ్

అశోక	బాహుబలి-2
స్వామి	ఇదేం దెయ్యం
గీతా అప్సర	నక్షత్రం
కుమారి	ఫిదా
నాగదేవి	వశం
శ్రీ శివజ్యోతి	బుడ్డారెడ్డిపల్లి బ్రేకింగ్ న్యూస్
రంభ	గౌతమ్‌నంద
ఊర్వశి	నిన్నుకోరి
మేనక	జబ్ హారి మెట్ సేజల్
అనూశ్రీ(సాయికృష్ణ)	దర్శకుడు
సూర్యప్యాలెస్	దర్శకుడు
సూర్యమినీ	జబ్ హారి మెట్ సేజల్
శ్యామల	నక్షత్రం
రాజా	నక్షత్రం

బీసీ వసతిగృహాల నిర్మాణాలకు రూ.5.68కోట్లు



మంత్రి అచ్చెన్నాయుడికి వినతిపత్రం ఇస్తున్న బీసీ ప్రజా సంక్షేమ సంఘం

రాజమహేంద్రవరం సిటీ: నగరంలో బీసీ వసతిగృహాల నిర్మాణాలకు మంత్రి అచ్చెన్నాయుడు రూ.5కోట్ల68లక్షలను మంజూరు చేశారని బీసీ ప్రజా సంక్షేమ సంఘం నగర అధ్యక్షుడు మేరపురెడ్డి రామకృష్ణ, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మహ్మద్ కాశీమ్ తెలిపారు. రాజమహేంద్రవరంలో ప్రైవేట్ వసతిగృహాల్లో ఉంటూ బీసీ విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను తమ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు దృష్టికి తీసుకువెళ్లామని, ఆయన పరిశీలించి మంత్రి అచ్చెన్నాయుడు వద్దకు తమను తీసుకువెళ్లి సమస్యను వివరించారని తెలిపారు. దీనిపై స్పందించిన మంత్రి బీసీ వెల్ఫేర్ కమిషనర్ హర్షవర్ధన్‌కు ఫోన్ చేసి ఎస్టిమేట్‌లు సిద్ధం చేసి నగరంలో నూతన వసతిగృహాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేశారని తెలిపారు. వై.జంక్షన్‌లో రూ.1.22కోట్లతో నిర్మించిన ప్రీమెట్రిక్ బాలుర వసతిగృహాన్ని ప్రారంభించడానికి, రూ.5.68కోట్లతో నిర్మించే నూతన గృహాల శంకుస్థాపనలకు త్వరలోనే మంత్రి వస్తానని చెప్పారన్నారు. మంత్రిని కలిసిన వారిలో బీసీ ఉద్యోగుల సంఘం జేఏసీ అధ్యక్షులు పిచ్చుక అనిల్ కుమార్, విభజన విభాగం ఉపాధ్యక్షుడు మధువరప్రసాద్, అధికారులు డీడీ చినబాబు, ఏఈ జయశంకర్ ఉన్నారు.

వేర్వేరు ఘటనల్లో నలుగురికి గాయాలు

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరంలో వేర్వేరు ఘటనల్లో నలుగురు గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. బొమ్మూరుకు చెందిన బి.శ్యామలరావు అనే ఆటోడ్రైవర్ తన ఆటోలో మోరంపూడి వస్తుండగా చేపల మార్కెట్ వద్ద ఇద్దరు మహిళలు ఆటో ఆపి ఎక్కి కుర్చున్నారు. ఇంతలో అక్కడికి సమీపంలో ఉన్న ఆటో స్టాండ్ డ్రైవర్లు వచ్చి తమ స్టాండ్‌లో ప్రయాణికులకు నువ్వెలా ఎక్కించుకుంటావంటూ శ్యామలరావుతో ఘర్షణకు దిగి కర్రలతో దాడి చేశారు. సీతంపేట మాతృశ్రీకళాశాల బస్సులో డ్రైవరుగా పనిచేస్తున్న కంది కట్ల వెంకటేష్ అనే వ్యక్తిని అదేప్రాంతానికి చెందిన కామేష్, గణపతులు దాడి చేసి గాయపర్చారు. స్థానిక క్వారీ సెంటర్‌లో నవీన్ బార్‌వద్ద కె.శ్రీను, శామ్యూల్‌లను ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు బీరు సీసాలతో దాడి చేసి గాయపర్చారు. ఆయా ఘటనల్లో గాయపడిన వారిని స్థానికులు చికిత్స నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు బొమ్మూరు, త్రీటౌన్‌పోలీస్‌స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి.

10న విద్యాసంస్థల బంద్: ఏఐఎస్ఎఫ్



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

రాజమహేంద్రవరం సిటీ: విద్యారంగంలోని సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 10వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు గంటా జాన్ ప్రకాష్, ఎం.జాకీషరీఫ్ పిలుపునిచ్చారు. స్థానిక అంబల్ల సూర్యారావు భవన్‌లో రాష్ట్ర బంద్‌కు సంబంధించిన కరపత్రాలను ఆ సంఘం రాష్ట్ర మాజీ కార్యదర్శి నక్కా కిషోర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను, వసతిగృహాలను చంద్రబాబు ప్రభుత్వ క్రమంగా ఎత్తివేస్తోందని విమర్శించారు. దీనివల్ల పేద, బడుగు, బలహీనవర్గాల పిల్లలు చదువుకు దూరమవుతారన్నారు. విద్యాసంస్థల్లో ఖాళీలను భర్తీ చేయాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్ బకాయిలను విడుదల చేయాలని, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీలను అరికట్టాలని డిమాండ్ చేస్తూ బంద్ నిర్వహిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో జాన్ లోవరాజు, పిల్లి రాజు, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

బదిలీల తీరుపై ఆవేదన చెందుతున్న ఉపాధ్యాయులు

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా కార్యదర్శి చొప్పా శ్రీనివాసరావు

దేవిచౌక్: ఇటీవల జరిగిన బదిలీల్లో ఉపాధ్యాయులు నష్టపోవడమేకాకుండా తీవ్ర ఆవేదన చెందుతున్నారని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా కార్యదర్శి చొప్పా శ్రీనివాసరావు తెలిపారు. భవిష్యత్‌లో జరిగే బదిలీల్లో లోపాలు సరిచేయాల్సి ఉందన్నారు. తప్పనిసరి బదిలీల విషయంలో గరిష్ఠంగా ఐదేళ్ల సర్వీసు పెట్టాలన్నారు. ప్రాధాన్యవర్గంలో ఉంచిన 40శాతం అంగవైకల్యం విషయంలో మెడికల్ సర్టిఫికెట్లు ఎంతవరకు నిజమైనవో తెలియడం కష్టంగా మారిందన్నారు. వీటిని స్టేట్ మెడికల్ బోర్డుకు పంపి నిజనిర్ధారణ జరిపించాలన్నారు. భార్యాభర్తల వర్గంలో బదిలీలు సక్రమంగా జరగలేదన్నారు. ఇది దుర్వినియోగమైందని చెప్పారు. వారి నివాసానికి దగ్గరగా ఉన్న పాఠశాలలను కాదని 20శాతం హెచ్‌ఆర్‌ఏ కోసం దూరమైన పాఠశాలలను కోరుకున్నారన్నారు. దీనివల్ల మారుమూల ప్రాంతాల్లో పనిచేసిన ఉపాధ్యాయులకు తీవ్రనష్టం జరిగిందన్నారు. అందువల్లే బదిలీల స్థాన గరిష్ఠ సర్వీసు ఎనిమిదేళ్ల నుంచి ఐదేళ్లకు తగ్గించాలన్నారు. ఇకపై తప్పనిసరిగా వెబ్‌కౌన్సెలింగ్ మాత్రమే నిర్వహించాలన్నారు. ఏకీకృత సర్వీసు నియమ నిబంధనలకు అనుగుణంగా ఉపాధ్యాయుల సర్వీసు రూల్స్ తయారు చేసి అర్హత కలిగిన స్కూల్ అసిస్టెంట్స్, డైట్ కళాశాల అధ్యాపకులు, మండల విద్యాధికారులు, ఉపవిద్యాధికారులు, జూనియర్ కళాశాల అధ్యాపకులు వంటి పదోన్నతులు దసరా సెలవుల్లో ఇచ్చే ఏర్పాటు చేయాలని తెలిపారు. ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన పీఆర్‌సీ బకాయిలు, డీఏడబ్ల్యూ విడుదల చేయాలన్నారు. 2018 జూలై నాటికి కొత్త జీతాలు ఇచ్చేలా పీఆర్‌సీ కమిటీని నియమించాలన్నారు.

మద్యంమత్తులో తమ్ముడిపై దాడి

రాజమహేంద్రవరం సిటీ: మద్యంమత్తులో సొంత తమ్ముడి పీకపై అద్దంపెంకుతో దాడి చేశాడు ఓ అన్నయ్య. త్రీటౌన్ పోలీసులు కథనం ప్రకారం.. నగరంలని లింగంపేటకు చెందిన మామిడి ప్రసాద్ అనే యువకుడు సెల్‌షాపు నిర్వహిస్తుంటాడు. గురువారం ఇంట్లో తన అన్నయ్య శ్రీను, తండ్రి నాగేశ్వరరావు మధ్య గొడవ జరుగుతుండగా మధ్యలోకి వెళ్లి వారించబోయిన తమ్ముడు ప్రసాద్‌పై అద్దంపెంకుతో పీకపై దాడి చేశాడు శ్రీను. దీంతో తీవ్రంగా గాయపడిన ప్రసాద్‌ను బంధువులు చికిత్స నిమత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'సింహాచలనగర్ పేదలకు న్యాయం చేయండి'

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం నగర పరిధిలోని 49వ డివిజన్‌లో సింహాచలనగర్‌లో ఒక్కొక్క ఇంట్లో నాలుగేసి కుటుంబాలుగా నివాసముంటున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నిరుపేదలకు న్యాయం చేయాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు బర్రే కొండబాబు జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రాకు విజ్ఞప్తి చేశారు. గురువారం కాకినాడలోని జిల్లా కలెక్టర్‌ను కలసి వినతిపత్రం అందజేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు సంబంధించి వారికి జరిగిన అన్యాయంపై స్పందించి విచారణ జరపాలన్నారు. గతంలో రాజీవ్‌గాంధీనగర్‌లో ప్రైవేట్‌స్థలంలో నివాసముంటున్న ప్రజలకు ఆ స్థలాన్ని ఖాళీ చేయించి ఇవ్వడంకోసం జక్కంపూడి విజయలక్ష్మి ఆ ప్రైవేట్ స్థల యాజమాన్యంతో కుమ్మక్కై ఒన్‌సైడ్ ఒప్పందం చేసి పేదలను ఆ స్థలం నుంచి ఖాళీ చేయించి రూ.5వేలు మాత్రమే ఒక్కో కుటుంబానికి నష్టపరిహారం ఇచ్చారని, మిగిలిన వారికి అన్యాయమే జరిగిందని, అసలు అక్కడ ఒప్పందం ఎంత జరిగిందో కూడా తెలియకుండా పేదలకు అన్యాయం చేశారని కొండబాబు ఆరోపించారు. పేదలకు పట్టాలు ఇవ్వాలని కోరారు. జక్కంపూడి విజయలక్ష్మి మనుషులు తనపై లిఖితపూర్వకంగా పిటిషన్ పెట్టారని, దానిపై కూడా విచారణ జరపాలని రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్, తహసీల్దార్‌లను కోరానని, సింహాచలనగర్ బాధితులకు త్వరతగతిన న్యాయం చేయకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని తెలిపారు.



జిల్లా కలెక్టర్‌కు సమస్యను వివరిస్తున్న కొండబాబు

రైతు బజార్లలో కూరగాయల ధరలు

3-8-2017 రేట్లు రూ.(కిలో)

ఉల్లిపాయలు	16-00
టమాట	38-00
వంకాయలు (నలుపు, గులాబి)	28-00
తెల్ల వంకాయలు	35-00
దొమ్మేరు వంకాయలు	38-00
పచ్చిమిర్చి	24-00
బెండకాయలు	24-00
కాకరకాయలు	32-00
బీరకాయలు	16-00
క్యాబేజీ	14-00
క్యారెట్	24-00
దొండకాయలు	24-00
బంగాళాదుంపలు	12-00
గోరుచిక్కుడు	28-00
దోసకాయలు	18-00
ఆనబకాయ	13-00
పొట్లకాయి	12-00
అరటికాయలు	6-00
చిక్కుళ్లు	30-00
చేమదుంపలు	28-00
పునాస మామిడి	-
చిలకడదుంపలు	28-00
పెండలం	24-00
కంద	25-00
ములక్కాడ	5-00
బీట్‌రూట్	28-00
కీర దోస	22-00
బీన్స్ కాయలు	50-00
బీన్స్ గింజలు	42-00
బొబ్బర్లు	32-00
అల్లం	50-00
మామిడికాయ	6-00
క్యాప్సికమ్	50-00
కొత్తిమీర కట్ట	12-00
ఆకుకూరలు (3 కట్టలు)	10-00

-రాజమహేంద్రవరం అర్బన్

'వంటగ్యాస్ సబ్సిడీ ఎత్తివేసే ఆలోచన మానుకోవాలి'

రాజమహేంద్రవరం సిటీ: వంటగ్యాస్ సబ్సిడీ ఎత్తివేసే ఆలోచనను కేంద్రప్రభుత్వం మానుకోవాలని పీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి బాలేపల్లి మురళీధర్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వంటగ్యాస్‌పై నెలకు రూ.4 పెంచుతూ త్వరలో పూర్తిగా సబ్సిడీని ఎత్తివేస్తున్నట్లు కేంద్రం పార్లమెంట్‌లో ప్రకటించడం శోచనీయమన్నారు. ముందు నోట్ల రద్దు, జీఎస్టీ, ఇప్పుడు గ్యాస్‌సబ్సిడీ రద్దు విధానాలతో కేంద్రం సామాన్యులపై భారాలు మోపిందని విమర్శించారు. దీపం పథకం ద్వారా అందరికీ గ్యాస్‌కనెక్షన్లు ఇచ్చి ఇప్పుడు సబ్సిడీని రద్దు చేయడం సామాన్యుడిని మోసం చేయడమేనని, ఈ ప్రభుత్వాలకు త్వరలోనే సామాన్యులు గుణపాఠం చెపుతారని హెచ్చరించారు.

'సామాన్య ప్రజలకు సేవలు చేరువ కావాలి'

రాజమహేంద్రవరంసిటీ: లయన్స్ క్లబ్ సామాజిక సేవలు సామాన్యులకు చేరువ కావాలని సినీ నటుడు, స్వర్ణాంధ్ర సేవా సంస్థ సలహాదారులు సుమన్ అన్నారు. లాలా చెరువు స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ రాజమహేంద్రవరం ఆధ్వర్యంలో, తుమ్మిడి చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో గురువారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుబ్బల రాంబాబు రెండు దశాబ్దాలుగా సమాజానికి సేవలందిస్తున్నారని, అటువంటి వ్యక్తి లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా ఎంపిక కావడం వల్ల సేవలు మరింత విస్తృతమవుతాయని అన్నారు. ఈ వైద్యశిబిరంలో ప్రభుత్వాస్పత్రి ఆయుష్ విభాగం, సీఆర్‌డీ దంతవైద్యశాల, చక్రధర హాస్పటల్, గాంధీ హాస్పటల్, పరమహంస యోగానంద నేత్రాలయం, వైద్యులు పేదలకు కంటి, దంత, బీపీ, షుగర్, జనరల్ వైద్యపరీక్షలు నిర్వహించారు. 27మందికి కంటి ఆపరేషన్‌లు చేయాలని నిర్ణయించారు. 100మందికి కళ్లజోళ్లను ఈనెల 13న తుమ్మిడి ట్రస్ట్ సౌజన్యంతో అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ వైద్య శిబిరాన్ని స్వర్ణాంధ్ర అధ్యక్షుడు రుంకాని వెంకటేశ్వరరావు, లయన్స్ క్లబ్ రీజనల్ చైర్మన్ చిర్రావూరి శివప్రసాద్, కోశాధికారి కొత్తా బాల మురళీకృష్ణ, గ్రంధి వెంకటేశ్వరరావు, గ్రంధి వసంతకుమారి, ఆర్వీ ప్రసాద్, డాక్టర్ రామ కోటేశ్వరరావు, వైసీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గుత్తుల మురళీ, టీడీపీ కార్పొరేటర్లు, కోసూరి చండీప్రియ, గొందేశి మాధవీలత సందర్శించారు. వైద్యశిబిరం ఏర్పాటుకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.



వృద్ధురాలికి మందులు పంపిణీ చేస్తున్న సినీ నటుడు సుమన్

9న మొక్కల పెంపకంపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రి అన్ ఎయిడెడ్ కాలేజెస్ అండ్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 9న ఆనం కళాకేంద్రంలో ఉదయం 10 గంటలకు ప్రముఖ మానసిక వైద్యనిపుణులు కర్రిరామారెడ్డితో మొక్కల పెంపకంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్, గ్రీన్‌క్లబ్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అసోసియేషన్ నాయకులు టికే విశ్వేశ్వరరెడ్డి తెలిపారు. నగరంలోని పాఠశాలలు, కళాశాలల్లో సెక్షన్‌కు ఒకరు చొప్పున సెలెక్ట్ చేసి గ్రీన్ క్లబ్ స్టూడెంట్స్, స్టాఫ్‌ను తీసుకుని కళాకేంద్రానికి రావాల్సిందిగా కోరారు. స్కూల్స్, కళాశాలలకు ఎన్ని మొక్కలు కావాలో లెటరు తీసుకుని వస్తే సుబ్రహ్మణ్య మైదానంలో ఫ్రూట్ ప్లాంట్స్ ఇస్తామన్నారు.

శ్యామలానగర్‌లో గణపతి విగ్రహ ప్రతిష్టా మహోత్సవం

రాజమహేంద్రవరం సిటీ: స్థానిక 11వ డివిజన్ శ్యామలానగర్‌లో శ్రీమహాగణపతి మిత్ర మండలి ఆధ్వర్యంలో మహాగణపతి, షిర్డీ సాయినాధుల విగ్రహాల ప్రతిష్ఠాపనా మహోత్సవం గురువారం ఘనంగా జరిగింది. దీనికి విశిష్ట అతిథిగా కామాక్షి పీఠాధిపతి కామేశ మహర్షి, ముఖ్యఅతిథులుగా టీడీపీ నాయకుడు ఆదిరెడ్డి వాసు, 11వ డివిజన్ కార్పొరేటర్ గగ్గర సూర్యనారాయణ హాజరయ్యారు. కంటిపూడి రాజేంద్రమూర్తి, జి.రామారావు, చొప్పెర్ల బ్రహ్మాజీ, జి.గోవిందరాజు, ఆలయ కమిటీ సభ్యులు మురళీమోహన్, శర్మ, శ్రీనివాసమూర్తి పాల్గొన్నారు.

నూతన కార్యాలయ నిర్మాణ పనులు వేగవంతం చేయండి: కమిషనర్

రాజమహేంద్రవరం సిటీ: నగర పాలక సంస్థ నూతన కార్యాలయం నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కమిషనర్ విజయరామరాజు ఆదేశించారు. గురువారం ఉదయం కార్పొరేషన్ నూతన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్, వివిధ విభాగాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌన్సిల్ హాల్ మరింత ఆకర్షణీయంగా ఉండాలని, పనుల్లో నాణ్యత ఉండాలని అదనపు కమిషనర్ శ్రీనివాసరావు, డీఈ వీరభద్రరావు, మేనేజర్ సీహెచ్ శ్రీనివాసరావులను ఆదేశించారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో నిర్మాణాలను పరిశీలించిన ఆయన పలు సూచనలు చేశారు. భవనం పక్కనే ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్ తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.



కార్పొరేషన్ నూతన కార్యాలయ నిర్మాణాన్ని పరిశీలిస్తున్న కమిషనర్ విజయరామరాజు

వినాయకచవితి ఉత్సవాలకు రాట ముహూర్తం

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరంలో ప్రసిద్ధి గాంచిన, పురాతనమైన శ్రీసిద్ధి వినాయక ఆలయంలో గణపతి నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్ల సందర్భంగా గురువారం చవితి రాట ముహూర్తం చేశారు. దీనికి ఆలయ కమిటీ చైర్మన్ శెట్టి జగదీష్, కార్పొరేటర్ మాటూరి రంగారావు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ ఏడాది గణపతి నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని, పలు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని చైర్మన్ జగదీష్ తెలిపారు. మద్ది నారాయణరావు, నాళం బాబ్జీ, కొత్త బాల మురళీ, గునిశెట్టి విజయ్ కిరణ్, తమ్మన గోపాలకృష్ణ పాల్గొన్నారు.

అష్టలక్ష్మి దేవాలయంలో విశేషపూజలు

గోదావరి సిటీ: స్థానిక వంకాయలవారి వీధిలోని శ్రీఅష్టలక్ష్మీ సమేత శ్రీలక్ష్మీనారాయణ దివ్యసన్నిధిలో శ్రావణ శుక్రవారం వరలక్ష్మీవ్రతం సందర్భంగా ఆలయంలో విశేషపూజలు నిర్వహించనున్నారు. ఉదయం 6గంటల నుంచి సుప్రభాతం, హోమం, అర్చన, హారతి, తీర్థగోష్ఠి తర్వాత భక్తుల దర్శనం ఉంటుందని ఆలయ కమిటీ వారు తెలిపారు. ఈ పర్వదినం సందర్భంగా ఉదయం 8.30గంటల నుంచి లక్ష్మీఅమ్మవారికి పంచామృత అభిషేకాలు, విశేషలక్ష కుంకుమార్చనలు జరుగుతాయన్నారు. ఆలయప్రాంగణంలో ఆదిలక్ష్మి, ధాన్యలక్ష్మి, ధైర్యలక్ష్మి, గజలక్ష్మి, సంతానలక్ష్మి, విజయలక్ష్మి, ఐశ్వర్యవిద్యాలక్ష్మి, ధనలక్ష్మి మధ్య శ్రీలక్ష్మీనారాయణులు దర్శనమిస్తారు. ఆలయ పైభాగంలో అమ్మవారు శ్రీరంగనాథ స్వామివారు దర్శనమిస్తారు. ఈనెలలో ప్రతి శుక్రవారం సాయంత్రం ఆలయప్రాంగణంలో 6.30గంటల నుంచి పుణ్యస్త్రీలతో సామూహిక కుంకుమార్చనలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

శ్రీరాధాకృష్ణుల ఊయల ఉత్సవం

గోదావరి సిటీ: స్థానిక ఆర్యాపురం శ్రీకృష్ణ చైతన్యమిషన్ ఆశ్రమంలో శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవం సందర్భంగా శుద్ధ ఏకాదశి గురువారం రాత్రి ఆలయ ప్రధానార్చకుల పర్యవేక్షణలో శ్రీరాధాకృష్ణ ఊయలఉత్సవం జరిగింది. అధికసంఖ్యలో భక్తులు ఊయలఉత్సవంలో పాల్గొన్నారు. శుక్రవారం సాయంత్రం 7.30గంటలనుంచి ఊయల లీల విశిష్టతపై వర్తమాన ఆచార్యత్రిదండి స్వామిభక్తి కంకణ వనమహారాజ్ ఉపన్యాసం జరుగుతుందని ఆశ్రమఇన్‌చార్జి శ్రీపాద హరిదాసు తెలిపారు.



ఊయల ఉత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

నేటి జీవన స్థితిలో హాస్యం ఎంతో అవసరం

ప్రముఖ టీవీ ఆర్టిస్టు చలాకీ చంటి



చలాకీ చంటిని సత్కరిస్తున్న దృశ్యం

గోదావరిసిటీ: నేటి మానవ జీవన స్థితిగతుల్లో ఈ సమాజానికి హాస్యం ఎంతో అవసరమని సినీ హాస్య నటుడు చలాకీ చంటి అన్నారు. నగరంలో బ్రాహ్మణ సమాఖ్య యువజన నాయకులు స్మార్త పురోహితులు కల్లూరి సూరిబాబు నివాసంలో జరిగిన ఇష్టాగోష్ఠిలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీవీలు సీరియల్స్‌తో నిండిపోతున్న సమయంలో హాస్యం ప్రధానంగా ఎన్నో కార్యక్రమాలు ప్రసారం చేస్తున్నారని, దీనివల్ల వందలాది మంది హాస్యనటులు పట్టెడన్నం తింటున్నారన్నారు. అంతర్జాతీయంగా కోట్లాది మందికి హాస్యాన్ని అందిస్తున్నారని చెప్పారు. రాజబాబు, రేలంగి వంటి మహానుభావులతో పోలిస్తే తాము సముద్రంలో నీటి చుక్కవంటి వారమన్నారు. హాస్యంలో ద్వంద్వార్థాలు వస్తున్నాయనడంలో కూడా వాదన లేదని హాస్యం పండించాలంటే ఎంతో కష్టపడాలని అన్నారు. బ్రాహ్మణ సమాఖ్య చలాకీ చంటిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి మాదిరాజు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బమిడిపాటి బాబు, సమాఖ్య కోశాధికారి భాగవతి అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

'రుణాల మంజూరులో లక్ష్యాలు సాధించాలి'

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం నగర పరిధిలోని వెనుకబడిన కార్పొరేషన్ అందించే రుణాల మంజూరులో ప్రభుత్వ నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని జిల్లా లీడ్‌బ్యాంక్ మేనేజర్ సుబ్రహ్మణ్యం తెలిపారు. స్థానిక కార్పొరేషన్ కార్యాలయం కమిషనర్ ఛాంబర్‌లో అదనపు కమిషనర్ జి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన బ్యాంకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2017-18 ఆర్థిక ఏడాదిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ రుణాలకు సంబంధించి లబ్దిదారుల ఎంపికను ఈనెల 4నుంచి 11వ తేదీలోపు అన్ని బ్యాంకుల బ్రాంచిల్లో జరుగాలని, మేనేజర్లు ప్రకటించాలని అన్నారు. అదనపు కమిషనర్ శ్రీనివాస్‌మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్‌కు 1312మందిని, బీసీకి 387మందిని, కాపు కార్పొరేషన్‌కు 240 మందిని, మైనార్టీలకు 38మందిని, క్రైస్తవులకు 18 రుణాలను ఎంపిక చేయాలని సూచించారు. ఈ ఏడాది యూనిట్‌లకు జియోట్యాకింగ్ చేస్తామని, తటస్థ వ్యక్తులపై మూడో వ్యక్తి పరిశీలన ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 51మంది బ్యాంకు ప్రతినిధులు పాల్గొన్నారు.

'రుబెల్లా వ్యాక్సిన్ విషయంలో అప్రమత్తంగా ఉండండి'



రుబెల్లా వ్యాక్సిన్ భద్రపరచిన చోట పరిస్థితిని పరిశీలిస్తున్న కమిషనర్

రాజమహేంద్రవరం సిటీ: మిజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్ వేసే సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని కమిషనర్ విజయరామరాజు సూచించారు. గురువారం ఉదయం వ్యాక్సిన్ భద్రపరచిన ఎఫ్‌ఆర్‌యూ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. వ్యాక్సిన్ భద్రపరచడం, కేంద్రాలకు తరలించడం వంటి వివరాలను ఎంహెచ్‌వో డాక్టర్ ఇందిర కమిషనర్‌కు వివరించారు. 449 బృందాలు, 382 పాఠశాలల్లో పనిచేస్తున్నాయని, గత రెండు రోజుల్లో 67,214 మంది విద్యార్థులకు టీకాలు వేసినట్టు ఎంహెచ్‌వో తెలిపారు. అనంతరం గడచిన రెండు రోజుల్లో టీకాలు ఏ విధంగా వేశారనే దాని మీద కమిషనర్ సమీక్షించారు. నగరంలో 172 అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉన్న 13,336 మంది చిన్నారులకు వ్యాక్సిన్ వేయాలని సూచించారు. ఈ సమీక్షలో ఐసీడీఎస్ సీడీపీవో జి.వరహాలు, సిబ్బంది ఉన్నారు.

ఇద్దరు మందుబాబులకు జైలు

రాజమహేంద్రవరం సిటీ: మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ఇద్దరికి జైలు శిక్ష విధించారు. ట్రాఫిక్ డీఎస్పీ వైవీ రమణకుమార్ ఆధ్వర్యంలో సీఐలు చింతా సూరిబాబు, బాజిలాల్ సిబ్బంది కలిసి నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 11మంది మందుబాబులను అదుపులోకి తీసుకున్నారు. వీరిని కోర్టులో హాజరుపర్చగా రాజమహేంద్రవరం ఫస్ట్ స్పెషల్ సెకండ్‌క్లాస్ మేజిస్ట్రేట్ గరిమళ్ల నర్సింహారావు నిందితుల్లో 8మందికి ఒక్కొక్కరికి రూ.2వేలచొప్పున జరిమానా విధించారు. ఒకరికి రూ.500 విధించారు. మద్యంతాగి వాహనాలు నడుపుతున్న క్వారీ సెంటరుకు చెందిన ఆటోడ్రైవర్ కలుపాక సురేష్‌కు ఐదు రోజులు జైలుశిక్ష, రూ.వెయ్యి జరిమానా, వెస్టుబెంగాల్‌కు చెందిన లారీడ్రైవర్ బిపాల్ చక్రబర్తికి వారంరోజులు జైలుశిక్ష రూ.వెయ్యి జరిమానా విధించారు.

● మినీ ఇంటర్వ్యూ



లేపాక్షిలో ఏటా రూ.2 కోట్ల అమ్మకాలు

షేక్ సిరాజుద్దీన్, లేపాక్షి హస్తకళల అభివృద్ధి సంస్థ మేనేజర్

ప్రశ్న: లేపాక్షి లక్ష్యం ఏమిటి ?

చేనేత, హస్తకళాకారుల సంక్షేమం, అభివృద్ధికోసం లేపాక్షి హస్తకళల అభివృద్ధి సంస్థ పనిచేస్తోంది. ఏటా రూ.2కోట్ల మేర హస్త, చేనేత వస్తువుల విక్రయాలు జరుగుతున్నాయి. అన్నిరకాల చేనేత,హస్తకళా వస్తువులు లేపాక్షిలో దొరుకుతాయి. ఏటా నాలుగు ఎగ్జిబిషన్లు, మూడు ప్రత్యక్ష తయారీ, విక్రయ ప్రదర్శనలు, ఒక క్రాఫ్ట్ బజార్ నిర్వహిస్తుంటాం. దేశంలోని ఒడిస్సా, కోల్‌కత్తా, ఢిల్లీ, హైదరాబాద్, గుజరాత్ వంటి వివిధ రాష్ట్రాల నుంచి కళాకారులు వచ్చి ఇక్కడి ఎగ్జిబిషన్లలో తమ ఉత్పత్తులు ప్రదర్శన, అమ్మకాలు చేస్తుంటారు.

ప్రశ్న: కళలు అంతరించిపోకుండా ఏం చర్యలు తీసుకుంటున్నారు ?

ఇటీవలి కాలంలో చేనేత, హస్తకళలను పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నాం. కళాకారులకు శిక్షణపై ప్రత్యేక దృష్టిపెట్టాం. రాకోటలో వెదురుతోను, సీతపల్లి, చినభీంపల్లి, తిరుమలాయపాలెంల్లో తాటిఆకులతోను, రాజమహేంద్రవరంలో పాలపిట్టలు, కొత్తపేటలో క్వాయర్ ఉత్పత్తుల తయారీపై హస్త కళాకారులకు శిక్షణ ఇచ్చాం.

ప్రశ్న: విస్తరించే ఆలోచన చేస్తున్నారా ?

ప్రస్తుతం రాజమహేంద్రవరం,కాకినాడల్లో బ్రాంచిలు ఉన్నాయి. త్వరలో ఇక్కడి లేపాక్షిపై అంతస్తుకు ఎక్స్‌టెన్షన్ చేస్తున్నాం. మధురపూడి ఎయిర్‌పోర్టులో స్టాల్ పెట్టుకోడానికి అనుమతికోరాం. సూత్రప్రాయంగా అంగీకారం వచ్చినా అధికారికంగా ఉత్తర్వులు రాలేదు. అందినవెంటనే ఎయిర్‌పోర్టులోనూ స్టాల్ ఏర్పాటు చేస్తాం.

● రాజమహేంద్రవరం అర్బన్

బీసీ వసతిగృహాల నిర్మాణాలకు రూ.5.68కోట్లు

రాజమహేంద్రవరం సిటీ: నగరంలో బీసీ వసతిగృహాల నిర్మాణాలకు మంత్రి అచ్చెన్నాయుడు రూ.5కోట్ల68లక్షలను మంజూరు చేశారని బీసీ ప్రజా సంక్షేమ సంఘం నగర అధ్యక్షుడు మేరపురెడ్డి రామకృష్ణ, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మహ్మద్ కాశీమ్ తెలిపారు. రాజమహేంద్రవరంలో ప్రైవేట్ వసతిగృహాల్లో ఉంటూ బీసీ విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను తమ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు దృష్టికి తీసుకువెళ్లామని, ఆయన పరిశీలించి మంత్రి అచ్చెన్నాయుడు వద్దకు తమను తీసుకువెళ్లి సమస్యను వివరించారని తెలిపారు. దీనిపై స్పందించిన మంత్రి బీసీ వెల్ఫేర్ కమిషనర్ హర్షవర్ధన్‌కు ఫోన్ చేసి ఎస్టిమేట్‌లు సిద్ధం చేసి నగరంలో నూతన వసతిగృహాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేశారని తెలిపారు. వై.జంక్షన్‌లో రూ.1.22కోట్లతో నిర్మించిన ప్రీమెట్రిక్ బాలుర వసతిగృహాన్ని ప్రారంభించడానికి, రూ.5.68కోట్లతో నిర్మించే నూతన గృహాల శంకుస్థాపనలకు త్వరలోనే మంత్రి వస్తానని చెప్పారన్నారు. మంత్రిని కలిసిన వారిలో బీసీ ఉద్యోగుల సంఘం జేఏసీ అధ్యక్షులు పిచ్చుక అనిల్ కుమార్, విభజన విభాగం ఉపాధ్యక్షుడు మధువరప్రసాద్, అధికారులు డీడీ చినబాబు, ఏఈ జయశంకర్ ఉన్నారు.



మంత్రి అచ్చెన్నాయుడికి వినతిపత్రం ఇస్తున్న బీసీ ప్రజా సంక్షేమ సంఘం

10న విద్యాసంస్థల బంద్: ఏఐఎస్ఎఫ్



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

రాజమహేంద్రవరం సిటీ: విద్యారంగంలోని సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 10వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు గంటా జాన్ ప్రకాష్, ఎం.జాకీషరీఫ్ పిలుపునిచ్చారు. స్థానిక అంబళ్ల సూర్యారావు భవన్‌లో రాష్ట్ర బంద్‌కు సంబంధించిన కరపత్రాలను ఆ సంఘం రాష్ట్ర మాజీ కార్యదర్శి నక్కా కిషోర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను, వసతిగృహాలను చంద్రబాబు ప్రభుత్వ క్రమంగా ఎత్తివేస్తోందని విమర్శించారు. దీనివల్ల పేద, బడుగు, బలహీనవర్గాల పిల్లలు చదువుకు దూరమవుతారన్నారు. విద్యాసంస్థల్లో ఖాళీలను భర్తీ చేయాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్ బకాయిలను విడుదల చేయాలని, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీలను అరికట్టాలని డిమాండ్ చేస్తూ బంద్ నిర్వహిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో జాన్ లోవరాజు, పిల్లి రాజు, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

బదిలీల తీరుపై ఆవేదన చెందుతున్న ఉపాధ్యాయులు

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా కార్యదర్శి చొప్పా శ్రీనివాసరావు

దేవిచౌక్: ఇటీవల జరిగిన బదిలీల్లో ఉపాధ్యాయులు నష్టపోవడమేకాకుండా తీవ్ర ఆవేదన చెందుతున్నారని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా కార్యదర్శి చొప్పా శ్రీనివాసరావు తెలిపారు. భవిష్యత్‌లో జరిగే బదిలీల్లో లోపాలు సరిచేయాల్సి ఉందన్నారు. తప్పనిసరి బదిలీల విషయంలో గరిష్ఠంగా ఐదేళ్ల సర్వీసు పెట్టాలన్నారు. ప్రాధాన్యవర్గంలో ఉంచిన 40శాతం అంగవైకల్యం విషయంలో మెడికల్ సర్టిఫికెట్లు ఎంతవరకు నిజమైనవో తెలియడం కష్టంగా మారిందన్నారు. వీటిని స్టేట్ మెడికల్ బోర్డుకు పంపి నిజనిర్ధారణ జరిపించాలన్నారు. భార్యాభర్తల వర్గంలో బదిలీలు సక్రమంగా జరగలేదన్నారు. ఇది దుర్వినియోగమైందని చెప్పారు. వారి నివాసానికి దగ్గరగా ఉన్న పాఠశాలలను కాదని 20శాతం హెచ్‌ఆర్ఏ కోసం దూరమైన పాఠశాలలను కోరుకున్నారన్నారు. దీనివల్ల మారుమూల ప్రాంతాల్లో పనిచేసిన ఉపాధ్యాయులకు తీవ్రనష్టం జరిగిందన్నారు. అందువల్లే బదిలీల స్థాన గరిష్ఠ సర్వీసు ఎనిమిదేళ్ల నుంచి ఐదేళ్లకు తగ్గించాలన్నారు. ఇకపై తప్పనిసరిగా వెబ్‌కౌన్సెలింగ్ మాత్రమే నిర్వహించాలన్నారు. ఏకీకృత సర్వీసు నియమ నిబంధనలకు అనుగుణంగా ఉపాధ్యాయుల సర్వీసు రూల్స్ తయారు చేసి అర్హత కలిగిన స్కూల్ అసిస్టెంట్స్, డైట్ కళాశాల అధ్యాపకులు, మండల విద్యాధికారులు, ఉపవిద్యాధికారులు, జూనియర్ కళాశాల అధ్యాపకులు వంటి పదోన్నతులు దసరా సెలవుల్లో ఇచ్చే ఏర్పాటు చేయాలని తెలిపారు. ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన పీఆర్‌సీ బకాయిలు, డీఏబ్ల్యూ విడుదల చేయాలన్నారు. 2018 జూలై నాటికి కొత్త జీతాలు ఇచ్చేలా పీఆర్‌సీ కమిటీని నియమించాలన్నారు.

మద్యంమత్తులో తమ్ముడిపై దాడి

రాజమహేంద్రవరం సిటీ: మద్యంమత్తులో సొంత తమ్ముడి పీకపై అద్దంపెంకుతో దాడి చేశాడు ఓ అన్నయ్య. త్రీటౌన్ పోలీసులు కథనం ప్రకారం.. నగరంలని లింగంపేటకు చెందిన మామిడి ప్రసాద్ అనే యువకుడు సెల్‌షాపు నిర్వహిస్తుంటాడు. గురువారం ఇంట్లో తన అన్నయ్య శ్రీను, తండ్రి నాగేశ్వరరావు మధ్య గొడవ జరుగుతుండగా మధ్యలోకి వెళ్లి వారించబోయిన తమ్ముడు ప్రసాద్‌పై అద్దంపెంకుతో పీకపై దాడి చేశాడు శ్రీను. దీంతో తీవ్రంగా గాయపడిన ప్రసాద్‌ను బంధువులు చికిత్స నిమత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

‘సింహాచలనగర్ పేదలకు న్యాయం చేయండి’

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం నగర పరిధిలోని 49వ డివిజన్‌లో సింహాచలనగర్‌లో ఒక్కొక్క ఇంట్లో నాలుగేసి కుటుంబాలుగా నివాసముంటున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నిరుపేదలకు న్యాయం చేయాలని బీఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు బర్రే కొండబాబు జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రాకు విజ్ఞప్తి చేశారు. గురువారం కాకినాడలోని జిల్లా కలెక్టర్‌ను కలసి వినతిపత్రం అందజేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు సంబంధించి వారికి జరిగిన అన్యాయంపై స్పందించి విచారణ జరపాలన్నారు. గతంలో రాజీవ్‌గాంధీనగర్‌లో ప్రైవేట్‌స్థలంలో నివాసముంటున్న ప్రజలకు ఆ స్థలాన్ని ఖాళీ చేయించి ఇవ్వడంకోసం జక్కంపూడి విజయలక్ష్మి ఆ ప్రైవేట్ స్థల యాజమాన్యంతో కుమ్మక్కై ఒన్‌సైడ్ ఒప్పందం చేసి పేదలను ఆ స్థలం నుంచి ఖాళీ చేయించి రూ.5వేలు మాత్రమే ఒక్కో కుటుంబానికి నష్టపరిహారం ఇచ్చారని, మిగిలిన వారికి అన్యాయమే జరిగిందని, అసలు అక్కడ ఒప్పందం ఎంత జరిగిందో కూడా తెలియకుండా పేదలకు అన్యాయం చేశారని కొండబాబు ఆరోపించారు. పేదలకు పట్టాలు ఇవ్వాలని కోరారు. జక్కంపూడి విజయలక్ష్మి మనుషులు తనపై లిఖితపూర్వకంగా పిటిషన్ పెట్టారని, దానిపై కూడా విచారణ జరపాలని రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్, తహసీల్దార్‌లను కోరానని, సింహాచలనగర్ బాధితులకు త్వరతగతిన న్యాయం చేయకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని తెలిపారు.



జిల్లా కలెక్టర్‌కు సమస్యను వివరిస్తున్న కొండబాబు

● సినిమా గైడ్

అశోక	బాహుబలి-2
స్వామి	ఇదేం దెయ్యం
గీతా అప్సర	నక్షత్రం
కుమారి	ఫిదా
నాగదేవి	వశం
శ్రీ శివజ్యోతి	బుడ్డారెడ్డిపల్లి బ్రేకింగ్ న్యూస్
రంభ	గౌతమ్‌నంద
ఊర్వశి	నిన్నుకోరి
మేనక	జబ్ హారి మెట్ సేజల్
అనూశ్రీ(సాయికృష్ణ)	దర్శకుడు
సూర్యప్యాలెస్	దర్శకుడు
సూర్యమినీ	జబ్ హారి మెట్ సేజల్
శ్యామల	నక్షత్రం
రాజా	నక్షత్రం

వేర్వేరు ఘటనల్లో నలుగురికి గాయాలు

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరంలో వేర్వేరు ఘటనల్లో నలుగురు గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. బొమ్మూరుకు చెందిన బి.శ్యామలరావు అనే ఆటోడ్రైవర్ తన ఆటోలో మోరంపూడి వస్తుండగా చేపల మార్కెట్ వద్ద ఇద్దరు మహిళలు ఆటో ఆపి ఎక్కికుర్చున్నారు. ఇంతలో అక్కడికి సమీపంలో ఉన్న ఆటో స్టాండ్ డ్రైవర్లు వచ్చి తమ స్టాండ్‌లో ప్రయాణికులకు నువ్వెలా ఎక్కించుకుంటావంటూ శ్యామలరావుతో ఘర్షణకు దిగి కర్రలతో దాడి చేశారు. సీతంపేట మాతృశ్రీకళాశాల బస్సులో డ్రైవరుగా పనిచేస్తున్న కందికట్ల వెంకటేష్ అనే వ్యక్తిని అదేప్రాంతానికి చెందిన కామేష్, గణపతులు దాడి చేసి గాయపర్చారు. స్థానిక క్వారీ సెంటర్‌లో నవీన్ బార్‌వద్ద కె.శ్రీను, శామ్యూల్‌లను ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు బీరు సీసాలతో దాడి చేసి గాయపర్చారు. ఆయా ఘటనల్లో గాయపడిన వారిని స్థానికులు చికిత్స నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు బొమ్మూరు, త్రీటౌన్‌పోలీస్‌స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి.

రైతు బజార్లలో కూరగాయల ధరలు

3-8-2017 రేట్లు రూ.(కిలో)

ఉల్లిపాయలు	16-00
టమాట	38-00
వంకాయలు (నలుపు, గులాబి)	28-00
తెల్ల వంకాయలు	35-00
దొమ్మేరు వంకాయలు	38-00
పచ్చిమిర్చి	24-00
బెండకాయలు	24-00
కాకరకాయలు	32-00
బీరకాయలు	16-00
క్యాబేజీ	14-00
క్యారెట్	24-00
దొండకాయలు	24-00
బంగాళాదుంపలు	12-00
గోరుచిక్కుడు	28-00
దోసకాయలు	18-00
ఆనబకాయ	13-00
పొట్లకాయి	12-00
అరటికాయలు	6-00
చిక్కుళ్లు	30-00
చేమదుంపలు	28-00
పునాస మామిడి	-
చిలకడదుంపలు	28-00
పెండలం	24-00
కంద	25-00
ములక్కాడ	5-00
బీట్‌రూట్	28-00
కీర దోస	22-00
బీన్స్ కాయలు	50-00
బీన్స్ గింజలు	42-00
బొబ్బర్లు	32-00
అల్లం	50-00
మామిడికాయ	6-00
క్యాప్సికమ్	50-00
కొత్తిమీర కట్ట	12-00
ఆకుకూరలు (3 కట్టలు)	10-00

-రాజమహేంద్రవరం అర్బన్

కొట్లాటపై కేసు నమోదు

గోకవరం: కొట్లాటపై పోలీస్ స్టేషన్‌లో గురువారం కేసు నమోదైంది. మండలంలోని కొత్తపల్లికి చెందిన కర్రి కృష్ణకు గింజల రాంబాబు, సారెంపల్లి సాయి మధ్య పొలం విషయంలో చాలాకాలం నుంచి వివాదం ఉంది. గత నెల 31న రాంబాబు, సాయి వివాదానికి కారణమైన పొలాన్ని దున్నిస్తుండగా కృష్ణ అడ్డుకున్నాడు. ఆ సమయంలో జరిగిన ఘర్షణలో కృష్ణపై రాంబాబు, సాయి దాడిచేసి గాయపర్చారు. కృష్ణను చికిత్స నిమిత్తం రాజమహేంద్రవరం తరలించారు. ఫిర్యాదుమేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ టి.వెంకటసురేష్ తెలిపారు.

గ్రామాల్లో పారిశుధ్యానికి మెరుగైన చర్యలు తీసుకోవాలి

● డీఎల్‌పీవో ఎం. వరప్రసాద్



మురమండలో పారిశుధ్యాన్ని పరిశీలిస్తున్న డీఎల్‌పీవో

కడియం: గ్రామాలు పారిశుధ్య నిర్వహణకు మెరుగైన చర్యలు తీసుకోవాలని రాజమహేంద్రవరం డివిజనల్ పంచాయతీ అధికారి ఎం.వరప్రసాద్ తెలిపారు. గురువారం ఆయన స్మార్ట్‌గ్రామం అయిన మురమండలో పలు అభివృద్ధి పనులను, పారిశుధ్యం మెరుగునకు పంచాయతీ తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు. గ్రామంలో జరిగిన, జరుగుతున్న పలు అభివృద్ధి పనులను సర్పంచ్ ఈదర పాపారావు డీఎల్‌పీవో ఎం.వరప్రసాద్‌కు వివరించారు. గ్రామాభివృద్ధి విషయంలో సర్పంచ్ ఈదర పాపారావుతో పాటు పంచాయతీ పాలకవర్గం, పంచాయతీ అధికారులు చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఈదర పాపారావు, కార్యదర్శి ఎ.శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

అంధుల ఆదర్శ వివాహానికి పల్లవెంకన్న చారిటబుల్ సహాయం



సహాయాన్ని అందజేస్తున్న పల్ల వెంకన్న

కడియం: దృష్టి ప్రదాత అంధుల పాఠశాలకు చెందిన ఇద్దరు అంధుల వివాహం కోసం పల్ల వెంకన్న చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కొవ్వూరుకు చెందిన కిరణ్‌కుమార్, అమలాపురానికి చెందిన నాగమణి ఇద్దరూ అంధులే. వారి వివాహం ఈనెల 9న కొవ్వూరులో జరగనుంది. ఈ మేరకు పల్ల వెంకన్న చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు పల్ల వెంకన్న గురువారం వారికి రూ.5వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పల్ల సత్తిబాబు, పల్ల సుబ్రహ్మణ్యం, గణపతి, తదితరులు ఉన్నారు.



ధవళేశ్వరంలో కాపునాయకులను నిర్బంధించిన పోలీసులు



పొట్టిలంకలో కాపులు నిరసన

ముద్రగడకు మద్దతుగా కాపుల ఆందోళన

ధవళేశ్వరం: కాపు ఉద్యమనేత ముద్రగడ పాదయాత్ర నేపథ్యంలో ఆందోళనకు సిద్ధమవుతున్న స్థానిక కాపు నాయకులను పోలీసులు నిర్బంధించారు. కాపు నాయకుడు దొండపాటి శ్రీనివాస్ కార్యాలయంలో సమావేశమైన నాయకులను ధవళేశ్వరం ఎస్ఐ సిబ్బందితో కలిసి బైటకు వెళ్లకుండా నిర్బంధించారు. పోలీసులు అడ్డుకోవడంతో ఉద్యమకారులు నిరసన వ్యక్తం చేశారు. నిర్బంధంతో ఉద్యమాలు ఆపలేరని కాపు జాతి మొత్తం ముద్రగడ పోరాటానికి మద్దతుగా ఉంటుందని కాపునాయకులు దొండపాటి శ్రీనివాస్, పెన్నాడ జయప్రసాద్, యడ్ల మహేష్, శ్రీరంగం బాలరాజు, ముత్యాల పోసికుమార్ తదితరులు పేర్కొన్నారు.

పొట్టిలంకలో కాపులు ఆందోళన

కడియం: ముద్రగడ పద్మనాభంకు మద్దతుగా పొట్టిలంకలో గురువారం కాపు నాయకులు ఆందోళన చేపట్టారు. కంచాలు మోగిస్తూ తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కాపు నాయకులు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు తమకు రిజర్వేషన్లు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి బాబి, భీమిరెడ్డి యేసు, కొత్తపల్లి వెంకన్న, కామిరెడ్డి చిన్నా పొట్టిలంక కాపు యువత పాల్గొన్నారు.

వర్గీకరణ కోరుతూ ఎమ్మార్పీఎస్ నాయకుల దీక్షలు

కడియం: ఎస్సీ వర్గీకరణ కోరుతూ గురువారం ఎంఆర్‌పీఎస్ నాయకులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట రిలేదీక్షలు చేపట్టారు. వర్కింగ్ ప్రెసిడెంట్ మండపల్లి రత్నంరాజు, జిల్లా నాయకుడు చింతపర్తి నాగేశ్వరరావుల ఆధ్వర్యంలో ఈ రిలేదీక్షలు జరిగాయి. ఈ సందర్భంగా దండోరా నాయకులు మాట్లాడుతూ తమ ఉద్యమాన్ని సామాజిక కోణంలో చూడాలని కోరారు. వర్గీకరణకు మద్దతు ఇవ్వని పార్టీలకు వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెపుతామని హెచ్చరించారు. ఈ వర్షాకాల పార్లమెంటు సభలలో ఏబీసీడీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ టౌన్ ఇన్‌చార్జి కొత్తపల్లి రఘు మాదిగ, వేంకటేశ్వరరావుమాదిగ, జిల్లా అధ్యక్షుడు ఆకుమర్తి చిన్నమాదిగ, జిల్లా గౌరవ అధ్యక్షుడు వైరాల అప్పారావుమాదిగ దీక్షలలో ఉన్న వారికి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనుమాక సత్యనారాయణ, కె.శ్రీను, ఎన్.బాబి, కె.అబ్బులు, వై.నాగేశ్వరరావు, వి.దుర్గయ్య, కె.పెద పోశియ్య, కొమ్ము సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు మార్గాని సత్యనారాయణ, వైస్ ఎంపీపీ వెలుగుబంటి నాని, పాలపర్తి ప్రకాష్‌కుమార్, ఎస్సీసెల్ అధ్యక్షుడు నేలపూడి కింగ్‌మోజెస్‌లకు ఎమ్మార్పీఎస్ నేతలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందచేశారు.



వినతిపత్రాన్ని అందచేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ట్రాక్టరు ఢీ కొని బాలుడి మృతి

రౌతులపూడి: రౌతులపూడి గ్రామశివారు ఏలేరు కాలువ సమీపంలో ట్రాక్టర్, బైక్ ఢీ కొన్నాయి. ఈ సంఘటనలో ఎం.అఖిల్ (9) మృతి చెందినట్టు పోలీసులు, బంధువులు తెలిపారు. కిర్లంపూడి మండలం చిల్లంగికి చెందిన అఖిల్, నూకరాజు రౌతులపూడిలో బంధువుల పెళ్లికి వస్తున్నారు. ఏలేరు కాలువ వద్దకు వచ్చేసరికి బంగారయ్యపేట వెళ్తున్న ట్రాక్టర్ ఢీ కొట్టడంతో అఖిల్ మృతి చెందగా తాత నూకరాజుకు గాయాలయ్యాయి. అన్నవరం ఎస్ఐ పార్థ సారధి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగినట్టు సమాచారం. ప్రస్తుతం డ్రైవర్ పరారీలో ఉన్నట్టు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రత్తిపాడు ఏరియాసుపత్రికి తరలించారు.

ప్రమాదవశాత్తు కాల్వలో పడి వీఆర్ఏ మృతి


కొత్త పేట: ప్రమాదవశాత్తు కాలుజారి కాల్వలో పడి పలివెల వీఆర్ఏ పిల్లంగోరు సోమరాజు(51) మృతిచెందినట్టు ఏఎస్ఐ డి.సాంబశివరావు తెలిపారు. బుధవారం రాత్రి బహిర్భూమికని బయటకు వెళ్లిన సోమరాజు ఎంతకీ తిరిగిరాకపోవడంతో అన్ని చోట్లా గాలించారు. గురువారం పలివెల వాటర్‌ట్యాంకు సమీపంలోగల చిన్నకాల్వలో మృతదేహం లభ్యమైనట్టు, కాలుజారి మృతిచెందినట్టు అతడి కుమారుడు దుర్గాప్రసాద్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

ముగిసిన మావోయిస్టు వారోత్సవాలు

చింతూరు: మావోయిస్టు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు గురువారంతో ముగిశాయి. జూలై 28 నుంచి ఆగస్టు మూడు వరకు మావోయిస్టు అమరవీరుల సంస్మరణ సభలు జరుపుకుందామంటూ మావోయిస్టులు పలు ప్రదేశాల్లో కరపత్రాలతో పిలుపునిచ్చారు. పోలీసులు అప్రమత్తమయ్యారు. విలీన మండలాల్లో పోలీసులు వారోత్సవాలు ప్రారంభమైన నాటి నుంచి వాహన తనిఖీలు ముమ్మరం చేశారు. మావోయిస్టులు ఎటువంటి విధ్వంసకర సంఘటనలకు పాల్పడలేదు. వాస్తవానికి ఈఏడాది ఫిబ్రవరి 26 రాత్రి చింతూరు మండలం కొత్తూరు పరిసర ప్రాంతంలోని విజయవాడ - జగదల్‌పూర్ జాతీయ రహదారిపై భారీ ఎత్తున మందుపాతర అమర్చేందుకు మావోయిస్టులు రంగం సిద్ధం చేసుకున్నారు. అంతకు ముందు పలుమార్లు ఇదే మండలంలోని ఏడుగురాళ్లపల్లి - మల్లెంపేటల మధ్య పోలీసులను లక్ష్యంగా చేసుకుని మందుపాతర్లు అమర్చారు. ఈ తంతు వారంలో ఒకమారు జరిగేది. ఈ విషయం పసిగట్టిన పోలీసులు ఆయా మందుపాతర్లను నిర్వీర్యం చేసేవారు. పోలీసులకు ఇన్‌ఫార్మర్లుగా వ్యవహరిస్తున్నారని చింతూరు మండలంలోని పలువురిని మావోయిస్టులు హత్య చేశారు. అప్పటి వరకు ఏడుగురాళ్లపల్లి - మల్లెంపేట రహదారికే మందుపాతర్లను అమర్చే విషయంలో పరిమితమైన మావోయిస్టులు ఓ అడుగు ముందుకేసి చింతూరు - భద్రాచలం మధ్య (విజయవాడ - జగదల్‌పూర్ జాతీయరహదారి) ఫిబ్రవరి 26 రాత్రి మావోయిస్టుదళ నాయకుడైన కాక కన్నయ్య నేతృత్వంలో మందుపాతర అమర్చే ప్రయత్నం చేయడం కాగా ఆ మందు పాతర అకస్మాత్తుగా పేలి ఒక మావోయిస్టు అక్కడికక్కడే మృతి చెందడంతోపాటు కాక కన్నయ్య తీవ్రగాయాల పాలవడం తెల్సిందే. విషయం తెలుసుకున్న పోలీసులు మావోయిస్టు మృత దేహంతోపాటుతీవ్రంగా గాయపడిన కాక కన్నయ్యను అదుపులోకి తీసుకుని చికిత్స చేయించారు. అప్పటినుంచి విలీన మండలాల్లో మావోయిస్టులు కార్యకలాపాలు ఎక్కడా కానరాలేదు.

● **తిరిగి వారోత్సవాలతో ఉనికి**

మందుపాతర పేలడం, ఒక మావోయిస్టు మృతి చెందడం, మరో మావోయిస్టు కాక కన్నయ్య తీవ్రంగా గాయపడి పోలీసులకు చిక్కడంతో స్తబ్దుగా మారిన మావోయిస్టులు వారం క్రితం తిరిగి మావోయిస్టు అమర వీరుల సంస్మరణ సభల నిర్వహణ నేపథ్యంలో చింతూరు మండలంలో ఉనికి చాటుకున్నారు. ఈక్రమంలో సంస్మరణ సభలు జరుపుకోవాలని పలు ప్రదేశాలలో కరపత్రాలు విడుదల చేశారు.



మావోయిస్టులు విడుదల చేసిన కరపత్రం

● **ప్రతిగా పోలీసుల పోస్టర్లు**

ఈ నెల మూడు వరకు మావోయిస్టు అమరవీరుల వారోత్సవాలను జరుపుకోవాలంటూ మావోయిస్టులు కరపత్రాలు విడిచిన విషయం తెల్సిందే. అదే సమయంలో మావోయిస్టులు సాధించిందేమిటని, హత్యలు చేయడమే సిద్ధాంతమా అంటూ పోలీసులతో ప్రతిగా పోస్టర్లు వెలిశాయి.

పేపకాయలపై పోలీస్ నిఘా

దివాన్‌చెరువు: భూపాలపట్నం సొసైటీ అధ్యక్షుడు వైసీపీ నాయకుడు పేపకాయల విష్ణుమూర్తిపై పోలీసులు నిఘా ఉంచారు. కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం పాదయాత్ర ప్రకటన నేపథ్యంలో గత వారంలో కొద్ది రోజుల పాటు విష్ణుమూర్తికి గృహనిర్బంధం విధించిన విషయం విదితమే. ఆ తర్వాత దానిని ఉపసంహరించిన పోలీసులు గురువారం నుంచి మళ్లీ పేపకాయల కదలికలపై నిఘా వేసి ఉంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడికి వెళ్లినా తాము కూడా వెంట ఉంటామని పోలీసులు చెప్పారని అన్నారు.

తాగునీరు, పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ



బాధ్యతలు చేపట్టిన హుకుంపేట కార్యదర్శి ఆదిత్య

రాజమహేంద్రవరం రూరల్: గ్రామంలో ప్రజలందరికీ తాగునీరు అందించడంతో పాటు, పారిశుధ్య నిర్వహణపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించేందుకు చర్యలు చేపడతానని హుకుంపేట కార్యదర్శి ఆదిత్య తెలిపారు. రాజమహేంద్రవరం రూరల్ మండలం హుకుంపేట పంచాయతీ కార్యదర్శిగా ఆయన గురువారం పంచాయతీ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రజలందరికీ కనీస సదుపాయాలు కల్పిస్తానన్నారు. సిబ్బంది ఆయనను కలిసి అభినందనలు తెలిపారు.

దీనావస్థలో వృద్ధురాలు

రాజానగరం: రాజానగరంలో అనాధగా వదిలిపెట్టిన వృద్ధురాలి పరిస్థితి మరింత దయనీయంగా మారింది. స్థానిక సాయి మందిరం వద్ద దీనావస్థలో పడి ఉన్న వృద్ధురాలిని రాజమహేంద్రవరంలోని జీవకారుణ్య సంఘంలో చేర్పించేందుకు గురువారం రాజానగరం పోలీసులు ప్రయత్నించారు. సదరు వృద్ధురాలిని కుటుంబ సభ్యులు తొలుత జీవకారుణ్య సంఘానికి తీసుకొచ్చారని, నడవలేని స్థితిలో ఉండడంతో చేర్చుకునేందుకు తిరస్కరించినట్లు నిర్వాహకులు పోలీసులకు వివరించినట్లు పోలీసులు తెలిపారు. దీంతో రాజానగరంలో ఉన్న వృద్ధాశ్రమంలో చేర్పించాలని తాము సూచించడంతో బాబా ఆలయం చెంతన వదిలి ఉంటారని జీవకారుణ్య సంఘం నిర్వాహకులు వివరించినట్లు పోలీసులు వివరించారు.

టీడీపీ బూత్ కమిటీల ఏర్పాటుపై సమీక్ష

కోరుకొండ: కోరుకొండ మండలంలోని 20పంచాయతీలలో గల బూత్ లెవెల్ కమిటీలను ఏర్పాటు చేయాలని తెలుగుదేశం మండల స్థాయి కమిటీ నిర్ణయించింది. కోరుకొండ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాజమహేంద్రవరం మార్కెట్ కమిటీ చైర్మన్ తనకాల నాగేశ్వరరావు అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలింగ్‌బూత్ స్థాయిలో ఒక కన్వీనర్ ప్రతి వందమంది ఓటర్లకు ఒక సభ్యుడు చొప్పున నియమించాలని సమావేశం నిర్ణయించింది. ఈసమావేశంలో పార్టీ మండల కన్వీనర్ మింగి లక్ష్మీనారాయణ, మాదబోయిన అప్పారావు, మళ్లా అప్పలనరసారావు, పుద్దా బాపూజీ అన్ని గ్రామాలకు చెందిన తెలుగుదేశంపార్టీ గ్రామ స్థాయి అధ్యక్షులు, కార్యదర్శులు, ఎంపీటీసీ సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

వీఎస్ మహల్	నక్షత్రం
శ్రీవిజయాటాకీస్	ఫిదా
శ్రీవెంకటసూర్య	నక్షత్రం
మురళీకృష్ణ	నక్షత్రం

నత్త నడకన సాగుతున్న సాలిడ్ వేస్టు మేనేజ్‌మెంట్ యూనిట్లు

3 గ్రామాల్లో స్థల సేకరణ కాలేదు ● 3 గ్రామాల్లో సాగుతూ ఉన్నాయి ● 3 గ్రామాల్లో నిధులు మంజూరు



వెంకటనగరంలో చెత్త నుంచి సంపద తయారీ యూనిట్



నామవరం రోడ్‌లో రోడ్లకు ఇరువైపులా నిండిన చెత్త

రాజమహేంద్రవరం రూరల్: సాలిడ్ వేస్టు మేనేజ్‌మెంట్ యూనిట్ నిర్మాణపు పనులు నత్తనడకన సాగుతున్నాయి. రెండేళ్లుగా ఉన్నతాధికారుల ఆదేశాలు అమలు కావడం లేదు. ప్రతి గ్రామంలోను సాలిడ్ వేస్టు మేనేజ్‌మెంట్ యూనిట్లు నెలకొల్పాలని పంచాయతీ రాజ్ కమిషనరేట్ మొదలు జిల్లా కలెక్టర్ వరకు ఎప్పటికప్పుడు ఆయా మండలాల ఎంపీడీవో లకు, గ్రామ కార్యదర్శులకు ఆదేశాలు ఇస్తున్నారే గాని అమలుకు నోచుకోవడం లేదు. రాజమహేంద్రవరం రూరల్ మండలం పరిధిలో 10 గ్రామాలకు సంబంధించి ఒక్క వెంకటనగరం గ్రామంలోనే సాలిడ్ వేస్టు మేనేజ్‌మెంట్ యూనిట్ (చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలు) నిర్మాణం పూరయింది. ఆ గ్రామంలో మంచి ఫలితాలు కూడా వస్తున్నాయి. ఈ యూనిట్ ద్వారా లభ్యమైన సహజ ఎరువును రైతులకు అమ్మడం ద్వారా పంచాయతీకి ప్రతి మూడు నెలలకు ఒకసారి ఆదాయంతో పాటు గ్రామంలో కొంతమంది యువకులకు ఉపాధి కూడా కలుగుతుంది. రూరల్ మండల పరిధిలోని తొర్రేడు, రాజవోలు గ్రామాల్లో సాలిడ్ వేస్టు మేనేజ్‌మెంట్ యూనిట్ నిర్మాణానికి స్థల సేకరణ పూర్తయింది. నిధులు మంజూరు కోసం ప్రతిపాదన పంపామని అధికారులు చెబుతున్నారు. అదే విధంగా శాటిలైట్ సిటీ, హుకుంపేట, బొమ్మూరు గ్రామాల్లో నిర్మిస్తున్న యూనిట్లు నత్తనడకన సాగుతున్నాయి. ప్రధానంగా ఈ మూడు గ్రామాల్లో చెత్త సమస్య ఎక్కువగా ఉంది. కనీసం డంపింగ్ యార్డులు కూడా లేకపోవడంతో నేషనల్ హైవేకు ఇరువైపులా శాటిలైట్ సిటీ బీ బ్లాక్‌లో నామవరం వెళ్ళే రూట్లలోను చెత్తను డంప్ చేస్తున్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ విజయరామరాజు పిలుపు మేరకు గ్రామాల్లో కొంతమంది సేకరణ నిమిత్తం ఆయా పంచాయతీలకు మూడు చక్రాల రిక్షాలతో పాటు తడిచెత్త, పొడి చెత్త వేరు చేసేందుకు గాను ప్లాస్టిక్ బకెట్లను కూడా బహూకరించారు. దీనిలో భాగంగా హుకుంపేటకు చెందిన కాండ్రు భాస్కరరావు, పంచాయతీకి రిక్షాలను, బక్కెట్లను బహూకరించారు. సాలిడ్ వేస్టు మేనేజ్‌మెంట్ యూనిట్ల నిర్మాణాలు పూర్తి స్థాయిలో జరగకపోవడంతో దాతలు అందించే సహకారాన్ని కూడా పంచాయతీ అధికారులు వినియోగించుకోలేకపోతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సాలిడ్ వేస్టు మేనేజ్‌మెంట్ యూనిట్‌కు ఎంజీఎన్ఆర్ఈజీఎస్ ద్వారా సుమారు రూ.6.5లక్షల నిధులు కేటాయిస్తున్నారు. అయితే ఈ నిధులు సరిపోకపోవడం వల్ల కూడా యూనిట్ నిర్మాణాలు ఆలస్యమవుతున్నాయని కొందరు చెబుతున్నారు. అధికారుల అలసత్వం కూడా సాలిడ్ వేస్టు మేనేజ్‌మెంట్ యూనిట్లు నిర్మాణాలు ముందుకు సాగకపోవడానికి ప్రధాన కారణంగా మరికొందరు చెబుతున్నారు. పిడింగొయ్యి గ్రామంలో రెండేళ్ల క్రితం ఈ యూనిట్ మొదలు పెట్టారు. ఎమ్మెల్యే గోరంట్ల అట్టహాసంగా శంకుస్థాపనలు చేశారు. రెండు రోజులు పనులు నిర్వహించేటప్పటికి పలు కారణాలతో యూనిట్ నిర్మాణాన్ని స్థానికులు నిలిపివేశారు.

అదే విధంగా ధవళేశ్వరం, కాతేరు గ్రామాల్లో సాలిడ్ వేస్టు మేనేజ్‌మెంట్ యూనిట్ నిర్మాణానికి స్థల సేకరణ కూడా చేయలేకపోయారు. ఇప్పటికైనా అధికారులు చిత్తశుద్ధితో ఈ యూనిట్లు నెలకొల్పితే గ్రామాల్లో పారిశుధ్యం మెరుగు పడడంతో పాటు, యువతకు ఉపాధి కూడా దొరుకుతుందని గ్రామస్థులు కోరుకుంటున్నారు.

కౌలు పత్రాల ద్వారా రైతులకు రుణాలు

రాజమహేంద్రవరంరూరల్: కౌలు ధ్రువపత్రాల ద్వారా బ్యాంకుల నుంచి రైతులు రుణాలు పొందవచ్చునని రాజమహేంద్రవరం సహాయ వ్యవసాయ సంచాలకుడు ఎన్ వీవీ రామసాయి తెలిపారు. రాజవోలులో పెద్దాపురం రైతు శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో విత్తన అభివృద్ధి క్షేత్ర తొలిదశ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్‌సాయి మాట్లాడుతూ కౌలురైతు ధ్రువపత్రాలు వ్యవసాయశాఖ ద్వారా పొందవచ్చునన్నారు. రెవెన్యూ శాఖ రుణ అర్హత కార్డులు మంజూరు చేస్తారని, తాము కౌలు రైతులకు ధ్రువపత్రాలు ఇస్తామన్నారు. పెద్దాపురం రైతు శిక్షణ కేంద్రం సహాయ సంచాలకుడు పీవీఎస్ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ రైతులు విత్తనాల ఎంపికలో జాగ్రత్తలు వహించాలని, నాణ్యమైన విత్తనాల వాడడం ద్వారా ప్రయోజనం పొందవచ్చునన్నారు. రైతులకు జింక్, జిప్సమ్, బోరాన్ ఉచితంగా సరఫరా చేస్తున్నట్లు రూరల్ మండల వ్యవసాయ అధికారి కె.శ్రీనివాస్ తెలిపారు. వరిగట్లపై కందులు వేసేందుకు వ్యవసాయ శాఖ ద్వారా ఉచితంగా కందులను సరఫరా చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు డి.వేణుమాధవరావు, పీటర్ ఎంపీవోలు ఎన్.దుర్గాశ్రీనివాస్, చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ వాకలపూడి సత్యనారాయణ, సొసైటీ ఉపాధ్యక్షుడు నాగేశ్వరరావు, వంకా సత్యనారాయణ, మార్ని శ్రీనివాసరావు, గోదావరి రామచంద్రరావు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయ శాఖ అధికారులు

ఇకపై నర్సరీలకు పగటిపూట విద్యుత్



ఏఈ చంద్రశేఖర్

కడియం: నర్సరీ రైతులకు ఇక నుంచి పగటి పూట విద్యుత్ సరఫరా చేస్తామని ఏఈ పి.చంద్రశేఖర్ గురువారం తెలిపారు. నర్సరీ రైతుల వినతి మేరకు ఉన్నతాధికారుల ఆదేశాలు అనుసారం ఈ మార్పు చేశామని ఆయన వివరించారు. కడియం, మురమండ సబ్‌స్టేషన్ల పరిధిలో నర్సరీలు, ఏజీఎల్ కనెక్షన్లు 3,300 వరకు ఉన్నాయి. అయితే మూడు ఫీడర్ల క్రింద ఏ గ్రూపు ఉదయం 5నుంచి మధ్యాహ్నం 12వరకు, బీ గ్రూపు మధ్యాహ్నం 12నుంచి సాయంత్రం 7వరకు, అలానే సీ గ్రూపు రాత్రి 10నుంచి ఉదయం 5వరకు విద్యుత్ సరఫరా ఉండేది. దీనితో రాత్రి సమయాల్లో ఇచ్చే విద్యుత్ వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని టీడీపీ అధ్యక్షుడు మండల మార్గాని సత్యనారాయణ, వైస్ ఎంపీపీ వెలుగుబంటి నాని, నర్సరీసంఘం అధ్యక్షుడు పుల్లా సత్యనారాయణ(చంటి), డైరెక్టర్ పుల్లా రామకృష్ణ ఇటీవల విద్యుత్‌శాఖ డీఈ రాజబాబుకు వినతిపత్రం అందజేశారు. దీనితో పగటిపూట విద్యుత్ సరఫరా చేస్తామని అధికారులు ప్రకటించారు. పగటి పూట విద్యుత్ సరఫరాకు అధికారులు మార్పుచేయడంతో నర్సరీ రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

రూ.25 కోట్ల మహిళా రుణాల మంజూరు లక్ష్యం

● ఏపీఎం పద్మావతి



వినాయక ప్రతిమలు తయారు చేస్తున్న మహిళ

రాజమహేంద్రవరంరూరల్: రాజమహేంద్రవరం రూరల్ మండలం పరిధిలో 2820మహిళా గ్రూపులు ఉన్నాయని గత ఏడాదిలో వారికి రూ.34కోట్లు బ్యాంకుల ద్వారా రుణాలు అందజేశామని ఏపీఎం పద్మావతి తెలిపారు. ఈ సంవత్సరం రూ.25కోట్లు రుణాలు బ్యాంకుల ద్వారా వివిధ గ్రూపులకు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటికే రూ.8కోట్లు రుణాలు మంజూరు చేశామన్నారు. ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులుకింద గత సంవత్సరం రూ.60.లక్షలు ఆయా కుటుంబాలకు వ్యాపార నిర్వహణ కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు రుణాలు మంజూరు జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం షెడ్యూల్ కులాలకు సబ్‌ప్లాన్ నిధులు కింద రూ.10లక్షలు అందించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. గేదెలు, మేకలు పెంచుకునేందుకు, చేతి వృత్తుల పనివారలకు వ్యవసాయ అభివృద్ధి కోసం ఈ నిధులు మంజూరు చేస్తామన్నారు. చేతి వృత్తుల పనులలో భాగంగా రాబోయే వినాయక చతుర్థి సందర్భంగా మట్టి ప్రతిమలు, ప్రమిదలు వంటివి తయారు చేసి అమ్ముకునే విధంగా మహిళలను ప్రోత్సహిస్తున్నట్టు ఆమె తెలిపారు.

బోస్‌కు వైసీపీ నేతల పరామర్శ

కడియం: ఇటీవల సోదరి వియోగం పొందిన మాజీ మంత్రి, వైసీపీ నాయకుడుపిల్లి సుభాష్‌చంద్రబోస్‌ను గురువారం కడియం మండల వైసీపీ నాయకులు పరామర్శించారు. వైసీపీ రాష్ట్ర కార్యదర్శి రావిపాటి రామచంద్రరావు, నరాల గణపతిరావు, బుడుగు ప్రశాంతకుమార్, యడ్ల రాజారమేష్, విప్పర్తి పణికుమార్, వట్టికూటి అచ్చారావు, మెల్లిమి భాస్కరావు, గవర మోహనరావు తదితరులు బోస్‌ను పరామర్శించారు.



బోస్‌ను పరామర్శిస్తున్న రావిపాటి తదితరులు

రెండు కిడ్నీలు పాడైన వ్యక్తికి రూ.25వేల సాయం

రాజోలు: కూనవరానికి చెందిన కాండ్రేగుల శ్రీనివాస్‌కు రెండు కిడ్నీలు పాడయ్యాయి. రాజోలు తాలూకా శెట్టిబలిజ ఎ-1 సేవాసమితి సభ్యులు చెల్లుబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యం లో గురువారం కాండ్రేగులకు రూ.25వేలు అందజేశారు. కార్యక్రమంలో రాజోలు తాలూకా శెట్టిబలిజ ఎ-1 సేవాసమితి సభ్యులు కేతా శ్రీను, కట్టా ప్రసాద్, చెల్లుబోయిన నాని, కట్టా మురళి, పెచ్చెట్టి రాము, కట్టా నవీన్, పెచ్చెట్టి జగదీష్, కట్టా రాము, కోళ్ల వేణు, కట్టా భగవాన్ పాల్గొన్నారు.

స్కూలు చుట్టూ వర్షపునీరు.. విద్యార్థులకు ఇబ్బందులు


కొమరాడలోని వర్షపునీటిలో స్కూలుకు వెళ్తున్న విద్యార్థులు

మామిడికుదురు: కొమరాడలో ప్రాథమిక పాఠశాల చుట్టూ వర్షంనీరు చేరడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్కూలు పల్లం ప్రాంతంలో ఉండడం వల్ల కొద్దిపాటి వర్షానికే స్కూలుచుట్టూ వర్షపునీరు చేరుతుందని స్థానికులు పేర్కొంటున్నారు. చుట్టూ మెరక అయి స్కూలు పల్లంప్రాంతంలో ఉండడం వల్ల మురుగునీరు దిగే మార్గంలేక విద్యార్థులు తీవ్ర ఇక్కట్ల మధ్య స్కూలుకు రావాల్సి వస్తుందని స్థానికులు పేర్కొంటున్నారు. వర్షపునీరు నిలబడడం వల్ల అంటువ్యాధులు ప్రబలే ఆస్కారం ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్కూలుకు వచ్చే విద్యార్థులు మోకాలిలోతు నీటిలోనడిచి స్కూలుకు రావాల్సి వస్తుందని, పలువురు విద్యార్థులు స్కూలుకు వెళ్లమని మారాం చేస్తున్నట్టుగా పలువురు తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. వెంటనే సమస్యను శాశ్వతంగా పరిష్కరించేవిధంగా అధికారులు, ప్రజాప్రతినిధులు కృషిచేయాలని స్థానికులు కోరుతున్నారు.

కాపుల కొవ్వొత్తుల ర్యాలీ


సఖినేటిపల్లిలో కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న కాపు నాయకులు

అంతర్వేది: సఖినేటిపల్లి సెంటర్‌నుంచి పోలీస్‌స్టేషన్ వరకు ముద్రగడకు మద్దతుగా కాపునాయకుడు నామన నాగభూషణం ఆధ్వర్యంలో గురువారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కాపులను బీసీల్లో చేర్చేందుకు శాంతియుత పోరాటాలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వం తక్షణం కాపులను బీసీల్లో చేర్చాలని డిమాండు చేశారు. సఖినేటిపల్లి మండల కాపు నాయకులంతా ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో నామన నాగభూషణం, మేడిచర్ల శేఖర్, రావి ఆంజనేయులు, ముప్పర్తి త్రిమూర్తులు మెండి శ్రీను తదితరులు పాల్గొన్నారు.


వెంకయ్యను కలిసిన గొల్లపల్లి

మలికిపురం: ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎం.వెంకయ్యనాయుడును రాజోలు ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు, అమలాపురం ఎమ్మెల్యే పండుల రవీంద్రబాబులు కలిసి అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా స్థానిక పరిస్థితులపై ప్రస్తించారు. కలిసినవారిలో ఎంపీలు తోట నరసింహం, బండారు మాధవనాయుడు, కేసరి మునీశ్వరరావు తదితరులున్నారు.

చిన్నారులకు ఎంఆర్ టీకా వేయించాలి

రాజోలు: తాటిపాక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఎంఆర్ వ్యాక్సిన్ల కార్యక్రమాన్ని పీహెచ్‌సీ చైర్మన్ డాక్టర్ బిక్కిన వీరాస్వామి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో తొమ్మిదినెలలనుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలందరికీ ఎంఆర్ టీకాలను ఉచితంగా వేస్తారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ డాక్టర్ కేవీఎస్‌పీ రవికుమార్ మాట్లాడుతూ ఎంఆర్ టీకావల్ల కలిగే ఉపయోగాలను వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ సరెళ్ల వరలక్ష్మి, ఎంపీటీసీ మెడబల రాజ్‌కుమార్, ఎంపీడీవో డీవీ చంద్రశేఖరరావు, తహసిల్దార్ జి.లక్ష్మీపతి, ఎంఈవో జొన్నలగడ్డ గోపాలకృష్ణ, కమిటీ సభ్యురాలు కట్టా ఈశ్వరి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, ఆరోగ్యసిబ్బంది, మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

'లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకోవాలి'



మలికిపురం: గృహనిర్మాణ పథకంలో రుణాలు మంజూరైన లబ్ధిదారులు వెంటనే గృహాలు నిర్మించుకోవాలని సర్పంచ్ బందెల పద్మ అన్నారు. దిండిలో గృహనిర్మాణ లబ్ధిదారుల అవగాహనా సదస్సు నిర్వహించారు. సమావేశంలో ఏఈ సత్యనారాయణ, ఎంపీటీసీ దేవ దేవీచిన్నమ్మ, వీఆర్వో శ్రీను, కార్యదర్శి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి ఆర్థికసాయం

అంతర్వేది: సఖినేటిపల్లి మండలం గొంది గ్రామంలో కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మేడిచర్ల నాగేశ్వరరావుకు దుబాయిలో ఉంటున్న తెలుగు క్రిస్టియన్ గోస్పెల్ అసెంబ్లీ నిర్వాహకులు ఆధ్వర్యంలో చవ్వాకుల భాస్కర్ సంఘసభ్యులతో రూ.29వేలను ఆర్థికసాయం అందజేశారు. పత్రికల్లో వెలువడిన కథనాలకు స్పందించి మేడిచర్ల నాగేశ్వరరావు, కుటుంబ సభ్యుల ఆరోగ్యం మెరుగుపడాలని ఆయనకు ఆర్థికసహాయం చేసినట్టు నిర్వాహకులు తెలిపారు.


మోరిపోడులో సీసీరోడ్డు పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ చింతా వెంకటరమణి

రూ.5 లక్షలతో సీసీ రోడ్డు పనుల ప్రారంభం

అంతర్వేది: సఖినేటిపల్లి మండలం మోరిపోడులో రూ.5 లక్షలతో సీసీరోడ్డు పనులు ప్రారంభించామని సర్పంచ్ చింతా వెంకటరమణి తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్, 14వ ఆర్థికసంఘం నిధులనుంచి మోరిపోడు వలవలవారిగ్రూపులో రోడ్డు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ అబ్బులు, వలవల ఉదయబాలభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.


గొల్లపాలెంలో చంద్రన్నబీమా అందజేస్తున్న సర్పంచ్

చంద్రన్న బీమా అందజేత

మలికిపురం: గొల్లపాలెంలో మట్టా లక్ష్మికి చంద్రన్నబీమాలో మంజూరైన రూ.5వేలను సర్పంచ్ వడ్డి మోహనరావు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ జి.నారాయణమూర్తి, వి.సూరిబాబు, నల్లి దాసు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సంఘాల నిరసన

రాజోలు: రాజోలు మండలం యూటీఎఫ్, ఎస్టీయూ, పీఆర్‌టీయూ సంఘాల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు గత నెల జీతం, మెడికల్‌లీవు, పీఎఫ్ మంజూరుకు జాప్యంపట్ల స్థానిక మండల రిసోర్స్ సెంటర్ ఎదుట గురువారం నిరసన తెలిపారు. ఎంఈవో గోపాలకృష్ణ నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మధ్యాహ్న భోజన పథకం బిల్లులు కూడా తక్షణమే చెల్లించాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ అధ్యక్షుడు ఉండవల్లి శ్రీనివాస్, కార్యదర్శి కె.రామకుమార్, ఎస్టీయూ అధ్యక్షుడు కోరుకొండ శ్రీకాంత్‌శర్మ, కార్యదర్శి జి.రాధాకృష్ణ, పీఆర్‌టీయూ అధ్యక్షుడు కోరుకొండ సువర్ణరాజు, కార్యదర్శి జి.నగేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నారసింహుడిని దర్శించుకున్న తెలంగాణ సీఎం కార్యదర్శి



అంతర్వేది: అంతర్వేది శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయానికి తెలంగాణ ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి కె.భూపాల్‌రెడ్డి విచ్చేశారు. ఆయనకు ఆలయ అర్చకస్వాములు మనస్వాగతం పలికారు. అనంతరం అంతరాలయంలో దర్శనం నిర్వహించి వేదపండితులతో మహదాశీర్వచనం నిర్వహించారు. అర్చకస్వాములు ఆలయ చరిత్రను, ఆలయ విశిష్టతను వారికి వివరించారు.

● సినిమా గైడ్

మలికిపురం:

వెంకటనారాయణ	ఫిదా
శంకర్	గౌతమ్‌నంద
పద్మజ	వాసుకి
సత్యజ్యోతి	రైల్వే ఆంటీ

లక్కవరం:

వేణుగోపాల	గౌతమ్‌నంద

రేపు మినీ జాబ్ మేళా

తునిరూరల్: యనమల ఫౌండేషన్, వికాస ఆధ్వర్యంలో ఈ నెల 5న మినీ జాబ్‌మేళా నిర్వహించినున్నట్టు నిర్వాహకులు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జాబ్‌మేళాలో ప్రముఖ కంపెనీ టీబీఎస్ఎస్‌లో కస్టమర్‌కేర్, ఇన్నోకోలో డివిజన్ డెవలప్‌మెంట్ ఆఫీసర్, ఫాక్స్‌కాన్ కంపెనీలో టెక్నిషియన్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని, 11వేల నుంచి 15వేల జీతం ఉండొచ్చని నిర్వాహకులు పేర్కొన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 5వ తేదిన ఉదయం 9గంటలకు స్థానిక డిగ్రీ కళాశాలలో జరిగే ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు.

● మినీ ఇంటర్వ్యూ



పారిశుధ్య మెరుగుకు ప్రత్యేక చర్యలు

టీవీవీ సత్యనారాయణ, కార్యదర్శి, రేఖవానిపాలెం

● పారిశుధ్య మెరుగుకు తీసుకుంటున్న చర్యలేంటి?
వర్షాకాలం కావడంతో గ్రామంలో పారిశుధ్యంపై ముందస్తు చర్యలు చేపడుతున్నాం. డ్రైన్‌లలో పూడిక తీత పనులు చేపట్టాం.

● సురక్షిత తాగునీటి సరఫరాకు తీసుకుంటున్న చర్యలేంటి?
తాగునీటి సరఫరాలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నాం. ఎప్పటికప్పుడు క్లోరినేషన్ జరిపి ప్రజలకు సకాలంలో త్రాగునీరు అందిస్తున్నాం.

● సంక్షేమ పథకాల అమలుకు తీసుకుంటున్న చర్యలేంటి?
అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. ఇప్పటికే కొందరు లబ్ధిదారులుగా ఉన్నారు. మరికొందరిని లబ్ధిదారులుగా చేర్చేందుకు ప్రణాళిక సిద్ధం చేశాం.

విద్యుత్ స్తంభాలను అల్లేస్తున్న పాదులు

● విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు
● ట్రాన్స్ ఫార్మర్ల వద్ద అదే పరిస్థితి
● పర్యవేక్షణ లోపంతో గ్రామీణులకు కరెంట్ కష్టాలు

తొండంగి అర్బన్: గ్రామీణ ప్రాంత ప్రజల కరెంటు కష్టాలు రెట్టింపయ్యాయి. వర్షాకాలం రాకతో ఏరోజు కరెంటు ఉంటుందో ఏ రోజు ఉండదో చెప్పలేని పరిస్థితి. ఏమాత్రం గాలి వీచినా విద్యుత్ సరఫరా నిలిచిపోవడం ఆనవాయితీగా మారింది. దీంతో విద్యుత్ శాఖ నిర్వహణా లోపాలు కళ్లకు కడుతున్నాయి. రోడ్ల పక్కనుండే చెట్లు, చేమలు లైన్ల పైనుంచే వెళుతూ కొద్దిపాటి గాలి వీచినా లైన్ల పై పడి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిస్తున్నాయి. దీనికి తోడు రోడ్ల పక్కనుండే ట్రాన్స్ ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలకు చెట్ల తీగలు అలుముకుని విద్యుత్ వాహకాలుగా మారి అంతరాయం కలిగిస్తున్నాయి. వాటిని తొలగించక పోవడంవల్ల గ్రామీణులకు కరెంటు కష్టాలు ఎదురవుతున్నాయి. సాధారణంగా విద్యుత్ శాఖ వేసవి కాలంలో లైన్ల నిర్వహణ పేరిట చెట్లను, ఇతర అడ్డంకులను తొలగిస్తుంది. కాని తొలగించలేదు. విద్యుత్ లేకపోవడంతో గ్రామాల్లో తాగునీరు కూడా దొరకడం లేదు. విద్యుత్ సబ్‌స్టేషన్ల వద్ద కూడా పచ్చని పాదులు వదలడం లేదు. ఫలితంగా విద్యుత్ వెతలు అధికమవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి సబ్‌స్టేషన్లను, స్తంభాలను అల్లుక్ను పాదులను తొలగించడమే కాకుండా చెట్లు, చేమలను తొలగించే కార్యక్రమం చేపట్టి విద్యుత్ కష్టాలను తీర్చాలని స్థానికులు కోరుతున్నారు.


విద్యుత్ స్తంభం చుట్టూ తీగలతో అల్లుకున్న పాదులు


తొండంగిలోని విద్యుత్ సబ్‌స్టేషను

గుబ్బాలమ్మకు వెండి కిరీటం బహూకరణ



గండేపల్లి: మండలంలోని మురారిలో గుబ్బాలమ్మ తల్లి ఆలయానికి వల్లూరి వంశీకులు మూడు కిలోల వెండితో తయారుచేయించిన కిరీటాన్ని బహూకరించారు. గురువారం అర్చకులు అమ్మవారికి ఈ కిరీటాన్ని అలంకరించారు. మొక్కుబడి నిమిత్తం రూ.1.50లక్షలు విలువైన కిరీటాన్ని తయారుచేయించి బహూకరించామన్నారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

● తునిరూరల్

చంటిబాబుకు వైఎస్ జగన్ పరామర్శ

జగ్గంపేట: ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ జ్యోతుల చంటిబాబును వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి ఫోన్‌లో పరామర్శించారు. చంటిబాబు తల్లి అన్నపూర్ణ మృతి చెందడంతో విషయం తెలిసిన వైఎస్ జగన్ జగ్గంపేటలోని చంటిబాబుకు ఫోన్‌చేసి సంతాపం తెలిపారు. గురువారం వైసీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు అనంత ఉదయ్‌భాస్కర్(బాబు) జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామానికి వచ్చి చంటిబాబును పరామర్శించి అన్నపూర్ణ చిత్రపటం వద్ద పూలమాలలు ఉంచి నివాళులర్పించారు.

16న తాండవ రిజర్వాయర్ నీరు విడుదల

● శివారు ప్రాంతాలకు నీరు అందించేందుకు చర్యలు
● తాండవ ప్రాజెక్టు చైర్మన్ కొండబాబు


సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ కొండబాబు

కోటనందూరు: తాండవ రిజర్వాయర్ నీటిని శివారు ప్రాంతాలకు పూర్తిస్థాయిలో అందించేందుకు చర్యలు చేపడుతున్నామని ప్రాజెక్టు చైర్మన్ పారుపల్లి కొండబాబు అన్నారు. గురువారం తాండవ ప్రాజెక్టు కార్యాలయంలో నీటి సంఘం అధ్యక్షులు, రైతులు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజర్వాయర్‌లో ప్రస్తుతం 364.5 అడుగులు నీటిమట్టం ఉందన్నారు. తూర్పు, విశాఖ జిల్లాలోని తుని, ప్రత్తిపాడు, నర్సీపట్నం, పాయకరావుపేట నియోజకవర్గాల్లోని సుమారు 52వేల ఎకరాల కు సాగునీరు అందుతుంది. రైతులు నీరు వృథా చేయకుండ జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అలాగే రైతుల కోరికమేరకు ఈ నెల 16న నీటిని విడుదల చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ రాజేంద్ర కుమార్, ఎంపీపీ సింగంపల్లి సన్యాసిదేముడు, జడ్పీటీసీ కరక సత్యనారాయణ, ప్రాజెక్టు డైరెక్టర్ చింతకాయల కొండబాబు, బైలపూడి శ్రీరామ్మూర్తి, పి.సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధిహామీ' సోషల్ ఆడిట్ పారదర్శకంగా జరగాలి

వైస్ ఎంపీపీ గాడి రాజుబాబు

కోటనందూరు: ఉపాధిహామీ పథకం సోషల్ ఆడిట్ పారదర్శకంగా జరిగేందుకు సిబ్బంది కృషి చేయాలని వైస్ ఎంపీపీ గాడి రాజుబాబు అన్నారు. గురువారం మండలంలో కేఏ మల్లవరం, కొట్టాం, జగన్నాథపురం గ్రామాల్లో సోషల్ ఆడిట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీలందరికీ పనులు కల్పించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందన్నారు. అందులో భాగంగా చేసిన ప్రతీ పని పారదర్శకంగా ఉండాలని సూచించారు. అవినీతి లేకుండా పనులు చేసి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఆర్‌పీ మన్మధరావు, డీఆర్‌పీ నాగేశ్వరరావు, రామ కృష్ణ, ఏపీవో సత్యనారాయణ, ఈసీ వీర్రాజు, నాని, సీసీ భవాని, యర్రా చినసత్యనారాయణ, ఎంఈవో శ్రీనివాస్, ఏఈ రామాంజనేయులు, చిటికెల సత్యనారాయణ, ఐ.గోపాలకృష్ణ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ కొండబాబు

వాసవీమాత ఆలయ నిర్మాణానికి ఏకగ్రీవ ఆమోదం

అన్నవరం: ఆర్యవైశ్యుల ఆరాధ్యదేవతగా పూజలందుకుంటున్న వాస వీమాత ఆలయాన్ని అన్నవరం నిర్మించేందుకు ఆర్యవైశ్యులంతా ఏక గ్రీవంగా ఆమోదించారు. స్థానిక పంపాసత్రంలో జరిగిన ప్రత్యేక కార్యక్ర మానికి ఆర్యవైశ్యులంతా హాజరయ్యారు. వాసవీక్లబ్ ఆధ్వర్యంలో చేపడు తున్న నిధుల సమీకరణ ఆదాయ వ్యాయాలను పర్యవేక్షకులు బోనగిరి శ్రీనివాస్ వివరించారు. ప్రస్తుతానికి ఉన్న రూ.5లక్షల నిధులతో ఆలయ నిర్మాణం చేపట్టాలని ఆర్యవైశ్యులంతా ఆమోద ముద్ర వేశారు. క్లబ్ అధ్యక్షులు నేతి బాబి మాట్లాడుతూ అమ్మవారి ఆలయాన్ని ఈనెలలో ప్రా రంభించేందుకు సన్నాహాలు చేస్తామని, ఆలయాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మించి గ్రామానికే వన్నె తెస్తామన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మా ణానికి రూ.లక్ష అందిస్తామని వనిత క్లబ్ నాయకులు కేదారిశెట్టి కుమారి, నేతి మమత, గ్రంధి జ్యోతి ప్రకటించారు. మిగిలిన ఆర్యవైశ్యులు రూ.2లక్షల ఇస్తామని ప్రకటించినట్లు క్లబ్ ప్రతినిధులు పేర్కొన్నారు. కార్యక్ర మంలో వాసవీక్లబ్ గౌరవాధ్యక్షుడు దాసరి గణేష్, వెంకటరమణ, కార్యదర్శి బోలిశెట్టి రమేష్, కోశాధికారి కొన్నాడ రాజేష్, దాసరి మురళి, కడింశెట్టి సతీష్, కేతవరపు గిరి, సూతాపల్లి అర్జున, ఆర్యవైశ్యులు కేదారిశెట్టి లక్ష్మణరావు, దాసరి శంకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.


సమావేశంలో ప్రసంగిస్తున్న బోనగిరి శ్రీనివాస్

● సినిమా గైడ్

తుని:

శ్రీరామ	డీజే
వీర్రాజు	ఫిదా
శ్రీనివాస	నిన్నుకోరి

పాయకరావుపేట:

గౌతమ్	నిన్నుకోరి
చిత్రమందిర్	రాధ
సాయిమహల్	శమంతకమణి
సూర్యమహల్	దండుపాళ్యం2
శ్రీ శ్రీలక్ష్మి	ఫిదా



వేట నిషేధ పరిహారం అందేదెప్పుడు?

- జిల్లా వ్యాప్తంగా 21వేల మంది లబ్దిదారులు
- ఇప్పటికి అందింది సుమారు 15వేల మందికే
- మిగిలిని వారికి తప్పని ఎదురు చూపులు

తొండంగిఅర్బన్: 'వేటను ఆపండి. మేము మీకు అండగా ఉంటాం..పరిహారం ఇచ్చి ఆదుకుంటాం" అని హామీలు గుప్పించిన అధికారులు ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదు. ఒకరు కాదు.. ఇద్దరు కాదు.. ఎంతో మంది పరిహారం దక్కక సతమతమవుతున్నారు. వేట నిషేధం గడువు ముగిసి నెల రోజులు దాటిపోయినా పరిహారం మాత్రం ఇంకా అందలేదు. ప్రతి ఏడాది ఏప్రిల్, జూన్ నెలల మధ్య చేపల పునరుత్పత్తి జరుగుతుండడం వల్ల ఆ సమయంలో చేపల వేటను ప్రభుత్వం నిషేధిస్తుంది. అప్పుడు మత్స్యకారులు ఉపాధి కోల్పోతుంటారు. వేటకు వెళ్లకపోవడం వల్ల ఉపాధి కోల్పోయే బాధిత కుటుంబాలకు పరిహారంగా 4వేల రూపాయలను ప్రభుత్వం అందజేస్తుంది. ఈ ఏడాది 61 రోజులు వేట నిషేధం ప్రకటించారు. ఇందుకు బాధితులకు పరిహారం అందజేయాల్సి ఉంది. జిల్లాలో సుమారు 21వేలమంది బాధితులు ఉన్నారు. జిల్లాలో మూడు రకాల వేట ఉపకరణాలుండగా అందులో మోట రైజ్డ్ బోటుకు ఆరుగురు చొప్పున, మెకనైజ్డ్ బోటుకు 8మంది చొప్పున పరిహారం ఇవ్వాల్సి ఉంది. మోటరైజ్డ్ బోట్లు సుమారు 2888ఉన్నాయి. మెకనైజ్డ్ బోట్లు 400వరకు ఉన్నాయి. తెరచాప, తెడ్డుబోట్లు 150వరకు ఉన్నాయి. అయితే వీటిలో పనిచేసేవారికి పరిహారం ఇచ్చే అవకాశంలేదు. ఇప్పటి వరకు సుమారు 15వేల మందికి 6కోట్ల రూపాయల పరిహారం అందించారు. మిగిలిన వారికి నిషేధ గడువు ముగిసి నెల దాటుతున్నా ఇంకా పరిహారం అందజేయలేదు. దీంతో బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 6వేలమంది పరిహారం కోసం కళ్లు కాయలు కాచేలా ఎదురు చూస్తున్నారు. వేట నిషేధ సమయంలో అప్పులు చేసుకుని తిన్నామని, ఇప్పుడు గడువు ముగిసాక ఇవ్వడం వల్ల తెచ్చిన అప్పుకు వడ్డీక్కూడా సరిపోదని వాపోతున్నారు. తక్షణమే పరిహారం అందించి బాధితులను ఆదుకోవాలని జాతీయ మత్స్యకారుల హక్కుల పరిరక్షణ సంఘం చైర్మన్ కోడ వెంకటరమణ కోరుతున్నారు. దీనిపై జిల్లా అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్ని వివరాలు కంప్యూటరీకరించామన్నారు. సుమారు 6కోట్ల రూపాయలను ఇప్పటికే చెల్లించామన్నారు. మిగిలిన వారికి త్వరలోనే పరిహారం అందేలా చూస్తున్నామన్నారు.


పరిహారం కోసం ఎదురు చూస్తున్న మత్స్యకారులు

మార్కెట్‌లో శ్రావణ శోభ

- వరలక్ష్మి వ్రతానికి పూజా సామగ్రి కొనుగోలు
- కొనుగోలు దారులతో కిక్కిరిసిన మార్కెట్
- పండ్ల, పూలకు పెరిగిన గిరాకి
- దేవాలయాల్లో ప్రత్యేక పూజలకు ఏర్పాటు

తుని: శ్రావణమాసం పురష్కరించుకుని వరలక్ష్మి వ్రతాలను తొలి శుక్రవారం అధిక సంఖ్యలో మహిళలు చేస్తారు. దీంతో గురువారం తుని మార్కెట్‌లో శ్రావణమాసం శోభ సంతరించుకుంది. ప్రధాన పట్టణమైన తుని పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో మార్కెట్‌కు విచ్చేసి, పూజకు కావలసిన పూలను, పండ్లను కొనుగోలు చేసేందుకు ఎగబడ్డారు. సాయంత్రం మార్కెట్‌లో రోడ్లన్ని కొనుగోలుదారులతో కిక్కిరిసాయి. శ్రావణశుక్రవారం వరలక్ష్మి దేవి వ్రతాలను ఆచరించడం ఆనవాయితీ కావడంతో వ్యాపారుల ఈరోజుల్లోనే నాలుగు రూపాయలు సంపాదించుకోవలన్న ఉద్దేశ్యంతో ధరలను అమాంతంగా పెంచేశారు. దీంతో అరకొరగా పండ్లు, పూజా సామాగ్రి కొనుగోలు చేస్తున్నారు.

తొండంగి రూరల్: ఊరు వాడా శ్రావణశోభతో కళకళలాడుతోంది. పౌర్ణమి ముందు వచ్చే శుక్రవారాన్ని వరలక్ష్మి వ్రతం నిర్వహించడం సంప్రదాయం.


తొండంగిలో పండ్లు కొనుగోలు చేస్తున్న దృశ్యం


తునిలో కొనుగోలు దారులతో కిక్కిరిసిన మార్కెట్

శ్రావణమాసం వచ్చిన నాటి నుంచి మహిళలు శ్రావణ మంగళవారం, శుక్రవారం పూజల్లో నిమగ్నమయ్యారు. వరలక్ష్మి వ్రతాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇందుకు అవసరమైన సామగ్రి మొత్తం మార్కెట్లలో అందుబాటులోకి వచ్చింది. ఒక రోజు ముందే సామగ్రిని కొనుగోలు చేసుకొని మహిళలు సిద్దపర్చుకొంటున్నారు. వివిధ దేవాలయాలలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసారు. ఏవీ నగరం వేంకటేశ్వరుని ఆలయం, ఎ.కొత్తపల్లి, కదంబ క్షేత్రం, బెండపూడి శివాలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

డ్రిప్ ఉంటే లాభాల పంటే

తుని రూరల్: ప్రతి నీటి చుక్కను వృథా కానియక మొక్కకు అందిస్తే కూలీల ఖర్చేకాదు నీటి ఎద్దడి, సాగు పెట్టుబడి చాల వరకు తగ్గిపోతుంది. ఫలితంగా మొక్కలకు సమృద్ధిగా నీరంది, మంచి దిగుబడులు పొందే వీలుంటుంది. ఈ విధానాన్ని బిందు లేదా తుంపర్ల కసేద్యం అంటారు. ఏపీ మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టు(ఆంధ్రప్రదేశ్ సూక్ష్మనీటిసాగుపథకం) 2003 ఖరీఫ్ సీజన్ నుంచి ఏపీఎంఐపీశాఖ డ్రిప్ ఇరిగేషన్ పద్దతిని రైతులకు పరిచయం చేసింది.బిందు సేద్యం అనేది మొక్కల కాండలను బట్టి ఉపరితలం లేదా నేరుగా కాండంపై నీరు బొట్టు బొట్టుగా అందించే పద్దతి ప్లాస్టిక్ మైక్రోట్యుబింక్ ద్వారా మొక్కలకు నీటి బిందువును అందిస్తారు. అనావృష్టి, కరువు పరిస్థితులను తట్టుకునేందుకు నీటి పొదుపుగా ఉపయోగించుకుని భవిష్యత్ అవసరాలను సద్వినియోగ పర్చుకునేందుకు బిందుసేద్యం ఎంతగానో ఉపయోగ పడుతుంది. సూక్ష్మజలధారాగా మొక్కల వేరు భాగాలకు సరఫరా చేయడాన్నే మైక్రోఇరిగేషన్ అంటారు. డ్రిప్ పద్ధతిలో సాగును అవలంభించడం వల్ల రైతులు పలు ప్రయోజనాలు పొందుతున్నారు. సాగు నీరు 50శాతం పొదుపుతో పాటుగా అన్ని రకాలా నేలలకు డ్రిప్ వినియోగించుకునేందుకు వీలు ఉండడంతో మెట్ట రైతులు బిందు సేద్యం వైపుగా ఆశక్తి కనబరుస్తు, పలుచోట్ల అమలు చేస్తు మంచి ఫలితాలు పొందుతున్నారు.


డ్రిప్ పంపింగ్ పరికరాలు

విద్యార్థి దశ నుంచి నాయకత్వ లక్షణాలు

తుని: విద్యార్థి దశనుంచే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని సబ్ జైల్ సూపరింటెండెంట్ చందక అచ్చియ్యనాయుడు పేర్కొన్నారు. స్థానిక శ్రీవిద్య స్కూల్‌లో క్యాబినెట్ ప్రమాణ స్వీకారోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణను పెంపొందించేందుకు ఇటువంటి కమిటీలు దోహదపడతాయన్నారు. విద్యార్థులు మహనీయుల ఆశయాలను ఆదర్శంగా తీసుకుని, ఆచరించాలన్నారు. అనంతరం స్కూల్ క్యాబినెట్‌లో 14మంది విద్యార్థులను వివిధ విభాగాలకు కెప్టెన్‌లుగా నియమించారు. వీరిని అచ్చియ్యనాయుడు అభినందించారు. కార్యక్రమంలో శ్రీవిద్యా మేనేజింగ్ డైరెక్టర్ ఆచంట నరసయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


విద్యార్థులను అభినందిస్తున్న అచ్చియ్యనాయుడు

పురపాలక పాఠశాలల్లో తెలుగు మాధ్యమాన్నికొనసాగించాలి

యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి అప్పలనాయుడు


మున్సిపల్ కమిషనర్ వెంకట్రావుకు వినతిపత్రం అందిస్తున్న యూటీఎఫ్ నాయకులు

తుని: పురపాలక పాఠశాలలో అన్ని తరగతులకు తెలుగు మాధ్యమాన్ని కొనసాగించాలని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి జి.అప్పలనా యుడు పేర్కొన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూటీ ఎఫ్ గురువారం అన్ని మున్సిపల్ కార్యాలయాల వద్ద ధర్నాలు చేయాల ని నిర్ణయించిందన్నారు. ఉపాధ్యాయుల సర్వీసు రూల్స్‌కు సంబంధించి ప్రభుత్వం ఉత్తర్వులలో ఉన్న అసంబద్ధాలను సవరించాలన్నారు. సర్వీ సు రూల్స్ ఇంకా అమలులోనికి రాలేదు. కాబట్టి ప్రస్తుతం పురపాలక సంఘాల్లో ఏర్పడిన ఖాళీలను పాత పద్ధతిలోనే భర్తీ చేయాలన్నారు. అప్‌గ్రేడ్ అయిన పండితులు, వ్యాయమ ఉపాధ్యాయుల పోస్టులకు వెంటనే పదోన్నతులు కల్పించాలన్నారు. అనంతరం మున్సిపల్ కమి షనర్ ఎ.వెంకట్రావుకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో యూ టీఎఫ్ పట్టణ అధ్యక్షురాలు లలితమ్మ, జనరల్‌సెక్రటరీ కె.రేవతి, గౌరవ అధ్యక్షురాలు వి.పద్మావతి, కేవీ రమణ, నాగభూషణం, బాపన్న, వీరబాబు పాల్గొన్నారు.

డీఏ ప్రకటనపై ఉపాధ్యాయుల హర్షం


సత్యనారాయణ

తొండంగి రూరల్: ఉద్యోగులకు రాష్ట్ర ప్రభత్వం డీఏ మంజూరు చేస్తూ నిర్ణయం తీసుకోవడంపై తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు కోరుకొండ సత్యన్నారాయణ హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం కొత్తగా 3.668 శాతం డీఏ ప్రకటించడంతో గతంలో 18.34 శాతంగా ఉన్న డీఏ 22.008 శాతానికి చేరుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆర్థిక శాఖామంత్రి యనమల రామకృష్ణుడు ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని డీఏ జారీ చేయడంతో ఆయన వారికి కృతజ్ఞతలు తెలిపారు.